# ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపాలు

LEGISLATIVE ASSEMBLY DEBATES

## అధికార నివేదిక

## OFFICIAL REPORT

**సోమవారము, ఆగష్టు 31, 2009**

**13 వ శా. స. II స. వాల్యూం -- V నంబరు -- 2**

**శక సంవత్సరము – 1931, భాద్రపదం – 9**

## MONDAY, THE 31st AUGUST, 2009

13 L.A. II S. VOL-- V No. - 2

*9 - Bhadra, 1931 - S.E.*

#


శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు – 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

ఆంధ్రప్రదేశ్ శాసనసభ

# ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | ః | శ్రీ ఎన్. కిరణ్ కుమార్ రెడ్డి |
| ఉప సభాపతి | : | శ్రీ నాదెండ్ల మనోహర్ |
| కార్యదర్శి | ః | శ్రీ ఎస్. రాజ సదారాం |
| ప్రత్యేక కార్యదర్శి | ః | శ్రీ  కె. గోపాలకృష్ణయ్య |
| సంయుక్త కార్యదర్శులు | ః | శ్రీ  డి.శివరావు |
| ఉప కార్యదర్శులు | ః | శ్రీ డి. నర్సింహులు<br>శ్రీ పి. సత్యనారాయణ<br>శ్రీ కె. సుభాష్ చంద్రబోసు<br>శ్రీ ఎ. రామిరెడ్డి |
| సహాయ కార్యదర్శులు | ః | శ్రీ ఎస్. జయరాం<br>శ్రీ కె. సత్యనారాయణరావు<br>శ్రీ మహ్మద్ జహీరుద్దీన్<br>శ్రీమతి ఎ. సత్య సాయిలక్ష్మి<br>శ్రీ జి. వెంకట కృష్ణ<br>శ్రీ పి. బాలకృష్ణమాచార్యులు<br>శ్రీమతి వి. ప్రభ<br>శ్రీమతి వై. వెంకట రమణమ్మ |
| చీఫ్ రిపోర్టర్ | ః | శ్రీమతి టి. సుశీల |

-------------

ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు

అధికార నివేదిక

( పదమూడవ శాసనసభ : )
(రెండవ సమావేశము : ఇరవై ఆరవరోజు)

సోమవారము, ఆగస్టు , 2009

సభ ఉ. గం. 8.30 లకు ప్రారంభమైనది

( గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు )

----------

## విషయ సూచిక

1. సభా కార్యక్రమము

(వాయిదా తీర్మానముల గురించి)

2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

3. జీరో అవర్

4. అర్జీల సమర్పణ

5. సభా సమక్షము నందు ఉంచబడిన పత్రములు

6. **1997-98; 1998-99; 1999-2000; 2000-01; 2001-02; 2002-03; 2003-04** సంవత్సరాలకు అధిక వ్యయ గ్రాంట్ల కొరకు అభ్యర్థనలు

7. **2009-2010** సం.పు వార్షిక ఆదాయ-వ్యయ పట్టిక (బడ్జెట్)- పై

గ్రాంట్ల కొరకు అభ్యర్థనలపై (**18**వ రోజు ఓటింగ్)

అభ్యర్థన నెం. I (1) – రాష్ట్ర శాసన మండలి

అభ్యర్థన నెం. II (2) – గవర్నరు, మంత్రిమండలి

అభ్యర్థన నెం. III (3) – న్యాయ పరిపాలన

అభ్యర్థన నెం. IV (4) – సాధారణ పరిపాలన

అభ్యర్థన నెం. IX (9) – విత్తపాలన, ప్రణాళిక, సర్వేలు, గణాంకాలు

అభ్యర్థన నెం. XIX (19) – సమాచారం, పౌర సంబంధాలు

(ప్రతిపాదించబడినవి)(అనుబంధము-**1**)

**8.**వివరణ

బి.హెచ్.ఇ.ఎల్., ఎన్.టి.పి.సి. సంయుక్త భాగస్వామ్యంతో చిత్తూరు జిల్లాలోని మన్నవరంలో నెలకొల్పు భారీ విద్యుత్ పరికరాల పరిశ్రమ గురించి

**9.** సభా కార్యక్రమము

టిటిడికి సంబంధించిన అంశాన్ని చేపట్టడం గురించి

**10. 344** నియమము క్రింద ప్రస్థావించబడిన అంశము

విషయం: కొవ్వూరు నియోజక వర్గ శాసన సభ్యునిపై కేసులను గురించి

**11.** లఘుచర్చ

తిరుమల తిరుపతి దేవస్థానము గురించి

**12. 2009-2010** సం.పు వార్షిక ఆదాయ-వ్యయ పట్టిక (బడ్జెట్)- పై

గ్రాంట్ల కొరకు అభ్యర్థనలు (ఆమోదించబడినవి)

అభ్యర్థన నెం. XVIII (18) – గృహనిర్మాణం
అభ్యర్థన నెం. XXI (21) – సాంఘిక సంక్షేమం
అభ్యర్థన నెం. XXII (22) – గిరిజన సంక్షేమం
అభ్యర్థన నెం. XXIII (23) – వెనుకబడిన తరగతుల సంక్షేమం
అభ్యర్థన నెం. XXIV (24) – అల్ప సంఖ్యాక వర్గాల సంక్షేమం
అభ్యర్థన నెం. XXV (25) – మహిళ, శిశు మరియు వికలాంగుల సంక్షేమం
అభ్యర్థన నెం. XI (11) – రోడ్లు, భవనాలు, ఓడరేవులు
అభ్యర్థన నెం. XXXIII (33) – పెద్ద తరహా, మధ్య తరహా నీటి పారుదల
అభ్యర్థన నెం. XXXIV (34) – చిన్న తరహా నీటి పారుదల
అభ్యర్థన నెం. XXXV (35) – ఇంధనం
అభ్యర్థన నెం. XXVII (27) – వ్యవసాయం
అభ్యర్థన నెం. XXVIII (28) – పశు సంవర్ధన, మత్స్యాగారము
అభ్యర్థన నెం. XXX (30) – సహకారం
అభ్యర్థన నెం. XXXVIII (38) – పౌరసరఫరాల నిర్వహణ
అభ్యర్థన నెం. XII (12) – పాఠశాల విద్య
అభ్యర్థన నెం. XIII (13) – ఉన్నల విద్య
అభ్యర్థన నెం. XIIV (14) – సాంకేతిక విద్య
అభ్యర్థన నెం. XV (15) – క్రీడలు, యువజన సేవలు
అభ్యర్థన నెం. XVI (16) – వైద్య, ఆరోగ్యం
అభ్యర్థన నెం. XVII (17) – పురపాలక, పట్టణాభివృద్ధి
అభ్యర్థన నెం. XXXI (31) – పంచాయితీరాజ్
అభ్యర్థన నెం. XXXII (32) – గ్రామీణాభివృద్ధి
అభ్యర్థన నెం. V (5) – రెవిన్యూ, రిజిస్ట్రేషన్
అభ్యర్థన నెం. VI (6) – ఆబ్కారీ నిర్వహణ
అభ్యర్థన నెం. VII (7) – వాణిజ్య పన్నుల నిర్వహణ
అభ్యర్థన నెం. VIII (8) – రవాణా నిర్వహణ
అభ్యర్థన నెం. X (10) – హోం పాలన
అభ్యర్థన నెం. XX (20) – కార్మిక, ఉపాధి కల్పన
అభ్యర్థన నెం. XXVI (26) – మత సంబంధ ధర్మాదాయాల నిర్వహణ
అభ్యర్థన నెం. XXIX (29) – అడవులు,శాస్త్ర సాంకేతిక విజ్ఞానం పర్యావరణం
అభ్యర్థన నెం. XXXVI (36) – పరిశ్రమలు, వాణిజ్యం
అభ్యర్థన నెం. X XXVII (37) – పర్యాటన, కళలు, సంస్కృతి

అభ్యర్థన నెం. XXXIX (39) – ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, కమ్యూనికేషన్లు
అభ్యర్థన నెం. XL (40) – ప్రభుత్వరంగ సంస్థలు
అభ్యర్థన నెం. XX (20) – కార్మిక, ఉపాధి కల్పన
అభ్యర్థన నెం. XXVI (26) – మత సంబంధ ధర్మాదాయాల నిర్వహణ
అభ్యర్థన నెం. XXIX (29) – అడవులు,శాస్త్ర సాంకేతిక విజ్ఞానం పర్యావరణం
అభ్యర్థన నెం. XXXVI (36) – పరిశ్రమలు, వాణిజ్యం
అభ్యర్థన నెం. X XXVII (37) – పర్యాటన, కళలు, సంస్కృతి
అభ్యర్థన నెం. XXXIX (39) – ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, కమ్యూనికేషన్లు
అభ్యర్థన నెం. XL (40) – ప్రభుత్వరంగ సంస్థలు
అభ్యర్థన నెం. I (1) – రాష్ట్ర శాసన మండలి
అభ్యర్థన నెం. II (2) – గవర్నరు, మంత్రిమండలి
అభ్యర్థన నెం. III (3) – న్యాయ పరిపాలన
అభ్యర్థన నెం. IV (4) – సాధారణ పరిపాలన
అభ్యర్థన నెం. IX (9) – విత్తపాలన, ప్రణాళిక, సర్వేలు, గణాంకాలు
అభ్యర్థన నెం. XIX (19) – సమాచారం, పౌర సంబంధాలు
(ఆమోదించబడినవి)(అనుబంధము-2)

**13.** లఘుచర్చ (కొనసాగింపు)

తిరుమల తిరుపతి దేవస్థానము గురించి

---------

(తెలుగు దేశం సభ్యులు తమ సీట్ల వద్ద నిలబడి 'రాష్ట్ర ప్రయోజనాలు తాకట్టు పెడ్తున్న వై.ఎస్ ', ' రాష్ట్రాన్ని ఎడారి కానీయకండి ' అని నినాదాలు చేస్తూ ప్లకార్డులు ప్రదర్శించారు)

(అంతరాయం )

శ్రీ టి. హరీష్ రావు(సిద్ధిపేట): అధ్యక్షా, ఇన్‌పుట్ సబ్సిడీ గురించి చెప్పండి.

శ్రీ ఈటెల రాజేందర్ (హుజూరాబాద్): అధ్యక్షా, కరువు మండలాలు ప్రకటిస్తారా లేదా?

శ్రీ టి. హరీష్ రావు : అధ్యక్షా, వ్యవసాయ శాఖా మంత్రి గారున్నారు. రైతాంగానికి కరువు మండలాలు ప్రకటిస్తారా లేదా తెలియజేయమనిండి.

(అంతరాయం )

## సభా కార్యక్రమము
## (వాయిదా తీర్మానముల గురించి)

MR. SPEAKER: Adjournment Motion given notice of by Smt. Vanga Geetha Viswanadh Garu and others regarding the delay in submission and implementation of P.R.C. Report is disallowed.

Adjournment Motion given notice of by Sri E. Rajender Garu and others regarding the need to release input subsidy for the crops damaged due to drought is disallowed.

Adjournment Motion given notice of by Sri Akbaruddin Owaisi Sahab and others regarding the submergence of houses and other havoc caused by overnight rains in the Old City and other parts of Twin Cities of Hyderabad and Secunderabad is disallowed.

Adjournment Motion given notice of by Sri G. Kishan Reddy Garu regarding alleged irregularities in Tirumala Tirupathi Devasthanam and many other Temples in the State is disallowed.

Anyhow Short Discussion is there tomorrow on TTD. Let us now go into Question Hour.

(INTERRUPTIONS)

Let us go on to the Business. There are a lot of important questions. There are a lot of important Discussions. Don't waste time of the House. Let us not waste the valuable time.

(INTERRUPTIONS)

ఉ.8.40

శ్రీ కె. రోశయ్య: దీంట్లో ప్రభుత్వాన్ని నిందించాల్సిన అవసరమే లేదు. ఏ సబ్జెక్ట్ ఏ రోజు చర్చించుకుందామో మీరే నిర్ణయించండి, ప్రధాన ప్రతిపక్షంగా మీరు చొరవ తీసుకోండి, మిగిలిన స్నేహితులతో మాట్లాడి ఒక కేలండర్ పెట్టుకుని **let us stick to it** అని మొదటి రోజునుండి చెబుతున్నాము. ఉన్నటువంటి 2 డేస్‌లో టైమ్ వేస్ట్ చేసుకోకుండా ఎడ్‌జర్న్‌మెంట్ మోషన్ లేకుండా మొదటి ప్రశ్నకు వెళదామని మొన్న తమ ఛేంబర్‌లో జరిగిన మీటింగ్‌లో మెన్షన్ చేయటం జరిగింది. అయినప్పటికీ వారికి ఉన్నటువంటి స్వేచ్ఛను నేను ప్రశ్నించటం లేదు. ఉన్నటువంటి లిమిటెడ్ టైమ్‌ను మనం సద్వినియోగం చేసుకుందాం. సాయంత్రం కూర్చోండి, ఇంకోరోజు కూర్చోండి అంటే వారికి కన్వీనియెంట్ కావచ్చు ప్రభుత్వ కన్వీనియెన్స్ కూడా చూసుకోవాలి. ఖచ్చితంగా ఈరోజు 1.30 వరకు కూర్చుని డిమాండ్స్‌ను గిలెటిన్ చేసుకోవలసిన అవసరం ఉన్నది. రేపు అప్రొప్రియేషన్ బిల్లును పాస్ చేసుకోవలసిన అవసరం ఉన్నది. ఆ రెంటికి తోడు, తమ అనుమతితో, నలుగురి అంగీకారం ప్రకారంగా, ఏ సమస్యను తీసుకుని చర్చిద్దామన్నా మాకేమి అభ్యంతరం లేదు. కాని మనం అనుకున్న మాటను అమలుచేయటానికి దయచేసి మీరు కూడా సహకరించాలి.

డా. ఎన్. జనార్ధనరెడ్డి(నాగర్ కర్నూల్): ఈరోజైనా ఈవినింగ్ సెషన్ పెట్టి డిస్కస్ చేయాలి.

శ్రీ కె. రోశయ్య: నేను ఒక్క మాట మనవిచేస్తున్నాను అధ్యక్షా. మేము మొట్టమొదటినుండి చెబుతున్నాము. గవర్నమెంట్‌కు ఇతరత్రా పనులు కూడా ఉంటాయి. గవర్నమెంట్ బిల్స్ ఉంటే ఈవినింగ్ కూర్చుందాము. ఉన్న సమయం కాస్త వాదప్రతివాదాలతో, మీరు ఒకటి అంటే నేను రెండని, మరొకాయన మూడని, ఈరకంగా చేసి సాయంత్రం కూర్చుందాం అంటే ఎట్లా? Let us save the time. స్పీకర్‌గారి అనుమతితో మీరు ఏవిధమైన డిస్కషన్ పెట్టినా Government is prepared. మాకు ఎటువంటి అభ్యంతరం లేదు. Let us save the time and take up any subject, Government is prepared.

MR. SPEAKER: There are lot of important Questions listed today. Some of them are policy connected Questions. Please take your seats.

డా. ఎన్. జనార్ధనరెడ్డి: అధ్యక్షా, ...............(అంతరాయం)

SRI MOHD. VIRASAT RASOOL KHAN: Sir, You have to come to our rescue. There has been no response even after our raising the issue in the House. Thousands of poor people are suffering due to submergence of their houses as no de-silting work has been taken up by the concerned municipal authorities.

....................(INTERRUPTIONS)

MR. SPEAKER: Please take your seats.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు(కుప్పం): అధ్యక్షా, మీద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తిచేస్తున్నాను. రెండు, మూడు ముఖ్యమైన విషయాలు ఉన్నాయి. తిరుమల తిరుపతి దేవస్థానం ఇష్యూ నాలుగైదుసార్లు పోస్ట్‌పోన్ చేసుకుంటూ వచ్చాము. రెండవ విషయం అక్రమ ప్రాజెక్ట్‌లు. సి.ఎమ్.గారు లేరు కాబట్టి వారు వచ్చిన తరువాత మాట్లాడదామని గతంలో మీరే చెప్పారు. దానికి కూడా సహకరించాము. మేము పూర్తిగా సహకరిస్తున్నాము. ఒక్కొక్కసారి మా ఎజెండాను కూడా ప్రక్కనపెడుతున్నాము. రామారావుగారి ఇష్యూ కావాలని డైవర్ట్ చేసినా మేము వదిలిపెట్టాము. మేము దానిని పట్టుకోవటంలేదు, బయటమేము పోరాడతాము. ప్రజా సమస్యలు ఉన్నాయి. రెండు ప్రధానమైన సమస్యలు ఉన్నాయి. ఒక ఎమ్.ఎల్.ఎ.కు అన్యాయం జరిగింది, న్యాయం చేయమంటే మీరు రెండురోజులు వేస్ట్ చేశారు. ఏ సమాధానం చెప్పలేదు. మేము దానిని వదిలిపెడుతున్నాము. ఈరోజు 1.30కి ఎడ్‌జర్న్ చేస్తామంటే కరెక్ట్‌కాదు. రోశయ్యగారూ, అర్థంచేసుకోండి. రాష్ట్రంలో ప్రధాన సమస్యలు ఉన్నాయి. ఈ సంవత్సరం ఖరీఫ్‌లో కూడా నీరు రాలేదు. ఈ సమావేశాలద్వారా, ఈ సభద్వారా కేంద్రంపైన ఒత్తిడి తీసుకురావలసిన అవసరం ఉన్నది. ఎండోమెంట్స్ విషయం ప్రజల సెంటిమెంట్స్‌కు సంబంధించిన అంశం. వారు కనుక ఆ మాట అంటే మీరు టైమ్ అయినా ప్రతి ఒక్కదానికి పెట్టి, ఎందుకంటే గవర్నమెంట్ ముందుకురాకుండా ఇంకా టైమ్ వేస్ట్ చేసేదానికి ప్రయత్నిస్తుంటే, మూడింటికీ టైమ్ ఫిక్స్ చేయండి. క్వశ్చన్ అవర్ ఎంతవరకు డిస్కస్ చేస్తారు, ఎండోమెంట్స్ విషయం ఎంతవరకు డిస్కస్ చేస్తారు, అక్రమ ప్రాజెక్ట్‌ల విషయం ఎంతవరకు డిస్కస్ చేస్తారనే విషయంపై టైమ్ ఫిక్స్ చేసైనా న్యాయం చేయండి. లేకపోతే రోశయ్యగారూ, ప్రజలు మనల్ని అపార్థం చేసుకుంటారు. ఇవి చాలా ముఖ్యమైన సమస్యలు. మీ హేండ్స్ స్ట్రెంగ్దెన్ చేయటం కోసం మేము సూచనలు ఇవ్వాలని అనుకుంటున్నాము. మీకు ప్రతిరోజు 1.30కి ఆకలి వేస్తోంది. కాని ఈరోజు ప్రజల కోసం ఒక గంటో, రెండు గంటలో ఎక్కువసేపు కూర్చుంటే నష్టం లేదు. దయచేసి కన్‌సిడర్ చేయమని రోశయ్యగారికి మీద్వారా విజ్ఞప్తిచేస్తున్నాను.

MR. SPEAKER: We will try to finish the Question Hour by 10.00 clock.

SRI AKBARUDDIN OWAISI(Chandrayana Gutta): Sir, Old city has been completely drowned under rain water.

MR. SPEAKER: You meet the Minister for Municipal Administration & Urban Development in person and discuss. మినిస్టర్‌గారూ, టీబ్రేక్ టైమ్‌లో please interact with the Hon'ble Members and look at their grievances.

శ్రీ ఇ. రాజేందర్: అధ్యక్షా, ...............(అంతరాయం)

MR. SPEAKER: What is this? We have already wasted 15 minutes of time. Can we go on wasting time? Please take your seats.

శ్రీ టి. హరీష్‌రావు: మేము అడిగితేనే వేస్ట్ అవుతుందా?

మిస్టర్ స్పీకర్: మీరు అడిగితేనే కాదు, ఇది అందరికీ వర్తిస్తుంది. Question No.754. There are very important Questions.

శ్రీ టి. హరీష్‌రావు: అంటే మా రిక్వెస్ట్ ఇంపార్టెంట్ కాదా?

MR. SPEAKER: Please take your seat. Question No.754. There should be some way of to run this House. We cannot go on interfering in the functioning of the House. Please take your seat. Your Adjournment Motion is regarding something else, you are talking some other thing. What is this? There should be some procedure.

**నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు**

**గ్యాస్ ఆధారిత విద్యుచ్ఛక్తి కేంద్రాల పునరుద్ధరణ**

ప్రశ్న. నెం .241(754)

శ్రీమతి వంగా గీతా విశ్వనాథ్(పిఠాపురం),శ్రీ కె. కన్నబాబు(కాకినాడ -రూరల్) - గౌరవనీయులైన ముఖ్యమంత్రి గారు దయచేసి ఈ కింది సమాచారం తెలియజేస్తారా:

అ) గ్యాస్ సరఫరా కొరత మూలంగా 4 విద్యుత్ స్టేషన్లు మూతపడిన విషయం వాస్తవమేనా?

అయితే, ఆ వివరాలేమిటి?

ఆ) దానిని పునరుద్ధరించేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న ప్రతిపాదిత చర్యలేమిటి?

ఇ) ప్రస్తుతమున్న ప్లాంట్లకు గ్యాస్ సరఫరా కొరత ఉన్నప్పటికీ మరి కొన్ని విద్యుత్ ప్లాంట్లకు ప్రభుత్వం అనుమతులు యిచ్చిన విషయం వాస్తవమేనా? అయితే, అనుమతినిచ్చిన కొత్త ప్లాంట్ల సంఖ్య ఎంత?

**ఆర్థిక,శాసన సభా వ్యవహారాల శాఖ మంత్రి( ముఖ్యమంత్రి తరపున)(శ్రీ కె.రోశయ్య):**

అ) లేదండీ.

ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు,కాబట్టి మన రాష్ట్రంలోని గ్యాస్ ఆధారిత విద్యుత్ స్టేషన్లు

మామూలుగా నడుస్తున్నాయి.

ఇ) మరో 9 గ్యాస్ ఆధారిత విద్యుత్ ప్రాజెక్టులకు 31.86 ఎం.సి.ఎం.డి.ల సహజవాయు వును కేటాయించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వానికి సిఫారసు చేసింది.

శ్రీమతి వంగా గీతా విశ్వనాథ్: స్పీకర్ సర్, గౌరవ మంత్రిగారి సమాధానంలో 9 గ్యాస్ ఆధారిత ప్రాజెక్ట్‌లకు 31.86 ఎం.సి.ఎం.డి.ల సహజవాయువును కేటాయించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వానికి సిఫారసు చేసినట్లు చెప్పటం జరిగింది. ఇది ఎప్పటిలోగా మనకు కేటాయించటం జరుగుతుంది, ఏ ధరకు కేటాయించటం జరుగుతుందనేది సభకు స్పష్టం చేయాలని కోరుతున్నాను. అదేవిధంగా ఈనాడు రాష్ట్రంలో కె.జి. బేసిన్ వ్యవహారం చాలా ఉధృతంగా ఉంది. ప్రజలకు చాలా ఆందోళన, ఆవేదన ఉన్నది. ఈ కె.జి. బేసిన్‌నుండి వచ్చే సహజ వాయువును సామాన్య మానవునికి అందేలా చేయాలని అందరూ కోరుకోవటం జరుగుతోంది. ఈ ఫలితాలు ప్రజలకు అందాలని, కె.జి. బేసిన్ వ్యవహారంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కదలి రావాలని కోరుతూ మా ప్రజారాజ్యం పార్టీ అధ్యక్షులు చిరంజీవిగారు కాకినాడలో మహాధర్నా నిర్వహించారు. ఈ కె.జి. బేసిన్ వ్యవహారానికి సంబంధించిన ప్రజల ఆందోళన ప్రభుత్వం దృష్టికి వచ్చిందా? కేంద్ర ప్రభుత్వంగాని, కేంద్ర మంత్రులుగాని పేపర్లద్వారా చెప్పేదేమంటే ఇదంతా కేంద్ర వ్యవహారమని చెబుతున్నారు. ఆఫ్ షోర్ కేంద్ర వ్యవహారమైతే, ఆన్ షోర్ రాష్ట్ర వ్యవహారం అవుతుంది. వారు సముద్రంనుండి గ్యాస్ తీస్తున్నప్పటికీ మన భూభాగంద్వారానే ఇతర రాష్ట్రాలకు తరలించటం జరుగుతుంది. మన భూభాగంద్వారా వెళుతున్నప్పుడు మన రాష్ట్ర ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని మన రాష్ట్ర ప్రజలకు ఆ ఫలితాలు అందవలసిన అవసరం ఉన్నది. కృష్ణా, గోదావరిపైన పై రాష్ట్రాలు అక్రమ ప్రాజెక్ట్‌లు కట్టటంవలన నీరులేకుండా మన రైతులు, ప్రజలు సాగునీరు, త్రాగునీరుకు ఎంతో ఇబ్బంది పడుతున్న విషయం మనం చూస్తూనే ఉన్నాము. సహజవాయువు కనుక ఇతర రాష్ట్రాలకు తరలిపోతే మన రాష్ట్ర ప్రయోజనాలకు చాలా అన్యాయం జరుగుతుంది. ఈ విషయం అసలు ప్రభుత్వం దృష్టికి వచ్చిందా అని నేను మీద్వారా ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. రేట్ల విషయంలో కూడా భిన్నాభిప్రాయాలు వ్యక్తంచేయటం జరుగుతుంది. ఒకసారి 2.47 అని ఒకసారి 4.87 అని రకరకాల ధరలు చెప్పటంవలన ప్రజలకు అనుమానాలు, అపోహలు వస్తున్నాయి. వాటిపై కూడా మంత్రిగారు స్పష్టంగా చెప్పవలసిన అవసరం ఉన్నది. కె.జి. బేసిన్ వ్యవహారంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఖరి ఏమిటో స్పష్టంగా తెలియచేయాలని మంత్రిగారిని కోరుతున్నాను.

**ఉ. 8.50**

డా.ఎన్. జయప్రకాశ్ నారాయణ్ (కూకట్‌పల్లి): అధ్యక్షా, ఈ 9 ప్రాజెక్టులనేవి ప్రైవేట్ రంగంలో ఉన్నవా, లేక ప్రభుత్వ రంగంలో ఉన్నవా, అలాగే వాటి లొకేషన్, వాటి కెపాసిటీ మరియు ఓనర్‌షిప్‌కు సంబంధించిన వివరాలు తెలియచేయాలని మంత్రి గారిని కోరుతున్నాను. ఏపీ జెన్‌కో మన రాష్ట్రంలో

అత్యున్నత ప్రమాణాలతో నడుస్తున్న సంగతి మనందరికీ తెలుసు. ఎందుకంటే దాని పిఎల్ఎఫ్ చాలా హయ్యస్ట్‌గా ఉంది. కాబట్టి జెన్‌కోకు కనీసం ఈ గ్యాస్ ఆధారిత ప్రాజెక్టులు కేటాయించే ఆలోచన ఉందా? ఉంటే ఆ వివరాలు చెప్పండి. చివరది ఎన్‌టిపిసి ఈ దేశంలో అత్యున్నత ప్రమాణాలతో నడుస్తున్న సంస్థ. ఎందుకంటే మన రాష్ట్రంలోనే తొలిసారిగా 1995లో సింహాద్రి పవర్ స్టేషన్‌ను డెడికేటెడ్‌గా ఏర్పాటు చేయడానికి ఒప్పందం కుదుర్చుకొని దాన్ని తీసుకురావటం జరిగింది. అదే రీతిన ఇప్పుడు రిలయన్స్ గానీ ఇతరులు గానీ ఎన్‌టిపిసీకి మంచి ధర ఇచ్చే అవకాశముంది.ఎందుకంటే దాని కి మంచి బార్గెయినింగ్ పవర్ ఉంది. దాని వెనకాల కేంద్ర ప్రభుత్వం వత్తాసు ఉంది కాబట్టి, గతంలో మన రాష్ట్రంలో సింహాద్రి ప్రాజెక్ట్‌ను డెడికేటెడ్‌గా నిర్మించింది కాబట్టి గ్యాస్ ఆధారిత ప్రాజెక్టుల్ని ఎన్‌టిపిసికి ఇచ్చి డెడికేటెడ్‌గా చేపట్టడానికేమైనా ప్రయత్నాలు చేస్తున్నారా?

మిస్టర్ స్పీకర్ : మనం క్వశ్చన్ అవర్‌ను సాధ్యమైనంత తొందరగా పూర్తి చేసుకోవడానికి సభ్యులందరూ సహకరించాలని కోరుతున్నాను.

శ్రీ ఈటెల రాజేందర్ : అధ్యక్షా, మా కరీంనగర్ జిల్లాలోని నేదునూరు దగ్గర 2300 మెగావాట్ల గ్యాస్ ఆధారిత విద్యుత్ ప్లాంటు కోసం భూసేకరణ జరిగింది. అయితే దానిని బొగ్గు ఆధారిత ప్రాజెక్టుగా నిర్మించాలన్న ప్రతిపాదనను ప్రభుత్వం చేస్తున్నట్లుగా వార్తలు వచ్చాయి. అది ఎంత వరకు నిజమో చెప్పాలని కోరుతున్నాను. ఇప్పటికే గోదావరి నది బేసిన్‌లో గోదావరి జిల్లాలు మొదలు కొని ఆదిలాబాద్ జిల్లా వరకు ఉన్న ఓపెన్ కాస్ట్ మైన్స్‌కు బొగ్గు అందించలేని పరిస్థితి ఉంది. అక్కడ ఫారెస్ట్ అంతా నాశనమై పోయి ఎడారిగా మారిపోయే ప్రమాదం ఉంది. ఈ 2300 మెగావాట్ల విద్యుత్ ప్లాంటును బొగ్గు ఆధారిత ప్రాజెక్ట్‌గా మార్చినట్లైతే బొగ్గు లభించే ఆస్కారం అసలే లేదు కాబట్టి దాన్ని గ్యాస్ ఆధారిత ప్రాజెక్ట్‌గానే కొనసాగించాలని మనవి చేస్తున్నాను.

శ్రీ కె.రోశయ్య : అధ్యక్షా, గౌరవనీయులైన రాజేందర్ గారు ప్రస్తావించినట్లు నేదునూరు వద్ద చేపట్టిన ప్రాజెక్ట్ 2300 మెగావాట్లది కాదు. అది 2100 మెగావాట్లది. అయితే అది గ్యాస్ ఆధారిత ప్రాజెక్టే. దాని కోసం 9.72 ఎంసిఎండి ల గ్యాస్ కావాలని అడిగాము. అది ఇంకా మంజూరు కాలేదు. పెద్దలు జయప్రకాశ్ నారాయణ్ గారు 9 ప్రాజెక్టుల గురించి అడిగారు. అంటే కొత్తగా ప్రభుత్వం చేపట్టిన ప్రాజెక్టులా లేక ఇదివరకే రెకమెండ్ చేసిన కొమ్మిది ప్రాజెక్టులా? నాలుగు ) ఐపీపీస్ఎక్స్‌టెన్షన్‌కి 864 మెగావాట్లు. దానికి 3.99 MCMD ల గ్యాస్ అవసరమవుతుంది. ఆ నాలుగు ఐపీపీస్ కూడా వేమగిరి స్టేజ్.1 ఇంతకు ముందు నుంచే ఆపరేషన్ చేస్తున్నారు. జనరేషన్ కూడా అవుతోంది. వేమగిరి స్టేజ్.2 150 మెగావాట్లు. గౌతమి స్టేజ్ -2 134 మెగావాట్లు. జీవీకె ఎక్స్‌టెన్షన్ స్టేజ్.2 220 మెగావాట్లు, స్పెక్ట్రమ్ స్టేజ్.2 360 మెగావాట్లు. అలాగే ఏపిజెన్‌కో నేదునూరు దగ్గర టేకప్ చేస్తున్న ప్రాజెక్టు, ఇందాక రాజేందర్ గారు అడిగింది ..... అది 2100 మెగావాట్లు దీనికి కావలసిన గ్యాస్ 9.72 MCMD. ల్యాంకో కొండపల్లి పవర్ లిమిటెడ్ for expansion of 740 MW and 1000 MW రెంటికీ అప్లై చేశారు. వారు 8.8 MCD కావాలన్నారు. శ్రీభా ఇండస్ట్రీస్ 30 మెగావాట్లు. వీరికి 0.2 MCMD, RVK Energy Pvt.Ltd. 32.7 MW వీరికి కావాల్సింది 0.2 MCMD. Silk Road Sugar Private Ltd. 35 MW gas required is 0.35 MCMD. LVS Power Limited 55 MW, gas required is 0.30 MCMD, M/s. Spectrum Expansions 1315 MW, gas required is 6.3 MCMD, A.P.G.P.C.L. Expansions, a joint venture procejct for 400 MW. వాళ్లు 2 MCMD కావాలంటున్నారు. Total Gas required for all these 9 are 31.86 MCMD. రాజేందర్ గారు ఏదో బొగ్గు ప్రాజెక్ట్ క్రింద కన్వర్ట్ చేస్తామంటున్నట్లు వార్తలు వచ్చాయన్నారు. అది కేవలం ఊహాజనితమైన విషయం.

కరీంనగర్ జిల్లాలో 2100 మెగావాట్ల ప్లాంటు ఏదైతే ఉందో దాన్ని జెన్‌కో ద్వారా చేపట్టబోతున్నాం. అది గ్యాస్ ఆధారిత ప్రాజెక్టు గీతమ్మ ఈ గ్యాస్ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం సరిగా వ్యవహరించడం లేదని దాని వల్ల ఇబ్బందులు ఎదురవుతున్నాయని ప్రస్తావించారు. ఇటీవల పిఆర్‌పి గానీ మిగిలిన వారు గానీ చేసిన ఆందోళన గురించి ప్రభుత్వం దృష్టికి వచ్చిందా అని అడిగారు. ప్రభుత్వం దృష్టికి వస్తుంది. సార్, నేను చెప్పేది ఒక్కటే. ఎవరి పొరపాటు ఏమిటి అంటే వచ్చేది ఏమీ లేకపోగా పరస్పర విబేధ వాదనలు వస్తాయి. అవి గ్యాస్ అథారిటీకి చేరి మనకు సున్నా పెట్టే అవకాశం ఉంది. కనుక నా మనవి ఏమిటంటే దాని లోతుకు వెళ్లకుండా ఉంటే మంచిది. మనకు ఇదివరలో కొంతఆలస్యమైనప్పటికీ మనకు రావలసిన దానికంటే కొంత ఎక్కువే వచ్చింది. ఉదాహరణకు 2003-04లో మనకు రావాల్సింది 3.69 MCMD అయితే 4.85 MCMD వచ్చాయి. ఇట్లా ఇయర్ ఆఫ్టర్ ఇయర్ వచ్చాయి. అదీ కాకుండా మామూలుగా 220 మెగావాట్లు జీవీకె ఎక్స్‌టెన్షన్‌కు 18.06.2003న పవర్ పర్చేస్ అగ్రిమెంట్ చేసుకోవడం జరిగింది. కాని జరిగింది అందరికీ తెలిసిందే. కానీ గెయిల్ మనకిచ్చిన హామీ ప్రకారం ఇవ్వలేకపోయింది. దానివల్ల జాప్యం జరిగింది. ఇప్పుడు రిలయన్స్ గ్యాస్ వచ్చిన తరువాత 24.04.2009 నుంచి కమర్షియల్ ఆపరేషన్స్‌కి ఇస్తామన్నారు. దాని కెపాసిటీ 220 మెగావాట్లు. దానికి 90 శాతం పిఎల్ఎఫ్ ఉంటుంది. దాని వల్ల రోజుకి 4.75 మెగా యూనిట్లు తయారవుతుంది. అలాగే వేమగిరి కూడా 2003లో చేసుకున్నప్పటికీ గ్యాస్ సరఫరాలో ఆలస్యమైంది. ఈ ఆలస్యానికి కారణాలను వదలి పెట్టేసి ఈ రోజున్న వీటన్నిటికి కూడా మన దగ్గరున్న నాలుగు కాని, మిగిలిన వాటికి కాని టోటల్ రిక్వయిర్‌మెంట్ ఇస్తున్నారు. మరొక తొమ్మిది అదనంగా ఇవ్వమని కేంద్రప్రభుత్వాన్ని కోరుతున్నాము. ఈ ప్రాజెక్టులకు సంబంధించి కేంద్రంలో ఒక కేబినెట్ సబ్ కమిటీ ఉంటుంది. Subject to correction the committee is headed by Sri Pranab Mukherjee. పోయిన కమిటీ టర్మ్ అయిపోయింది. మరల ఫ్రెష్‌గా అపాయింట్ కాగానే బహుశా ఈ విషయాన్ని టేకప్ చేసి మన ం అడుగుతున్న 9 ప్రాజెక్టులకు కావలసిన గ్యాస్ సరఫరా చేస్తారన్ని విశ్వాసం ఉంది. ముఖ్యమంత్రి గారు పలుసార్లు ప్రధానమంత్రి గారిని, ప్రణబ్ ముఖర్జీ గారిని కలిసి మాట్లాడారు. జరిగినదాని గురించి తవ్వి మాకు ఎందుకు ఆలస్యం చేశారు, దాని వల్ల మాకు ఇబ్బంది అయ్యింది, లేక నష్టమైంది అనేది కాకుండా తొమ్మిది ప్రాజెక్టులు రెడీగా ఉన్నాయి కాబట్టి వాటికి గ్యాస్ సరఫరా చేస్తే మేం ముందుకెళ్లటానికి వీలుంటుందని గట్టిగా చెప్పాము. కాబట్టి I hope we will get our requirements.

శ్రీ డి.నరేంద్రకుమార్ (పొన్నూరు): స్పీకర్ సర్, కేజీ బేసిన్‌లో గ్యాస్ లభ్యత ఎంతన్న విషయం మీ దృష్టికి వచ్చిందా? మనయొక్క గ్యాస్ ఆధారిత ప్లాంట్లకు మరియు పారిశ్రామిక అవసరాలకు మన రాష్ట్రానికి ఎంత గ్యాస్ అవసరమని ప్రభుత్వం భావిస్తున్నదో తెలియచేయవలసిన అవసరముంది. అదే విధంగా ఈ 9 ప్రాజెక్టులకు సంబంధించి దాదాపు 31.86 MCMD అవసరమవుతుందని మంత్రి గారు చెప్పారు. 3, 4 రోజుల క్రితం కేంద్ర మంత్రి గారు ఒక ప్రకటన చేస్తూ దేశంలోని కరువు పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని దేశంలో మూడు గ్యాస్ ఆధారిత ప్లాంట్లను మంజూరు చేస్తున్నట్లు, అందులో ఒకటి మన రాష్ట్రానికి సంబంధించి ల్యాంకో కొండపల్లి ప్లాంటు ఉన్నట్లు చదివాము. ఇది వాస్తవమా కాదా? మన రాష్ట్రానికి సంబంధించి తొమ్మిది ప్రాజెక్టులు కేంద్రం వద్ద పెండింగులో ఉన్నప్పుడు కేవలం ఒక్క ప్రాజెక్టుకు మాత్రమే అనుమతివ్వటమనేది ఎంత వరకు భావ్యమని మీరు భావిస్తున్నారు? ఆ వివరాలు మీ దృష్టికి వచ్చాయా? అదే విధంగా ఈ లభ్యమయ్యే గ్యాస్‌లో కేంద్ర ప్రభుత్వానికి 10 శాతమో, లేక 20 శాతమో వాటా ఉంటుంది. అట్లాగే దాన్నుంచి మన రాష్ట్ర వాటా కోసం మనం చేస్తున్న ప్రయత్నాలేమిటి? గౌరవ ప్రధాన మంత్రి గారు రాజస్థాన్‌లో ఒక గ్యాస్ ప్రాజెక్టును ప్రారంభించారు. ఈ గ్యాస్ ప్రాజెక్టుల వల్ల కేంద్రానికి ఇంపోర్ట్స్ తగ్గిపోవటం మూలాన

ఎక్కువ ఆదా అవుతుంది.  తద్వారా వచ్చే ఆదాయాన్ని మన రాష్ట్ర అభివృద్ధికి కూడా కేటాయించాల్సిన అవసరమున్న  దాని నుంచి కనీసం 50 శాతమైనా మన రాష్ట్రానికి తెచ్చుకునే ఆలోచన కాని,  ప్రతిపాదన కాని ప్రభుత్వం చేస్తుందా  అని అడుగుతున్నాను.

శ్రీమతి వి.గీతా విశ్వనాథ్ ః  అధ్యక్షా, మంత్రి గారు చెబుతూ గ్యాస్ వ్యవహారంలో మా పార్టీ గానీ, ఇతర పార్టీలు గానీ చేసిన ఆందోళన గురించి ప్రభుత్వం దృష్టికి వచ్చిందని చెప్పారు.  కానీ దానిపై చర్యలు ఎప్పటిలోగా తీసుకోబోతున్నారో చెప్పలేదు. దానిపై లోతుకు  వెళితే చాలా ఇబ్బంది అని అన్నారు.  మనం లోతుకి వెళ్లం కానీ రిలయన్స్ వాళ్లు చాలా లోతుకి వెళ్లి గ్యాస్ పట్టుకుపోతున్నారు. ఇది మీ దృష్టికి వచ్చిందా? అదేవిధంగా గౌరవ సభ్యులు జయప్రకాశ్ నారాయణ్ గారు చెప్పినట్లు ఏపి జెన్‌కో  అత్యున్నత ప్రమాణాలతో నడుస్తూ  జాతీయ  అవార్డు కూడా సంపాదించుకున్నటువంటిది.  మంత్రి గారు ఇంచుమించు అన్నీ ప్రైవేటు ప్రాజెక్టుల గురించే చెప్పారు..  ప్రైవేట్ ప్రాజెక్టుల ద్వారా కాకుండా ఏపిజెన్‌కో ద్వారానే ఎందుకు చేయించకూడదని నేను అడుగుతున్నాను.  ఎందుకంటే ఏపిజెన్‌కోకు మంచి అనుభవం ఉంది, మంచి నైపుణ్యం ఉంది. అదేవిధంగా construction, operation and maintenance  లో ఎంతో పేరు తెచ్చుకున్న ఈ ఏపిజెన్‌కో ద్వారానే ఈ గ్యాస్ ఆధారిత ప్రాజెక్టులను చేపట్టినట్లైతే బాగుండేదని తెలియచేస్తున్నాను. ఎక్కడైతే బొగ్గు లభిస్తుందో అక్కడ బొగ్గు ఆధారిత, ఎక్కడెతే నీరు లభిస్తుందో అక్కడ నీటి ఆధారిత ప్రాజెక్టులు పెడుతున్నారు.
ఉ.9.00

మాకు పోలవరం లెఫ్ట్ బ్రాంచ్ కెనాల్ వస్తుందని అంటున్నారు.  ఇక్కడ సముద్రంలో గ్యాస్ వస్తుంది. ఈ రెండింటికీ సంబంధించి ఈ గోదావరి జిల్లాలలో జెన్కో ద్వారా ప్రాజెక్ట్ స్థాపితం చేయాలని నేను కోరుతు న్నాను.   ఈ కె.జి. బేసిన్ వ్యవహారంలో స్పష్టమైన వైఖరి చెప్పాలి.   అలాగే ఆంధ్రప్రదేశ్ పెట్రోలియం కార్పోరేష న్‌ను ఏర్పాటు చేసి, రేటు ఫిక్సేషన్‌లో గానీ, ఎలాట్‌మెంటులో గానీ మన రాష్ట్ర అవసరాలు తీర్చడానికి తప్పనిసరిగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.   ముఖ్యంగా మహిళలు, రైతులు బాగా  ఎదురు చూస్తున్నారు.  మనకు ఇక్కడ బాగా గ్యాస్ వస్తుంది కాబట్టి మనకు  కంటిన్యుయస్‌గా ఉచితంగా క్వాలిటీ విద్యుత్ వస్తుందని, ఇక్కడ గ్యాస్ పడుతోంది  కాబట్టి మాకు గ్యాస్ కనెక్షన్ పైపులైను ద్వారా వంద రూపాయలకే వస్తుందని ఆశిస్తున్నారు.

శ్రీ జి. మల్లేష్ (బెల్లంపల్లి)ః  అధ్యక్షా, మన రాష్ట్రంలో ఉన్నటువంటి గ్యాస్ ఆధారిత పరిశ్రమలకు గ్యాస్‌ను సప్లై చేయడానికి, అదే విధంగా ప్రజలకు ఇవ్వవలసిన బాధ్యత ప్రభుత్వం మీద వుంది.   ఉన్న గ్యాస్ నిర్వహణలో ప్రభుత్వ విధానాలు లోపభూయిష్టంగా వుండడం వల్ల ప్రజలు ఆశించిన విధంగా గ్యాస్ సప్లై దొరకక, దానికి సరైన ఏజన్సీని ఇప్పటికీ నిర్ణయించకపోవడం వల్ల  ప్రజలలో తీవ్రమైన ఆందోళన  వుంది.   దీన్ని యుద్ధ ప్రాతిపదిక మీద పరిష్కారం చేయవలసిన బాధ్యత ప్రభుత్వం మీద వుంది.   కావున ప్రభుత్వం స్పందించి చర్య లు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ జె. రంగారెడ్డి (మిర్యాలగూడ)ః  అధ్యక్షా, ఇప్పటికే మనకు వాటర్  లేకపోవడం వల్ల  దాని మీద ఆధా రపడి  విద్యుత్‌ను  ఉత్పత్తి చేస్తున్న పవర్ స్టేషన్స్ నడిచే పరిస్థితి లేకుండా పోతోంది.   యన్‌టిపిసి కి ఇప్పటికీ నీళ్లు లేకపోవడం వల్ల మహారాష్ట్రను బతిమాలవలసిన పరిస్థితి వస్తోంది.   బొగ్గు కూడా మన రాష్ట్రంలో రోజురో జుకూ తగ్గిపోతోంది.   ఇప్పుడు మనకు గ్యాస్ అన్నది ప్రకృతిపరంగా వచ్చిన సంపద కాబట్టి మన రాష్ట్ర అవస రాలు తీరే విధంగా మనం చర్యలు తీసుకోవాలి.  మన రాష్ట్రంలో పడిన గ్యాస్‌ను ఇతర రాష్ట్రాలకు  తరలిస్తున్నారు.

అదేవిధంగా మన రాష్ట్రానికి రావలసిన నీటిని బయటి రాష్ట్రాల వాళ్లే వాడేసుకుంటున్నారు. కాబట్టి మన రాష్ట్రంలో పడిన గ్యాస్‌ను బయటి రాష్ట్రాలకు పోకుండా దాని గురించి మనమందరమూ ప్రత్యేకంగా ఆలోచించి మన గ్యాస్‌ను మన రాష్ట్ర అవసరాలు తీరే పద్ధతిలో కేంద్ర ప్రభుత్వం మీద బలమైన ఒత్తిడి తీసుకొచ్చి మనకు న్యాయం జరిగేలా చూడాలి. రిలయన్స్ వాళ్లు పెత్తనం చేయకుండా ప్రభుత్వమే పెత్తనం చేయాలి, ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకోవాలి. చట్టపరంగా ఆలోచించి, ఆ రకంగా మనం ఎక్కువగా వాడుకునే విధంగా ప్రయత్నం చేయాలని కోరుతున్నాను.

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, గౌరవ సభ్యులు నరేంద్రకుమార్‌గారు మాట్లాడుతూ, అసలు వీటన్నింటికీ కలిపి ఎంత గ్యాస్ కావాలని అడిగారు. 80 MCMD కావాలని ఎస్టిమేషన్ తయారుచేయడం జరిగింది. ఈ గ్యాస్ ఎలోకేషన్‌ను కేంద్రప్రభుత్వం చేస్తుంది. నేను మనవి చేసేదేమంటే, ఒక కేబినెట్ కమిటీ వుంది, ఆ కేబినెట్ కమిటీయే ఈ ప్రాజెక్టులను తీసుకుని, ఏ ప్రాజెక్టుకు ఎంత ఇవ్వాలన్నది వాళ్లే ఫైనలైజ్ చేస్తారు. అయితే దురదృష్టవశాత్తు దీనిపై ఇప్పటికే రెండు కేసులు కోర్టుల్లో వ్యాజ్యాలున్నాయి. ఒకటి – యన్‌టిపిసి, రెండు – రిలయన్స్ ఎనర్జీ . అనిల్ అంబానీ, ముఖేష్ అంబానీ వీరిద్దరి అన్నదమ్ముల మధ్య కూడా కేసు కోర్టులో వుంది, గవర్నమెంటువైపు నుంచి కూడా వుంది. ఏమున్నప్పటికీ కూడా ఈ కోర్టు తీర్పులు వస్తే గానీ స్పష్టత రాదు. ఎ.పి. జెన్కో విషయం గీతమ్మగారు, మరొక ఇద్దరు ముగ్గురు చెప్పారు. It is true, A. P. Genco చాలా మంచి సర్వీసు చేస్తున్న గవర్నమెంట్ ఆర్గనైజేషన్. గతంలో ఒక పదేళ్లు మనం దాన్ని తెరవకుండా, దానికేమీ ప్రాజెక్టులు ఇవ్వకపోవడంతో అది మూత పడింది. దాన్ని మళ్లీ ఇప్పుడు రివైవ్ చేసి కరీంనగర్ జిల్లాలో 2001 మెగావాట్ల ప్రాజెక్టును ఇవ్వడం జరిగింది. అలాగే number of coal based thermal power projects ను జెన్కో టేకప్ చేస్తోంది. మనం ఇతర ప్రైవేటు పరిశ్రమల ఆధారపడేకంటే కూడా జెన్కోను మనం సపోర్టు చేసి దాని ద్వారా ప్రాజెక్టులు చేపట్టాలనే స్పష్టమైన అవగాహనతో ఈ ప్రభుత్వం వుంది. అందువల్ల జెన్కోను నిర్లక్షం చేసే సమస్యే లేదు. సంపూర్ణంగా ఈ ఆర్గనైజేషన్‌ను నడుపుకుంటాం . రంగారెడ్డిగారు మరియు ఇతర మిత్రులు మాట్లాడుతూ, మన గ్యాస్‌ను ఇతర రాష్ట్రాల వాళ్లు తరలించుకపోతున్నారు, ఆ గ్యాసంతా మనకే రావాలి, మనమే తీసుకోవాలన్నారు. అధ్యక్షా, ఫెడరల్ సెటప్‌లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సంబంధాలు సవ్యంగా వుండాలి. అక్కడ యుపిఏ ప్రభుత్వం వుందా, యన్‌డిఏ ప్రభుత్వం వుందా అన్నది ప్రధానం కాదు. ఎవరు గవర్నమెంటులో ఉన్నప్పటికీ కూడా రాష్ట్రం తన హక్కులను రాజ్యాంగ సూత్రాలకు లోబడి కేంద్రానికి వివరించాలి. కేంద్రం దాన్ని కన్సిడర్ చేసేలా మనమందరమూ ప్రయత్నం చేయాలి. ఆ ప్రయత్నంలో ఏమాత్రం లోపం లేదు సరికదా, గతంలో గుజరాతు నుంచి చీఫ్ మినిష్టర్ వచ్చి ఒక మాట అన్నారు. ఇక్కడికి మేము వచ్చి , మేము బిడ్స్‌లో పార్టిసిపేట్ చేసి, ప్రభుత్వ సంస్థయిన గుజరాతు కార్పోరేషన్ తరపున తీసుకపోతుంటే ఇక్కడ వున్న ప్రభుత్వం మెదలకుండా ఉండిపోయిందని కొంచెం తీవ్రమైన మాట అన్నారు. సరే, నేను దాని జోలికి వెళ్లడం లేదు. మనందరి ఆలోచన వున్నట్లుగానే లేటెస్ట్‌గా ఈ ప్రభుత్వం కూడా ఆలోచించింది. మన ఆఫ్‌షోర్‌లో వున్నటువంటి గ్యాస్‌కు సంబంధించి మళ్లీ ఎప్పుడైనా బిడ్స్ వచ్చినపుడు మనం కూడా పార్టిసిపేట్ చేయడానికి వీలుగా A.P. Gas Infrastructure Corporation was started recently. దీనిలో జెన్కోకు 49 శాతం షేర్, ఎపిఐఐసి కి 51 శాతం షేర్ వుంటుంది. మనకున్న కొరతను తీర్చడానికి ఈ కార్పోరేషన్‌ను ప్రారంభించుకున్నాం . నెక్స్ట్ ఏమైనా బిడ్స్ వస్తే ఆలోచిస్తాం . అయితే దీంట్లో కూడా కొంచె టెక్నికాలిటీ వుంది. గ్యాస్ కనుక్కొని బిడ్స్ పిలిచినపుడు మనం కూడా పార్టిసిపేట్ చేసి తీసుకుంటే కూడా, అక్కడి నుంచి వెలికి తీసిన గ్యాస్ మీద మనకు అథారిటీ లేదు. పంపిణీ అంతా కూడా గవర్నమెంట్ ఆఫ్ ఇండియానే చేస్తుంది. అందువల్ల కార్పోరేషన్‌ను స్టార్ట్ చేసి పలు రకాలుగా ఆలోచించి, రాష్ట్రానికి ప్రయోజనకరంగా వుండే

రీతిలో మనం బిడ్ చేసి తీసుకంటే, డ్రిల్ చేసి పైకి తీసుకరావడం మన వంతు, వచ్చినటువంటి గ్యాస్‌ను పంపిణీ చేసేది గవర్నమెంట్ ఆఫ్ ఇండియా అయితే మనకు ఉపయుక్తంగా వుంటుందా లేదా అనే ఆలోచన వున్నప్పటికీ కూడా let us not lag behind అని కార్పోరేషన్ కూడా స్టార్ట్ చేశాం . తప్పకుండా ఆంధ్రప్రదేశ్ అవసరాలకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరాం . ముఖ్యమంత్రిగారు కేంద్రంతో ... మాకు ఇవ్వకపోతే మేము అడ్డుపడతానే పద్ధతిలో కాదు కానీ, గట్టిగా ఒత్తిడి తీసుకొస్తున్నారు. పైపు లైనంతా మా ల్యాండ్ మీదుగానే వెళుతోంది, గ్యాస్ ఫైండింగ్స్ అన్నీ కూడా మాకు దగ్గరలో వున్న ఆఫ్‌షోర్‌లో వున్నాయి, చట్టరీత్యా ఆఫ్‌షోర్‌లో వున్న డిపాజిట్స్ ఏమున్నప్పటికీ కూడా కేంద్ర ప్రభుత్వానికే చెందుతాయి అన్నప్పటికీ కూడా, కొంచెం నైతికంగా ఆలోచించండి, మా ప్రాంతంలో గ్యాస్ దొరుకుతోంది, మా రాష్ట్రం గుండా పైపు లైన్ వేసి మీరు ఏ బాంబేకో, గుజరాతుకో, ఢిల్లీకో ఈ గ్యాసును తీసుకెళితే న్యాయం కాదనే మాటను పలు పర్యాయాలు స్వయంగా ముఖ్యమంత్రిగారు ప్రధాన మంత్రిగారికి చెప్పి గట్టిగా ఒత్తిడి చేస్తున్నారు. వారి ప్రయత్నం తప్పకుండా సఫలీకృతం అవుతుంది. అవుతుందనే విశ్వాసంతో ఈ 9 గ్యాస్ బేస్డ్ స్టేషన్స్‌కు , కేబినెట్ సబ్‌కమిటీ ఏర్పాటు కాగానే, సాధ్యమైనంత త్వరలో ఎలాట్‌మెంటు వస్తుందనే సంపూర్ణమైన విశ్వాసంతో వున్నాం .

ఉ 9.10

శ్రీ యన్. చంద్రబాబు నాయుడు ః అధ్యక్షా, మామూలుగా ఎక్కడైనా గానీ ఒక నేచురల్ రిసోర్స్ వచ్చినప్పుడు అది ఆ రాష్ట్రంలో గానీ, ఆ ప్రాంతంలో గానీ ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వవలసిన అవసరం వుంది. దీనిని ముఖ్యమంత్రి గారు, మంత్రి గారి దృష్టికి తీసుకువచ్చాము. ఈ రోజు 1,2 విషయాలు రోశయ్య గారు మాట్లాడుతున్నారు. Controversy చేయమంటేనే ఒక విషయం చెప్పాలి. ఈరోజు ఇది గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఆఫ్-షోర్‌లో ఎక్స్‌ప్లోర్ చేస్తారు. ఆన్-షోర్‌లో చేస్తే ట్యాక్స్‌లో మాత్రం మనకు వస్తుంది. మేము అన్నట్లుగా ఈరోజున పాలసీలు మార్చుకుంటున్నారు. కేంద్రంలో ఆ రోజున యన్‌డిఏ గవర్నమెంటు వుంది. వాళ్లకు ఓయన్‌జిసి ఆర్గనైజేషన్ వుంది. వాళ్లు ఎక్స్‌ప్లోర్ చేసి వుండవచ్చు, చేయలేదు. ఇప్పుడు కూడా చాలా కంపెనీలలో మీరు డిస్-ఇన్‌వెస్ట్‌మెంట్ చేస్తున్నారు, అది గవర్నమెంట్ ఆఫ్ ఇండియా పాలసీ. ఇప్పుడే మీరు చెప్పిన దానిపైన ఒకవేళ గ్యాస్ వచ్చినా మళ్లీ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఎలోకేట్ చెయ్యాలి. కాబట్టి అది ఎంతవరకు ఎలోకేట్ చేస్తుంది? ఆ సమస్య వుంటుందని మీరే ఒప్పుకున్నారు. అవన్నీ దృష్టిలో పెట్టుకున్నప్పుడు ప్రభుత్వాలు over a period of time వ్యాపారాలు చేయకూడదనే ఉద్దేశ్యంతోనే గవర్నమెంట్ ఆఫ్ ఇండియా గానీ, స్టేట్ గవర్నమెంట్‌లు గానీ ఒక పద్ధతి ప్రకారం మనం ముందుకు పోతున్నాము. అది జరిగింది తప్ప ఇంకొకటి కాదు. అయితే మనందరి మీద ఇంకొక మాట కూడా అన్నారు మీరు. జెన్‌కో విషయం మాట్లాడారు. జెన్‌కో విషయంలో ఆ రోజు గ్యాస్ బేస్‌డ్ కాకుండా కోల్ బేస్‌డ్ వుంటే మనం అన్నీ ఎక్స్‌పాన్షన్‌కు పోయాము. ఆ విధంగా చాలా ప్రాజెక్టులు చేపట్టాము. యన్‌టిపిసి అయితే మనకు కోల్ బేస్‌డ్ వుందని ఒప్పించాము. మామూలుగా గవర్నమెంట్ ఆఫ్ ఇండియా అధ్యక్షా, యన్‌టిపిసి ఎప్పుడు కూడా నాలుగు రాష్ట్రాలకు డివైడ్ చేస్తారు. ఇప్పుడు కూడా యన్‌టిపిసిలో 500 మెగావాట్స్, 1000 మెగావాట్స్ ఇటీవల వస్తే మూడు రాష్ట్రాలకు డివైడ్ చేశారు. ఆ రోజు మాత్రం 1040 మెగావాట్స్ ఒక్క ఆంధ్ర రాష్ట్రానికే డెడికేటెడ్ ప్రాజెక్ట్‌గా తీసుకువచ్చాము. కాస్ట్ కూడా తక్కువ వుంది. నేను ఈ విషయాల దృష్ట్యా మిమ్ములను కోరేది మీరేమైనా గవర్నమెంట్ ఆఫ్ ఇండియాకు చెప్పి యన్‌టిపిసికి ఒక వెయ్యో, రెండు వేలో మనకు ఎంత కావాలో వాళ్లను టేకప్ చేయమని అది కూడా dedicated in Andhra Pradeshగా పెట్టగలిగితే ఆ పవర్ మనకు వస్తుంది. ఏపిజెన్‌కో కూడా గ్యాస్ తీసుకొనడానికి అవకాశం వుంది. గ్యాస్ వాళ్లు కూడా చెబుతున్నారు abundant gas వుందని. అయితే మనం ఈ రోజున ఆలోచించవలసింది మన రాష్ట్రానికి సంబంధించినంత వరకూ మన అవసరాలు తీర్చవలసిన అవ

సరం వుంది. ఒకటి పవర్ జనరేషన్ గానీ, సిమెంటు ఫ్యాక్టరీలకు గానీ, పరిశ్రమల అభివృద్ధికి గానీ ఎంత గ్యాస్ కావాలో ఎస్టిమేషన్ చేశారా? దానికి మీరు అడిగారా? రెండవదేమిటంటే డొమెస్టిక్. మన రాష్ట్రంలో ఇళ్లకు గ్యాస్ ఇవ్వగలిగితే అది టౌన్స్‌కు అన్నిటికీ కూడా పైపులైన్ ద్వారా ఇవ్వవచ్చు. రిమోట్ ఏరియాలు అయితే గ్యాస్ సిలిండర్ ద్వారా ఇవ్వవచ్చు. ఇది ఇవ్వగలిగితే అనేక లాభాలు వున్నాయి. ఎన్విరాన్‌మెంట్ మీద చాలా ప్రభావం వుంటుంది. ఫారెస్ట్ గానీ, వుడ్ గానీ ఇవన్నీ తగ్గిస్తే చాలావరకూ ఉపయోగం వుంటుంది. కుకింగ్ కూడా చాలా ఈజీ అవుతుంది. అన్ని గ్రామాలకు ఇచ్చేదానికి మనం అడిగామా? ఈ రోజు ఆఫ్-షోర్ గానీ, ఆన్-షోర్ గానీ గవర్నమెంట్ ఆఫ్ ఇండియాకు సంవత్సరానికి ఎంత ఇన్‌కం వస్తుందో మీరే చెప్పాలి. పీక్‌కి వెళితే నలభై వేల కోట్లు దగ్గర,దగ్గరగా వస్తుందని ఎస్టిమేషన్ చేస్తున్నారు, అది వాస్తవమా? అయినప్పుడు మన దగ్గర ఆఫ్-షోర్‌లో వచ్చినా, ఆన్-షోర్‌లో వచ్చినా అన్నీ మనమే ప్రొవైడ్ చేస్తున్నాము. వాళ్లేమీ ఆకాశంలో నుండి సముద్రంలోకి దిగలేదు. వాళ్లు కాకినాడ దగ్గర వుండాలి. కాకినాడలోని రోడ్లు ఉపయోగిస్తున్నారు, అక్కడి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఉపయోగిస్తున్నారు, అన్ని వనరులూ మనం కల్పిస్తున్నాము. మేము పూర్తిగా మీకు సహకరిస్తున్నాము. మొన్న కూడా చెప్పాము. ఈ రోజున మేము ముఖ్యమంత్రి గారిని కూడా కోరుతున్నాము. మన అవసరాలకు సరిపడా గ్యాస్ ఇవ్వడానికి ఆఫ్-షోర్‌లో వచ్చిన గ్యాస్‌ను, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా కూడా వచ్చిన రాయల్టీలో 50 శాతం మనకు ఇవ్వమని చెప్పి కోరుతున్నాము. మూడవదేమంటే భవిష్యత్తులో కూడా ఈ గ్యాస్ ఇంకా ఎక్కువ వస్తుంది కాబట్టి కాస్ట్ కూడా తగ్గించాలి, ఎందుకంటే రెగ్యులేషన్ అంతా కూడా గవర్నమెంట్ ఆఫ్ ఇండియా చేతులలో వుంటుంది. కాస్ట్ తగ్గించి ఆ విధంగా సరఫరా చేయాలని కోరుతున్నాము. ముఖ్యమంత్రి గారు ముందుకు వస్తే ఒక తీర్మానం ప్రవేశపెడదాము. యునానిమస్‌గా ఆ తీర్మానాన్ని ఈ హౌస్‌లో పాస్ చేసి గవర్నమెంట్ ఆఫ్ ఇండియాకు పంపుదాము. ఆ విధంగా పంపించి గవర్నమెంట్ ఆఫ్ ఇండియా పైన వత్తిడి తీసుకువస్తే తప్ప ఇది సాధ్యం కాదు. మీరు ముందుకు రండి, రాష్ట్ర ప్రజలకు వనరులు లేవని మనం బాధపడుతున్నాము. విపరీతమైన గ్యాస్ వల్ల మనకు వచ్చిన పెద్ద వనరు ఇది. దీని వల్ల రిసోర్సెస్ బాగా పెరుగుతాయి, గవర్నమెంటుకు ఆదాయం పెరుగుతుంది. మన రాష్ట్రంలో వచ్చిన గ్యాస్‌ను గవర్నమెంట్ ఆఫ్ ఇండియాకు తీసుకువెళ్లి వాళ్ల ఎక్స్‌చెకర్‌లో మొత్తం వేసుకోవడం కరెక్ట్ కాదు. కాబట్టి మీరందరూ ముందుకు వస్తే ఇది ప్రజల సెంటిమెంటు. రాష్ట్రం అంతా ఇటీవల కాలంలో చదువుతున్నారు, టివిలలో వస్తుంది మీరు చూస్తున్నారు, పెద్ద యెత్తున పోరాడుతున్నారు. మనమందరమూ కూడా సమైక్యంగా వుండి మన రాష్ట్రానికి రావలసిన వాటా కోసం, న్యాయం కోసం కలసి పోరాడుదాం. ఈ రోజు ఇంతకు మునుపే ఒక మెంబర్ చెప్పారు. మహారాష్ట్ర, కర్నాటక వాళ్లు పైన వున్నారు, మనం క్రింద వున్నాము. కాబట్టి మనకు రావలసిన న్యాయమైన నీళ్లు రాకుండా అక్రమ ప్రాజెక్టులు కట్టుకొనే పరిస్థితికి వచ్చారు, దానిని కూడా మనం ఆపలేకపోతున్నాము. అందుకే నేను మిమ్ములను కోరేదేమిటంటే మన రాష్ట్రంలో వుండే గ్యాస్ మన అవసరాల కోసం, మన ఆదాయం కోసం గట్టిగా ఫైట్ చెయ్యవలసిన అవసరం వుంది. దానికి ముందుకు రావలసిందిగా గవర్నమెంటును నేను కోరుతున్నాను, డిమాండ్ చేస్తున్నాను.

డా కె. రోశయ్య : అధ్యక్షా, ప్రతిపక్ష నాయకులు చెప్పినటువంటి సూచనలన్నీ కూడా తప్పకుండా పరిశీలించవలసిందే. ఇంతకు ముందే నేను మనవి చేశాను. రాష్ట్ర ప్రభుత్వం అన్ని ప్రయత్నాలను చేస్తుంది. ఇక్కడ స్పెషల్‌గా ఒక గ్యాస్ కార్పోరేషన్‌ను ఏర్పాటు చేయడమే కాకుండా కేంద్ర ప్రభుత్వంతో, ప్రధానమంత్రితో నేరుగా వెళ్లి కలసి రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందంటే మీరందరూ కూడా దానిలో భాగస్తులే. రాష్ట్ర ప్రభుత్వం అంటే ప్రజలందరి తరపున. యాక్చువల్‌గా ఈ పాలసీలు ఇటీవల నాలుగైదేళ్లలో డిసైడ్ అయినవి కాదు. రాయల్టీ ఫిక్సేషన్ ఎప్పుడో జరిగింది. నేనొక మాట అంటే మీరు నన్ను అన్నారని అనుకుంటారు. ఎందుకంటే ఆ రోజు

లలో రాయల్టీ ఫిక్సేషన్ ఆఫ్-షోర్‌లో వున్నదంతా కేంద్ర ప్రభుత్వానికే వస్తుందని అన్నటువంటి రోజున అప్పుడే మీరు నలుగురిని కలుపుకొని గట్టిగా ప్రయత్నం చేసి వుంటే ఎట్లా వుండేదో? మేము ఫైట్ చేస్తున్నాము. అయితే అది కాదు, గతంలో మీరు ఢిల్లీకి పోయారు కాబట్టి అది తప్పని గానీ, ఇవాళ చేయకూడదని గానీ ......

( శ్రీ ఇ. దయాకర్ రావు నుండి అంతరాయం )

దయాకర్ రావు గారూ, మీరు ఆ నోరు పెట్టుకొని అరవకుండా వుంటే సభ చాలా ప్రశాంతంగా జరుగుతుందండీ.

శ్రీ ఇ. దయాకర్ రావు : కావాలని అంటున్నారు సర్.

( అంతరాయం )

డా. కె. రోశయ్య : చంద్రబాబు నాయుడు గారికి అన్ని విషయాలు తెలుసు. నేను ఏమి చెప్పాను? ఎవరి సూచనలను ఇచ్చినా పరిశీలనలో పెట్టుకొని చేస్తామనేది ఆలోచిస్తున్నామనే మాట చెప్పాము. అయితే సందర్భవశాత్తు వారు ఇప్పుడు ట్రై చేయాలని అంటే అసలు ఈ పాలసీ ఫ్రేం అయినప్పుడే మనం గట్టిగా అడగవలసి వుంది. ఏది ఏమైనా better late than never, చంద్రబాబు నాయుడు గారూ, ఆలస్యంగా అయినా అడుగుతున్నాము, రాయల్టీ కూడా ఇవ్వాలని గట్టిగా అడుగుతున్నాము. ఆన్-షోర్‌లో వచ్చే దానికి రాయల్టీ వస్తుంది మీకు కూడా తెలుసు. ఆఫ్-షోర్‌లో కూడా మాకు కొంత ఇవ్వాలని అడుగుతున్నాము. అన్నింటికంటే ప్రధానంగా way. ఆ పైపులైన్ మన వైపు గుండా ప్రధానంగా వెళుతూ వున్నప్పుడు మేము అంగీకరించమని పట్టుబట్టి అడ్డగించబట్టే వాళ్లు కొంచెం దిగివచ్చి మనకు కూడా ఇస్తున్నారు. గ్యాస్‌కు సంబంధించినంత వరకూ డొమెస్టిక్ సప్లయ్‌కి కూడా ఆలోచన చేయమన్నారు. మంచి ఆలోచనే. ఇప్పటికే ప్రభుత్వం ప్రాముఖ్యమైనటువంటి ఆలోచన చేస్తుంది. హైదరాబాద్ సిటీ వాస్తవంగా గ్రో అవుతున్నటువంటి సిటీలో మనం డొమెస్టిక్ గ్యాస్‌ను అంటే కుకింగ్ గ్యాస్‌ను పైపు లైన్ ద్వారా ఇళ్లకు కనెక్షన్ ఇవ్వడానికి కూడా ఆలోచిస్తే రఫ్‌గా పది వేల కోట్ల రూపాయల వరకూ రిక్వైర్‌మెంట్ వుంటుందని వింటున్నాము.

( అంతరాయం )

అందుకనే రఫ్‌గా చెప్పాను. అలాగే మధ్యలో విజయవాడ లాంటి దానికి కూడా చూస్తే 5 వేల కోట్ల రూపాయలు కావలసి వుంటుంది. ఇవన్నీ వున్నాయి. It requires investment plus time also. అయితే ఇవన్నీ మనం ఇప్పుడే ఇన్‌వెస్ట్‌మెంట్ చేసి పైప్‌లైన్ వేసి, ఆ పైప్ ద్వారా వాళ్లకు గ్యాస్ సరఫరా అయ్యేదాకా ఆగలేం. అందువల్లనే వాళ్ల దగ్గర నుండి in principle consent తీసుకొని మీ రిక్వైర్‌మెంట్ డొమెస్టిక్ అవసరాలకు కూడా ఇస్తామని కమిట్‌మెంట్ తీసుకున్న తరువాత we can proceed further.

## పరిశ్రమల నుండి కాలుష్యాల విడుదల

ప్రశ్న నెం.242(694)

సర్వశ్రీ టి. ప్రకాష్ గౌడ్(రాజేంద్రనగర్), ఎం. లింగారెడ్డి(ప్రొద్దుటూరు), రావుల చంద్రశేఖర్ రెడ్డి(వనపర్తి), పి. మహేందర్ రెడ్డి(తాండూరు), పి. సాయిరాజ్(ఇచ్ఛాపురం), మంచిరెడ్డి కిషన్‌రెడ్డి (ఇబ్రహీంపట్నం)- గౌరవనీయులైన అడవులు, పర్యావరణం, శాస్త్ర, సాంకేతిక విజ్ఞాన శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

(అ) రాష్ట్రంలోని పారిశ్రామిక ప్రాంతాల సంఖ్య ఎంత?

(ఆ) ఆ పరిశ్రమల నుండి విడుదలయ్యే వ్యర్థపదార్థాల వల్ల చుట్టుప్రక్కల ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్న విషయం ప్రభుత్వం దృష్టికి వచ్చిందా;

(ఇ) అయితే, ఈ విషయంలో ప్రభుత్వం తీసుకున్న చర్యలేమిటి?

**అడవులు, పర్యావరణం, శాస్త్ర, సాంకేతిక విజ్ఞాన శాఖ మంత్రి ( శ్రీ పి. రామచంద్రారెడ్డి ):**

(అ) ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థకు చెందిన 303 పారిశ్రామిక పార్కులు ఉన్నాయి.

(ఆ) పారిశ్రామిక పార్కులను ప్రత్యేక పారిశ్రామిక జోన్లలో నెలకొల్పడమయింది. సాధారణంగా ఇవి నివాస ప్రాంతాలకు దూరంగా వుంటాయి. అయితే, పారిశ్రామిక కాలుష్య ప్రభావాలను తగ్గించేందుకుగాను వీలైన చోట గ్రీన్ బెల్టులు, కామన్ ఎఫ్లుయంట్ ట్రీట్‌మెంటు ప్లాంట్‌లను (సిఇటిపిల) ఏర్పాటు చేయడం వంటి అనేక చర్యలను చేపట్టడమయింది. కొన్ని పారిశ్రామిక ప్రాంతాలల పరిశ్రమలు వ్యర్థపదార్థాలను విడుదల చేస్తున్నాయనే ఫిర్యాదులు ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలికి అందాయి.

(ఇ) ఫిర్యాదులు అందినపుడు, ఎపిపిసిబి అధికారులు ఆ ప్రాంతాలను తనిఖీ చేసి, వ్యర్థపదార్థాలు, నీరు, కుప్పలు, పరిసరాల గాలి, స్థాయి శాంపిళ్లను సేకరిస్తున్నారు. పరిశ్రమల మండలి నిబంధనలను ఉల్లంఘిస్తున్నట్లు కనుగొన్నప్పుడు, రెగ్యులర్‌గా మూసివేత ఉత్తర్వులు/ఆదేశాలను జారీ చేయడం ద్వారా చర్యను తీసుకోవడమయింది. దశల వారీగా పారిశ్రామిక పార్కులను ఎకో-పారిశ్రామిక పార్కులుగా మార్చడానికి సాంకేతిక సహకారం కోసం జర్మని ఏజన్సీతో (జిటిజెడ్) సహకారంతో ఏపిఐఐసి చర్యలు తీసుకుంటున్నది.

ఉ.9.20

శ్రీ టి. ప్రకాశ్ గౌడ్: అధ్యక్షా, ఇక్కడున్న శాసనసభ్యులకు, ఈ రోజు ఈ ప్రశ్న ద్వారా అవకాశం కల్పించిన నియోజకవర్గ ప్రజలకు, చంద్రబాబు నాయుడి గారికి, మీకు, అందరికీ ధన్యవాదాలు తెలుపుతున్నాను. రాష్ట్రంలో ఎన్నో ఫ్యాక్టరీలున్నాయి. ఆ ఫ్యాక్టరీల చుట్టుపక్కల ఉన్నటువంటి ప్రజలందరూ, కాలుష్యంతో, రోగాలతో ఇబ్బంది పడుతున్నారు. దీని మీద సమాచారం ఉందా? నా నియోజకవర్గంలో 448 ఫ్యాక్టరీలున్నాయి. సుప్రీంకోర్టు ఆ ఫ్యాక్టరీలను తీసివేయమని ఆదేశాలిచ్చి కొన్ని సంవత్సరాలయ్యింది. ఇప్పటి దాకా ఎన్ని ఫ్యాక్టరీలను తీసివేశారు, ఎన్ని ఫ్యాక్టరీలను ఉంచారు? మా దగ్గర పల్లెచెరువు అని ఒక చెరువు ఉంది. అది చాలా పెద్ద చెరువు. వినాయక విగ్రహాలను తెచ్చి అక్కడ నిమజ్జనం చేస్తున్నారు. అక్కడ మూడు లక్షల చేపలుండగా పొల్యూషన్ పెరిగి దగ్గర దగ్గర యాభై, అరవై వేల చేపలు చనిపోయాయి. చెరువు అంతా పాడైపోయింది. పొల్యూషన్‌తో ప్రజలందరూ ఇబ్బంది పడుతున్నారు.

సార్, ఇంకొకటి కార్మికుల సమస్య. ఫ్యాక్టరీలలో కార్మికులంతా 12 గంటలు పనిచేస్తున్నారు. నేను మొన్న ఒక అధికారిని అడిగాను. ఏమయ్యా, మీరు ఫ్యాక్టరీలో 12 గంటలు పనిచేయిస్తున్నారు. మీ రూల్స్ ఏ విధంగా ఉన్నాయని అడిగాను.

మిస్టర్ స్పీకర్ : ప్రశ్నలు అడగండి. ప్రభుత్వం నుండి ఏమి కావాలో అడగండి.

శ్రీ టి. ప్రకాశ్ గౌడ్: మన గవర్నమెంట్ రూల్ ప్రకారం, పనిచేసే కార్మికులకు రోజుకు 150 రూపాయల నుండి 180 రూపాయలు ఇవ్వాలి. ఎనిమిది గంటల డ్యూటీ చేయాలి ఒక గంట మధ్యాహ్న భోజనానికి వదలాలి. దీని మీద ఏ విధమైన చర్య తీసుకుంటున్నారు? అదే విధంగా అక్కడ పొల్యూషన్‌తో జనం ఇబ్బంది పడుతున్నారు, దాని మీద ఏ విధమైన చర్య తీసుకుంటూన్నారని మీ ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను.

శ్రీమతి బి. శోభానాగిరెడ్డి(ఆళ్లగడ్డ): అధ్యక్షా, ఈ ఫ్యాక్టరీలకు పర్మిషన్ ఇచ్చేటప్పుడు వాళ్లకు విధించిన నిబంధనలను కరెక్ట్‌గా అమలుచేస్తున్నారా లేదా అనే విషయాన్ని పరిశీలిస్తున్నారా అని మీ ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను. మా దగ్గర నంద్యాలలోని విత్తనాల ఫ్యాక్టరీకి పర్మిషన్ ఇచ్చారు. ఆ ఫ్యాక్టరీ నుండి వచ్చే వాసన వల్ల నంద్యాల పట్టణంలోని ప్రజలందరూ ఇబ్బంది పడుతున్నారు. అదే విధంగా ఆ ఫ్యాక్టరీ వదలే నీరు, వ్యర్థాలు కుందూ నదిలో కలుస్తున్నాయి. ఇవన్నీ ఆ నదిలో కలవడం వల్ల ఆ నదిలోని నీళ్లు కలుషితం అయి చేపలు చనిపోతున్నాయి. ఆ నీళ్లు తాగిన వాళ్లకు శరీరం మీద దురదలు రావడం జరుగుతుంది. ఈ విధంగా అందరూ ఇబ్బందిని ఎదుర్కొంటున్నారు. ఆ ఫ్యాక్టరీకి ఏ విధంగా పర్మిషన్ ఇచ్చారు. పట్టణానికి అతి దగ్గరగా ఈ ఫ్యాక్టరీ ఉంది. ఆ ఫ్యాక్టరీ నుండి వచ్చే వాసనను జనం భరించలేకపోతున్నారు. ఫ్యాక్టరీ నుండి వచ్చే నీరు కుందూ నదిలో కలుస్తున్నప్పటికీ అధికారులు ఎటువంటి చర్యనూ తీసుకోలేని పరిస్థితుల్లో ఉన్నారు. దీనిపై మంత్రి గారు సమాధానం ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీ యం. లింగారెడ్డి: అధ్యక్షా, ఇంగ్లీషులో ఒక సామెత ఉంది. "Progress means exchange of one nuisance for another nuisance". శరవేగంగా జరుగుతున్న పారిశ్రామికాభివృద్ధి వల్ల పట్టణాలు, నగరాలు విస్తరించడంతోబాటు, కాలుష్యాన్ని కూడా ఎదుర్కోవలసి వస్తుంది. ఇది ప్రపంచంలోని మానవాళికే కాదు, ఈ భూమి మీద ఉండేటువంటి జీవాలకు, నీటిలో ఉండే జీవాలకు కూడా ప్రాణహాని ఉంది. ఓజోన్ పొర పెరిగే అవకాశం ఉంది. దాని వల్ల యాసిడ్ రెయిన్స్ వచ్చే అవకాశం ఉంది. ముఖ్యంగా ప్లాస్టిక్ పదార్థాలను విచ్చలవిడిగా ఎక్కడంటే అక్కడ వేయడం వల్ల అది ఒక లేయర్‌గా ఏర్పడి అక్కడ చెట్లు పెరగడం లేదు. అదే విధంగా వర్షపు నీరు భూమిలోకి ఇంకిపోయి భూగర్భజల మట్టం పెరగకుండా ఈ ప్రాసెస్ అడ్డుకుంటుంది. కాబట్టి, ఈ ప్లాస్టిక్స్ వినియోగాన్ని నిషేధిస్తారా? భయంకరమైన కొన్ని విషయాలున్నాయి అధ్యక్షా. ఈ రాష్ట్రంలోని 90 శాతం ప్రజలు కృష్ణా, గోదావరి జలాలను వాడుతున్నారు. మంచిర్యాల వరకూ మాత్రమే గోదావరి నది నీళ్లు సురక్షితమైన నీళ్లు అని మిగతావి సురక్షిత నీళ్లు కావనే రిపోర్ట్ ఉంది. ఈ రాష్ట్రంలో ఏ నీటిని అయినా శుద్ధి చేయనిదే తాగడానికి లేదు. చివరికి స్నానాలకు కూడా పనికిరావనే నివేదికలున్నాయి. అంతేకాకుండా, తూర్పుగోదావరి, కృష్ణా జిల్లాలోని 36 మండలాలలోని భూగర్భ జలాలు వ్యవసాయానికి పనికి రావని నివేదికలున్నాయి. ఎయిర్ క్వాలిటీ కంట్రోల్‌కి సంబంధించి కొన్ని పరికరాలుండాలి. గాలిలో ఉండే కాలుష్యాన్ని కొలవడానికి కొన్ని యంత్రాలున్నాయి. అవి రాష్ట్రంలో ఎన్ని ఉన్నాయి? మనిషి రోజుకు ఇరవై లీటర్ల గాలిని పీలుస్తున్నాడు. మనకి ఎన్విరాన్‌మెంట్ ప్రొటెక్షన్ యాక్ట్ ఉంది. అదే విధంగా వాటర్ ప్రొటెక్షన్, ఎయిర్ ప్రొటెక్షన్ యాక్టులు కూడా ఉన్నాయి. వీటికి సంబంధించి నిబంధనలు ఉల్లంఘించిన పారిశ్రామిక వేత్తల పైన ఏ

విధమైన కేసులు పెట్టారు? వీటిని బయటికి తరలించడానికి ప్రభుత్వం ప్రత్యామ్నాయ ఏర్పాట్లను చేస్తుందా? దానికి కావలసిన మౌలిక సదుపాయాలు ఏమున్నాయని మీ ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను.

శ్రీ పి. మహేందర్ రెడ్డి: అధ్యక్షా, రాష్ట్రంలోని షాబాద్ స్టోన్ తాండురులో ఎక్కువగా దొరుకుతుంది. అక్కడ ప్రతి ఇంట్లోనూ కుటీరపరిశ్రమలు లాగ ఒక స్టోన్ పాలిషింగ్ మెషీన్ ఉంటుంది. అక్కడ నాలుగు సిమెంట్ ఫ్యాక్టరీలున్నాయి. కాలుష్యం వల్ల రకరకాల రోగాలు ప్రజలకు వస్తున్నాయి. తాండూరులో గవర్నమెంట్ ల్యాండ్ చాలా ఉంది. కుటీరపరిశ్రమలు ప్రజలు నడుపుకుంటున్నారు కాబట్టి, వాళ్లను ఒక దగ్గరకు తీసుకొచ్చి, గవర్నమెంట్ ల్యాండ్‌లో మెషీన్స్‌ని ఏర్పాటు చేస్తే బాగుంటుంది. రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాలలో కాటేదాన్, కూకట్‌పల్లి దగ్గర ఫ్యాక్టరీలున్నాయి. ప్రజలకు హాని కలిగించే ఫ్యాక్టరీలను తొలగించాలని సుప్రీంకోర్టు ఆర్డర్ ఇచ్చింది. ఎప్పటిలోగా వీటిని తీసివేస్తారని మీ ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను.

శ్రీ ఇ. రాజేందర్: అధ్యక్షా, ఆనాడు ఈ ఫ్యాక్టరీలు పెట్టేటప్పుడు అక్కడ ఇళ్లు లేవు. ఈ మధ్య కాలంలో సిటీ చుట్టుపక్కలున్నటువంటి ప్రాంతాలలో కాలనీలు వెలువడ్డాయి. అనేక సంవత్సరాలుగా అక్కడ కాలనీవాసులు ఈ ఫ్యాక్టరీలను మూసి వేయాలని కోరడం జరుగుతుంది. ప్రభుత్వం మధ్యవర్తిగా వ్యవహరించి, వాటిని మూసివేయడానికి గాను తగినంత టైమ్ ఇచ్చారు. కాని, ఎక్కడా అమలు కాలేదు. ఎన్ని కంపెనీలు అవుట్‌డేటెడ్ అయి, జనావాసాలలో ఈ కాలుష్యాన్ని వదులుతున్నాయి? వాటిని ఎప్పటి లోగా మూసివేస్తారని అడుగుతున్నాను. చాలా కంపెనీలకు పర్మిషన్ తీసుకునేటప్పుడు ఏ నిబంధనలు పెడుతున్నామో, ఆ నిబంధనలను అమలుచేయకపోవడం వల్ల, అర్థరాత్రి ఫ్యాక్టరీల నుండి వెలువడే వాసన వల్ల ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. అదే విధంగా భూగర్భజలాలు కూడా కాలుష్యమయమవుతున్నాయి. వీటి విషయంలో ఎంతమేరకు ఆ నిబంధనలను అమలుచేస్తున్నారు. అసలు ఆ డిపార్ట్‌మెంట్ సీరియస్‌గా పనిచేయడం లేదు. ఈ మధ్యకాలంలో పార్ బాయిల్డ్ రైస్ మిల్స్‌కి కూడా ఫ్యాక్టరీలు ఉన్న ఊళ్లలోనే, పర్మిషన్ ఇస్తున్నారు. అట్లాంటి వాటికి నిబంధనలను కఠినతరం చేయాలని మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

ఉ.9.30

శ్రీ జి.కిషన్ రెడ్డి (అంబర్‌పేట): అధ్యక్షా, ఈరోజు మంత్రిగారు సమాధానం చెప్పినదానిలో పారిశ్రామిక జోన్లలోని పరిశ్రమల గురించి అడిగారు. పారిశ్రామిక జోన్లలోనే కాకుండా అనేకమైన రెసిడెన్షియల్ ఏరియాలలో కూడా పరిశ్రమలున్నాయి. ముప్పై, నలభై సంవత్సరాల క్రితం ప్రారంభించిన చిన్న చిన్న ఇండస్ట్రియల్ యూనిట్ల చుట్టుపక్కల ప్రాంతమంతా ఇప్పుడు రెసిడెన్షియల్ ప్రాంతాలుగా మారిపోయాయి. ఉదాహరణకు ముషీరాబాద్ లోగాని, నా నియోజకవర్గమైన అంబర్‌పేట ప్రాంతంగాలో గానీ చుట్టుపక్కల పూర్తిగా రెసిడెన్షియల్‌గా ఏరియాగా మారిపోయింది. ఆ ప్రాంతంలోని కొన్ని పరిశ్రమలు పూర్తిగా మూతపడ్డాయి. కానీ అక్కడ ఇంకా ఉన్న కొన్ని పరిశ్రమలనుంచి విపరీతమైన కాలుష్యం విడుదలవుతోంది. మీ నాయకత్వంలో వైల్డ్‌లైఫ్ అండ్ ఎన్విరాన్‌మెంట్ ప్రొటెక్షన్ కమిటీ పనిచేస్తున్నది. దానికి సంబంధించి మనం కమిటీనుంచి అనేక సూచనలను ప్రభుత్వానికి ఇవ్వడం జరిగింది. మీద్వారా ప్రభుత్వాన్ని కోరేది ఒకటే. శాసనసభలోని వైల్డ్‌లైఫ్ అండ్ ఎన్విరాన్‌మెంట్ ప్రొటెక్షన్ కమిటీలో అనేక విషయాలపై రోజుల తరబడి చర్చలు జరిపి, తీర్మానాలు చేసి ప్రభుత్వానికి రిపోర్టును సబ్మిట్ చేయడం జరిగింది. దానిపైన ఖచ్చితంగా ప్రభుత్వం నిర్ణయాలు తీసుకొని వాటిని అమలుచేయవలసిందిగా కోరుతున్నాను. నా నియోజకవర్గంలోని అంబర్‌పేట ప్రాంతంలో భూగర్భ

జలాలు కలుషితం కావడం, వాయు కాలుష్యం జరుగుతున్నది. కావున దానిని కూడా అరికట్టవలసిందిగా మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ ఎం .రాజేష్ కుమార్ (చింతలపూడి): అధ్యక్షా, చింతలపూడి నియోజకవర్గం జంగారెడ్డి గూడెం నడిబొడ్డులో రామా డిస్టిల్లరీస్ పరిశ్రమ ఉంది. ఆ డిస్టిల్లరీకి సంబంధించి వాయు కాలుష్యం వెలువడుతుండడంతో స్థానిక ప్రజలందరూ ఎన్నో ఇబ్బందులకు గురవుతున్నారు. దీనికి సంబంధించి గతంలో కంప్లైంట్స్ ఇవ్వడం జరిగింది. ఆ కంప్లైంట్స్ మీద ఏవిధమైన పరిష్కారం దొరకకపోవడంవలన ఆ కాలనీవాసులు ఇతర ప్రాంతాలకు వెళుతున్నారు. వాయు కాలుష్యం వలన స్థానిక ప్రజలు వాంతులు, విరోచనాలు, ఇతర వ్యాధులతో బాధపడుతుండడం కూడా జరుగుతున్నది. దానికి సంబంధించి మంత్రివర్యులు తగిన చర్యలు తీసుకోవలసిందిగా మీద్వారా కోరుతున్నాను.

శ్రీ జూలకంటి రంగారెడ్డి : అధ్యక్షా, మా జిల్లాలో పార్ బాయిల్డ్ రైస్ మిల్లులు చాలా అధికంగా ఉన్నాయి. ఆసియా ఖండంలోనే అత్యధికంగా పార్ బాయిల్డ్ రైస్ మిల్లులు నల్గొండ జిల్లాలోనే ఉన్నాయి. వాటిద్వారా వచ్చే మురుగునీటి వలన ప్రజలు చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. జిల్లాలో సిమెంట్ పరిశ్రమలు కూడా ఎక్కువ ఉన్నాయి. ఒక వైపు పార్ బాయిల్డ్ రైస్ మిల్లులు, మరొకవైపు సిమెంట్ పరిశ్రమలవలన వచ్చే కాలుష్యాన్ని ప్రజలు భరించలేకపోతున్నారు. కాలుష్యం వలన పంటలు కూడా దెబ్బతింటున్నాయి. ఆయా పరిశ్రమలనుంచి విడుదలయ్యే వ్యర్థాలు భూమిలోకి ఇంకిపోవడంవలన భూగర్భ జలం కూడా కలుషితమైపోతుంది. బోర్లు వేసినా, బావులు తవ్వినా కలుషితమైన నీరు వస్తున్నాయి. ప్రజలు అనేక సందర్భాలలో అనారోగ్యానికి గురవుతున్నారు. చాలా మంది పిల్లలు, పెద్దలు అనారోగ్యానికి గురై చనిపోతున్నారు. కానీ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు మొక్కుబడిగా ఉంది. పొల్యూషన్ బోర్డులోని అధికారులు పూర్తిగా నిఘా పెట్టి పొల్యూషన్ వెదజల్లే పరిశ్రమలపై సంబంధిత అధికారులు ఆయా నిబంధనల ప్రకారం చర్యలు తీసుకొని పొల్యూషన్ కంట్రోల్ చేసేందుకు చర్యలు తీసుకోవాలి. పొల్యూషన్ కనిపెట్టే యంత్రాలను అధికారులు అసలు ఉపయోగించడంలేదు. ఉన్నతాధికారులు, వీఐపీలు వచ్చినపుడు మాత్రమే వాటిని ఉపయోగిస్తున్నారు. మిగతా సమయాల్లో వాటిని ఏమాత్రం ఉపయోగించడంలేదు. (మైక్ ఆపివేయబడింది).

మిస్టర్ స్పీకర్ : మీ దగ్గర సమాధానం సిద్ధంగా ఉండే చెప్పమని సజెషన్ చేస్తున్నాను. ఏదైనా స్పెసిఫిక్‌గా చెప్పవలసి ఉంటే if you don't have the answer. you can write to them and give answer.

డా.పి.రామచంద్రారెడ్డి : అధ్యక్షా, సభ్యులు ప్రకాష్‌గౌడ్‌గారు కాటేదాన్ పారిశ్రామికవాడ గురించి అడిగారు. ఆ పారిశ్రామిక వాడ 1974లో 250 ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటు చేయడం జరిగింది. అక్కడ 283 పరిశ్రమలున్నాయి. ఈ ప్రాంతంలో ప్రధాన సమస్య నూర్ మహ్మద్ కుంట, ప్రేమాజీపేట చెరువులలో వ్యర్థాలను చట్టవిరుద్ధంగా వదలివేయడం, పారిశ్రామిక వాడల సమీపంలో హానికరమైన ద్రవ మరియు ఘన వ్యర్థాలను చట్ట విరుద్ధంగా వదలిపెట్టడం, పారిశ్రామిక ప్రాంతం లోపల సరైన మురుగునీటిపారుదల విధానం లేకపోవడం, తగిన మౌలిక సౌకర్యాలు లేకపోవడంతో నూర్ మహ్మద్ కుంట కలుషితం కావడానికి ప్రధాన కారణం. అక్టోబర్ 2004లో సుప్రీంకోర్టు ఒక మానిటరింగ్ కమిటీని వేయడం జరిగింది. కాటేదాన్ పారిశ్రామిక వాడలో హానికర వ్యర్థాలను వదిలే పరిశ్రమల మూసివేతకు ఒక కాలపరిమితితో కూడిన కార్యాచరణ ప్రణాళికను ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి ఆమోదించింది. దానితోబాటు పొల్యూషన్ కంట్రోల్ బోర్డు గుర్తించిన యాభై

యూనిట్లను మూసివేయడం జరిగింది. వాటిలో యాభై ఎనిమిది సీసం కరిగించే పరిశ్రమలు, నాలుగు వస్త్ర, జౌళి పరిశ్రమలు, నాలుగు ప్లాస్టిక్ పరిశ్రమలు, రెండు సబ్బులు, ఒక లేస్ పరిశ్రమ ఒక వ్యర్థ నూనె యూనిట్ ఉన్నాయి. ప్రస్తుతం నూర్ మహ్మద్ కుంటకు ప్రధాన కాలుష్యం పరిసరాలలోని నివాస ప్రాంతాలనుంచి వచ్చే మురుగునీరు. దీనికోసం జూన్ 2009లో ఎస్టీపీని హైదరాబాదు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ ఏర్పాటు చేయడం జరిగింది. దానిద్వారా రోజులు నాలుగు మిలియన్ లీటర్ల నీటిని శుద్ధి చేయడం జరుగుతుంది. ఈ పారిశ్రామిక వాడ హైదరాబాదు అంతర్జాతీయ విమానాశ్రయానికి దగ్గరలో ఉంది కాబట్టి ఇక్కడ ఏపీఐఐసి ప్రత్యామ్నాయ స్థలాన్ని ఏర్పాటుచేయడానికి నోడల్ ఏజెన్సీగా ఉంది. ఇంద్రకరణ్ గానీ, పాశమైలారం పక్కనే ఇప్పటికే వస్త్ర, జౌళి పరిశ్రమలకు అనువైన స్థలాన్ని గుర్తించింది. కాటేదాన్‌లో మూసివేసిన వస్త్రపరిశ్రమకు అక్కడ స్థలాన్ని కూడా కేటాయించడం జరిగింది. బులిసెల్లి మరియు రాతంచెర్ల గ్రామ పరిసరాల్లో వంట నూనె పరిశ్రమకు కొరకు స్థలాన్ని గుర్తించడం జరిగింది. పరిశ్రమల పునరావాసం కేసు ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో పెండింగ్‌లో ఉంది.

శోభా నాగిరెడ్డిగారు నంద్యాలలో ఎస్పీ ఆగ్రోస్ మొక్కజొన్న నుంచి ఇథనాల్ తయారుచేసే ఫ్యాక్టరీ ఉందని, కాలుష్యం వెదజల్లుతుందని చెప్పారు. ఇదివరలో కంప్లైంట్స్ వచ్చిన మాట వాస్తవం . 2008లో దానిని క్లోజ్ చేయడం జరిగింది. పది లక్షల పెనాల్టీ కూడా విధించడం జరిగింది. ఇపుడు మల్టిపుల్ ఎఫ్లుయెంట్ ట్రీట్‌మెంట్ ప్లాంట్‌లో వారు వ్యర్థాలను ట్రీట్‌చేయడంతో చాలావరకు కాలుష్యం తగ్గించగలిగాం .

(కుందూ నదిలోని వ్యర్థ జలాలను పంపిస్తున్నారని శ్రీమతి శోభా నాగిరెడ్డి వ్యాఖ్యానించారు)
ట్రీట్ చేసిన తరువాతనే నదిలోకి పంపుతున్నారు. లింగారెడ్డిగారు ప్లాస్టిక్ వినియోగాన్ని నిషేధించే విషయం అడిగారు. ఇప్పటికే పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఇరవై మైక్రాన్‌ల కంటె తక్కువ మందం గల ప్లాస్టిక్ పేపర్లను, కవర్లను నిషేధించడం జరిగింది. యాభై మైక్రాన్స్ వరకు బ్యాన్ చేసే విషయం పరిశీలనలో ఉంది.

(అంతరాయం)

రంగారెడ్డిగారు సిమెంటు ఫ్యాక్టరీల వలన కాలుష్యం ఎక్కువగా ఉందని, మహేందర్‌రెడ్డిగారు వారి నియోజకవర్గంలో స్టోన్ పాలిషింగ్ యూనిట్ల వలన కాలుష్యం ఎక్కువగా ఉందని చెప్పడం జరిగింది. వాటిని నియంత్రించేందుకు మా జోనల్ ఆఫీసుల నుంచి సీఎఫ్ఓ ఇష్యూ చేసి అధికారులు అక్కడకు క్రమం తప్పకుండా ఇన్‌స్పెక్ట్ చేయడం జరుగుతుంది. రాజేందర్‌గారు పార్ బాయిల్డ్ రైస్ మిల్లుల గురించి అడిగారు. అవన్నీ కూడా సీఎఫ్ఓ ఇచ్చి స్టార్ట్ చేసేటపుడు అన్ని మెజర్స్ తీసుకున్నారా, లేదా అని పొల్యూషన్ కంట్రోల్ బోర్డు చూసిన తరువాతే లైసెన్స్ ఇవ్వడం జరుగుతుంది. కిషన్‌రెడ్డిగారు అంబర్‌పేట ప్రాంతంలో పొల్యూషన్ గురించి అడిగారు. అక్కడ పటాన్‌చెరు ఎన్విరో నుంచి పద్దెనిమిది కిలోమీటర్ల దూరం పైప్‌లైన్ వేసి అంబర్‌పేటలో ఉన్న ఎస్టీపీకి కనెక్ట్ చేయడం జరిగింది. ఎన్విరో నుంచి దాదాపు రోజుకు అయిదు వేల కిలో లీటర్లు పంపిస్తున్నారు. పటాన్‌చెరు ఎస్టీపీలో ట్రీట్ చేసిన తరువాత తిరిగి అంబర్‌పేట ఎస్టీపీలో మరొకసారి ట్రీట్ చేసి ఆ నీటిని బయటకు వదలిపెట్లడం జరుగుతుంది. అక్కడ కాలుష్యానికి సంబంధించి ఎటువంటి రిపోర్టులు ఇంతవరకు రాలేదు.

ఉ. 9.40

రంగారెడ్డి గారు కూడా రైస్ మిల్స్‌ను గురించి అడిగారు. వాటి గురించి ఇప్పటికే రాజేందర్ గారు అడిగితే సమాధానం చెప్పాము. వాటన్నింటికి లైసెన్స్‌లు ఇవ్వడం గురించి పూర్తి స్థాయిలో కాలుష్య నియంత్రణ మండలి అధికారులు పరిశీలించి ఎన్విరాన్‌మెంటల్ పొల్యూషన్‌కు సంబంధించిన కార్యక్రమాలన్నీ సరిగా చేస్తున్నారా లేదా అని ఇన్‌స్పెక్ట్ చేసి, పరిశీలించిన తర్వాతనే పర్మిషన్ ఇవ్వడం జరుగుతుంది.

ఇక లింగారెడ్డి గారు ఎన్విరాన్‌మెంట్ గురించి పర్మినెంట్ ప్రాతిపదిక మీద ఏమైనా చర్యలు తీసుకుంటున్నారా అని అడిగారు. ఇప్పటికే APIIC GTZ అని జర్మన్ టెక్నికల్ సంస్థ కో- ఆపరేషన్‌తో ఎన్విరాన్‌మెంటల్ మేనేజ్‌మెంట్ సెల్‌ను ఏర్పాటు చేయడం జరిగింది. దాని క్రింద integrated storm water, drainage system including water harvesting, recycling and re-use. ఇంకొకటి integrated waste water management system, integrated solid waste management system, Establishment of CETPs on public private partnership. Plantation and Landscaping. Promoting concepts of green buildings. Conducting environmental audits eco profits. Setting up environmental training academy. ఇందు కోసం ఇప్పటికే ఎన్విరాన్‌మెంటల్ మేనేజ్‌మెంట్ ఫండ్ క్రింద యాభై కోట్ల రూపాయలను కేటాయించడం జరిగింది.

MR.SPEAKER:- Ramesh Garu,let it be short .

శ్రీ సి.హెచ్. రమేష్(రాజమండ్రి-రూరల్):- అధ్యక్షా, చాలా మంది సభ్యులు కాలుష్యం ద్వారా వచ్చే పరిణామాల గురించి మాట్లాడటం జరిగింది. ఇది పెద్ద యెత్తున పాలసీకి సంబంధించిన విషయం. అయితే, ఈ పరిణామాలు ఎక్కడినుంచి వస్తున్నాయని ఒకసారి ఆలోచించినట్లైతే ఇండస్ట్రియలైజేషన్ ద్వారా వచ్చిన కాలుష్యానికి సంబంధించిన కాస్టును ఇంటర్నలైజ్ చేసినట్లైతే బాగుంటుంది. అభివృద్ధి చెందిన దేశాలలో ఎక్స్‌టర్నల్ కాస్టును ఇంటర్నలైజ్ చేశారు. అంటే ఎవరైతే సౌండును గాని, గాలిని గాని, నీటిని గాని కాలుష్యం చేస్తున్నారో, సంబంధిత కాస్టును వారు అనలైజ్ చేసి దానిని ఆ యొక్క కంపెనీకి అంటబెట్టారు. మన దగ్గర సొసైటీ మీద ఈ యొక్క కాస్టును వేస్తున్నారు. ఆరోగ్య రీత్యా ఇతరత్రా శబ్ద కాలుష్యం కనుక దీనికి కాస్టు ఇంత అవుతుంది, దీనిని ప్రొడక్షన్ కాస్టులో తీసుకుంటేనే తప్ప మీరు ప్రొడక్షన్ తగ్గించరు, సరైన కారణాలు తీసుకోరు కాబట్టే అభివృద్ధి చెందిన దేశాలన్నింటిలో internalization of external cost జరిగింది. అంటే polluted pay principle ఎవరైతే వాతావరణాన్ని పొల్యూట్ చేస్తున్నారో వారు ఆ కాస్టును తీసుకున్నప్పుడే సిగ్నల్స్ కరెక్టుగా పోతాయి కాబట్టి దానిని మార్చడానికి అవకాశం ఉంటుంది. కనుక దీనికి సంబంధించిన కారణాలు ఎక్కడనుంచి వస్తున్నాయని చూసినట్లైతే సంబంధిత ప్రొడ్యూసర్ దగ్గరే ఉంటాయి కాబట్టి అక్కడే మొదలు పెట్టాలి. మనం జరిగే పరిణామాలన్నింటిని దృష్టిలో పెట్టుకుని ఇక్కడ బాగు చేస్తాం, అక్కడ బాగు చేస్తాం అంటే అది మంచిదే కాని కారణాలు మాత్రం తీసుకోకపోతే అది శాశ్వతంగా ఎప్పటికీ లాభం కలుగదు. అంతే కాకుండా honouring ecological or environmental things, ఎవరైతే ఎన్విరాన్‌మెంటల్‌గా బాగా ఉన్నారో, ఎవరైతే ఎన్విరాన్‌మెంటల్‌కు కాంట్రిబ్యూట్ చేస్తున్నారో, కార్లలో వెళ్లే వారిని కాకుండా బస్సులలో వెళ్లే వారం మనం కనుక వాళ్లను హానర్ చేసినట్లైతే, వాళ్లకు రాయితీలు ఇచ్చినట్లైతే కార్లలో ఎందుకు వెళతారు? ఈ విధంగా ఎన్నో రకాలైన market oriented incentives developed counteries లలో చాలా ఉన్నాయి. కాబట్టి ఒక పాలసీ ప్రిన్సిపుల్‌గా ఎప్పుడైతే మనం పొల్యూటెడ్ పే ప్రిన్సిపుల్‌ను ప్రభుత్వానికి అమలు చేసే ధైర్యం ఉన్నట్లైతే దాని యొక్క పరిణామాలు మన ఇండస్ట్రీల మీద పడతాయి. దానికి టెక్నాలజీని మార్చవలసి వస్తుంది. ఆ విధంగా ప్రొడ్యూసర్లకు కన్స్యూమర్స్‌కు కరెక్టు సిగ్నల్స్ ఇచ్చినట్లైతే బాగుంటుందని మీ ద్వారా తెలియజేస్తున్నాను.

శ్రీ కావేటి సమ్మయ్య(సిరుపూరు):- అధ్యక్షా, సిరుపూరు నియోక వర్గం లో పేపర్ మిల్లు ఉన్నది. మా దగ్గర పెద్దవాగు అని ఒక వాగు ఉన్నది, దాని నుంచి పేపర్ మిల్లుకు కావలసిన నీటిని తీసుకొని, ఆ పేపర్ మిల్లులో వచ్చే వృథా నీరు ఏదైతో ఉన్నదో దానిని అదే పెద్ద వాగులోకి వదిలి పెట్టడం జరుగుతున్నది. ప్రతి సంవత్సరం త్రాగడానికి కూడా నీళ్ల లేని పరిస్థితులు మా సిరుపూరు నియోకవర్గంలో ఏర్పడుతున్నాయి. పేపర్ మిల్లు వారు వృథా నీటిని తీసుకెళ్లి పెద్ద వాగులో కలపడం వల్ల త్రాగు నీటి కొరకు మనుషులు, పశువులు అనేక ఇబ్బందులకు గురి కావలసి వస్తున్నది. పేపర్ మిల్లు వారు దీనికి సంబంధించి ఏం చెబుతున్నారంటే ప్రజల మంచి నీటి అవసరాల కోసం బావులను త్రవ్విస్తున్నాం, వారికి మంచి నీళ్లను ప్రైవేటుగా సరఫరా చేస్తామని, బోర్లు వేయిస్తామని చెప్పడం జరుగుతున్నది కాని బీద ప్రజలు త్రాగు నీటికి చాలా ఇబ్బంది పడుతున్నారు. ఇక సాగు నీటికి సంబంధించిన సమస్య చాలా తీవ్ర స్థాయిలో ఉంది. కాబట్టి మంత్రిగారు దీని గురించి దయచేసి సరైన చర్యలు తీసుకోవాలని మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ ఆర్. సూర్య ప్రకాష్(రాజమండ్రి): - అధ్యక్షా, ఇవ్వాళ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రధాన సమస్య ఏమిటంటే ఒకప్పుడు ఊరికి చివరన నెలకొన్న పరిశ్రమలన్ని కూడా ప్రస్తుతం ఊరు విస్తరించడతో ప్రస్తుతం ఊరికి మధ్యలో ఉండడం మూలంగా ఈ ప్రధాన సమస్య వస్తున్నది. గౌరవ మంత్రి వర్యులు తూర్పు గోదావరి జిల్లాకు సంబంధించి మొన్న ఒక సమావేశం ఏర్పాటు చేసి నిర్ణయం తీసుకున్నారు. అలాంటి నిర్ణయం రాష్ట్ర వ్యాప్తంగా కూడా తీసుకున్నట్లైతే తప్పనిసరిగా దీనికి పరిష్కార మార్గం వస్తుందని, అందువల్ల అటువంటి నిర్ణయాలు చేయమని మంత్రి గారిని కోరుతున్నాను. అలాగే రెడ్ క్యాటగిరి ఇండస్ట్రీలు ఇచ్చినప్పుడు పొల్యూషన్ కంట్రోల్ బోర్డు సరైన మార్గదర్శకాలను అమలు జరపడం లేదు. దానివల్ల ఇప్పుడు క్రొత్తగా నెలకొల్పే పరిశ్రమలన్నింటికి పొల్యూషన్ కంట్రోల్ బోర్డు సరైన మార్గదర్శకాలను తీసుకొని వాళ్లు నిర్ణయాలు ఇవ్వాలని తమరి ద్వారా తెలియపరుస్తున్నాను.

డా.పి. రామచంద్రా రెడ్డి:- అధ్యక్షా, శాసన సభ్యులు రమేష్‌గారు చెప్పినట్లు ఇప్పటికే రాష్ట్రంలో pollute pay principle ను అమలు చేస్తున్నాం. ఇండస్ట్రీలు పెట్టే దశలోనే పొల్యూషన్‌కు అయ్యే ప్రాజెక్టు ఖర్చును ఇంక్లూడ్ చేస్తున్నాము. ఎక్కడైనా కాలుష్యం జరిగితే వాళ్ల దగ్గర నుండి నష్టపరిహారం వసూలు చేసి బాధితులకు చెల్లిస్తున్నాము.

సూర్య ప్రకాష్ గారు గతంలో కూడా కాలుష్యానికి సంబంధించి ఒక ప్రశ్న వేయడం జరిగింది. ఈ మధ్యనే ముఖ్యమంత్రి గారి ఆదేశాలతో అక్కడ ఉండే రెడ్ క్యాటగిరీ ఇండస్ట్రీల వారిని, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు వారిని, ఇతర సంబంధిత శాఖల వారినందరిని పిలవడం జరిగింది. అక్కడ APIIC ని ఒక నోడల్ ఏజెన్సీగా పెట్టి అయిదు డిపార్టుమెంట్లను కలిపి డెడికేటెడ్ ఛానల్ త్రవ్వి ఇండస్ట్రీల నుంచి వచ్చే కలుషితమంతా ఆ ఛానల్‌ద్వారా సముద్రంలో వదిలే దానికోసం ఏర్పాటు చేసే విషయమై వారం రోజుల లోపల వాళ్లు రిపోర్టు కూడా ఇచ్చి మేం దానిని తయారు చేసి ప్రాజెక్టు కాస్టు ప్రిపరేషన్ కోసం ఏజెన్సీకి అప్పజెప్పడం జరుగుతుంది.

అదే విధంగా సిరుపూర్ నియోజక వర్గంలోని పేపర్ మిల్స్‌కు సంబంధించి ఈ పరిశ్రమ ట్రిబుల్ ట్రీట్‌మెంటు ప్లాంటుగా ఉన్నది. పైపులైనును ఫ్యాక్టరీ నుండి వాగు వరకు వేస్తున్నారు. ఇది రెండు నెలలో పూర్తి అవుతుంది. పైపులకు సంబంధించి పైపులైను వేయడానికి అక్కడ ల్యాండు అక్విజిషన్ ఇబ్బంది ఉన్నది.

అది పరిష్కారం అయిన వెంటనే పైపులైను డైరెక్టుగా ట్రీట్‌మెంటు చేసిన నీటిని వాగులోకి వదలడం జరుగుతుంది.

MR.SPEAKER:- ప్రశ్న సం . 243 (265)

అల్పసంఖ్యాక వర్గాలకై ప్రధానమంత్రి 15 అంశాల కార్యక్రమం

ఆంధ్రప్రదేశ్ శాసనసభ
2వ సమావేశం

ప్రశ్న నెం. 265

సర్వశ్రీ
అక్బరుద్దీన్ ఓవైసి,
ముంతాజ్ అహ్మద్ ఖాన్,
మహ్మద్ ముక్తాదాఖాన్,
సయ్యద్ అహ్మద్ పాషా ఖాద్రి,
మహ్మద్ మౌజాంఖాన్,
అహ్మద్ బిన్ అబ్దుల్లా బలాల,
మహ్మద్ విరాసత్ రసూల్ ఖాన్,
ఎం.ఎల్.ఏ.లు,

గౌరవనీయులైన మైనారిటీల సంక్షేమ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా ;

ఎ) ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంతోపాటుగా అన్ని రాష్ట్రాలలో మైనారిటీల సంక్షేమం కోసం ప్రధాన మంత్రి 15 అంశాల కార్యక్రమం అమలు అవుతుందని కేంద్రప్రభుత్వం ప్రకటించిన విషయం వాస్తవమేనా ;

బి) 2007-08 ఆర్థిక సంవత్సరం నుండి రాష్ట్రంలో ఆ కార్యక్రమాలు, పథకాలు అమలులో ఉన్న విషయం కూడా వాస్తవమేనా ;

సి) అయితే, రాష్ట్రంలో 15 అంశాల కార్యక్రమం క్రింద వివిధ పథకాల కోసం 2007-2008 ఆర్థిక సంవత్సరం నుండి కేటాయించిన బడ్జెటు ఎంత ;

డి) అయితే, సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన ముస్లిం మైనారిటీల అభ్యుదయం కోసం ప్రభుత్వం తీసుకున్న చర్యలు ఏమిటి ?

-2-

## సమాధానం

ఎ) అవునండీ.

బి) అవునండీ.

సి) మైనారిటీల సంక్షేమం కోసం ప్రధాన మంత్రి 15 అంశాల కార్యక్రమం క్రింద వివిధ శాఖలు గుర్తించి, అమలు చేసిన పథకాలను తెలియజేసే వివరణను సభా సమక్షంలో ఉంచడమయింది. ప్రధానమంత్రి 15 అంశాల కార్యక్రమం క్రింద గుర్తించిన, అమలు చేసిన పథకాలలో మైనారిటీల కోసం నిర్ధిష్టంగా బడ్జెటు ఏదీ కేటాయించ లేదు.

డి) రాష్ట్రంలోని మైనారిటీల సామాజిక, ఆర్థిక అభ్యుదయం కోసం ప్రధానమంత్రి 15 అంశాల కార్యక్రమం క్రింద గుర్తించిన పథకాలకు, మొత్తం బడ్జెటు నుండి 15 శాతం బడ్జెటును వినియోగించవలసిందిగా శాఖల వారిని మైనారిటీల సంక్షేమ శాఖ కోరింది.

(పై సమాధానం గౌరవనీయులైన మైనారిటీల సంక్షేమం, ప్రాథమిక విద్య, సర్వశిక్షా అభియాన్, గ్రంథాలయాల శాఖ మంత్రి గారి ఆమోదం పొందింది)

[illegible]

**ప్రశ్న నెం. 265 లోని (సి) అనుబంధ ప్రశ్నకు సమాధానంగా వివరాలను తెలియజేసే వివరణ.**

ప్రధానమంత్రి నూతన 15 అంశాల కార్యక్రమం ప్రకారం వివిధ పథకాలలో మైనారిటీల కోసం సమకూర్చాల్సిన వాటా.

| వరుస సంఖ్య | శాఖ | పథకాలు |
|---|---|---|
| 1. | మహిళాభ్యుదయం, శిశు సంక్షేమ శాఖ | ఎ) ఐ.సి.డి.ఎస్ పథకం<br>కిశోరప్రాయ బాలికల కొరకు జాతీయ పథకం.<br>బి) మహలన్ నగర్‌లోని కిశోరప్రాయ బాలికల<br>సి) బాలికల సంరక్షణ<br>ఎ) కిశోర శక్తి యోజన<br>సి) ప్రత్యేక పౌష్టికాహార పథకం. |
| 2. | విద్యా శాఖ | ఎ) సర్వశిక్ష అభియాన్<br>బి) కస్తూరబ గాంధీ బాలిక విద్యా పథకం<br>సి) మదర్స విద్యా ఆధునీకీకరణ<br>డి) మధ్యాహ్న భోజన పథకం<br>ఇ) నమోదు<br>ఎఫ్) బడిమానేసిన వారి రేటు |
| 3. | ఉన్నత విద్యా శాఖ | ఎ) విద్యా ప్రోత్సాహకాలు<br>బి) రాష్ట్ర ప్రత్యేక మెరిట్ స్కాలర్ షిప్‌లు<br>ఎ. మెరిట్ స్కాలర్ షిప్‌లు<br>ఎ) రాష్ట్ర మెరిట్ స్కాలర్ షిప్<br>బి) జాతీయ మెరిట్ స్కాలర్ షిప్<br>సి) తెలుగు విజ్ఞాన పారితోషికం (లేదా)<br>డి) ఉత్తమ విద్యార్థుల ఉపకార వేతనం |

-2-

| | |
|---|---|
| | బి. ఇతర స్కాలర్ షిప్‌లు |
| | ఎ) ఆర్థికంగా పేద వ్యక్తులకు స్కాలర్ షిప్‌లు |
| | బి) ప్రాథమిక బాలల కోసం స్కాలర్ షిప్‌లు |
| | సి) సాధారణ మెరిట్ స్కాలర్ షిప్‌లు ( ఆంధ్రా ప్రాంతం) |
| | డి) రియతీ స్కాలర్ షిప్‌లు ( తెలంగాణా ప్రాంతం) |
| | ఇ) సర్వీసులో మృతి చెందిన ప్రభుత్వ ఉద్యోగుల పిల్లలకు స్కాలర్ షిప్‌లు |
| | ఎఫ్) రాజకీయంగా బాధితులయిన వారి పిల్లలు, మనవులకు / స్కాలర్ షిప్‌లు మనవరాంఢ్రులకు |
| | జి) ఓరియంటల్ కళాశాల విద్యార్థుల కొరకు స్కాలర్ షిప్‌లు |
| 4. ఆరోగ్య, వైద్య , కుటుంబ సంక్షేమ శాఖ | ఎ) ఆంధ్రప్రదేశ్ పట్టణ, మురికివాడ ఆరోగ్య సంరక్షణ ప్రాజెక్టు |
| 5. గ్రామీణాభివృద్ధి | ఎ) సంపూర్ణ గ్రామీణ రోజ్‌గార్ యోజన |
| | బి) స్వర్ణ జయంతి గ్రాం స్వరోజ్‌గార్ యోజన/ షాహరి రోజ్‌గార్ యోజన |
| | సి) ఉపాధికల్పన మార్కెటింగ్ మిషన్ |
| | డి) నిర్మల గ్రామీణ యోజన |
| | ఇ) ఇంటిగ్రేటెడ్ వేస్ట్ ల్యాండ్ అభివృద్ధి పథకం |
| | ఎఫ్) వాటర్‌షెడ్ అభివృద్ధి పథకం |
| | జి) ఆంధ్రప్రదేశ్ గ్రామీణ ఉపాధికల్పన ప్రాజెక్టు |
| | హెచ్) ఇందిర ప్రభ |
| | ఐ) జాతీయ పనికి ఆహార పథకం |
| | జె) జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం |
| | కె) డి ఆర్ డి ఎ పథకాలు |
| | ఎల్) పింఛన్లు |

-3-

| | |
|---|---|
| 6) యువజనాభ్యుదయం సర్వీసులు & శిక్షణ | ఎ) నైపుణ్యాభివృద్ధి మరియు శిక్షణ<br>బి) సెట్విన్ |
| 7) కార్మిక ఉపాధికల్పన శిక్షణ & ఫ్యాక్టరీల శాఖ | ఎ) బీడి కార్మికుల గృహ నిర్మాణ పథకం<br>బి) 1961 అప్రెంటిషిప్ చట్టం క్రింద అప్రెంటిషిప్ శిక్షణ పథకం<br>సి) ఉచిత వైద్య ఆరోగ్య శిబిరాలు |
| 8) పరిశ్రమలు & వాణిజ్య శాఖ | ఎ) చిన్నతరహా పరిశ్రమలు<br>బి) చేనేత & జౌళి<br>సి) పారిశ్రామిక ప్రోత్సాహకాలు |
| 9) ఇన్ఫర్మేషన్ & టెక్నాలజి శాఖ | ఎ) జవహర్ నాలెడ్జ్ కేంద్రాలు<br>బి) క్యాంపస్ ప్లేస్‌మెంట్ మిషన్<br>సి) జవహర్ ఇంటెన్స్ కార్యక్రమాలు |
| 10) మున్సిపల్ పరిపాలన & పట్టణాభివృద్ధి శాఖ | ఎ) డి ఎఫ్ ఐ డి పథకం<br>బి) సమగ్ర గృహ నిర్మాణ / మురికివాడల అభివృద్ధి కార్యక్రమం<br>సి) స్వర్ణజయంతి శహరి రోజ్‌గర్ యోజన<br>డి) పట్టణ స్వయం ఉపాధి కార్యక్రమం<br>ఇ) పట్టణ వేతన ఉపాధి<br>ఎఫ్) జవహర్‌లాల్ నెహ్రూ జాతీయ పట్టణీకరణ |
| 11) పశుసంవర్ధక & మత్స్య పరిశ్రమల శాఖ | ఎ) హర్బల్‌ను మెరుగుపరచే పనులు - ఎగుమతుల కోసం మౌళిక సదుపాయాల అభివృద్ధి కోసం రాష్ట్ర నిధులను మంజూరు చేయడమైనవి.<br>బి) చేపలు పట్టే మహిళలకు సహాయం |

-4-

| | |
|---|---|
| 12) పంచాయతీరాజ్ శాఖ | ఎ) ఉపాధికల్పన పథకాలు ( ఇ.ఎ.ఎస్)<br>బి) గ్రామీణ పేదరిక నిర్మూలన కొరకు వెలుగు కార్యక్రమాలు<br>సి) జవహర్ గ్రాం సమృద్ధియోజన ( జె.జి.ఎస్.వై)<br>డి) ఇందిరమ్మ |
| 13) గృహ నిర్మాణం | ఎ) ఇందిర ఆవాస్ యోజన<br>బి) వాంబే<br>సి) రాజీవ్ గృహ కల్పన |
| 14) మైనారిటీల సంక్షేమం | ఎ) ప్రీ & పోస్ట్ మెట్రిక్ స్కాలర్ షిప్‌లు<br>బి) మౌలానా అబుల్ కలాం ఆజాద్ వడ్డీరహిత విద్యారుణం |

మహ్మద్ అహ్మదుల్ల,
మైనారిటీల సంక్షేమం, ప్రాథమిక విద్య,
సర్వశిక్షా అభియాన్, గ్రంథాలయాల శాఖ .

ఉ.9-50

MR. SPEAKER: Akbaruddin Owaisi Garu, single person supplementary question .

SRI AKBARUDDIN OWAISI : Hon'ble Speaker, Sir, I do not know what exactly the answer is. If you see the question and see the reply, no details have been given. I do not know why this type of answer is given. The Hon'ble Minister for the question 'a' says 'yes' and question 'b' says 'yes,' and for the question 'c' instead of giving all the details, he says 'no'.

Under the Welfare for the minorities Table, there is no specific budget. There is a specific instruction given under the 15 Point Programme that a specific budget allocation has also been made under this programme and that allocation of budget has also been transferred from Central Government to State Government for the welfare and upliftment of the minorities. In the reply of the Hon'ble Minister, the details are not there.

This is the subject for which the Hon'ble Minister is concerned for 14 Departments and it is the budget allocation and the funds which needs to be utilized. It could have been better if the Minister for Finance and the Chief Minister reply.

Even when all the details like the guidelines how it should be implemented, who is the Nodel Officer, when the meetings should be convened, reports needs to be submitted etc. but the Hon'ble Minister says that no specific funds were given.

MR. SPEAKER: I think, the funds from the State and not from the Centre. You are asking about the details of the Central funds.

SRI AKBARUDDIN OWAISI: Yes Sir, Central allocation is a must for every State. We spend the amount which is received from the Central Government. It is very clear that 15% of that amount under different heads, needs to be spent for the welfare of the minorities.

Sir, if we go into the details for the years 2006-07, 07-08, 08-09 and 9-10

I.C.D.S. – 15% should be implemented.

Sarva Shiksha Abhiyan - 15 %

Kasturba Gandhi Balika Education Scheme – 15 %

Sampoorna Grameena Rojgara Yozana,

Swarnajayanthi Gram Swarozgar Yojana/ Shahari Rozgar Yojana…

MR. SPEAKER: By this answer, there is an attachment to the question.

SRI AKBARUDDIN OWAISI: Yes. Yes. I have seen that. For all these schemes, there is an attachment to the question. What I want to bring to the notice of this House and to the Chief Minister through you is, availing this opportunity,we have received the amounts, not the State Government's share, but from the Central Government, the total grant amount for the years, 2006-07. 07-08, 08-09 and 09-10 are as follows:-

| Name of the scheme. | Grand total State Plan Outlay. (Rs. in crores) | 4 years 15% for minorities. |
|---|---|---|
| 1. ICDS | 1692.01 | 253.79 |
| 2. SSA | 2132.95 | 319.95 |
| 3. Success Scheme. | 1000.00 | 150.00 |

| | | |
|---|---|---|
| 4. KGBV | 185.76 | 27.86 |
| 5. SGSY | 112.20 | 16.83 |
| 6. SJSRY | 47.80 | 7.17 |
| 7. SGRY | 201.77 | 30.26 |
| 8. IAY | 706.25 | 105.94 |
| 9. JNNURM | 4027.93 | 604 |
| 10. I.T.I'sUpgradation. | 39.04 | 5.85 |
| TOTAL FOR 9 SCHMES. | 9,854.98 | 1,478.24. |

My question is that this amount has not been spent or might have been spent, if spent, it needs to be noted and for that we have very clear and specific guidelines. The guidelines says that State Union Territories are expected to constitute a State Level a Committee for implementation of the Prime Minister's new 15 Point Programme for the welfare of the Minorities headed by the Chief Secretary with members consisting of Secretaries and Heads of Departments, Representative from Panchayat Raj Istitutions, autonomous District Councils, 3 representatives from regular non Government Institutions dealing with the Minorities Institutions and 3 such other members considered to be appropriate by the State Government , Union Territory Administration and the Department dealing with Minorities in the State or in the Union Territory may be made the Nodel Department for monitoring the 15 Point Programme.

MR. SPEAKER: You are asking whether such a Committee was constituted.

SRI AKBARUDDIN OWAISI: Sir, I know they have not constituted the Committee. If I ask questions, the Hon'ble Minister will not be able to give the reply. Let me also take this opportunity of bringing it to the notice of the Government so that the Chief Minister can make a note of this. If not today, to-morrow, the Government can implement it, that is the reason, I am reading out the statistical information. The Committee should meet at least once in every quarter and the Department dealing with the minorities welfare programmes in the State and the Union Territory may send a progress report quarterly to the Ministry of Minorities before the 15th day of the next quarter. The Committee is not yet constituted and not a single meeting is called for . Central Government asked us a question and this would be a very embarrassing for the State Government. I went into the website of the Ministry of Minority Welfare Department, Government of India. In that all the details of funds allocated for the year 2006-07, 2007-08, 2008-9 and 2009-10 were given.

Under Indira Awaas Yojana (IAY), for Andhra Pradesh funds allocated during 2006-07 were 467.74 and achievement was Nil. For 2007-08, funds allocated were 7205.55 and achievement was 1722.94 and for 2008-09, funds allocated were 12901.17 and the achievement was 177.63 crores. From our State Government, we are giving achievement report also to the Ministry of Minority Welfare, and nowhere in the budget outcome or in the economic survey we have mentioned about the15 Point Programme. How is that? We have spent Rs. 177.63 cr under Indira Awaas Yojana for 3 years. We have given the achievement report also and this amount was released by the Ministry of Minority Welfare also. This is very important. To where this amount has gone? What are

the details of that amount? What is its head? We do not have that. Same thing under ….

MR. SPEAKER: Do you want to ask all the questions or shall I ask him to give reply?

SRI AKBARUDDIN OWAISI: Sir, I will just finish it.

MR.SPEAKER: O.K. finish it.

SRI AKBARUDDIN OWAISI: I know, it is a very tough subject for the Hon'ble Minister; he is a new Minister; I do not want …I just want to bring it to the notice of the Chief Minister and request him to make a note of it.

My submission is that my remark comes to the State Government. When you are giving an achievement report like in priority sector lending we have received Rs.105.35 cr during 2008-09 and we have also stated that we have received that amount. How many minority people have been benefited out of that ? Under Housing also, we got the money for construction of houses and we have given achievement report on this also for Rs. 10.78 crs.

Under Swaran Jayanti Shahari Rojgar Yojana, we have received an amount of Rs.306.89 cr and we have given our achievement report also. My question is, when we are receiving the money and when we are giving them the report also, why it is not figuring in the State account? Another thing is Rs.50 cr.for ITIs., the report we have submitted, in that we have submitted that 38 ITI s were selected in Andhra Pradesh and from out of them, Hyderabad has been taken care of. They have spent money on this ITI. I do not know on which ITI in Hyderabad this money was spent. This is either negligence or they do not want to do real justice to the money which they have received for the minorities. Rs.50 cr was spent in one year for the minorities. These are not my details. They are the details of the web site of the Ministry of Minority, Government of India.

I request the Hon'ble Chief Minister to constitute a Committee, if not call for a meeting . The Central Government's15 Point Programme is a very beautiful programme ,if not the Congress, who would implement this programme? I cannot expect the non-Congress Government would implement this. This is the UPA Government which has announced this programme in the year 2005 and from 2006 this is going on. I hope that Hon'ble Chief Minister will make a note of this, call for a meeting and when he is calling for a meeting, my only submission is, call for two or three Muslim Legislators and M.P. also for that meeting, so that we can explain the details as to how these programmes could be implemented.
ఉ.10.00

DR. Y.S.RAJASEKHAR REDDY(Hon'ble Chief Minister): I have already made a note in my pocket dairy. I am going to do it very soon.

MR.SPEAKER: Minister Garu,

శ్రీ మొహ్మద్ అహ్మదుల్లా సయ్యద్ : అధ్యక్షా, కేంద్ర ప్రభుత్వం స్పెషల్ అలొకేషన్ చేయలేదు. జనరల్ బడ్జెట్‌లోనే పదిహేను శాతం బడ్జెట్‌ను మైనారిటీల విషయంలో ఖర్చు చేయమని సజెషన్ చేసారు. ఇంకొకటి

చెబుతున్నాను. అక్బరుద్దీన్ చెప్పిన ప్రతి దానికి సమాధానం చెబుతాము, కమిటీ వేస్తాము. కమిటీ మీటింగ్ కూడా జరుగుతుంది.

SRI AKBARUDDIN OWAISI: Sir, through you , I would like to send these details to the Chief Minister and I request him to just look into it and call for a meeting immediately because it is pending for the last 4 years.

MR. SPEAKER: O.K. Q.No. 554, Minister for Endowments…

## టి.టి.డిచే కామన్ గుడ్ ఫండ్‌కు విరాళం

ప్రశ్న నెం. 244 (554)

సర్వశ్రీ డి. లక్ష్మీరెడ్డి రవీంద్ర రెడ్డి (మైదుకూరు), ఆర్.దామోదర్ రెడ్డి (సూర్యాపేట)- గౌరవనీయులైన దేవాదాయ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా :

అ) హిందూ దేవాలయాల పునర్నిర్మాణానికి తిరిగి విరాళంగా అందించే, సర్వశ్రేయానిధికి (సి.జి.ఎఫ్.కు) తిరుమల తిరుపతి దేవస్థానం వారు విరాళం ఇవ్వడం లేదన్న విషయం వాస్తవమేనా ;

ఆ) అయితే, అందుకు గల కారణాలేమిటి?

**దేవాదాయ, స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ మంత్రి (శ్రీ గాదె వెంకట రెడ్డి ):**

అ) లేదండీ.

ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

డా.డి. లక్ష్మీరెడ్డి రవీంద్రా రెడ్డి : రాష్ట్రంలో జీర్ణ దేవాలయాల పునరుద్ధరణకు, ప్రభుత్వం సర్వశ్రేయోనిధి ద్వారా నిధులిచ్చే విషయం వాస్తవమేనా? ఈ సర్వశ్రేయో నిధికి ఏ,ఏ దేవాలయాలు కంట్రిబ్యూట్ చేస్తాయి? ప్రభుత్వ షేర్ ఎంత అనేది రెండవది. మూడవది, ఇప్పుడు చాలా జీర్ణ దేవాలయాల పునరుద్ధరణకు సంబంధించి నిధులు లేవనే విషయంలో బిల్లులు పే చేయని విషయం వాస్తవమేనా? మరి మా జానారెడ్డి గారు అడుగుతున్నారు అడగమని. హిందూ జీర్ణ దేవాలయాల పునరుద్ధరణకి సంబంధించి నిధులు చాలా అవసరముంది. రిపేర్లు చాలా వున్నాయి. నిధుల విడుదలలో జాప్యం జరుగుతూ వుంది. అందుకని, స్పెసిఫిక్‌గా ఏ, ఏ దేవాలయాలు ఈ సర్వశ్రేయో నిధికి విరాళాలు ఇస్తున్నాయి? ఇందులో ఎవరైనా బ్యాక్‌లాగ్ వున్నారా? అనేది ఒకటి. ఇంకొకటి, హరిజనవాడల్లో గీతా మందిరాలు పెట్టాలనే ప్రతిపాదన ఒకటుండింది, ఆ ప్రతిపాదన ఏమైంది?

శ్రీ గాదె వెంకట రెడ్డి : అధ్యక్షా, కామన్ గుడ్ ఫండ్ అనేది యాక్టులో సెక్షన్ 70 క్రింద కొన్ని నిర్దిష్టమైన పద్ధతులు వున్నాయి. ఈ కామన్ గుడ్ ఫండ్ క్రింద ఒకటి.. ఎవరైతే reconstruction and renovation of Chambers. రెండవది, దూప దీప నైవేద్యం పేరుతో కార్యక్రమాలు చేపట్టడం, వేద పాఠశాలలకు సంబంధించినంతవరకు ఫైనాన్స్ చేయడం. మూడవది గీతా మందిరాలు కాదు. రామాలయం పేరుతో హౌసింగ్ కాలనీల్లో లక్ష రూపాయలు విలువగలిగిన కార్యక్రమాలు చేపట్టడం అనేవి కామన్ గుడ్ ఫండ్ క్రింద జరిగే

ప్రధానమైన కార్యక్రమాలనే విషయాన్ని మనవి చేస్తున్నాను. ఈ కార్యక్రమాలకు సంబంధించి ఇప్పుడున్న పరిస్థితులు ఏవిధంగా వున్నాయంటే, 2004 వరకు దాదాపు... 1508 ప్రపోజల్స్ వర్క్స్ శాంక్షన్ చేయడం జరిగింది. దానికి గాను, రు. 69,14,43,504 లు దీనికి సంబంధించినంతవరకు అప్పటి వరకు ఎస్టిమేషన్స్ వేయడం జరిగిందని మనవిచేస్తున్నాను. దానికి గాను, రిలీజ్ చేసింది 2004 వరకు, రు.58,41,16,594 లు. ఇంకా రిలీజ్ చేయాల్సింది రు.10,73,26,910 లు. మొత్తం రు. 69,14,43,504. ఈ విధంగా రు. 69 కోట్లకు సంబంధించి మనం బాకీలో వున్నాము. అంటే శాంక్షన్ చేసిన వర్క్స్ అన్నీ బాకీలో వున్నామని మనవిచేస్తున్నాను. అది కూడా 2004, 2005 మొదలుకొని తేదీ. 01.05.2009 వరకు 763 వర్క్స్ శాంక్షన్ చేయడం జరిగింది. కంప్లీట్ అయినవి 93 వర్క్స్ వున్నాయి. అండర్ ప్రోగ్రెస్ 234 వున్నాయి. దానికి గాను రు. 59,72,31,206 లు దీనికి శాంక్షన్ చేయడం జరిగింది. రిలీజ్ చేసింది రు. 20,07,63,860. Yet to be released ఇంకా 2004 నుండి 2009 వరకు రు.38,36,59,870 లు రిలీజ్ కావాల్సిన అవసరముంది. కాబట్టి, ఇప్పుడున్న ఫైనాన్షియల్ పొజీషన్ ఎలా వుందంటే, నేను చూసినంతవరకు రు.49,09,86,700 లు. ఇది ఈనాడు మనం దేవాలయాలకు సంబంధించినంతవరకు కమిట్‌మెంట్‌కు సంబంధించిన వ్యవహారం కూడా అని మనవిచేస్తున్నాను. అలాగే ఇంకా పెండింగులో వున్న కార్యక్రమాలను మనం చూసినట్లైతే, దాదాపు రు.34 కోట్లకు ఇంకా మనం శాంక్షన్ చేసి డబ్బు రిలీజ్ చేయాల్సిన అవసరమున్నది. అలాగే, ఈ రామాలయాల దేవాలయాలకు సంబంధించినంత వరకు 74 ప్రపోజల్స్ పెండింగులో వున్నాయి. రు.74 లక్షలు కావాల్సి వస్తాయి..

మిస్టర్ స్పీకర్ : రైట్..

శ్రీ గాదె వెంకట రెడ్డి : ఈ విధంగా.. అంటే డీటేల్సు అడిగారు కాబట్టి, దానికి చెప్పవలసిన అవసరముంది సార్. అందువలన, మొత్తం మీద ఈనాడు మనకు కావాల్సింది..

శ్రీ జి. కిషన్‌రెడ్డి : మంత్రి గారూ.. ప్రభుత్వ బడ్జెట్ నుంచి ఎంత ఇచ్చారో చెప్పండి.. (మైకు లేకుండా)

శ్రీ గాదె వెంకట రెడ్డి : ప్రభుత్వం.. ఒక్కమాట, అందరూ తెలిసే అడుగుతున్నారో, తెలియక అడుగుతున్నారో నాకు తెలియదు గాని, బడ్జెట్ దేవాలయాలకు సంబంధించినంత వరకు ప్రభుత్వం నయాపైసా ఇచ్చే ప్రశ్నే లేదని మీకు మనవి చేస్తున్నాను. అందువలన, చెప్పించుకోవాలనే ఉద్దేశముంటే చెబుతాను, దాని విషయమేముంది. అందువల్ల, ప్రభుత్వం నయాపైసా ఇచ్చే విషయం కాదని మీకు మనవిచేస్తున్నాను. అందుకని, ఈ పరిస్థితుల్లో ముఖ్యమంత్రి గారు ఒక సమావేశం ఏర్పాటు చేసి, ఇది మనం కొంత ఆపవలసిన అవసరముంది, డబ్బు లేదు. కాబట్టి, ఫర్దర్‌గా ఏదైనా మనం శాంక్షన్ చేయదలుచుకుంటే, కొంత ఆగి చేయండనే మాటగా చెప్పడం కూడా జరిగింది. దీనికి సంబంధించినంత వరకు కలెక్ట్ కావాల్సిన అరియర్స్ చాలా వున్నాయి, కలెక్ట్ చేస్తున్నాము. అందుకు మొన్న జూన్, 22 వ తారీకున జరిగిన మీటింగ్‌లో డిసైడ్ చేసాము. దీనికి సంబంధించి ఇప్పటికే సిజిఎఫ్ స్పెషల్ డ్రైవ్ పెట్టాం. రు. 8 కోట్లు ఈ మూడు మాసాల్లోనే వసూలు చేయడం జరిగిందనే మాట మనవిచేస్తున్నాను. దీనికి స్పెషల్ డ్రైవ్ పెట్టి, ఇప్పుడు పెండింగులో వున్నవే చాలా వున్నాయి, లెక్కే లేదు. దాదాపు చాలా పెండింగులో వున్నాయి కాబట్టి, ఇదంతా లెక్క చూసేటప్పటికి, వున్న అమౌంట్ దృష్టితో చూసినట్లైతే, చాలా ఖర్చు కావాల్సిన అవసరం వుంది. టి.టి.డి. వ్యవహారం కూడా

మనం ఆలోచించాల్సిన అవసరం వుంది. ఈ టి.టి.డి. వ్యవహారంలోకి వస్తే, మెయిన్ పాయింట్ 1997 వరకు, సంవత్సరానికి రు. 50 లక్షలు ఇచ్చేది.

(ఈ సందర్భంలో టి.టి.డి.పై చర్చ వుంది కదా సార్, అప్పుడు మాట్లాడవచ్చు – అంటూ తెలుగుదేశం పార్టీకి చెందిన గౌ. సభ్యులు గౌ. సభాపతి గారికి గుర్తు చేసారు.)

మిస్టర్ స్పీకర్ : చర్చలో మాట్లాడుకుందాం మినిస్టర్ గారూ..

శ్రీ గాదె వెంకట రెడ్డి : 1991 నుంచి 2004 వరకు కూడా రెండుకోట్ల ఇరవై లక్షల రూపాయల కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరిగిందని కూడా మనవి చేస్తున్నాను. యాక్టు అమెండ్ అయిన తరువాత సంవత్సరాదాయంలో 3 శాతం కంట్రిబ్యూషన్ చెప్పడం జరుగుతోంది. తరువాత 2008 నుంచి దీన్ని 5 పర్సెంట్ వసూలు చేయడం జరుగుతుంది. అందువల్ల, ఈనాడు తిరుపతి దేవస్థానానికి సంబంధించినంతవరకు 2003-2004 వాళ్లు మామూలుగా లంప్సమ్‌గా కడుతున్నారు తప్పితే, డిమాండు ఏమో 2004-2005 లో రు. 10 కోట్ల 30 లక్షలు వుంటే, వాళ్లు కట్టింది రు. 5 కోట్లు. 2005-2006 లో రు. 10 కోట్ల 46 లక్షలు డిమాండు వుంటే, రు. 5 కోట్లు కట్టారు. 2006-2007 లో రు. 11 కోట్ల 47 లక్షలు డిమాండు వుంటే 3 శాతం లెక్కన రు. 5 కోట్లే కట్టారు. 2007-2008 లో రు. 14 కోట్ల 46 లక్షలు ఇవ్వాల్సి వస్తే, రు. 5 కోట్లే కట్టారు.
ఉ.10.10

2008-09లో రూ.30 కోట్ల 42 లక్షలు డిమాండైతే ఇప్పటికి కట్టింది రూ.3 కోట్లని మనవిచేస్తున్నాను. అందువలన మాకు తిరుపతి దేవస్థానం వాళ్లు బాకీ రూ.55 కోట్లు సీజీఎఫ్‌కి కట్టవలసిన అవసరవుందని మీకు మనవిచేస్తున్నాను. ముఖ్యమంత్రిగారి దృష్టికి కూడా తీసుకుపోయాం, ముఖ్యమంత్రిగారు కూడా మొన్న జరిగిన మీటింగ్‌లో ఈఓగారికి కూడా చెప్పడం జరిగింది. ఈ డబ్బు వస్తే, దాదాపు ఇంకొకటి కూడా మనవిచేస్తున్నాను, ఎరియర్స్ ఉన్నాయి, కరెంట్ ఎరియర్సు, పాత ఎరియర్సు కలుపుకొని రూ.27 కోట్లున్నాయి, మొత్తం రూ.82 కోట్లు ఈనాడు నిధులున్నాయి. శాసనసభ్యులిచ్చిన కార్యక్రమాలుగాని, పాతవిగాని, క్రొత్తవిగాని, ఇదివరలో ఉన్నవి గాని అన్ని శాంక్షన్ చేసి అమలు పరచాలంటే రూ.82 కోట్ల నిధి ఉంటుంది మాకు, అందరూ గనుక ఇచ్చేస్తే, తప్పక అమలుపరచడానికి ప్రయత్నం చేస్తామనే మాట మనవిచేస్తున్నాను.

డా.డి. లక్ష్మీరెడ్డి రవీంద్రారెడ్డి : అధ్యక్షా, మంత్రిగారి సమాధానంలో హిందూ దేవాలయాల పునర్నిర్మాణానికి తిరిగి విరాణంగా అందించే సర్వశ్రేయో నిధికి తిరుమల తిరుపతి దేవస్థానం వారు విరాళం ఇవ్వడం లేదన్న విషయం వాస్తవమే అంటే లేదండీ అన్నారు. మంత్రిగారు ఇప్పుడు ఇచ్చిన వారి సమాధానంలో రూ.50 కోట్లు టీటీడీ ఇవ్వాలని చెప్పారు. అంటే ఇది టీటీడీ వాళ్లు ఇవ్వాల్సి ఉంది, కాబట్టి ముఖ్యమంత్రిగారికి నా విజ్ఞప్తి ఏమిటంటే, టీటీడీ వారికి వత్తిడితెచ్చి ఈ రూ.50 కోట్లు ఇప్పించాల్సిందిగా ప్రార్థిస్తున్నాను.

శ్రీ గాదె వెంకటరెడ్డి : అధ్యక్షా, నా కోరిక కూడా ప్రభుత్వం యొక్క కోరిక కూడా తిరుపతి దేవస్థానం వాళ్లు తప్పక డబ్బు కడితేనే, దూపదీప నైవేధ్యం గానివ్వండీ, లేక రామాలయాలు కానివ్వండీ, లేకపోతే ఈ

దేవాలయాలకు సంబంధించిన జీర్ణ దేవాలయాల పునరుద్ధరణ కానివ్వండీ ఇవన్నీ జరగాలంటే ఈ డబ్బు కట్టక తప్పదు. మేం స్పెషల్ డ్రైవ్ పెట్టాం. మిత్రులందరికీ కూడా విజ్ఞప్తి చేస్తున్నాను, ఎవరి ఆధీనంలో అయితే దేవాలయాలు ఉన్నాయో, వాళ్లందరు కట్టమని మేం సర్క్యులర్ కూడా ఇష్యూ చేశాం. మిత్రులందరు సహకరించవలసినదిగా కోరుతున్నాను. అప్పుడే శాసనసభ్యులు కోరిన జీర్ణ దేవాలయాల పునరుద్ధరణ చేయడానికి అవకాశం కలుగుతుంది, కాంగ్రెస్ ప్రభుత్వంలో ఈ రామాలయాలు కట్టడానికి అవకాశం కలుగుతుంది. దూపదీప నైవేధ్యం అనే క్రొత్త స్కీం ఒకటి పెట్టాం. ఈ దూపదీప నైవేధ్యం అంటే రాష్ట్రంలో దాదాపు 15 వేల నుండి 20 వేల దేవాలయాలు ఉన్నాయి. నైవేధ్యం లేదు, పూజలు లేవు, అర్చకులకు జీతాలు లేవు. అందుకనే మన రాష్ట్రముఖ్యమంత్రివర్యులు డా.వై.ఎస్.రాజశేఖర రెడ్డిగారు 2006 సంవత్సరంలో నిర్ణయం తీసుకున్నారు. ఈ దేవాలయాలలో పూజలు నైవేధ్యాలు జరిగితేనే, రాష్ట్రం క్షేమంగా ఉంటుంది, ప్రజలు క్షేమంగా ఉంటారు కాబట్టి, నెలకు రూ.2500 అంటే రూ.1500 అర్చకుడికి, రూ.1000 మెయిటెనెన్స్‌కి ఇస్తూ, ఆ విధంగా ఇప్పుడు 3170 దేవాస్థానాలకు మేం దాదాపు ఇవ్వడం జరుగుతోంది. ఈవిధంగా నెలకు రూ.79 లక్షలు కట్టవలసిన అవసరం వస్తుందని కూడా మనవిచేస్తున్నాను. అందువల్ల నేను అందరినీ కోరేదేమిటంటే, ఇవన్నీ నడవాలంటే ఈ కామన్ గుడ్ ఫండ్ మనం వసూలు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని నేను అందరికీ మనవిచేస్తున్నాను.

## భీమా హై లెవెల్ కాలువ

ప్రశ్న నెం.245(695)

**Sarvasri /Smt Ravula Chandra Sekhar Reddy , K.Dayakar Reddy(Makthal), Smt Seetha Dayakar Reddy(Devar Kadra), A.Revanth Reddy(Kodangal) -** Will the Minister for Major Irrigation & Medium Irrigation be pleased to State:

a) The length of Bhima High Level Canal, the time by which it was proposed to be completed:
b) The details of the persons to whom contract was awarded as per Government regulations:
c) Whether the contractor has sub-let the works; and
d) Whether acquisition of land has been completed?

**Minister for Major Irrigation & Medium Irrigation (SRI PONNALA LAKSHMAIAH):**

a) There is no canal named as Bhima High Level Canal. However, the Bhima Lift Irrigation Scheme consists of two high level canals namely High Level Right Main Canal and High Level Left Main Canal with a length of 24.40 Km and 40.645 Km respectively. The work is scheduled to be completed by 30.06.2011.
b) The High Level Right Main Canal is awarded to M/s R.M.Mohite and Bhoonatnam Construction (P) Ltd (JV) and the High Level Left Main Canal is awarded to M/s V.Prabhakar Reddy Coromandal Prestrcrete Pvt Ltd.,
c) No, Sir,
d) No, Sir. However, 2396 acres of land is acquired against the required land of 2787 acres.

MR.SPEAKER: Single person supplementary any one person, one among the four of you.

శ్రీ ఆర్. చంద్రశేఖర్‌రెడ్డి : అధ్యక్షా, మంత్రిగారి సమాధానంలో బీమా హైలెవెల్ అనే పేరే లేదన్నారు. ఆయనే మళ్లీ మూడుసార్లు హైలెవెల్, హైలెవెల్ అనే పదం వాడారు, నేను అందులోకి పోవడం లేదు. ఈ సందర్భంగా ఈ బీమా ప్రాజెక్టు 2003 లో మంజూరైంది, అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ వచ్చింది. ఇది 30.09.2007కు పూర్తిచేయాలని ప్రస్తుత ప్రభుత్వం ఆలోచన చేసింది, దీనికి సంబంధించిన భూసేకరణ ఇప్పటివరకు పూర్తికాలేదన్నది మా క్వశ్చన్ సార్. దానికి మంత్రిగారు డీకి ఇచ్చిన సమాధానంలో 2787 ఎకరాలకు గాను, 2396 ఎకరాల ఎక్విజిషన్ పూర్తయిందన్నారు. మంత్రిగారికి నా రిక్వెస్ట్ ఏమిటంటే, ఒకసారి ఓల్డ్ ఎఫ్‌టీఎల్ ఉందండీ, దీంట్లో నా నియోజకవర్గానికి సంబంధించి కంభాలపూర్, శ్రీరంగాపూర్, నాగరాలా అనే మూడు గ్రామాలకు 734 ఎకరాలకు కాంపెన్సేషన్ పే చేయాల్సిన అవసరముంది, మీరు జీఓ ఇచ్చారు, డబ్బులు పే చేయలేదు, ఒక సంవత్సరం దాటిపోయిది. సీతాదయాకర్‌రెడ్డిగారి నియోజకవర్గంలో కానేపల్లి, నిర్వెన్, మనిగిళ్ల అనే మూడు గ్రామాలకు సంబంధించిన ఓల్డ్ ఎఫ్‌టీఎల్ ఉందండీ, 620 ఎకరాలకు ఒక సంవత్సరం నుండి పేమెంట్ జరగలేదు, ఆర్డర్స్ అయివున్నాయి. తరువాత ఈ ల్యాండ్ అక్విజిషన్‌లో, ఇప్పుడు సభలో ముఖ్యమంత్రిగారు కూడా ఉన్నారు, మేము ముఖ్యమంత్రిగారి దృష్టికి కూడా ప్రత్యేకంగా తీసుకుపోతున్నాము. ల్యాండ్ ఎక్విజిషన్‌లో తెలంగాణాలో ఉన్న ప్రాజెక్టులకు సంబంధించి భూములకు ఇచ్చిన పరిహారం మీద ఒక్కసారి తమరి దృష్టిపెట్టాలని, సిఎంగారిని నేను రిక్వెస్ట్ చేస్తున్నాను. అధ్యక్షా, ఈ భూముల పరిహారానికి సంబంధించి ఒక ఎకరానికి రూ.38 వేలు ఇచ్చారు. రూ.38 వేలు ఒక్క ఎకరానికి పరిహారమిస్తూ, నా దగ్గర అవార్డ్ కూడా ఉందండీ.. అవార్డ్ నెం.3.. రూ.38 వేలు ఇచ్చారు. ఇది ఎక్కడిచ్చారంటే, ముఖ్యమంత్రిగారు ఫౌండేషన్ వేసిన ప్లేస్‌లోనే, అదే శిలాఫలకం ఉన్న దగ్గర ఒక ఎకరానికి రూ.38 వేలు ఇచ్చారు. రూ.38 వేలు ఒక ఎకరానికి ఇవ్వడం, It is very meager, నేషనల్ హైవే ప్రక్కన ఉన్న భూమి అది. అదే నేషనల్ హైవే అథారిటీ ప్రధాన మంత్రి గారిచేత, రోడ్స్ కొరకు ఎక్వైర్ చేసిన ల్యాండ్‌కి ఒక ఎకరానికి రూ.2 లక్షల 50 వేలు ఇచ్చారు. ఈ రెండు భూములు కూడా ప్రక్కప్రక్కనే ఉన్నాయి. మనమిచ్చే పరిహారం రూ.38 వేలు, వాళ్లిచే పరిహారం రూ.2 లక్షల 50 వేలు, అవార్డ్ ఇచ్చే అధికారి రకరకాల సేల్ డాక్యుమెంట్లు చూశాను అంటున్నారు. మహబూబ్‌నగర్ జిల్లాలో సేల్స్ తరచుగా జరగవు. మరి ఈ సేల్ డాక్యుమెంట్స్ చూడటంగానీ.. రైతుల ఏమనుకుంటున్నారంటే.. మాకు ఈ రూ.38 వేల పరిహారం అనేది ఇది మమ్ములను పరిహసించినట్లుగా ఉంది, పరిహారంలాగా లేదని రైతులు బాధపడుతున్నారు. రాష్ట్రంలో అనేక ప్రాజెక్టులకు పెద్ద ఎత్తున కాంపెన్సేషన్ ఇస్తున్నట్లుగా కూడా వార్తలుచదువుతున్నాం. మా ప్రాజెక్టుకు సంబంధించి మా జిల్లాలో మా నియోజక వర్గంలో రూ.38 వేలు ఒక ఎకరానికి ఇవ్వడం న్యాయం కాదు. నేను మంత్రిగారి దృష్టికి ఈ అవార్డ్ కాపీని కూడా పంపిస్తాను. ఇదొకటి, తరువాత ఇందులో మూడు గ్రామాలు సబ్‌మర్జ్ అవుతున్నాయి. మూడు గ్రామాలకి సంబంధించి, ఒక గ్రామంలో పునరావాస కార్యక్రమం జరుగుతుంది, ఇంకొక గ్రామం ఇప్పుడే ప్రారంభిస్తున్నారు, మూడవ గ్రామం సీతాదయాకర్‌రెడ్డిగారి నియోజకవర్గంలో ఉన్నది, ఆ గ్రామంలొ ఇప్పటికీ భూసేకరణగాని, పరిహారానికి సంబంధించిన ఏ రకమైన చర్యలు తీసుకోలేదు. ఇదే కాకుండా, ఈ భూముల పరిహారం, ధర నిర్ణయించడంతోబాటు, సత్వరం పేమెంట్ జరగాల్సిన అవసరం కూడా ఉంది. ముందు మీరు కాంటెప్లేట్ చేసి, 2007వ సంవత్సరంలో పూర్తిచేయాల్సిన ప్రాజెక్టు, ఈరోజు 2009కి వచ్చి, ఇవాళ మంత్రిగారి సమాధానంలో 30.06.2011కి పూర్తవుతుందని చెబుతున్నారు, ఒరిజినల్‌గా 2003లో ఫౌండేషన్ వేశారు, 2007లో పూర్తవుతుందని 2005లో చెప్పారు, ఇప్పుడు 2011 అంటున్నారు. కాస్ట్ ఎస్కలేషన్ విపరీతంగా ఉంటుంది. దీని వల్ల ఈ ప్రాజెక్టుల క్రింద మరి నీళ్లు రాకపోగ, బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ల పేరు మీద శంకర్ సముద్రం, రంగ సముద్రమని రెండు పెద్ద చెరువులను వేశారు. గత 5 ఏళ్లుగా ఆ చెరువుల క్రింద నీళ్లొచ్చిన కూడా తీసేస్తున్నారు, పంటలు వేయనివ్వడం లేదు. ఎందుకంటే ప్రాజెక్టు పూర్తవుతుందనే పేరు మీద. నీళ్లను

తీసేస్తున్నారు గనుక, దాని క్రింద సాగుచేసుకునే రైతులు 5 ఏళ్లుగా పంటలేసుకోవడం లేదు. ఆ పంటలకు పరిహారమివ్వాల్సిన బాధ్యత కూడా ప్రభుత్వం మీద ఉంది. సుప్రీంకోర్టు ఆదేశాలు కూడా ఈ మేరకు ఉన్నాయి. నేను మంత్రిగారిని దీని మీద స్పందించమంటున్నాను. అదే సందర్భంలో, సింగిల్ మ్యాన్ సప్లిమెంటరీ అయినా I will forego my second supplementary, my sister will ask. నేను ఎందుకుఅడుగుతున్నానంటే, ఇది రెండు నియోజక వర్గాలకు సంబంధించిన ప్రశ్న , నేను ఒక్కడినే అడిగి వెళ్లితే బయట వేరే విధంగా ప్రజలు అనుకుంటారు. ఈయన ఎక్కువ అడిగారు, సోదరీమణిని అడగనివ్వలేదు అంటారు. I will forego my second supplementary.

మిస్టర్ స్పీకర్ : బయట అందరికీ కూడా ఈ హౌస్ రూల్స్ తెలుసండీ. I am not permitting. It is not her question. Yes Minister garu..

(ఈ సందర్భంలో శ్రీమతి సీతా దయాకర్‌రెడ్డిగారికి మాట్లాడటానికి అవకాశమివ్వవలసినదిగా శ్రీ ఆర్. చంద్రశేఖర్ రెడ్డి గారు మరికొందరు ప్రధాన ప్రతిపక్ష సభ్యులు గౌరవ సభాపతిని అభ్యర్థించసాగారు)

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : అధ్యక్షా, గౌరవ సభ్యులకు, వారు ఆందోళన చెందాల్సిన అవసరం లేకుండా, వారడిగిన సప్లిమెంటరీస్‌కి సమాధానమే కాకుండా, ఇంకా ఏమైనా ఉన్నట్లయితే తప్పనిసరిగా చర్చిస్తామనే మాట వాళ్లకు చెబుతున్నాను. ఇప్పుడు మొదటి క్వశ్చన్ గౌరవ సభ్యులు చంద్రశేఖర్‌రెడ్డిగారు ఎఫ్‌టిఎల్‌కి సంబంధించిన 734 ఎకరాలకు, అదేవిధంగా కన్నయ్యపల్లికి సంబంధించిన 620 ఎకరాలకు అవార్డ్ పాసై ఉన్నది, పేమెంట్ ఇంకా రాలేదు అనే మాట అడుగుతున్నారు. ఇప్పటికే ఒక 10 రోజుల క్రిందనే రూ.20 కోట్ల విడుదల చేయడం జరిగింది, మరో 10 రోజులలోపల అవార్డ్ అయిన భూములకు తప్పనిసరిగా పేమెంట్ వచ్చేవిధంగా చూస్తాము. ఇక మూడవ ప్రశ్న కాంపెన్సేషన్ ఎకరానికి రూ.38 వేలు మాత్రమే ఇచ్చారు, ప్రక్కనే నేషనల్ హైవే దగ్గర ఎకరానికి రూ.2 లక్షల పై చిలుకు ఇచ్చారన్నారు. ఈ ప్రభుత్వం మొదటిగా కన్సెంట్ అవార్డ్ ఎంపికతో చేశాం. ఇప్పటివరకు కన్సెంట్ అవార్డులకు కూడా ఏమైనా అభిప్రాయ భేదాలు ఉంటే, జిల్లా స్థాయిలో ఆ తరువాత రాష్ట్ర స్థాయిలో విన్నవించుకునే అవకాశాలున్నాయి. జిల్లా స్థాయిలో నూటికి నూరు శాతం పెంచేవిధంగా, రాష్ట్ర స్థాయిలో 50 శాతం పెంచేవిధంగా వెసులుబాటు కల్పించాం.
ఉ.10.20

ఈ ప్రభుత్వం మొదటగా కన్సెంట్ అవార్డ్ ఎంపికతో చేసింది. ఇప్పటి వరకు కన్సెంట్ అవార్డ్‌లో కూడా ఏమైనా భేదాభిప్రాయాలుంటే, జిల్లా స్థాయిలో ఆ తరువాత రాష్ట్ర స్థాయిలో తమ వాదనలను విన్నవించుకు నేందుకు అవకాశాలున్నాయి. జిల్లా స్థాయిలో నూటికి నూరు శాతం పెంచేవిధంగా, రాష్ట్ర స్థాయిలో యాభై శాతం పెంచేవిధంగా వెసులుబాటు కల్పించాం. ఇప్పటివరకు నాలుగు లక్షల ఎకరాలు సేకరించినప్పటికి కూడా రాష్ట్రస్థాయిలో కేవలం ఐదారు కేసులు మాత్రమే వచ్చాయి. ఇదేమైనా వుంటే తప్పనిసరిగా ప్రభుత్వం పరిశీలి స్తుంది. కానీ అక్కడ వున్న నియమ, నిబంధనలకు లోబడే కన్సెంట్ అవార్డ్ మాదిరిగానే ప్రభుత్వం చేస్తున్న సంగతిని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

నాలుగవ అనుబంధ ప్రశ్నకు సంబంధించి, ఈ ల్యాండ్ అక్విజిషన్ ఫర్ ఆర్ అండ్ ఆర్ సెంటర్ ఇంకా కాలేదన్నారు. కొన్ని వివాదాల వల్ల ఈ ల్యాండ్ అక్విజిషన్ ఫర్ ఆర్ అండ్ ఆర్ సెంటర్ ఏదైతే వుందో దాని గురించి సభ్యులు ప్రస్తావిస్తున్నారో, దాన్ని వారి కోరిక మేరకే త్వరలోనే ప్రభుత్వం పూర్తిచేసే అవకాశం వుంది. గతంలో నిర్ణయించిన ప్రదేశానికి వాళ్లు పోయే పరిస్థితి లేరు కాబట్టి క్రొత్త ప్రదేశంలో భూ సేకరణ చేయాల్సిన

అవసరముందని ప్రభుత్వం గుర్తించింది. దాన్ని తప్పనిసరిగా చేస్తాం. అదే విధంగా సభ్యులు క్రాప్ కాంపెన్‌సేషన్ గురించి కూడా అడుగుతున్నారు. ఆ విషయాన్ని నేను అధికారులతో మాట్లాడి, అవసరమైన చర్యలు తీసుకునే విధంగా, మిగితా ప్రశ్నలకు అనుమానాలు తీర్చే విధంగా, కావాలంటే అసెంబ్లీ సమావేశాలనంతరం ఆ విషయా లను వాళ్లతో కూడా చర్చిస్తానని గౌరవ సభ్యులకు సభాముఖంగా తెలియజేస్తున్నాను.

MR. SPEAKER: You meet all the three Members. Revanth Reddy garu, who is the signatory, Dayakar Reddy garu and Smt. Seetha Dayakar Reddy garu and discuss with them about this issue.

**Question No. 76 is withdrawn at the request of the Member. Next Question No. 271**.

(Interruptions)

## అనంతపురం జిల్లాకు తుంగభద్ర నీరు

ప్రశ్న నెం**. 247 (271)**

**Sri S. Sailajanath** - Will the Minister for Major Irrigation and Medium Irrigation be pleased to state;

a) Whether there is any proposal with the Government to allocate the share of Pulivendula in Thungabhadra Waters to Anantapur District after completion of Gandikota Reservoir and;
b) If so, the details thereof?

**Hon'ble Minister for Major and Medium Irrigation (Sri Ponnala Laxmaiah):**

a) No, Sir.
b) Does not arise.

డా ఎస్.శైలజానాథ్: అధ్యక్షా, ఇది ఒక విన్నపం. మా జిల్లా తరుపున గౌరవ ముఖ్యమంత్రిగారికి ఒక విన్నపం. కేవలం మన ప్రియతమ నాయకుడైన డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డి గారి నాయకత్వంలోనే మా జిల్లాకు మేలు జరుగుతుందనే ఆశ వుంది. ఇప్పటికే మా జిల్లాలో యుద్ధ ప్రాతిపధిక పద్ధతిపైన పి.ఎ.బి.ఆర్. డ్యామ్‌కు పది టి.ఎం.సి.ల నీటిని డైవర్ట్ చేసిన గొప్ప మనసు మన ముఖ్యమంత్రిగారిది. అంతేగాకుండా తెలుగుదేశం పార్టీ హాయాంలో త్రాగునీటి ప్రాజెక్టుగా వున్న హంద్రీ-నీవా సుజల స్రవంతి ప్రాజెక్టును సాగునీటి ప్రాజెక్టుగా మార్చిన ఘనత కూడా గౌరవ ముఖ్యమంత్రిగారిదే. అంతేగాకుండా ఎవరు ఎన్ని అడ్డంకులు, అవాంతరాలు కల్గించినా సరే, సోమశిల ప్రాజెక్టు నుండి రెండు టి.ఎం.సి.ల నీటిని జిల్లాకు మళ్లించిన ఘనత కూడా మన

ముఖ్యమంత్రిగారిదే. అంతేగాకుండా వేలాది కోట్ల రూపాయలను ఖర్చుపెట్టి, జె.సి.నాగిరెడ్డి సాగునీటి పథకం గానీ, అట్లాగే శ్రీరాంరెడ్డి సాగునీటి పథకం ద్వారా జిల్లాకు త్రాగునీటిని అందించిన ఘనత కూడా మన ప్రియ తమ నాయకుడైన రాజశేఖరరెడ్డి గారిదేనని నేను ఈ సందర్భ ంగా సభకు తెలియజేస్తున్నాను. అంతేగాకుండా, అంత్యంత ప్రేమతో అనంతపురం జిల్లాలో అదనంగా ఒక ఆరు లక్షల ఎకరాలకు పైగా సాగు నీరు అందిస్తామని చెప్పినటువంటి గొప్పమనసు మన ముఖ్యమంత్రిగారిది. కాకపోతే తుంగభద్ర డ్యామ్ పూడిక పెరిగిన తరువాత కేవలం ఇరవై రెండు టి.ఎం.సి.ల నీళ్లు మాత్రమేప్రతి సంవత్సరం జిల్లాకు వస్తున్నాయి. అనేక గ్రామాల్లో నీళ్లు అందనందున పంటలు ఎండిపోతున్నాయి. అదే విధంగా ప్రజలకు త్రాగడానికి కూడా నీళ్లు సరిపోవడం లేదు. కనుక పెద్ద మనసుతో గండికోట ప్రాజెక్టు నిర్మాణం పనులు పూర్తి అయిన తరువాత, పి.బి.సి.కి, మైలవరానికి వున్న నీటి భాగాన్ని అనంతపురం జిల్లాకు కేటాయించవలసిందిగా మా జిల్లా తరుపున కోరుతున్నాను.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య: గౌరవ సభ్యులు, అనంతపురం జిల్లా యొక్క నీటి అవసరాల కోసం నీటిని కేటా యించమని ప్రభుత్వాన్ని కోరితే ఫర్వాలేదు గానీ, అదేదో గండికోట నుంచి చిత్రావతి డ్యామ్‌కు వచ్చే నీరు, నీళ్లు వస్తున్నది కాబట్టి దానికి అనుబంధంగా ఈ నీళ్లను అక్కడ ఇవ్వమనడం భావ్యం కాదు. అక్కడ ఇప్పటికే తుంగ భద్ర నుంచి ఆ ప్రాంతానికి రావల్సినటువంటి నీరు రాలేనటువంటి పరిస్థితుల్లో, వరద జలాలమీద ఆధారపడి మాత్రమే గండికోట నుంచి ఆ చిత్రావతి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ ద్వారా ఆ ప్రాంతానికి ఇచ్చే నీరు ఇస్తున్న మాట ఒకటి గౌరవ సభ్యుల దృష్టికి తీసుకువస్తున్నాను. అదే విధంగా ఈ అనంతపురం జిల్లాకు పది టి.ఎం.సి.ల నీళ్లను తరలించాలనే ఉద్దేశంతో ప్రత్యామ్నాయంగా ఆ ప్రాంతాన్ని ఆదుకోవడానికి చేసే ప్రయత్నంలో భాగంగా ప్రతిసంవత్సరం కూడా కొంత నీటిని విడుదల చేస్తున్న విషయాన్ని వారి దృష్టికి తీసుకువస్తున్నాను. అదే విధంగా 2004-05లో ప్రోరేటా తుంగభద్ర డ్యామ్ నుంచి 4.90 టి.ఎం.సి.లైతే, 3 టి.ఎం.సి.ల నీటిని పి.ఎ. బి.ఆర్‌కు తరలించడమైనది. అదే విధంగా 2005-06లో 6.1 టి.ఎం.సి.లైతే, 4.10 టి.ఎం.సి.ల నీరు పి.ఎ.బి.ఆ ర్.కు చేరింది. అదే విదంగా 2006-07లో 6.40 టి.ఎం.సి.లైతే, 4.20 టి.ఎం.సి.ల నీరు, 2007-08లో 2.20 టి.ఎం.సి.లనీరు, చివరగా 2008-09లో 3.60 టి.ఎం.సి.లు. ఈ రకంగా నీటిని సరఫరా చేయడం జరుగుతు న్నది. ప్రభుత్వం ఇంకా జిల్లాలో ప్రజల త్రాగునీటి, సాగునీటి అవసరాలను దృష్టిలో పెట్టుకుని, ఈ హెచ్.ఎల్. సి.ని మెడ్రనైజేషన్ చేసి, కొంత నీటిని ఆదా చేసుకోవాలనే ఉద్దేశంతో దాదాపు రూ. 463.00 కోట్ల విలువగల పనులు ప్రారంభమైనాయి. అదే విధంగా హెచ్.ఎన్.యస్.యస్. క్రింద నాలుగు టి.ఎం.సి.ల డ్రింకింగ్ వాటర్ అవసరాలను ఈ అనంతపురం, కర్నూలు జిల్లాల్లో చేయడానికి ఉద్దేశింపబడిన కార్యక్రమాలు మొదటి దశ, రెండవదశ పనులు జరుగుతున్నాయి. అదే విధంగా మరో యాభై టి.ఎం.సి.ల నీటిని ఏ రకంగా అనంతపురం జిల్లాకు సరఫరా చేయాలనేటటువంటి ఆలోచనతో కొంత కసరత్తును ప్రభుత్వం చేస్తోంది. ఇన్వెస్టిగేషన్ చేయ మని అధికారులను అడుగుతున్నాం. ఇన్వెస్టిగేషన్‌కు సంబంధించిన పూర్తి వివరాలు అధికారుల నుండి వచ్చిన తరువాత, సమయానుకూలాన్ని బట్టి త్వరలోనే వెల్లడిస్తామనే మాటను కూడా గౌరవ సభ్యులకు మీద్వారా తెలి యజేస్తున్నాను.

మిస్టర్‌స్పీకర్: క్వశ్చన్ నెంబర్. **700**, మినిస్టర్ ఫర్ మైనర్ ఇరిగేషన్,

**మక్తల్ నియోజకవర్గంలో ఎత్తిపోతల పథకాలను పూర్తి చేయుట**

ప్రశ్న నెం: **248 (700)**

**శ్రీమతి సీతా దయాకర్ రెడ్డి, శ్రీ ఎ. రేవంత్ రెడ్డి, శ్రీ కె.దయాకర్‌రెడ్డి, శ్రీ రావుల చంద్రశేఖర్ రెడ్డి –** గౌరవనీయులైన చిన్న తరహా సాగునీరు, ఎత్తిపోతల సాగునీటి శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) మహబూబ్‌నగర్ జిల్లాలో కోయిల్‌సాగర్, చంద్రఘడ్, బెక్కరపల్లి, నాగిరెడ్డిపల్లి ఎత్తిపోతల సాగునీటి పథకాలను ఎప్పటిలోగా పూర్తి చేస్తారు;

ఆ) కాంట్రాక్టును పొందిన కాంట్రాక్టర్లు ఈ పనులను నిర్వహిస్తున్నారా;

ఇ) సబ్‌కాంట్రాక్టులపై ఎవరేని ఇతర వ్యక్తులు పనులను నిర్వహిస్తున్నారా;

ఈ) పనులను పూర్తి చేయడానికి ప్రభుత్వం ఏవేని పొడిగింపులు ఇచ్చిందా;

ఉ) పొడిగింపును మంజూరు చేయునపుడు నిబంధనల ప్రకారం జరిమానాను విధించడమయిందా?

ఊ) టెండరు పత్రాలలో పేర్కొన్న నిర్దిష్ట కాలపరిమితి ప్రకారం ఆ ప్రకారం ఆ పనులను పూర్తి చేయటానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలెవ్వి?

**చిన్న తరహా సాగునీరు (శ్రీమతి వి.సునీతా లక్ష్మారెడ్డి):**

అ) కోయిల్‌సాగర్ ఎత్తిపోతల సాగునీటి పథకాన్ని 30-6-2011 నాటికి పూర్తి చేయడమవుతుంది. చంద్రఘడ్, నాగిరెడ్డిపల్లి, బెక్కరపల్లి ఎత్తిపోతల సాగునీటి పథకాలను 31-12-2009 నాటికి పూర్తి చేయడమవుతుంది.

ఆ) అవునండి.

ఇ) లేదండి.

ఈ) అవునండి.

ఉ) చంద్రఘడ్, నాగిరెడ్డిపల్లి, బెక్కరపల్లి ఎత్తిపోతల సాగునీటి పథకాల పనుల అమలులో జాప్యానికిగాను కాంట్రాక్టరు నుండి జరిమానాగా రూ.3.45 లక్షలను వసూలు చేయడమయింది.

ఊ) కోయిల్‌సాగర్ ఎత్తిపోతల సాగునీటి పథకం విషయంలో, లిఫ్టు-I, లిఫ్టు-II, పంపుహౌస్‌ల పునాదిలో పగిలిన రాయి వున్నందున, భూ సేకరణ వల్ల, జాప్యం జరిగింది. ఏటవాలులలో జారిపోకుండా వుండడానికి ఓవర్ బర్డెన్‌ను తొలగించడమయింది. మట్టి త్రవ్వేపని పూర్తికావస్తున్నది. 30-6-2011 నాటికి ప్రాజెక్టును పూర్తి చేసేందుకు తగినంత సమయం పొండిగింపును మంజూరు చేయడమవుతున్నది. చంద్రఘడ్, నాగిరెడ్డిపల్లి, బెక్కరపల్లి ఎత్తిపోతల సాగునీటి పథకాల విషయంలో హెడ్‌వర్క్, ప్రెషన్‌మేయిన్, ఎలక్ట్రో, మెకానికల్ పరికరాల ఏర్పాటు, ఎలక్ట్రికల్ కనెక్షన్లు, ప్రత్యేక విద్యుత్తు లైన్లతో విద్యుత్తు సరఫరా వంటి ప్రధాన పనులు పూర్తయినాయి. 12-8-2009 తేదిన ట్రయల్‌రన్‌ను కూడా నిర్వహించడమయింది. ఎత్తిపోతల సాగునీటి పథకాల క్రిందకు వచ్చే బెక్కర్‌పల్లి, చింతలకుంట, పెదకడుమూరు, మిట్టనందిమల్ల, ధర్మపురం, చంద్రఘడ్ చెరువులను కూడా లబ్ధిదారుల విజ్ఞప్తి మేరకు నింపడమవుతున్నది. పంపిణీ వ్యవస్థలో మిగిలిపోయిన పనులు జరుగుతున్నాయి. మిగితా పనులను 31-12-2009 నాటికి పూర్తి చేయడానికి చర్యలు తీసుకోవడమవుతున్నది.

శ్రీ కె.దయాకర్‌రెడ్డి: స్పీకర్ సార్,  చంద్రఘడ్, నాగిరెడ్డిపల్లి, బెక్కరపల్లి ఎత్తిపోతల సాగునీటి పథకాలు ఆర్.ఎ.డి.ఎఫ్ -10లో వచ్చిన మాట వాస్తవమా. ఈ ఆర్.ఎ.డి.ఎఫ్-10 నిధులు ఎప్పటి లోపల ఖర్చు చేయడానికి మనకు అవకాశం వుంది. సెంబర్ త్రీ, ఈ ఆర్.ఎ.డి.ఎఫ్.నిధులను మీరు పరిధిదాటి పి.ఎ.ఓ.కు తరలించిన మాట వాస్తవమేనా? అలా తరలించినందువలన ఆ నిధులను మళ్లీ ఎక్కడైనా వాడుకున్న మాట వాస్తవమేనా?

తరువాత, మేడం గారు చంద్రఘడ్, నాగిరెడ్డిపల్లి, బెక్కరపల్లి ఎత్తిపోతల పథకాలకు సంబంధించిన మూడు విషయాల గురించి చెబుతూ, 22.08.2009 నాటికి పనులను పూర్తి చేయాల్సినటువంటి అవసరం అగ్రిమెంట్ ప్రకారం వుండింది. ఆర్.ఎ.డి.ఎఫ్. నిధులను ఖర్చుచేసేందుకు మనకు డిశెంబర్ 28, 2009 వరకే అవకాశం వుంది. ఒకవేళ ఆ టైమ్ లోపల పనులు పూర్తికాకపోతే, ఇంకా కావల్సిన నిధులను ప్రభుత్వం ఎక్కడి నుంచి తీసుకువస్తారనేది ఒకటి. తరువాత రెండవది ఇప్పటికి దాదాపు 40, 45 శాతం పనులు కూడా పూర్తికా లేదు. ట్రయల్‌రన్‌ను మొన్న చేసినామని గౌరవ మంత్రి గారు చెబుతున్నారు. ఈ ట్రయల్‌రన్‌లో ఏమి జరి గిందన్న సమాచారాన్ని అధికారులు ఏమైనా ప్రభుత్వానికి ఇచ్చారా? ట్రయల్‌రన్‌లో పైపులు పగిలిపోయిన మాట, పైపులు క్రుంగిపోయిన మాట వాస్తవమా? చంద్రఘడ్, నాగిరెడ్డిపల్లి, బెక్కరపల్లి ఎత్తిపోతల పథకాల పనుల్లో ప్రభుత్వం అక్కడ ఇసుక వేయడం వల్ల పైపులు పగిలిపోయిన మాట వాస్తవమేనా? తరువాత ఎక్స్‌టెన్షన్ ఇచ్చా మని ప్రభుత్వం చెబుతోంది. నాలుగు సార్లు ఎక్స్‌టెన్షన్‌ను ప్రభుత్వం ఇచ్చింది.
ఉ.10.30

చంద్రగడ్, నాగిరెడ్డిపల్లి, బెక్కరపల్లి లిఫ్టు ఇరిగేషన్‌లో మీరు ఇసుక వేయనందువల్ల పైపులు కుంగిపోయి పగిలిపోయిన మాట వాస్తవమా కదా? ప్రతి ఎక్స్‌టెన్షన్ కూడా 10 శాతం కాంట్రాక్టులో మీరు కాంపౌండింగ్ వేయవచ్చు కాని మీరు 3 లక్షల 45 వేల రూపాయలు మాత్రమే వేశామంటున్నారు. పని కాకుండా ఆపివే యడానికి ి కారణాలు ఏమిటి? ఇప్పుడు వున్న కాంట్రాక్టరు పని ఆపివేసి చాలా రోజులైనది. పొలాల్లో పైపులు పడివున్నాయి . ఏ రకంగా మీరు రైతులకు కాంపెన్‌జేట్ చేస్తారు? ఇప్పుడు కూడా పొలాల్లో పంటలు వేసుకోనే దానికి ఏ మాత్రం కాంపనేజేషన్ ఇవ్వలేదు. పైపులు అన్ని అలాగే పడివున్నాయి. 35,45 శాతం పూర్తి కాలేదు. ఆర్ఐడిఎఫ్ డిసెంబరులో అయిపోతుందని మీరు అంటున్నారు. 4సార్లు ఎక్స్‌టెన్షన్ ఇచ్చినా 3 లక్షల చిల్లర మాత్రమే కాంపౌండు చేశారు? 10 శాతం ప్రతిసారి వేయడానికి వీలువుంది. ఎందుకు వేయ లేదు. దానికి కారణాలు చెప్పండి.

కోయల్‌సాగర్ విషయానికి వస్తే ఐవిఆర్‌సిఎల్‌కు కాంట్రాక్టు ఇచ్చారు. దాంట్లో సబ్ కాంట్రక్టు ఇవ్వలేదు అంటున్నారు. మీ ఇంజనీర్లు రైటింగ్‌లో సబ్ కాంట్రాక్టు ఇచ్చామని అన్నారు, ఇది తప్పు అయితే మీ అధికా రులపై ఏమి చర్యలు తీసుకుంటారు? సబ్ కాంట్రాక్టు ఇచ్చి డిలే ఎందుకు అవుతుంది అంటే ప్రభుత్వం మెయిన్ కాంట్రాక్టు ఇచ్చే రేటుకు సబ్ కాంట్రాక్టు మధ్య 40 శాతం వ్యత్యాసం వుండడంవల్ల చేయలేకపోతు న్నారు, మేము బయటకు చెప్పలేకపోతున్న సంగతి అక్కడ చెబుతున్నారు. దానివల్ల ప్రభుత్వ ధనం దుర్విని యోగం అవుతుంది. కోయల్‌సాగర్ ఒకటవ స్టేజికి 185 కోట్ల రూపాయలు ఇచ్చారు, రెండవ స్టేజికి 175 కోట్ల రూపాయలు ఇచ్చారు. దీంట్లో ఎకరానికి 5,500 రూపాయలు చూపించినారు. 15.11. మీరు అగ్రిమెంటు చే శారు. వెంటనే 17వ తేదీన 67 కోట్ల రూపాయలకు పెంచిన మాట వాస్తవం కాదా? అగ్రిమెంటు అయిన రెండవ రోజునే ఐవిఆర్‌సిఎల్ వాళ్లు ఇంజనీర్సును మేనేజ్ చేసి 67 కోట్ల రూపాయలు పెంచినప్పుడు ఎక్స్‌టెన్షన్ ఎందుకు ఇచ్చారు? దీని వెనుక ఏమి గూడుపుఠాణి వున్నదో చెప్పండి. 3 సంవత్సరాలు దాటినా ఇంకా పూర్తి

కాలేదు. ఈ ప్రాజెక్టులు అన్ని కూడా సంవత్సరన్నరలో పూర్తి చేస్తామని ఆ నాడు ఉన్న శాసన సభ్యులు, మంత్రులు కాని చాలా సందర్భాలలో చెప్పినారు. కాని ఎక్కడ ఎప్పుడు రిగ్గులు జరిగినట్లు దాఖాలు లేవు. దాని తోబాటు ప్రజాధనం దుర్వినియోగం అవుతుంది. అంటే పట్టించుకొనే నాధుడేలేడు అనవసరంగా 382 కోట్ల రూపాయలుకు అప్రాక్సిమేట్లీ 67 కోట్ల రూపాయలు పెంచారు. పెంచిన దానికి ఒన్లీ ఏకరేజీ చూపించినారు. ఒకరోజునే రివైజ్డు అగ్రిమెంటు పెంచిన మాట వాస్తవం కాదా, ఇది ఫ్రాడ్ కాదా మీరు చెప్పాలి మేడమ్. ఇంకా కెఎస్‌పి లిస్టులో ఉన్న రైట్ అండ్ లెఫ్టు బ్యాంక్ కెనా ల్సును ఉన్న కాల్వలను మరమత్తులు రాతికట్టడాలు అన్ని కూడా గ్రావిటి లైనింగ్‌లో చేయాలి. ఇవి అన్నీ చేయకుండా కంపెనీ వదిలిపెట్టేసిన మాట వాస్తవం కాదా? వదిలి పెట్టే అలోచన ఉన్నప్పుడు దీనిని ఎట్లా పూర్తి చేస్తారు? ఎస్టిమేట్సులో చానల్‌కు లైనింగ్ వున్నప్పటికి అక్కడ ఫీల్డు చానల్ ఇంకా మొదలు పెట్టలేదు. జ్యూరాల డ్యామ్ దగ్గర చేపట్టి 3 సంవత్సరాలు గడిచినప్పటికి కూడా అక్కడ రాఘవేంద్రస్వామి టెంపుల్ భూములు వున్నాయి. వాటి విషయంలో ప్రభుత్వం చొరవ తీసుకొని ఏమాత్రం పూర్తి చేయనందువల్ల పనులు ఆగిపోయిన మాట వాస్తవం కాదా చెప్పమని కోరుతున్నాను.

శ్రీమతి వి. సునీతా లక్ష్మారెడ్డి: అధ్యక్షా, గౌరవ సభ్యులు అడిగిన బెక్కరపల్లి, నాగిరెడ్డిపల్లి,చంద్రగడ్ ఈ మూడు లిఫ్టు ఇరిగేషన్ స్కీమ్స్ ఫస్టు ట్రెంచ్ శాంక్షన్ ఇచ్చినప్పటికి దానిని మళ్లి ఆర్ఐడిఎఫ్ 10 క్రిందికి కన్‌వర్టు చేయడం జరిగింది. ట్రెంచి అనేది ఇప్పుడు డిసెంబరు 2009 నాటికి పూర్తి చేయవలసి వుంది. గౌరవ సభ్యు లు మాట్లాడుతూ నిధులు ట్రాన్స్‌ఫర్ చేయడం జరిగిందని చెబుతున్నారు. వేరే పనులకు వాడుకుంటున్నారని అడగడం జరిగింది. అటువంటిది ఏమి లేదు. ఆర్‌డిఐఎఫ్ నిధులు ఎక్కడ నుంచి ట్రాన్సఫర్ కాలేదో గౌరవ సభ్యులు గమనించాలని కోరుతున్నాను. దీనికి అవసరమైన నిధులు ఎక్కడ నుంచి తెస్తారని ఈ స్కీమ్స్ ఏ విధంగా పూర్తి చేస్తారని అడుగుతున్నారు. కాంట్రాక్టరు డిసెంబరు, 2009 నాటికి పూర్తి చేయవలసి వున్నది లేని పక్షంలో అడిషనల్‌గా ఏమైనా ఫండ్సు అవసరం వుంటే కూడా స్టేట్ ప్లాన్ నుండి తీసుకొని, ప్రభుత్వ ముఖ్య ఉద్దేశ్యం ప్రతి ఒక స్కీమ్ పూర్తి చేసి ఆయకట్టుదారులకు నీరు అందించాలని ప్రధాన ఉద్దేశ్యం . తప్పకుండా చర్య తీసుకోవడం జరుగుతుందని తెలియచేస్తున్నాను. ట్రైల్ రనింగ్ అంటే ఏమిటి అంటే మనం అనుకున్న ప్రకారం జరిగిందా లేదా? ఏక్కడైనా లీకేజి ఉన్నాయా అని చూడడానికి ఈ ట్రైల్ రన్ మనం ఏర్పాటు చేసు కుంటాము. అదే విధంగా పైపు బరస్టు అయిన విషయం మా దృష్టికి రావడం జరిగింది. దానిని రెక్టిఫై చేయడం కూడా జరిగిందని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను. అదే విధంగా 5 సార్లు ఎక్స్‌టెన్షన్ ఇవ్వడం జరిగింది సబ్ కాంట్రాక్టు అనేది ఎక్కడ లేదని రిపోర్టులో కూడా చెప్పడం జరిగింది.

కోయల్‌సాగర్ ప్రాజెక్టుకు సంబంధించి అది మీడియం ఇరిగేషన్ ప్రాజెక్టు అయినప్పటికి కొంత సమా చారం నా దగ్గర కూడా వున్నది. అయితే ఈ మూడు లిఫ్టు ఇరిగేషన్ స్కీమ్స్‌కు సంబంధించిన ప్రెస్‌క్రిట్ కంపె నీకి ఇవ్వడం జరిగింది. వాళ్ల అగ్రిమెంటులో మెస్ భూరాటంగ్ కనస్ట్రుకన్ కంపెనీ ప్రయివేటు లిమిటెడ్ మరియు మెస్. డబ్ల్యుపిఐఎల్, లిమిటెడ్, చెన్నై, , పార్టనర్‌షిపుగా టెండర్లో కోట్ చేయడం జరిగిందని చెప్పి నేను సభ దృష్టికి తీసుకొనివస్తున్నాను. వాస్తవంగా ఫస్టు ఎక్స్‌టెన్షన్ 21.2.2000 నాటికి పూర్తి చేయాలి, సంవత్స రంన్నరకు పూర్తిచేస్తామని గౌరవ సభ్యులు తెలియచేస్తున్నారు అది అవాస్తవం . 36 నెలలకు అగ్రిమెంటు చేయడం జరిగింది. మొదటి ఎక్స్‌టెన్షన్ పిరియడ్ 31.7.07, లక్ష రూపాయలు పెనాల్టీ కూడా కలక్టు చేయడం జరిగింది. తరువాత అక్కడ ఉన్నటువంటి ల్యాండ్ అక్విజిషన్ ప్రాబ్లమ్‌వల్ల కాని లేదా డిజైన్‌లో కొంత ప్రాబ్లమ్‌వ ల్ల దానిని 31.3.2008 నాటికి, తరువాత 31.7.2008 నాటికి, తరువాత 4.10.2008 నాటికి, 31.7.2009, మొత్తం పెనాల్టీ క్రింద 3 లక్షల 45 వేల రూపాయలు కలక్టు చేయడం జరిగింది. వాస్తవంగా అక్కడ కాంట్రా

క్టరు, సిమెంటు, స్టీల్, ఎల్.టి.లైన్లు, ఇతర మెటీరియల్ ధరలు బాగాపెరిగాయని చెప్పారు. అదే విధంగా ఎస్టిమేట్సు 2004-05 ఎస్ఎస్ఆర్ రేట్సు ప్రకారం ఇవ్వడం జరిగిందని,అక్కడ కొంత పంట నష్టం జరిగిందని, పంట నష్టపరిహారం గాను 3 లక్షల రూపాయిల చిల్లర అక్కడ రైతులకు ఇవ్వడం జరిగింది. అవసరం వున్న ఆర్సిసిపైప్సు షార్టేజి వుండడంవల్ల

ఆలశ్యం జరిగిందని ఇవి అన్ని కూడా దృష్టిలో పెట్టుకొని టైమ్ ఎక్స్టెన్షన్ డిసెంబరు 2009 నాటికి ఇవ్వమని కోరడం జరిగింది. ఆ విధంగా ఎక్స్టెన్షన్ పిరియడ్ 2009 డిసెంబరు వరకు ఇవ్వడం జరిగింది. ఏది ఏమైనా ఈ స్కీమ్స్ అన్ని కూడా తొందరలోనే పూర్తి చేసి ఆయకట్టు దారులకు నీరు అందించే విధంగా చర్యలు తీసుకో వడం జరుగుతుందని గౌరవ సభ్యులకు మీ ద్వారా తెలియచేస్తున్నా ను.

శ్రీ కె.దయాకరరెడ్డి: అధ్యక్షా, ఐవిఆర్సిఎల్కు 24 గంటల్లోనే 67 కోట్ల రూపాయలు పెంచారు. కాస్టు పెరినందువల్ల కొంత ఇబ్బంది అయినది 5 సార్లు ఎక్స్టెన్షన్ ఇచ్చామని, కాపౌండింగ్ మాత్రం 3 లక్షల రూపా యలు వేశామని, దాదాపు 54 కోట్ల రూపాయల పైచిలుకు దానికి మీరు 5 సార్లు ఎక్స్టెన్షన్ ఇచ్చి 3 లక్షల రూపాయలు పెనాల్టీ వేస్తే ఆయనకు ఎట్లా భయం వుంటుంది? పైపులు పగిలి పోయాయని మీ ద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకొని వచ్చాము. పైపులు పగిలిపోవడమే కాకుండా రైతులు ఎవరు పెట్టారో తెలియదు కాని వెల్డింగ్ మిషన్తో రంధ్రాలు పెట్టి నీరు పెట్టుకుంటున్నారు. అవి అన్ని మీరు ఎట్లా కాంపెన్జేట్ చేస్తారు? బి 1 పైపు ఇస్తే కాని చేయలేని పరిస్థితి వుందని కాంట్రాక్టరు అంటున్నారు, మా మండలి సమావేశాల్లో అధికారులు చెబు తున్నారు. ఎంపి 2 పైపు దొరకడం లేదు. మీరు టైమ్ లోపల ఎట్లా పూర్తి చేస్తారు? ఆర్ఐడిఎఫ్ 10 డిసెంబ రులో పూర్తి అవుతుందని అంటున్నారు. ఉన్న ప్రాజెక్టులకు డబ్బులు లేవు, ఇబ్బంది అనేది ప్రభుత్వంలో వున్న మాట వాస్తవం అందరికి తెలుసు. మళ్లీ ఇన్టైమ్లో పూర్తి చేయకపోగా మళ్లీ ఎక్స్టెన్షన్ ఇచ్చే పరిస్థితి వస్తే ఆ ప్రాంతంలో ఇప్పటికే పైపులైను దగ్గర భూమి వేస్టుగా పడివున్నది. దీని కోసం ఎంతో ఆశతో ఎదురు చూస్తున్నారు. మీకు వున్న సమస్యలు అన్ని ఫలానా రోజులోగా పూర్తి చేస్తామని ఖచ్చితంగా ఏమన్నా వుంటే చెప్పండి.

ఉ.10.40

అధ్యక్షా, ఈ కోయిల్సాగర్ విషయంలో మీరు ఐ.బి.ఆర్.సి.ఎల్ రు.67 కోట్ల పై చిలుకు 24 గంటలలో రివైజ్డ్ ఎస్టిమేషన్ తయార్ చేసిన మాట వాస్తవమా, కాదా?

శ్రీమతి వి. సునీతా లక్ష్మారెడ్డి : అధ్యక్షా, ఇది ముందే చెప్పడం జరిగింది కోయిల్సాగర్ ప్రాజెక్ట్ అనేది మిడియం ఇరిగేషన్కు సంబంధించిన ప్రాజెక్ట్. అయితే 1955వ సంవత్సరంలో 12 వేల ఎకరాలకు నీరు అందించడానికి ఈ ప్రాజెక్ట్ను కట్టడం జరిగింది. కాని, మన గౌరవ ముఖ్యమంత్రి గారు అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ 12 వేల ఎకరాలలో కేవలం 4,500 ఎకరాలు మాత్రమే సాగులోకి వస్తున్నాయి కాబట్టి ఇంకా ఎక్కువ ఆయకట్టుకి నీరు తెచ్చే విధంగా 38,000 ఎకరాలకు అంటే మొత్తం కలిపి 50,000 ఎకరాలకు నీరు అందించాలనే ఒక ఆలోచనతో ఈ పథకాన్ని రు.359 కోట్లతో శాంక్షన్ చేయడం జరిగింది. అయితే రెండు ఫేజ్లలో ఈ కార్యక్రమం జరుగుతుంది. దాదాపు 65 శాతం వరకు కూడా పనులు కంప్లీట్ చేయడం జరిగింది. ఐ.బి.ఆర్.సి.ఎల్., అనే కాంట్రాక్ట్కు ఇచ్చిన మాట వాస్తవమే. ఆ సబ్కాంట్రాక్ట్సు లేవని చెప్పడం మా దృష్టికి రావడం జరిగింది. ఈ పనులు అన్ని తొందరగా చేయడానికి ప్రయత్నం జరుగుతుంది. అంటే తేదీః 30.06.2011వ సంవత్సరం నాటికి ఈ పథకాన్ని కంప్లీట్ చేయడానికి తగు చర్యలు చేపట్టడం జరుగుతుందని

మీ దృష్టికి తీసుకొనివస్తున్నాను. అదేవిధంగా ప్రాజెక్టుకు నిధులు లేవని చెబుతున్నారు, ఈ ప్రభుత్వం జలయజ్ఞంలో భాగంగా మేజర్, మీడియం, మైనర్ ఇరిగేషన్‌కు అత్యధిక ప్రాధాన్యత ఇస్తూ నిధులను మొన్న బడ్జెట్‌లో కూడా కేటాయించడం జరిగిందనే విషయం స్పష్టంగా తెలుస్తుంది. ఏదేమైన కాంట్రాక్టర్‌పైన తగు చర్యలు తీసుకొని టీం అనుకున్న సమయానికి కంప్లీట్ చేసి నీరు అందించడానికి ప్రయత్నం చేయడం జరుగుతుంది. ఒకవేళ కాంట్రాక్ట్ ఇన్‌టైమ్‌లో కంప్లీట్ చేయకపోతే అతనికి ఇవ్వవలసినటువంటి పేమెంట్స్ గాని, ఫిక్స్డ్ డిపాజిట్‌లో వున్న గ్రాంట్స్ అన్ని కూడా forfeit చేసి కంప్లీట్ చేయడం జరుగుతుందని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్: గౌరవ సభ్యులు పైప్స్‌కు రంధ్రాలు పెట్టారని అంటున్నారు.

శ్రీమతి వి. సునీతా లక్ష్మారెడ్డి : అధ్యక్షా, ఒక ప్రాజెక్ట్ చేసిన తర్వాత దాని ఆయకట్టు క్రింద నీరు అందించడం జరుగుతుంది. ఈ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్స్ అన్ని కూడా పార్మ సొసైటీకి అప్పజెప్పడం జరుగుతుంది. కాబట్టి అక్కడ వున్న రైతుల సహకారంతో ఇటువంటివి జరుగుకుండా వారు చూసుకోవాల్సిన బాధ్యత వుంటుందని మీకు తెలియజేసుకుంటున్నాను.

## ప్రకాశం జిల్లా, తునుగుంట సమీపాన మన్నేరు నదిపై వంతెన

ప్రశ్న నెం.249 (334)

శ్రీ ఎం. మహీధర్ రెడ్డి (కందుకూరు) – గౌరవనీయులైన పంచాయితీ రాజ్ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) ప్రకాశం జిల్లా, లింగసముద్రం, అన్నెబోయినపల్లిని కలుపుతూ తునుగుంట వద్ద మన్నేరు నదిపై ఒక వంతెనను నిర్మించాలనే ఏదైనా ప్రతిపాదన ప్రభుత్వం వద్ద ఉన్నదా?

ఆ) ప్రతిపాదించిన వంతెన ద్వారా మండల ప్రధాన కార్యస్థానాలను చేరడానికి దూరం తగ్గుతుందా?

ఇ) ప్రతిపాదించిన సదరు వంతెన నిర్మాణం ఎప్పటిలోగా పూర్తవుతుంది?

**పంచాయితీ రాజ్ శాఖ మంత్రి (శ్రీ బొత్స సత్యనారాయణ) :**

అ) లేదండీ.

ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ ఎం. మహీధర్ రెడ్డి: అధ్యక్షా, కందుకూరు నియోజక వర్గానికి సంబంధించి ముఖ్యంగా రెండు మండలాల మధ్యలో నుంచి మన్నేరు నది ప్రవహిస్తున్నందు వల్ల ఆ మండలాలు రెండు భాగాలుగా విభజింపబడి ప్రజలకు ఈ మండలాలలో వుండే పనులకు రాకపోకలకు ముఖ్యంగా వర్షకాలంలో చాలా తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మండలంలో వుండే దక్షిణ ప్రాంతం నుంచి ఉత్తర ప్రాంతానికి పోవాలంటే సుమారు 65 కిలో మీటర్ల దూరం ప్రయాణం చేయవలసి వస్తుంది. ఇది ఒక చివరి నుంచి మరొక చివరికి పోవడానికి సమయం పడుతుంది. అప్పుడు పంచాయితీ రాజ్ శాఖ మంత్రి దివాకర్ రెడ్డి గారు ఆ ప్రాంతానికి

వచ్చినప్పుడు వారి దృష్టికి కూడా ఆ ప్రాంత ప్రజానీకం తెలియపర్చడం జరిగింది. వారు దానికి సంబంధించిన ఎస్టిమేట్స్ తయారు చేసి పంపిస్తే నిధుల లభ్యత బట్టి దీని గురించి తగు చర్యలు తీసుకుంటామని వారు ఆ రోజు చెప్పడం జరిగింది. దరిమిలా ప్రభుత్వం వారికి కూడా దీనికి సంబంధించిన ఈ ఎస్టిమేట్స్ తయారు చేసి అప్పటి చీఫ్ ఇంజనీర్ వారి యొక్క ఆదేశాల మేరకు పంపించడం జరిగింది. ఈ ప్రశ్నకు చేయాలనే ఆలోచనతో చెప్పితే సమాధానం మంత్రి గారు ఆలోచిస్తే దీనికి పరిష్కారం వుంటుంది. సమాధానం కూడా కాస్తా లెంగ్తీగా వుంటుంది. ఇది చేయకూడదు. దివాకర్ రెడ్డి గారు అప్పుడు ఏమి చెప్పారో నాకు తెలియదు అనుకుంటే అది వేరే సంగతి. సీనియర్ కాబట్టి దివాకర్ రెడ్డి గారి మీద కొంత గౌరవ భావంతో మంత్రి గారు ఆలోచిస్తే ఇది చేసే దానికి వీలుంటుందని నా ఆలోచన. దయచేసి మంత్రి గారు ఈ మన్నేరు నదికి సంబంధించి బ్రిడ్జ్‌లు ఒకే ఒక బ్రిడ్జ్ వుంది. ఈ రిజర్వాయర్ మెయిన్ బ్రిడ్జ్ అది దాని తర్వాత దిగువ భాగంలో 25 కిలో మీటర్ల దూరంలో రెండవ బ్రిడ్జ్ వుంది. కాని, ఇది కూడా వాటర్ ఎక్కువగా రిలీజ్ అయినప్పుడు ప్రాజెక్ట్ నుంచి అది కూడా సపరేట్ అవుతుంది. కాబట్టి దయచేసి ఈ ప్రాంత ప్రజానీకం గత 40, 50 సంవత్సరాలుగా అనుభవిస్తున్న ఈ కష్టాలను తొలగించడానికి తగు విధంగా మీరు చర్యలు తీసుకోవడానికి ఇప్పటికైనా మీరు ఏదైనా ఆలోచన చేస్తున్నారా? ఆలోచన చేస్తే మీరు ఎంత కాలం లోపల దీన్ని మీరు చేపట్టడానికి ఆలోచిస్తారని నేను అడుగుతున్నాను. మంత్రి గారు సహృదయంతో ఆలోచన చేయమని మీ ద్వారా అడుగుతున్నాను.

(గౌరవ ఉప సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

శ్రీ బొత్స సత్యనారాయణః అధ్యక్షా, గౌరవ సభ్యులు మహీధర్ రెడ్డి గారు బ్రిడ్జ్ అవశ్యకత, గత శాసన సభలో మంత్రి గారు ఇచ్చిన మాటను ఆయన మరొకసారి చెప్పడం జరిగింది. వారు చెప్పిన మాటలలో ఈ బ్రిడ్జ్ అవశ్యకత చాలా వుంది. వాస్తవం అని ప్రభుత్వ దృష్టిలో వున్నది. గౌరవ సభ్యులు బోయినపల్లి నుంచి లింగ సముద్రం మండలానికి రావడానికి 60 కిలో మీటర్ల దూరం వున్నదని చెప్పారు. 60 కిలో మీటర్ల దూరం కాదు, 75 కిలో మీటర్ల దూరం వస్తుంది. ఈ బ్రిడ్జ్ ఏర్పాటు చేస్తే 15 కిలో మీటర్లలో మండల కేంద్రానికి వెళ్లే అవకాశం కూడా వుంటుంది. అలాకాకుండా ఇంకొక్క దారి కూడా వుంది దానికి. వయా ర్యాలపాడ్ ప్రాజెక్టు మీద వెళ్లితే అది 14 కిలో మీటర్ల మీదనే వస్తుంది. ఏదేమైనప్పటికి కూడా ఈ బ్రిడ్జ్ అవశ్యకత వున్నది. ఇంతకు ముందు వారు శాసన సభలో అడగడం అప్పుడు వున్న మంత్రి గారు దానిని పరిశీలిస్తామని చెప్పడం కూడా జరిగింది. కాని ఆ మంత్రి గారు చెప్పారు కాబట్టి అది పరిశీలనలో వుంటుందా, లేదా అనే విషయాన్ని వారు అడిగారు. ప్రభుత్వంలో ఎవరూ ఏమీ చెప్పినా సరే దానికి ప్రభుత్వం పూర్తిగా బాధ్యత వహిస్తుందనే విషయాన్ని వారికి తెలియజేస్తున్నాం. అప్పుడు 3 కోట్ల 84 లక్షలతో ఆ ప్రతిపాదనలను చేయడం జరిగింది, ఆర్ఐడిఎఫ్ క్రింద అది

పెట్టాం. ప్రతి నియోజక వర్గంలో ఈ పనులు జరుగాలి కాబట్టి ఆ రోజులలో ఏదైతే కందుకూరు నియోజక వర్గం వుందో ఆ సంవత్సరం 2 కోట్ల 6 లక్షల రూపాయలకు పనులను ప్రతిపాదించడం జరిగింది. కాబట్టి అప్పుడు నిధులు లేకపోవడం వలన అది చేయలేని పరిస్థితి ఆ రోజు ఏర్పడింది. ఇప్పుడు మళ్లీ ఆ బ్రిడ్జ్‌ను చేపట్టాలనుకున్నప్పటికి మళ్లీ గౌరవ సభ్యులు వచ్చి మాకు నాబార్డు ద్వారా కార్యక్రమాలు, పనులు కావాలి మా నియోజక వర్గం అభివృద్ధి చెందాలని వారు కోరారు. ఆ కోరిన దాంట్లో మాత్రం ఆయన ఈ బ్రిడ్జ్ పెట్టలేదు. ఇవి కాకుండా ఇంకా నాలుగు ప్రతిపాదనలను ఆయన ఇవ్వడం జరిగింది. 1. 50 లక్షల రూపాయలతో

గుడ్డులూరు నుండి ఏయంసి రోడ్డు చెరువు వరకు 2.117 కిలో మీటర్లు. 2. లింగసముద్రం మండలములోని కె.పి., రోడ్డు నుంచి పెంగళమాపురం వరకు 3. వి.వి.పాల్లెం నుంచి బి.ఎం., రోడ్డు కావాలని 1.8 కిలోమీటర్లని ఇంకొక్కటి ఇచ్చారు. ఈ విధంగా నాలుగు పనులు ఇచ్చారు. ప్రయారిటీలో వుండవచ్చు వారు పెట్టలేదు. అయినా గౌరవ శాసన సభ్యులు ఇది ప్రయారిటీలో ఇచ్చినప్పటికి లేనప్పటికి, తక్కువ దూరంలో ప్రయాణం చేయడానికి అవుతుంది, సుమారు 5 వెయ్యిల జనాభా కూడా వున్నది. వీరికి సానుకూలత కల్పించే ఉద్దేశంతో దీనిని సానుకూలంగా పరిశీలిస్తున్నాం. మిత్రులు కేటాయింపుల వెసులుబాటును చూసుకొని తప్పకుండా దీనిని కన్సిడరేషన్‌లోకి తీసుకోవడం జరుగుతుందని తమ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ ఎం. మహీధర్ రెడ్డిః అధ్యక్షా, మంత్రి గారు సానుకూలంగా ఈ విషయాన్ని పరిశీలిస్తామన్నదానికి ధన్యవాదాలు. అయితే వారు చెప్పిన దాంట్లో మా ప్రయారిటీలో మంత్రి గారికి సమర్పించిన దాంట్లో ఇది లేదని అంటున్నారు. వాస్తవంగా ఇది సత్యం కాదు. దీంట్లో గత ప్రభుత్వంలో అప్పటి మంత్రివర్యులు దీనిని పరిశీలనలోకి, పరిగణనలోకి తీసుకున్నారు కాబట్టి మీరు ఒకొక్క నియోజక వర్గానికి కేవలం కోటి రూపాయలో, కోటిన్నర రూపాయలకో మీరు పరిమితమై మీరు మాకు పనులు ఇవ్వమని అడిగారు. వాటికి అనుగుణంగా మేము ఇచ్చినాం. గాని, మీరు 4 కోట్ల రూపాయలకు ఇవ్వమంటే లక్షణంగా మేము ఇప్పటికైనా ఈ బ్రిడ్జ్‌ను వ్రాసిస్తాం. దయచేసి దీనిని ఏదో ఒక రూపేణా దాట వేసే కార్యక్రమము కాకుండా, చిత్తశుద్ధితో అక్కడ ప్రజానీకం పడుతున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని ఇప్పటికైనా మీరు దీని మీద దృష్టి నిలిపాలి. సుమారు 5 వేల కాదండి. వారు కేవలం ఒక గ్రామం గురించే మాట్లాడుతున్నారు, అక్కడ సుమారు 6 గ్రామ పంచాయితీలకు సంబంధించి ఏటికి ఇవతల ప్రక్కల మండల హెడ్ క్వార్టర్‌కు దగ్గరగా వున్న 14 గ్రామ పంచాయితీలకు అనుసంధానం చేసే బ్రిడ్జ్ కాబట్టి ఇది, ఈ 20 గ్రామాల యొక్క భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని వారు ఈ కార్యక్రమాన్ని వీలైనంత వేగవంతం చేసే దిశగా వారికి లభ్యంగా వున్న నిధుల ద్వారా దీనిని పూర్తి చేస్తామని చెప్పి ఒక స్పష్టమైన హామీ ఇస్తే మా నియోజక వర్గ ప్రజానీకం వారికి రుణబడి వుంటారని మీ ద్వారా తెలియజేస్తున్నాను.

ఉ.10.50

శ్రీ బొత్సా సత్యన్నారాయణ : గౌరవ సభ్యులు మహీందర్ రెడ్డి గారు మాట్లాడుతూ, వారి నియోజక వర్గాన్ని అభివృద్ధి చేయాలని, అందరికి కనెక్టివిటీ ఇవ్వాలని కోరినందుకు వారిని అభినందిస్తూ, వారు చెప్పన అంశానికి నేను పూర్తిగా ఏకీభవిస్తున్నాను. నిధుల పరిస్థితులను చూసుకొని వారు చెప్పిన అంశాన్ని కన్సిడరేషన్‌లోకి తీసుకుంటామని తెలియచేస్తున్నాను.

MR.DY. SPEAKER : Question No.142 has been withdrawn at the request of the Member. SNQs are postponed for tomorrow. We will get into the Zero Hour. First Dr. Chandravathi garu. It is also her birthday today. We all wish her many happy returns of the day.

## జీరో అవర్

డా. బి. చంద్రవతి (వైరా): అధ్యక్షా, తమరికి ధన్యవాదాలు. గత సంవత్సరం ఎమ్‌సెట్ కౌన్సిలింగ్‌లో, మెడిసన్ మరియు ఇంజనీరింగులో సీటు వచ్చిన విద్యార్థులకు ఫీ-రీఇంబర్స్‌మెంట్ సౌకర్యం కల్పిస్తామని ప్రభుత్వం ప్రకటించింది. కాని, ఆచరణలోకి వచ్చేసరికి చాలా మంది విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారు. ఎ మరియు బి గ్రేడ్స్ వచ్చిన మెడికల్ విద్యార్థులకు ఫీ-రీఇంబర్స్‌మెంట్ సౌకర్యం కల్పిస్తామని ప్రభుత్వం ప్రకటించింది. దాని ప్రకారం విద్యార్థులకు ఫీ-రీఇంబర్స్‌మెంట్ సర్టిఫికెట్ కూడా ఇవ్వడం జరిగింది. దానిని బేస్ చేసుకొని విద్యార్థులు శ్రీకాకుళంలోని రింగ్స్ కాలేజీలో, కరీంనగర్‌లోని ప్రతిమ మెడికల్ కాలేజీలో సీటు వచ్చే అవకాశం ఉన్న విద్యార్థులు కూడా కామినేని మెడికల్ కాలేజీలో బి క్యాటగిరిలో జాయిన్ కావడం జరిగింది. ఆయా కాలేజీల యాజమాన్యాలు ఫీ-రీఇంబర్స్‌మెంట్ కోసం సదరు యూనివర్సిటీలను సంప్రదించగా, కేవలం ఎ క్యాటగిరి విద్యార్థులకు మాత్రమే ఫీ-రీఇంబర్స్‌మెంట్ ఉంటుందని, బి క్యాటగిరి విద్యార్థులకు ఫీ-రీఇంబర్స్‌మెంట్ ఉండదని తెలియచేశారు. బి క్యాటగిరి విద్యార్థులు పరీక్ష వ్రాయడానికి ఇబ్బంది పడుతూ కోర్టును ఆశ్రయించారు. కోర్టు వారు విద్యార్థులకు అనుమతిచ్చారు. విద్యార్థులు పరీక్ష వ్రాసినప్పటికీ, కాలేజీలలో విద్యార్థులను ఎలౌ చేయడం లేదు. ఎస్సీ, ఎస్టీ, బిసి క్యాటగిరిలలో విద్యార్థులకు ఫీ-రీఇంబర్స్‌మెంట్ అవకాశం ఉంది కాబట్టి, వారికి స్కాలర్‌షిప్ ఇవ్వడం లేదు. అదే విధంగా బ్యాంకు వారు కూడా వారికి లోన్స్ ఇవ్వడం లేదు. ఈ సంవత్సరం అయినా ఫీ-రీఇంబర్స్‌మెంట్ సౌకర్యం కల్పించాలని, అదే విధంగా విద్యార్థులకు పరీక్ష వ్రాసే అవకాశం కల్పించవలసిందిగా తమరి ద్వారా సదరు మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీమతి గల్లా అరుణకుమారి: అధ్యక్షా, సభ్యులు చెప్పిన అంశాలను నోట్ చేసుకోవడం జరిగింది. త్వరలోనే వారికి సమాధానం తెలపడం కూడా జరుగుతుంది.

శ్రీ వి.యాదగిరి రావు (మునుగోడు): అధ్యక్షా, నల్గొండ జిల్లాలోని మా మునుగోడు నియోజకవర్గం బాగా వెనుకబడిన ప్రాంతం. అక్కడ సాగునీటి సౌకర్యం లేదు. మా ప్రాంతంలో దాదాపు పది సంవత్సరాల నుండి వెల్మకన్నె వాగు నుంచి కొండాపూరు చెరువులోకి ఫీడర్ ఛానల్ ఎస్టిమేట్ గవర్నమెంట్ వద్ద పెండింగ్‌లో ఉంది. ఆ విధంగానే శేషిలేటి వాగు నుండి కస్తాల బెల్లంకొండ చెరువులోకి కూడా ఫీడర్ ఛానల్ పెండింగ్‌లో ఉంది. ఆ విధంగానే వడ్డేపల్లి లాంగ్ బీచ్డ్ కపులమ్మ చెరువు నాంపల్లి మండలం , బద్రాయి చెరువు తీదెడు, ఈ నాలుగు చిన్న నీటి వనరులు దాదాపు 100 నుండి 150 ఎకరాల మేరకు పారడానికి అవకాశం ఉంది. మంత్రిగారు వెంటనే స్పందించి చిన్న నీటి వనరులను మంజూరు చేయవలసిందిగా తమరి ద్వారా కోరుతున్నాను.

శ్రీమతి గల్లా అరుణకుమారి: అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన అంశాలను నోట్ చేసుకోవడం జరిగింది. సంబంధిత మంత్రిగారి దృష్టికి తీసుకువెళ్లి, త్వరలోనే సభ్యులకు సమాధానం తెలపడం కూడా జరుగుతుంది.

శ్రీ ఇ. లక్ష్మినారాయణ (నిజామాబాద్-అర్బన్): అధ్యక్షా, నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌కి సంబంధించి, అధ్వాన్నంగా ఉన్న రోడ్ల విషయంలో కాని, డ్రైనేజి విషయంలో కాని, కరెంటు బిల్లు కట్టలేనటువంటి కార్పొరేషన్ విషయంలో కాని బయట పడడానికి ప్రభుత్వం ఏ విధమైన చర్యలు తీసుకుంటోంది? కార్పొరేషన్లో పరిసర గ్రామాల విలీన ప్రతిపాదన ఉందా? విలీనం చేస్తే ఏ ప్రాతిపదకన విలీనం చేస్తారో తెలుపవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీమతి గల్లా అరుణకుమారిః అధ్యక్షా, సభ్యులు చెప్పిన అంశాలను నోట్ చేసుకోవడం జరిగింది. త్వరలోనే వారికి సమాధానం తెలపడం కూడా జరుగుతుంది.

డా.ఎన్.జయప్రకాశ్ నారాయణ్ (కూకట్‌పల్లి)ః అధ్యక్షా, గ్రేటర్ హైదరాబాదుతో ప్రారంభించి రాష్ట్రంలోని అన్ని నగరాల్లో ఉన్న మున్సిపాలిటీలలో విపరీతంగా ప్రభుత్వ భూముల ఆక్రమణ జరుగుతోంది. ప్రభుత్వ భూములు వివిధ బస్తీలలో, కాలనీలలో కమ్యూనిటీ కోసం ఏర్పాటు చేసిన భూములు, పార్కులు, ఓపెన్ నాలాలు, జంటనగరాల్లో సరస్సుల ఆక్రమణ జరుగుతోంది. జంటనగరాల్లో చాలా ప్రాంతాలలో సరస్సులను పూడ్చేసి, అక్కడ గుడిసెలు వేసి వాటిలో నివాసం ఉంటున్న పేదల నుండి నెల నెలా డబ్బులు వసూలు చేస్తున్నారు. కొన్ని చోట్ల ఓపెన్ నాలాలపై రెండు మూడు అంతస్థులు కడుతున్నారు. అందుకే ఈ రోజు ఒక సమస్య వచ్చింది. దానిని ఎమ్ఐఎమ్ సభ్యులు లేవనెత్తారు. వర్షం పడగానే వరదనీటి ట్యాంకులు పనిచేయక జలమయమై నగరాలు స్తంభించిపోతున్నాయి. ఈ నేపథ్యంలో నేను ప్రభుత్వానిన కోరేదేమిటంటే, దయచేసి ప్రభుత్వ భూములన్నింటినీ, గ్రేటర్ హైదరాబాదు మున్సిపల్ కార్పొరేషన్‌లో కాని, అన్ని నగరాల్లోనూ, అన్ని మున్సిపాల్టీలలో భూములను స్పష్టంగా డీ-మార్కెట్ చేయండి. భూముల ప్రొటెక్షన్ కోసం వెంటనే చర్యలు తీసుకోండి. డ్రెయిన్‌ల మీద, నాలాల మీద, లేక్‌ల మీద ఉన్న ఎన్‌క్రోచ్‌మెంట్స్‌ను నిర్దాక్షిణ్యంగా పార్టీలకు, పక్షపాతాలకు అతీతంగా తొలగించండి. ప్రతి ప్రభుత్వ భూములకు ఇన్వెంటరీ తయారు చేసి, మ్యాప్‌లు తయారు చేసి, బహిర్గత పరచి సమాజానికి అందచేయండి. ప్రతి కాలనీలో, ప్రతీ కమ్యూనిటీలో ప్రజల చేతికి ఇన్వెంటరీ వివరాలిచ్చి, ప్రొటెక్టివ్స్‌ను పెట్టండి. లేకపోతే, నగరాల్లో కోట్ల రూపాయల విలువ చేసే భూములు, గజం రు.50,000 నుండి లక్ష రూపాయల విలువ చేసే అన్ని భూములు కూడా, ఈ రోజు కేవలం కొందరు భూ ఆక్రమణ దారులు, రాజకీయ అండతో కొందరికి , కొందరు గూండాల చేతుల్లోకి పోతున్నాయి. నగరాలు నాశనమయిపోతున్నాయి. దీనిపై ప్రభుత్వం గట్టిగా చర్య తీసుకోవాలని కోరుతున్నాను. దయచేసి ప్రభుత్వం అలక్ష్యం చేయకుండా పట్టించుకోవలసిందిగా కోరుతున్నాను.

శ్రీమతి పి. సబితా ఇంద్రారెడ్డి ః అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన అంశాలను నోట్ చేసుకోవడం జరిగింది. ఇప్పటికే ప్రభుత్వం చర్యలు చేపట్టింది. సభ్యులకు సమాధానం కూడా పంపడం జరుగుతుంది.

MRS CHRISTINE LAZARUS : Speaker Sir in most of the newspapers and media, we find advertisements of sale of plots, lands, houses etc. Many of us including senior citizens in the fag end of their life are buying these properties or investing in purchase of land and are being cheated. 3 or 4 such cases have come to my notice particularly from the Christian community and Anglo Indian Community. It is so sad that a man after his retirement at the age of 60 years who got about Rs. 7\- lakhs, invested Rs. 3 1/2 lakhs has been cheated. Sir, through you I request our Home Minister to please look into these details and take necessary action. I am submitting to you an appeal from one of the people.

శ్రీమతి పి.సబితా ఇంద్రారెడ్డి ః అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన అంశాలను నోట్ చేసుకోవడం జరిగింది. తప్పకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

శ్రీమతి హెచ్. హేమలత (సత్యవేడు)ః  అధ్యక్షా, తమరికి నమస్కారం.  నేను సత్యవేడు నియోజకవర్గం నుండి ప్రాతినిధ్యం వహిస్తున్నాను. మా సత్యవేడులో పిచ్చాటూర్‌లో అరణ్యార్ డ్యామ్ ఉంది. ఆ డ్యామ్ 2005 సంవత్సరంలో అధిక వర్షపాతం వల్ల నిండిపోయి ఓవర్ ఫ్లో అవుతుంటే, ప్రమాదాన్ని గుర్తించిన ప్రజలు, అధికారులు కలెక్టరుగారికి ఇన్‌ఫార్మ్ చేశారు. కలెక్టరు గారు వెంటనే ఆ స్థలానికి వచ్చి చూసి ప్రమాదాన్ని గుర్తించి వెంటనే ప్రాజెక్టుకు ఉన్న మూడు గేట్లను ఎత్తడానికి ప్రయత్నించినప్పుడు, మూడు గేట్లు కూడా పని చేయలేదు. వెంటనే కట్టలను కొట్టివేయాలని కలెక్టరు గారు ఆదేశాలు ఇచ్చారు. వెంటనే కలెక్టరుగారి సమక్షంలోనే కట్టలను కొట్టివేశారు. అప్పుడు నీరంతా బయటకు వెళ్లిపోయింది. ఆ సమయంలో ఉన్న ఇరిగేషన్ మినిస్టర్ గారు, అగ్రికల్చర్ మినిస్టర్ గారు ఒక సంవత్సరం లోపుగా ఎన్ని కోట్లు ఖర్చు అయినా వాటిని రిపేర్ చేయిస్తామని ప్రజలకు హామి ఇచ్చారు. 2005 సంవత్సరంలో హామి ఇవ్వడం జరిగింది. వారు హామి ఇచ్చి ఇప్పటికే నాలుగు సంవత్సరాలు గడిచింది.

ఉ.11.00

2005లో ఇది జరిగింది. మినిస్టరు గారు 2005లో హామీ ఇచ్చారు. ఈ రోజు వరకూ అది కంప్లీట్ కాలేదు. ఆ కట్టలో చాలా మంది వ్యవసాయం చేస్తున్నారు. కాని ఈ ప్రమాదం జరిగేక అప్పటి శాసన సభ్యులు నారాయణ స్వామి గారు వచ్చి, కరెంటు బిల్లులు ఎవరూ కట్టవద్దు అని చెప్పడం జరిగింది. ఆ రోజు నుంచి ఈ రోజు వరకూ ఎవరూ కట్టలేదు. ఇప్పుడు సడెన్‌గా అధికారులు వచ్చి ఎవరైతే వ్యవసాయం చేస్తున్నారో వారి కనెక్షన్సు డిస్‌కనెక్టు చేశారు. కాబట్టి రైతుల తరపున మీ ద్వారా ప్రభుత్వానికి, మంత్రి గారికి మనవి చేసేది, వెంటనే ఆ కనెక్షన్సును రిస్టోర్ చేయాలి. వాళ్లు కట్టవలసిన బకాయిలు రద్దు చేయాలని వేడుకుంటూ, ఈ ప్రాజెక్టు పూర్తి అయ్యేవరకూ, రెండు సంవత్సరాల వరకూ ఏ విధమైన కరెంటు బిల్సు వసూలు చేయకూడదని మనవి చేస్తున్నాను. రైతులను కాపాడవలసిందిగా మనవి చేస్తున్నాను.

శ్రీమతి గల్లా అరుణ కుమారి : అధ్యక్షా, నోట్ చేసుకున్నాను. మా జిల్లాకు సంబంధించి సమస్య ఇది. మా దృష్టికి కూడా వచ్చింది. రైతుల్ని కరెంటు ఛార్జీలు కట్టమంటున్నారని. నేను కూడా జిల్లా కలెక్టరు గారికి చెప్పడం జరిగింది. క్లియర్ చేస్తామని వారు చెప్పడం జరిగింది. తర్వాత వారు చెప్పిన ఇరిగేషన్ పనులు ఏవైనా వుంటే, సంబంధిత మంత్రి గారి దృష్టికి తీసుకువెళ్లి తగిన చర్యలు తీసుకుంటాము.

శ్రీమతి డి. అనసూయ (ములుగు): అధ్యక్షా, జీరో అవర్లో నా నియోజకవర్గంలో అత్యంత ప్రధానమైన సమస్యను ప్రస్తావించవలసి వచ్చినందుకు బాధాకరంగా వుంది. ఎందుకంటే జీరో అవర్‌లో ఒక నెల నుంచి apply appy no reply అన్నట్టుంది. ప్రాబ్లెం వుంది. ఈ రోజు తెలంగాణా ప్రాంతానికి సాగునీరు అందించే ఏకైక లక్ష్యంతో ప్రభుత్వం ప్రారంభించిన ప్రాజెక్టు దేవాదుల ప్రాజెక్టు. వరంగల్ జిల్లాలోని గోదావరీ పరీవాహక ప్రాంతమైన మా ములుగు నియోజకవర్గం చాలా వెనుకబడిన నియోజకవర్గం. ఆదివాసీ ప్రజలు ఎక్కువగా నివశించే మా ప్రాంతంలోనే మెయిన్ గేట్ వర్కు స్టార్టు చేయడం జరిగింది. తలాబున మాకు గోదావరి వుంది. కాని త్రాగునీరు, సాగు నీరు లేక అల్లాడిపోతున్న అనేక గిరిజన గ్రామాలు వాగుల్లో వంకల్లో నీళ్లు తాగుదామనుకున్నా, ఎండిపోయిన సందర్భంలో మురికి నీళ్లను తాగి విష జ్వరాల బారిన పడుతున్నారు. ఈ రోజు ఒక్క ములుగుకు తప్ప, ఫస్టు ఫేజ్, సెకండ్ ఫేజ్‌ల నుంచి ఇతర ప్రాంతాలకు, ఇతర జిల్లాలకు పైపులైను ద్వారా నీటిని తీసుకువెడుతున్నారు. జిల్లా మంత్రి గారు, భారీ నీటి పారుదల శాఖా మంత్రి గారు, ముఖ్యమంత్రి గారు ఇంతకు ముందు 3వ దశ ద్వారా వాటర్ ఇస్తామని వాగ్దానం చేశారు. కాని ఈ రోజు 3వ దశ పనులు మళ్లీ

ప్రారంభించడం జరిగింది. కాని ఆ వాగ్దానాలు పూర్తి చేయడం లేదు. ఇదెక్కడి అన్యాయం సార్? ఇందాకా కే.జి. గ్యాస్ గురించి సభ్యులందరూ మాట్లాడేరు, మన రాష్ట్రం వాటా మనకు రావాలీ అని. అలాగే మా ప్రాంతంలోని నీళ్లు, మా అడవులు ఇవన్నీ ధ్వంసం అయిపోతున్నాయి. ఇతర ప్రాంతాల కోసం మేము ఎందుకు త్యాగం చెయ్యాలి? నీళ్లు ఎండిపోతున్నాయి. కనీసం మాకు తాగడానికి నీళ్లు లేవు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ : అమ్మా, మీరు కొత్త మెంబరు. జీరో అవర్లో ప్రధానమైన సమస్య చెబితే మంత్రి గారు నోట్ చేసుకుంటారు. తర్వాత మీకు సమాధానం పంపిస్తారు.

శ్రీమతి డి. అనసూయ : రాముప్పలో లిఫ్ట్ పెడతామన్నారు. అక్కడ లిఫ్ట్ పెట్టడం లేదు. కాని బైట ప్రాంతాలకు తీసుకుపోతారట. అక్కడ లిఫ్ట్ పెడితే గాని మాకు నీళ్లు రావు. కాబట్టి మీ ద్వారా భారీ నీటిపారు దల శాఖ మంత్రి గారికి, ముఖ్యమంత్రి గారికి విజ్ఞప్తి చేస్తున్నాను, ఈ విజ్ఞాపనను మీకు పంపిస్తున్నాను.

శ్రీమతి కొండా సురేఖ : అధ్యక్షా, నోట్ చేసుకోవడం జరిగింది. శాసన సభ్యురాలైతే ప్రతి పక్ష సభ్యులేమో గాని, ప్రజలైతే అందరి పక్షం అధ్యక్షా. ప్రజల కెప్పుడూ ఈ ప్రభుత్వం అన్యాయం చెయ్యదు. తప్ప నిసరిగా మీరు ఎంత వీలుంటే అంత సహకారాన్ని అందించి, సంబంధిత మంత్రి గారితో మాట్లాడి తగు చర్యలు చేపడతాం.

శ్రీ కె. శ్రీధర్ (వర్ధన్నపేట): అధ్యక్షా, జీరో అవర్లో మాట్లాడే ఈ అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవా దాలు. అలాగే ఈ అవకాశం ఇచ్చిన మా అధ్యక్షులకు కూడా ప్రత్యేక ధన్యవాదాలు. మా పెదకూరపాడు నియో జకవర్గంలో ఆంధ్రప్రదేశ్ ప్రజలందరికీ తెలిసిన అమరావతి నగరం ఉంది. దీనిని గురించి అందరికీ తెలుసు. అయితే ఈ నగరం అభివృద్ధికి నోచుకోలేదు. గతంలో గౌరవ ముఖ్యమంత్రివర్యులు 'ధ్యానబుద్ధ' అనే ప్రాజె క్టును ప్రారంభించడం జరిగింది. ఆ రోజు బౌద్ధమత గురువు దలైలామా గారు బౌద్ధ విహార్లో ఈ ధ్యానబుద్ధ ప్రాజెక్టును ముఖ్యమంత్రి గారి చేత ప్రారంభింపజేశారు. అయితే ఈ ప్రాజెక్టు ఇంతవరకూ పూర్తి కాలేదు. ఇన్ని సంవత్సరాలైనా పూర్తి కాకపోవడం బాధాకరమైన విషయం. అదే విధంగా కృష్ణనది ఒడ్డున వున్న ఈ అమ రావతీ నగరాన్ని గౌతమ బుద్ధుడు బౌద్ధమత ప్రచారం కోసం ఏర్పాటు చేసుకున్నారు. ఈ రోజు అక్కడ విజయ వాడ నగరానికి 40 కిలోమీటర్లు, గుంటూరు నగరానికి కేవలం 34 కిలోమీటర్లు దూరంలో ఉన్న అమరావతి నగ రాన్ని పర్యాటక కేంద్రంగా మార్చడానికి అవకాశం ఉంది. ప్రభుత్వం ఈ యొక్క అమరావతిని పర్యాటక కేంద్రంగా మార్చాలని, అమరావతి అభివృద్ధికి ప్రత్యేక ప్యాకేజీని ఇచ్చి, గుంటూరు జిల్లాలోనే కాదు, ఇటు ఆంధ్ర ప్రదేశ్కు కూడా ముఖ్యమైన పుణ్య క్షేత్రం ఇది. దీని అభివృద్ధి కోసం ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని పెదకూర పాడు నియోజకవర్గ శాసన సభ్యుడిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. వారు దీనిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఈ సందర్భంగా కోరుతూ, నాకీ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను.

డా.(శ్రీమతి) జె. గీతారెడ్డి : వారు చెప్పిన బుద్ధుడికి సంబంధించిన ప్రాజెక్టు విషయంలో వారు శ్రద్ధ చూపించారు, చాలా సంతోషం అధ్యక్షా. తప్పకుండా చర్యల విషయం ఒక వారం రోజుల్లో సమాధానం పంపి స్తాను అధ్యక్షా.

శ్రీ వి. రామకృష్ణ బాబు (విశాఖపట్నం-తూర్పు): అధ్యక్షా, నాకీ అవకాశం కల్పించిన మా విశాఖ ( తూర్పు) నియోజకవర్గ ప్రజలకు, మా అధినాయకుడు చంద్రబాబు నాయుడు గారికి, మాట్లాడే అవకాశం క ల్పించిన డెప్యూటీ స్పీకరు గారికి నా హృదయ పూర్వక ధన్యవాదాలు. గ్రేటర్ విశాఖ మునిసిపల్ కార్పొరేషన్‌లో 2006 సంవత్సరంలో 32 గ్రామాలను విలీనం చేయడం జరిగింది అధ్యక్షా. కాని ఆ గ్రామాల లోని స్కూల్సుని మాత్రం విలీనం చేయలేదు. ఆ స్కూళ్లు చాలా అధ్వాన్న పరిస్థితిలో ఉన్నాయి . అటు జిల్లా పరిషత్తు వారు గాని, ఇటు కార్పొరేషను వారు గాని ఈ స్కూల్సును పట్టించుకోవడం లేదు. దయచేసి మంత్రి గారిని కోరేది, ఈ గ్రామాలలోని స్కూల్సును తక్షణమే కార్పొరేషనులో విలీనం చేస్తే బాగుంటుందని మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ డి. శ్రీధరబాబు : అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకుని సంబంధిత మంత్రి గారికి తెలి యజేసి, సభ్యులకు ఒక వారంలోగా సమాధానం పంపించే ప్రయత్నం చేస్తాం.

శ్రీ ఎస్. వెంకట వీరయ్య (సత్తుపల్లి): అధ్యక్షా, ఈ రోజు ఖమ్మం జిల్లాలో ప్రధానమైన రిజర్వాయర్లలో నాగార్జున సాగరు ఎడమ కాలవ కింద 5/6 నియోజకవర్గాలకు నీరు అందించే, రిజర్వాయర్సుకు నీరు అందించకపోవడం వల్ల ఫ్లోరైడ్ రహిత ప్రాజక్టులకు 300 ఎకరాలకు నీరందించే రిజర్వాయర్సు మీద ప్రాజెక్టులు కట్టడం జరిగింది. పూర్తిగా ఆ రిజర్వాయర్సు అడుగంటిపోవడం వల్ల మంచి నీళ్లు లేక ఫ్లోరైడ్ రహిత ప్రాజెక్టు లన్నీ కూడా ప్రజలకు మంచి నీరందించేవి ఉపయోగం లేకుండా పోతున్నాయి.
ఉ.11.10

తక్షణమే పాలేరు రిజర్వాయరు నుంచి ఖమ్మం పట్టణానికి , అదే విధంగా మధిర, సత్తుపల్లి, పాలేరు నియోజక వర్గ ప్రజలకు త్రాగు నీరు అందించడం కోసం, నాగార్జున సాగర్ ఎడమ కాల్వ కింద వదిలిన నీరు తక్షణమే పాలేరు రిజర్వాయరు ద్వారా , ఈ 300 గ్రామాలలో, ఫ్లోరైడ్ రహిత ప్రాజెక్టులను అందించే విధంగా చర్యలు తీసుకోవాలని, అదే విధంగా ఖమ్మం జిల్లాలో వున్న ఈ ప్రాజెక్టులన్నింటిని గురించి శాసన సభలో హామీ యివ్వడం జరిగింది. తక్షణమే, దుమ్ముగూడెం, రాజీవ్ ఇందిరా సాగర్ ప్రాజెక్టుల మీద జరుగుతున్న అవకతవ కల మీద , నాగార్జున సాగర్ టేల్ ఎండ్ వల్ల ఖమ్మం జిల్లాకు జరుగుతున్న నష్టాన్ని అరికట్టేందుకు ఇరిగేషన్ మంత్రి గారు తక్షణమే మా జిల్లాలో మీటింగు పెట్టవలసిందిగా కోరుతున్నాను. అవకాశం కల్పించిన మీకు మరొక సారి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పి. విశ్వరూప్ : గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాము. త్వరలోనే సమాధానం పంపించడం జరుగుతుంది.

శ్రీ సి. రమేష్ (రాజమండ్రి-రూరల్): అధ్యక్షా, ఈ అవకాశం కల్పించిన మీ అందరికీ నా హృదయపూ ర్వక నమస్కారాలు తెలియజేసుకుంటున్నాను. మా యొక్క చేనేత కులస్తులందరికీ కూడా రూ. 324 కోట్ల ప్యాకేజీని ప్రభుత్వం వారు ప్రకటించారు. అయినప్పటికీ అది యిప్పటి వరకూ ఎందుకు జరగలేదని నేను తమరి ద్వారా మంత్రి గారిని ప్రశ్నిస్తున్నాను. అలాగే , త్వరలో రూ. 324 కోట్ల ఋణాలను మాఫీ చేసి చేనేత కులస్తులందరికీ సహకరించే విధంగా చర్యలకు తీసుకో వలసిందిగా కోరుతూ, ఆశిస్తూ సెలవు తీసుకుంటు న్నాను.

శ్రీమతి గల్లా అరుణ కుమారి : అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన అంశాన్ని నోట్ చేసుకోవడం జరిగింది అధ్యక్షా. సంబంధిత మంత్రి గారి దృష్టికి తీసుకు వెళ్లి వెంటనే సమాధానం పంపించడం జరుగుతుంది.

శ్రీ పి.వెంకట రత్నయ్య (సూళ్లురుపేట): సూళ్లురుపేట, నాయుడుపేట రెండు టౌన్స్‌లో కూడా 5 సంవత్సరాల క్రితం రూ. 5 కోట్లు, రూ. 2 కోట్ల తో రెండు ప్రాజెక్టులను మంజూరు చేయడం జరిగింది. అయితే, సూళ్లురు పేట టౌనుకు సంబంధించిన వర్కు దాదాపు పూర్తి అయింది. కాని ఈ రోజుకీ ఈ టౌనుకు నీళ్లు అందించబడటం లేదు. అందుచేత ఈ రోజు సూళ్లూరు పేట టౌన్‌లో ఒక క్యాన్ నీటిని బయట నుంచి రూ. 5 లేక రూ. 2 చొప్పున ప్రజలు ప్రతి ఒక్కరూ కొనుక్కుంటున్నారు. నేను మీ ద్వారా గ్రామీణ నీటి సరఫరా శాఖ మంత్రి గారికి తెలియజేసేది , ఈ ప్రాజెక్టు పూర్తి కావడానికి నిధులు ఏమైనా తక్కువైన నట్లైతే వాటిని యిచ్చి, ఆ టౌను ప్రజలు బయట నుంచి ఒక క్యాన్ నీటిని రూ. 5 లకు, రూ. 2 కి కొనేటువంటి యిబ్బందుల నుంచి తప్పించవలసిందిగా మీ ద్వారా గ్రామీణ నీటి సరఫరా శాఖ మంత్రి గారిని కోరుతున్నాను. అదే విధంగా నాయుడు పేట ప్రాజెక్టు రూ. 2 కోట్లతో మొదలు పెట్ట వలసినదానిని కూడా త్వరితగతిని ప్రారంభించే విధంగా చర్యలు తీసుకోవలసిందిగా కోరుతూ, అవకాశం యిచ్చినందుకు తమకు ధన్యవాదాలు తెలియజేస్తూ ముగిస్తున్నాను.

శ్రీ పి.విశ్వరూప్ : అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను. తొందరలోనే వారికి సమాధానం పంపించడం జరుగుతుంది.

శ్రీ సిహెచ్. రామకోటయ్య (నూజివీడు): అధ్యక్షా, నూజివీడు నియోజక వర్గం, ఆగిరిపల్లి గ్రామంలో శ్రీ శోభనాచల వ్యాఘ్ర నరసింహ స్వామి దేవాలయం , అలాగే నా నియోజక వర్గంలో గొల్లపల్లి గ్రామంలో రఘు నాథ స్వామి దేవాలయం 500 సంవత్సరాల పురాతన దేవాలయాలు. ఈ రెండు దేవాలయాలకూ, కోట్లాది రూపాయల విలువైన కెంపులు, రత్నాలు పొదిగిన ఆభరణాలు వుండేవని పెద్దలు చెబుతున్నారు. చరిత్ర కూడా చెబుతున్నది. అలాగే, 4,500 ఎకరాల భూమి కూడా వుంది. ప్రస్తుతం ఈ ఆభరణాలు ఎక్కడున్నాయో తెలియడం లేదు. అలాగే భూములు కూడా దేవస్థానం అధీనంలో లేవు. 50 సంవత్సరాల క్రితం ఈ ఆభరణాలను దేవుడికి అలంకరించడం జరిగిందని తెలుస్తున్నది. ఆ తర్వాతి నుంచి అవి అదృశ్యమయ్యాయి. ఎక్కడో బ్యాంకులో ట్రంకు పెట్టెలో వున్నాయని చెబుతున్నారు. దానిని కూడా అధికారులు నిర్ధారించడం లేదు. అలాగే ఈ నగలన్నీ అదృశ్యమయ్యాయనే వార్తలు విపరీతంగా వస్తున్నాయి. ప్రజలు ఈ నగల అదృశ్యం పట్ల భయపడుతున్నారు. అసలు దేవస్థానాలలో వుండవలసిన నగలు ఎన్ని? వాటిలో ప్రస్తుతం ఎన్ని వున్నాయి? ఎన్ని అదృశ్యమయ్యాయి? ఆ విధంగా అదృశ్యమయ్యాయని భావిస్తున్న నగల గురించి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల గురించి ప్రజలకు తెలియజేయాల్సి వుందని , ప్రజల మనోభావాలను కాపాడాలని తమ ద్వారా కోరుతున్నాను.

శ్రీ గాదె వెంకట రెడ్డి : అధ్యక్షా, సభ్యులు తెలిపిన విషయాన్ని నోట్ చేసుకున్నాను. తర్వాత సభ్యులకు తెలియజేస్తాను.

శ్రీ ఎం. కిషన్ రెడ్డి : అధ్యక్షా, గ్రేటర్ హైదరాబాదులో సైదాబాదు సింగరేణి కాలనీస్ విషయంలో అర్బన్ ల్యాండ్ సీలింగ్ 1976 లో రావడం జరిగింది. అది 35 ఎకరాల భూమిని ల్యాండు ఓనర్ రెండు సొసైటీ

లకు అమ్ముకోవడం జరిగింది. ఆనాటి నుంచి ఈ నాటి వరకూ ఈ విషయానికి సంబంధించిన కేసును హైకోర్టులో రిజెక్టు చేయడం జరిగింది. ఆ భూమి రోజువారీ కూలీలుగా పనిచేసే 2 వేల కుటుంబాల పొసెషన్‌లో వుంది. అక్కడ వారు నివశిస్తున్నారు. ఈ రోజు ఒక 1700 ఇళ్లు వాంబే కింద కట్టడం జరిగింది. ఇంకా రెండు వేల కుటుంబాలు అక్కడే వున్నాయి. 2005 సంవత్సరంలో అక్కడ వున్న గుడిసెలు కాలిపోయిన సందర్భంలో గౌరవ ముఖ్యమంత్రి గారు ఆ ప్రాంతాన్ని విజిట్ చేయడం జరిగింది. అప్పుడు వారు అక్కడ వున్న వారికి ఖచ్చితంగా ఆ ఓపెన్ ల్యాండులో ఇళ్లు కట్టిస్తామని హామీ కూడా యివ్వడం జరిగింది. అయినా యింతవరకూ ఆ కార్యక్రమం చేయలేదు. ఈ రెండు సొసైటీలు హైకోర్టుకు పోయినప్పుడు, హైకోర్టు ఆ కేసును రిజెక్టు చేసినప్పటికీ, వారు ఈ అర్బన్ ల్యాండు సీలింగ్‌ను అడ్డం పెట్టుకుని , జూలై నెలలో ఒక జీవో ప్రకారం ఈ సొసైటీలు వీరికి ఎలిజిబిలిటీ తీసుకు రావడం జరిగింది. ఈ ప్రభుత్వానికి సంబంధించిన, అర్బన్ ల్యాండుకు సంబంధించిన భూమి, రూ. 2 కోట్ల విలువ చేసే ఈ భూమిని రెండు సొసైటీలకు యివ్వడంలో, దీని వెనుక ఎవరు వున్నారో, ఎవరు ఏ కార్యక్రమంలో తీసుకున్నారో తెలియాలి. ఈ నాడు యిక్కడ వుంటున్న వారికి రేషన్ కార్డులు కూడా యివ్వడం జరిగింది. ఓటర్ల లిస్టులో వారి పేర్లు వున్నాయి. కాబట్టి, యిక్కడుంటున్నటువంటి 2 వేల కుటుంబాల వారికి ముఖ్యమంత్రి గారు హామీ యిచ్చిన విధంగా ఇళ్లు కట్టించి యివ్వాలని కోరుతున్నాను.

శ్రీమతి పి . సబితా ఇంద్రా రెడ్డి : అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకోవడం జరిగింది. వారికి తీసుకున్న చర్యలు, తీసుకోబోయే చర్యలు సమాధానం పంపడం జరుగుతుంది.

శ్రీమతి ఎ. ఉమా మాధవ రెడ్డి : అధ్యక్షా, మా నల్గొండ జిల్లాకు ఫ్లోరైడ్ నీటి సమస్య చాలా తీవ్రంగా వుంది. అది దృష్టిలో పెట్టుకుని గతంలో తెలుగు దేశం పార్టీ అధికారంలో వున్నప్పుడు ,చంద్రబాబు నాయుడి గారి నాయకత్వంలో ఉదయ సముద్రం నుంచి దాదాపు 1054 గ్రామాలకు తీసుకునే విధంగా ఒక ప్రాజెక్టును చేపట్టడం జరిగింది. రెండు మూడు సంవత్సరాలలో పూర్తి కావలసిన ప్రాజెక్టు అది. కాని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి 5 సంవత్సరాలు అయినప్పటికీ ఇంతవరకూ పూర్తిచేయలేకపోయారు.

భువనగిరి నియోజక వర్గానికి వచ్చినట్లైతే అక్కడ ఫ్లోరైడ్ నీటి సమస్య వుంది. అదే విధంగా మూసీ కాలుష్యంతో కూడా గ్రౌండ్ వాటర్ అంతా కూడా పొల్యూట్ అయి ప్రజలు చాలా యిబ్బందులు పడుతున్నారు. థర్డ్ ఫేజ్ లో వచ్చే ప్రాజెక్టును,ఇప్పుడు ఫిఫ్త్ ఫేజ్‌లో వచ్చినప్పటికీ కృష్ణా నీటిని నా నియోజక వర్గానికి అందించడం లేదు. ఈ విషయమై జిల్లా మంత్రిగారు ఒక మీటింగ్‌లో దీనికి రూ. 250 కోట్లు అవసరం వున్నాయని కూడా చెప్పడం జరిగింది. ఈ సంవత్సరం ముఖ్యమంత్రి గారిని రూ. 130 కోట్లు యివ్వవలసిందిగా అడగడం జరిగింది. ముఖ్యమంత్రి గారు యిచ్చే అవకాశం వుందని చెప్పారు. దానిని దృష్టిలో పెట్టుకుని ఈ రోజు సంబంధిత మంత్రి గారిని అడుగుతున్నాను. ఆ రూ. 130 కోట్లను ఎప్పుడు విడుదల చేయిస్తారు? ఎప్పుడు మా ప్రజలను మూసీ కాలుష్యం నుంచి , ఫ్లోరైడ్ నీటి సమస్య నుంచి బాధలను తీరుస్తారని తమ ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను. ఈ పథకాన్ని త్వరగా పూర్తి చేయాలని కూడా ప్రభుత్వాన్ని డిమాండు చేస్తున్నాను.

శ్రీ పి. విశ్వరూప్ : అధ్యక్షా, గౌరవ సభ్యురాలు చెప్పింది నోట్ చేసుకున్నాను. త్వరలోనే వారికి సమాధానం పంపివ్వడం జరుగుతుంది.

శ్రీ కె. కన్నబాబు: అధ్యక్షా, కాకినాడ పోర్ట్ ఏరియాలో హార్బర్‌పేట అనే ఒక మత్స్యకార నివాసిత ప్రాంతం గత 50 ఏళ్లుగా ఉన్నది. ఆ గ్రామంలో వారికి భూమిపై ఎటువంటి హక్కులు లేవు. అక్కడ ఎటువంటి ప్రభుత్వ కార్యక్రమాలు జరగటంలేదు. ఆ గ్రామాన్ని అక్కడనుండి తరలించాలని చాలాకాలంగా ప్రయత్నాలు జరగుతున్నప్పుడు ప్రభుత్వం దృష్టికి వస్తే దీనికి 5 ఎకరాల ల్యాండ్ ఎలాట్ చేస్తామని చెప్పటం జరిగింది. కాని 5 ఎకరాలు చాలదు, 8 ఎకరాలు ఇవ్వాలని అక్కడ స్థానికులు గొడవ చేస్తున్నారు. దీనిపై ఇంతవరకు ప్రభుత్వం ఎటువంటి స్పందన లేకుండా ఉండిపోయింది. ఇదే పోర్ట్‌లో కొంతమంది బడా పారిశ్రామికవేత్తలకు, పెద్దలకు వందల ఎకరాలు లీజుపై పంచిపెట్టారు. పెద్దలకు పంచటానికైతే పోర్ట్ ముందుకువచ్చి 33 ఏళ్లకు, 99 ఏళ్లకు లీజుకు భూములను ధారాదత్తం చేసిందిగాని మత్స్యకారులు అక్కడ ఉండటానికి వీలులేదని తరమికొట్టటానికి ప్రయత్నం చేస్తున్నారు. ఆ గ్రామంనుండి వెళ్లటానికి వారు సిద్ధంగా ఉన్నారు కాబట్టి వెంటనే 8 ఎకరాల భూమిని కేటాయించి వారికి పునరావాసం కల్పించి వారికి అన్ని పథకాలను వర్తింపచేయాలి విజ్ఞప్తిచేస్తున్నాను. అంతా శాచ్యురేషన్ లెవెల్లో చేస్తామని చెబుతున్నారు, కాని శాటిస్‌ఫాక్షన్ లెవెల్లో జరగటంలేదనటానికి ఇది ఒక్కటే నిదర్శనమని తెలియచేస్తున్నాను.

MR. DEPUTY SPEAKER: Reply will satisfy you.

శ్రీమతి గల్లా అరుణకుమారి: అధ్యక్షా, గౌరవసభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాము. సంబంధిత మంత్రిగారి దృష్టికి తీసుకెళ్లి సమాధానం పంపించటం జరుగుతుంది.

శ్రీ వై. రవి(విజయవాడ-తూర్పు): విజయవాడ సిటీలో అండర్‌గ్రౌండ్ డ్రైనేజ్ క్రొత్తగా నిర్మాణం జరిగిన ప్రాంతంలో అక్కడ ఎస్.టి.పి. పెట్టి ఆ ఎస్.టి.పి. వాటర్ ప్యూరిఫై అవ్వకుండా తీసుకువచ్చి కృష్ణా నదిలో కలుపుతున్నారు. అక్కడ 10 ఎమ్.జి.డి. వాటర్ ప్లాంట్ ఉన్నది. ఆ నీరు భూమిలోకి ఇంకి మరలా వాటర్ ప్లాంట్‌లోకి వస్తున్నాయి. విజయవాడ సిటిలో సుమారు 1.25 లక్షల మిలియన్ లీటర్ల వాటర్ తీసుకువచ్చి రోజు కలుపుతున్నారు. ఈ వాటర్ బుడమేరులో కలిసి క్రింది ప్రాంతంవారు త్రాగటమో లేదా కాలువలో కలవటమో జరుగుతోంది. దీనిని తీసుకెళ్లి వి.టి.పి.ఎస్.లో కలిపితే, ఆ వి.టి.పి.ఎస్.లోని వాటర్ కూడా క్రిందకు వస్తుంది. అలా జరగేట్లు చూడమని కోరుతున్నాము.

శ్రీమతి గల్లా అరుణకుమారి: అధ్యక్షా, గౌరవసభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాము. సంబంధిత మంత్రిగారి దృష్టికి తీసుకెళ్లి సమాధానం పంపించటం జరుగుతుంది.

MR. DEPUTY. SPEAKER : Please bear with us. We are giving opportunity to lot of Members today. (Addressing the Minister) . Now Sri MD. Virasat Rasool Khan.

SRI MD. VIRASAT RASOOL KHAN : Thank you Speaker Sir, Sir I want to bring to the notice of the Government through you that in 1974 there were 20 jails in Andhra Pradesh now the strength has gone up to 141, and the strength of sub jails is 156. The problem in the jails is, there are about 800 vacancies........... I hope that the Hon'ble Minister is noting this point . There are about 800 vacancies. Recently the Government has come forward for giving extra allowance to the people working in S.B., and Intelligence department. I do not know what punishment is being given to the Officers working in Jails Department because training is same, uniform is same, working is same but in the pay scales, Police Officers are being given more pay and the Jail Department Officers are being paid less. Sir in Maharashtra, Karnataka, Tamil Nadu and other states, equal payment is being made to Police as well as Jail Department personnel. Recently in 2008 the Jail Department officials went to the Tribunal, and the Tribunal has passed Orders asking the Government to pay equal salaries to the Jail Department and to the Police Department. What is happening Sir, when the transfer comes, the transfer should be either zone-wise or region-wise but now what is happening, the person working in Hyderabad is being suddenly transferred to Kadapa and the person working in Nizamabad is being transferred to Chittoor. I do not understand when the Police Department transfers are being done region wise and zone wise why there is discrimination in the case of Jail Department officials. Jail Department officials are being transferred and they are subjected to frustration as they have to take their entire family. About 20-40 persons are working in Jails. They are washermen, sweepers, barbers. Really you will be surprised that they are being paid Rs.1298/- pm salary for cutting hair, for sweeping and for washing. Sir anywhere in the world are they getting this salary of 1298? I request you to allot house sites for the persons working in Jails. I am sending this paper to you. Kindly ask the Hon'ble Minister and the Government to take a sympathetic view and to serve the people because they are staying day and night with hard core criminals. The police only catches and sends them to the jail. The Jail Department Officers are risking their lives,. I request you ..

MR. DEPUTY SPEAKER : Please send me a copy of the demands, I will send it to the Minister

SRI MD. VIRASAT RASOOL KHAN : I request you to please fix pay benefits of Jail Department people on par with the Police Department, sanction of uniform allowance annually, sanction of risk allowance, sanction of encashment of 30 days Earned Leave per year, Mobile phones to all the Gazetted Officers............. You are not giving mobile phones to the Gazetted Officers. That is why the prisoners are using cell phones from the prisons. So, you have to give cell phones to all Gazetted Officers also ................

MR. DEPUTY SPEAKER : Minister cannot write all those demands. You please send them to me. I will hand it over to the Minister.

SRI MD. VIRASAT RASOOL KHAN : No Sir, the Minister has to hear the grievance of the jail people. National Human Rights Commission people, they go and study what benefits are being given to the prisoners but they do not want to know what is happening to the Jail staff. That is why please have patience Sir. Just give me one minute,.......... I request that four wheeler vehicles may be given to all Deputy Superintendents and above cadre, compensatory pay for extra hours on duty ...

جناب محمد وراثت رسول خاں: ڈپٹی اسپیکر صاحب! میری گذارش ہے کہ جیل کے عہدہ داروں کو رہائشی کوارٹرس allot کئے جائیں۔ اسی طرح غریب ملازمین جیسے حجام، جھاڑو دینے والے اور کپڑے دھونے والے، جن کو آپ صرف Rs.1,298/- ماہانہ تنخواہ دے رہے ہیں، ان کا آپ regular appointment کیجئے اور ان کی services کو regularize کیجئے۔

جناب نادیندلا منوہر: خاں صاحب! That is six Members put into one.

جناب محمد وراثت رسول خاں: صاحب! 10 put into 1 رہنے دیجئے۔ میں نے important بات کہی یا نہیں، آپ وہ دیکھئے۔

శ్రీమతి పి. సబిత: గౌరవసభ్యులు జైళ్ల డిపార్ట్‌మెంట్‌లో పనిచేస్తున్న సిబ్బంది సమస్యలు ప్రస్తావించారు. తీసుకున్న చర్యలు, తీసుకోబోయే చర్యలు సభ్యులకు సమాధానం రూపంలో పంపిస్తాను.

శ్రీ జె. రంగారెడ్డి: జీరో అవర్‌లో ప్రస్తావనకు తీసుకువచ్చిన సమస్యలపై వారం రోజుల్లో మంత్రులు రిప్లై ఇవ్వాలని స్పీకర్‌గారు ఆదేశించారు. ఇప్పటివరకు ఎవరికీ సమాధానం రాలేదు.

MR. DEPUTY SPEAKER: We are following it up. ప్రభుత్వం తరపునుండి ముఖ్యమంత్రిగారు కూడా వెంటనే స్పందించి వారం రోజులలోపు సమాధానం ఇవ్వమని ఆల్ డిపార్ట్‌మెంట్స్‌ను ఆదేశించారు. మన సెక్రటేరియట్‌నుండి కూడా ఆల్‌రెడి రిమైండర్ వెళ్లింది. తప్పకుండా సభ్యులందరికీ within a week we are expecting replies from the Government. మీ ఆవేదన మాకు అర్థమయినది. I am sure, all the Members will get replies within a week.

శ్రీ జె. రంగారెడ్డి: జీరో అవర్ జీరోగానే ఉంటే దానివల్ల ఉపయోగం ఉండదు సర్. రాష్ట్రం మొత్తంలో ఎయిడెడ్ స్కూల్స్‌లో 30,000 మంది టీచర్స్ ఉండగా అందులో 12,000 పోస్టులు ఖాళాగ ఉన్నాయి. దీనికి సంబంధించిన సమస్యలు చాలావరకు పెండింగ్‌లో ఉన్నాయి. ముఖ్యమంత్రిగారు గతంలో ప్రతిపక్ష నేతగా ఉన్న సమయంలో తాము అధికారంలోకి వచ్చిన వెంటనే సమస్యలన్నీ పరిష్కరిస్తామని అన్నారు. కాని ఇప్పటివరకు చేయలేదు. గత సంవత్సరం 27 నుండి నవంబర్ 3వ తేదీవరకు వారు సమ్మె చేసిన సందర్భంగా వారి సమస్యలన్నీ పరిష్కరిస్తామన్న హామీ కూడా ఆరోజు ఇవ్వటం జరిగింది. అట్లా కూడా ఇవ్వలేదు. దానివల్ల వారికి ఇంక్రిమెంట్స్, ప్రమోషన్స్, శాలరీస్ తగ్గే పరిస్థితి ఏర్పడింది. రోజురోజుకు ఎయిడెడ్ స్కూల్స్ మూతపడే పరిస్థితి ఉంది. టీచర్స్ సంఖ్య కూడా తగ్గిపోతోంది. రెగ్యులర్‌గా పనిచేసే పోస్ట్ భర్తీచేయకుండా పెండింగ్‌లో పెడుతున్నారు. ఈరోజు వేలాదిమంది ఎయిడెడ్ స్కూల్స్‌లో పనిచేసే టీచర్స్ ఇందిరాపార్క్‌వద్ద ధర్నా చేస్తున్నారు. ఇప్పటికైనా దయచేసి వారి సమస్యలు పరిష్కరించండి, వారికి న్యాయం చేయండని కోరుతున్నాము.

శ్రీ డి. శ్రీధర్‌బాబు: గౌరవసభ్యులు రంగారెడ్డిగారు చెప్పింది నోట్ చేసుకున్నాను. సంబంధిత మంత్రితో వారికి సమాధానం వారం రోజుల్లో పంపిస్తాను.

**ఉ. 11.30**

శ్రీ జి.కిషన్ రెడ్డిః సార్, రాత్రి హైదరాబాదు నగరంలో కురిసిన వర్షాల వల్ల అనేక బస్తీలలోని, మురికివాడలలోని ఇళ్లు నీట మునిగి పోయి ప్రజలు తమ ఆస్తులను, వంట సామాగ్రిని కోల్పోయారు. పిల్లలు తమ స్కూలు పుస్తకాలను కూడా కోల్పోయి అనేక ఇబ్బందులెదుర్కొన్నారు. అట్లాగే చాలా అపార్టుమెంటులలోని పార్కింగ్ ఏరియాలలోకి వరద నీరు చేరి వాహనాలు కూడా పాడైపోయాయి. ప్రజలెదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని వర్షాలకు సంబంధించి ప్రభుత్వం రాబోయే రోజుల్లో అయినా ఒక కార్యాచరణ ప్రణాళికను అమలు చేసేందుకు చర్యలు తీసుకోవాలి. అట్లాగే వంట సామాగ్రి

కోల్పోయిన ప్రజల ఇబ్బందుల్ని దృష్టిలో పెట్టుకొని వారికి భోజన సౌకర్యం కల్పించాలి. అట్లాగే నాలాలలోని పూడికను వెంటనే తొలగించే ఏర్పాటు చేయాలని మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ డి.శ్రీధర్ బాబుః అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకోవడం జరిగింది. సంబంధిత మంత్రి గారికి విషయం తెలియజేసి సభ్యులకు తొందరలోనే సమాధానం పంపించడం జరుగుతుంది.

శ్రీ బండారు సత్యానంద రావు(కొత్తపేట)ః అధ్యక్షా, రాత్రి నగరంలొ కురిసిన వర్షాల వల్ల లోతట్టు ప్రాంతాలన్ని జలమయమై నగరంలోని అడ్డగుట్ట, అంబర్‌పేట్, ముషీరాబాద్, బోరబండ, ఎమ్ఎస్ మక్తా లలోని లోతట్టు ప్రాంతాలలోని ప్రజలు అనేక ఇక్కట్లకు లోనయ్యారు. ఇక్కడంతా నివసించేది పేద ప్రజలే. ఈ వర్షాల కారణంగా వాళ్లు రాత్రంతా నిద్ర లేక జాగారం చేయాల్సివచ్చింది. దీనికి కారణాలు కనుగొంటే ప్రధానంగా నగరంలోని నాలాలన్నీ ఆక్రమణలకు గురికావడం, అట్లాగే డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేకపోవడంగా చెప్పుకోవచ్చు. అట్లాగే చాలా చోట్ల మ్యాన్‌హోళ్లకు మూతలు లేకపోవటం వల్ల కూడా చాలా ప్రమాదాలు జరుగుతున్నాయి. రా త్రంతా నిద్ర లేకుండా, కనీసం త్రాగడానికి మంచినీరు లేకుండా తీవ్రంగా ఇక్కట్లనెదుర్కొన్న పేద ప్రజల ఇబ్బందులను తెలుసుకోవడానికి అవసరమైతే మంత్రులు తక్షణమే స్పందించి ఆయా ప్రాంతాలను సందర్శించి వాళ్లను ఆదుకోవాలి. లోతట్టు ప్రాంతాలు జలమయం కాకుండా ఉండేందుకు నాలాల మరియు డ్రయినేజీల సక్రమ నిర్వహణకు చర్యలు తీసుకోవాలి. ముంపుకు గురైన పేద ప్రజలను ఆదుకునేందుకు అవసరమైన సౌకర్యాలు కల్పించాలి వాళ్లకు వైరల్ ఫీవర్స్ లాంటివి రాకుండా అవసరమైన జాగ్రత్త చర్యలు తీసుకోవాలి . పేద ప్రజలకు భవిష్యత్తులో ఇలాంటి ఇక్కట్లు ఎదురుకాకుండా ప్రభుత్వం శాశ్వత చర్యలు తీసుకోవాలని మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీమతి సబితః అధ్యక్షా, నగరంలో రాత్రి కురిసిన వర్షాల వల్ల ముంపుకు గురైన లోతట్టు ప్రాంతాలలో జిహెచ్ఎమ్‌సి అధికారులు సందర్శించి ప్రజలకు అవసరమైన సౌకర్యాలు కల్పిస్తున్నారు. అట్లాగే మిగతా ప్రాంతాలను కూడా సందర్శించి అవసరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ బి. బిక్షమయ్య(ఆలేరు)ః అధ్యక్షా మొట్టమొదటిసారిగా నాకు మాట్లాడే అవకాశమిచ్చినందుకు ముందుగా డెప్యూటీ స్పీకర్ గారికి, మా ప్రియతమ ముఖ్యమంత్రి గారికి, మా ఆలేరు నియోజకవర్గం యొక్క ప్రజలకు నా ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. మన ప్రియతమ ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్.రాజశేఖర రెడ్డి గారి సారధ్యంలో ఎన్నో సంక్షేమ పథకాలు బడుగు, బలహీన వర్గాలకు అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీకి ఉన్నది. అందులో భాగంగా ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించడానికి రాష్ట్రమంతటా అనేక ఫ్లై ఓవర్లు కట్టించిన ఘనత కూడా మన ప్రియతమ ముఖ్యమంత్రి గారిదే. అట్లాగే మా ఆలేరు నియోజకవర్గంలో రాయిగిరి నుంచి యాదగిరిగుట్ట వరకు ఒక ఫ్లైఓవర్ నిర్మాణం పూర్తి అయింది. ఇంకొకటి కొలనుపాక గ్రామంలో నిర్మాణంలో ఉన్నది దానికి సంబంధించిన పనులు ఇంకా పూర్తికాకపోవడం వల్ల హైదరాబాదుకు రావాలంటే ప్రజలు నిత్యం ట్రాఫిక్ జామ్‌లతో ఇబ్బంది పడుతున్నారు. కాబట్టి మా నియోజకవర్గంలోని ఆ రెండో ఫ్లైఓవర్ నిర్మాణాన్ని త్వరలో పూర్తి చేయించాలని మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

(తెలుగుదేశం సభ్యులు శ్రీ ఇ.దయాకర్‌రావుచే అంతరాయం )

మిస్టర్ స్పీకర్‌ః దయాకర్ రావు గారూ, What is this? Do not treat the Chair in an insulting manner. Please behave yourselves.

శ్రీమతి గల్లా అరుణ కుమారి ః అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాను. సంబంధిత మంత్రి గారికి ఈ విషయం చెప్పి తొందరలోనే సమాధానం పంపించడం జరుగుతుంది.

శ్రీ ఎమ్.ప్రసాద రాజు(నర్సాపురం)ః అధ్యక్షా, జలయజ్ఞం కార్యక్రమం క్రింద మా పశ్చిమ గోదావరి జిల్లాలోని డెల్టా మాడర్నయిజేషన్ కోసం రెండు వేల కోట్ల రూపాయలు కేటాయించటం జరిగింది. ఈ పనులను తొమ్మిది ప్యాకేజీలుగా నాలుగు సంవత్సరాల కాలవ్యవధిలో పూర్తి చేయాలన్నది ప్రభుత్వ ఉద్దేశం. కాని ఇంతవరకు 30 శాతం పనులు కూడా పూర్తి కాలేదు. ఇంకా ఇతర పనులకు సంబంధించిన టెండర్లు పిలవలేదు. టెండర్లు ప్రాసెస్ చేసే దశలో ఎలక్షన్ కోడ్ అమలులోకి రావటం వల్ల అడ్డంకి ఏర్పడింది. దానితో మా నరసాపురం నియోజకవర్గంలోని శివారు ప్రాంత రైతాంగం చాలా ఇబ్బందిపడుతున్నారు. ప్రస్తుతం జరుగుతున్న పనుల కారణంగా దాళ్వా పంటకు నీరు ఆపేస్తారని అక్కడి రైతాంగం ఆందోళన చెందుతున్నారు. అందువల్ల ఆ పనులకు సంబంధించిన టెండర్లు ఎప్పుడు పిలిచి, ఎప్పటిలోగా ఆ పనులు మొదలు పెడతారో చెప్పాలని మంత్రి గారిని మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీమతి గల్లా అరుణ కుమారిః అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకోవడం జరిగింది. సంబంధిత మంత్రి గారికి చెప్పి తొందరలోనే వారికి సమాధానం పంపించడం జరుగుతుంది.

శ్రీ టి.నర్సారెడ్డి(గజ్వేల్)ః అధ్యక్షా, మొట్టమొదటిసారిగా ఈ శాసనసభలో మాట్లాడే అవకాశమిచ్చినందుకు గాను మీకు, ఈ శాసన సభకు ఎన్నికై నేను ఇక్కడికి రావడానికి కారణమైన మన ప్రియతమ ముఖ్యమంత్రి గారికి, నా నియోజక వర్గ ప్రజలకు నా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. నా నియోజకవర్గంలోని అన్ని గ్రామాలకు మంజీరా నుంచి త్రాగునీరందించడానికి 2006 మార్చిలో గౌరవ ముఖ్యమంత్రి గారుపరిపాలనామోదమిచ్చి శంఖుస్థాపన చేశారు. ఈ పథకం ద్వారా నా నియోజకవర్గమే కాక జిల్లాలోని నర్సాపూర్, దుబ్బాక, రామాయంపేట నియోజకవర్గాలలో కూడా త్రాగునీరు అందించడానికి ప్రతిపాదించారు. ప్రస్తుతం మంజీరా రిజర్వాయర్ నుంచి నా నియోజకవర్గంలోని మజీదుపల్లి గ్రామానికి త్రాను నీరందించడానికి గాను పైప్‌లైన్, ఫిల్టర్‌బెడ్, సంప్, ట్యాంకుల నిర్మాణం పూర్తి చేశారు. కాని ఇంతవరకు నా నియోజకవర్గంలో ఏ గ్రామానికి కూడా నీరంద లేదు. నియోజకవర్గ ప్రజలంతా గత రెండు సంవత్సరాల నుండి త్రాగునీటి కోసం ఎదురు చూస్తున్నా గ్రామీణ నీటి సరఫరా విభాగం వారు ఎటువంటి చర్యా తీసుకోలేదు. అందుకే మీ ద్వారా గ్రామీణ నీటి సరఫరా శాఖామాత్యులను కోరేదేమంటే నా నియోజకవర్గంలోని గ్రామాలకు త్రాగు నీరు ఎప్పటిలోగా ఇస్తారో తెలియజేయాలని కోరుతున్నాను.

శ్రీ పి.విశ్వరూప్ః అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను. రాబోయే నవంబర్/డిసెంబర్ నెలలలోపల త్రాగు నీరందించడానికి చర్యలు తీసుకోగలమని తెలియజేస్తున్నాను.

శ్రీ మళ్ల విజయప్రసాద్(విశాఖపట్నం –పడమర)ః థాంక్యూ అధ్యక్షా, నాకు మొట్టమొదటిసారిగా మాట్లాడే అవకాశం కల్పించినందుకు మీకు, అలాగే అధినాయకులు ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్.రాజశేఖర

రెడ్డి గారికి, విశాఖపట్నం పశ్చిమ నియోజకవర్గ ప్రజలకు నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. విశాఖపట్నం పశ్చిమ నియోజకవర్గం పారిశ్రామిక ప్రాంతం. అక్కడ హెచ్.పి.సి.ఎల్., కోరమాండల్ ఫెర్టిలైజర్స్, ఎస్.ఆర్.ఫెర్టిలైజర్స్ మరియు పోర్టులు ఉన్నాయి. ఈ మధ్య కోరమాండల్ ఎరువుల ఫ్యాక్టరీ నుండి అమ్మోనియా వేస్ట్ విడుదల అవ్వడం వల్ల అక్కడి ప్రజానీకం తీవ్రంగా ఇబ్బందులను ఎదుర్కొని కళ్లమంటలు, శ్వాసకోశ వ్యాధుల బారిన పడుతున్నారు. అలాగే హెచ్.పి.సి.ఎల్. నుండి విడుదలవుతున్న గ్యాస్ మరియు ఆయిల్ వేస్ట్ వల్ల కూడా అక్కడి ప్రజలు ఇబ్బందుల బారిన పడుతున్నారు. అలాగే పోర్టులోని స్టాక్‌యార్డు నుండి వెలువడుతున్న కాలుష్యం కారణంగా అక్కడి సమీపంలోని జ్ఞానాపురం, చావులమధుం, రామపంతులుపేట, డాక్‌యార్డు, వన్ టౌన్ తదితర ప్రాంతాలలోని ప్రజలు ఇబ్బందులనెదుర్కొంటున్నారు. అట్లాగే ఎస్.ఆర్. ఫెర్టిలైజర్స్ నుండి ఇనుపఖనిజం రేణువులు పైకి రావటం వల్ల ప్రజలు ఇబ్బందులనెదుర్కొంటున్నారు. కాబట్టి ఆయా ప్రాంతాలలోని ప్రజలెదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత మంత్రి గారిని మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీమతి గల్లా అరుణః అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకోవడం జరిగింది. సంబంధిత మంత్రి గారి దృష్టికి తీసుకుపోయి తొందరలోనే వారికి సమాధానం పంపించటం జరుగుతుంది.
ఉ.11.40

శ్రీ యం. షాజహాన్‌బాషా(మదనపల్లి)ః అధ్యక్షా, మీముందు కొన్ని వాస్తవాలు చెప్పాలనుకుంటున్నాను. ఇది disabled children కు సంబంధించిన విషయం . ఈరోజు విద్యాభ్యాసానికి పెద్ద పీట వేసిన ముఖ్యమంత్రి డాక్టర్ వై.యస్. రాజశేఖర్ రెడ్డిగారికి కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను. చిత్తూరు జిల్లాలో పదో తరగతి పూర్తి చేసుకున్న disabled children కు టిటిడి బోర్డు వాళ్లు నిర్వహిస్తున్నటువంటి Deaf and Dumb Junior College లో ఇంటర్మీడియట్ కోర్సులో అడ్మిషన్స్ ఇవ్వడం లేదు. దయచేసి సంబంధిత ప్రిన్సిపాల్ లేదా ఆ కాలేజీ అడ్మినిస్ట్రేషన్ వాళ్లతో మాట్లాడి ఈ పిల్లలకు అడ్మిషన్స్ కల్పించాలని కోరుతున్నాను. ఎందుకంటే దైవ నిర్ణయంతో నిరాకరించబడిన ఈ పిల్లలకు జూనియర్ కాలేజీలో అడ్మిషన్స్ దొరకకపోతే చాలా కష్టాలు పడతారు. మనమందరమూ కలిసి వారికి చేయూతనిచ్చి వారికి మంచి విద్యాభ్యాసం లభించేలా కృషి చేయాలి. తప్పకుండా వారికి టిటిడి నిర్వహిస్తున్న జూనియర్ కాలేజీలో అడ్మిషన్స్ ఇచ్చేలా చూడాలని కోరుతున్నాను.

శ్రీమతి గల్లా అరుణ కుమారి : అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాం, సంబంధిత మంత్రిగారి దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్లి తప్పకుండా సమాధానం పంపిస్తాం .

శ్రీ జి. ప్రసాద్‌కుమార్ (వికారాబాద్)ః అధ్యక్షా, మా వికారాబాదు నియోజకవర్గం రంగారెడ్డి జిల్లాలో వుంది. ఈ వికారాబాదు నియోజకవర్గం హైదరాబాదుకు ఎంత దగ్గరలో వుందో అభివృద్ధికి అంత దూరంలో వుంది. విద్యుచ్ఛక్తి విషయానికి వస్తే, సదాశివపేట, తాండూరు, పరిగి లపైన మేము ఆధారపడి వలసి వస్తోంది. వాళ్లు విద్యుత్ వదిలితేనే మేము వెలుగులో వుంటాం, వదలకపోతే చీకటిలో వుండిపోవలసిన పరిస్థితి వుంది. కాబట్టి ఈ సమస్య పరిష్కారం కోసం వికారాబాదు పట్టణంలో 132/33 కెవి, అలాగే మన్నెగూడ ప్రాంతంలో 220 కెవి సబ్‌స్టేషన్స్‌ను ఏర్పాటు చేయాలని కోరుతున్నాను.

శ్రీమతి గల్లా అరుణ కుమారి : అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాం, సంబంధిత మంత్రిగారి దృష్టికి తీసుకెళ్లి సమాధానం పంపించడం జరుగుతుంది.

శ్రీ వగ్గెల మిత్రసేన (అశ్వారావుపేట): అధ్యక్షా, మొదటిసారిగా సభలో మాట్లాడేందుకు అవకాశం ఇచ్చి నందుకు మీకు నా ప్రత్యేక నమస్కారాలు తెలియజేస్తున్నాను. అలాగే గౌరవ ముఖ్యమంత్రిగారికి, అదే విధంగా నన్ను ఎన్నుకుని ఈ శాసనసభకు పంపించిన మా అశ్వారావుపేట నియోజకవర్గ ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలి యజేసుకుంటున్నాను. మాదగ్గర వున్నటువంటి ఇందిరాసాగర్ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీముకు సంబంధించిన పైపులైను కోసం భూసేకరణ చేశారు, ఆ భూసేకరణలో కొన్ని అసైన్‌మెంట్ ల్యాండ్స్ కూడా వున్నాయి, వారికి నష్టపరిహారం ఇవ్వాలని కోరుతున్నాను. ఆవిధంగా భూములు కోల్పోయిన వారిలో చిన్నకారు రైతులు, పేద రైతులు, అలాగే గిరిజన,గిరిజనేతర రైతులు కూడా వున్నారు. వారందరికీ నష్టపరిహారం త్వరలో అందే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఈ సభాముఖంగా కోరుతూ ముగిస్తున్నాను.

శ్రీమతి గల్లా అరుణ కుమారి : అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాం, సంబంధిత మంత్రిగారి దృష్టికి తీసుకెళ్లి సమాధానం పంపిస్తాం .

శ్రీ కె.కె.వి.వి.వి. సత్యనారాయణ రెడ్డి (రంపచోడవరం): అధ్యక్షా, మొదటిసారి సభలో మాట్లాడేందుకు అవకాశం ఇచ్చిన మీకు మరియు మా రంపచోడవరం నియోజకవర్గ ప్రజలకు నా కృతజ్ఞతలు తెలియజేసు కుంటున్నాను. రంపచోడవరం ఏరియాలో మలేరియా వ్యాధి తీవ్రత ఎక్కువగా వుంది. ఇప్పటి వరకు 12 మంది చనిపోయారు. దీనికి కారణమేమంటే ఏప్రిల్ నుంచి జూలై వరకు మలాథియాన్ స్ప్రే చేయాలి కాని ఆ పని చేయలేదు. ఎందుకని అడిగితే బడ్జెటు లేదని చెబుతున్నారు. మా ఏరియాలో 18 పిహెచ్‌సిలున్నాయి, అందులో 38 మంది డాక్టర్లుండాలి, కానీ 14 మంది డాక్టర్స్ మాత్రమే వున్నారు. డాక్టర్స్ కొరత చాలా ఎక్కు వగా వుంది. కావున డాక్టర్స్‌ను రిక్రూట్ చేసి ఆ జ్వరాలను అరికట్టాలని కోరుతున్నాను.

శ్రీమతి గల్లా అరుణ కుమారి : అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకోవడం జరిగింది. డాక్టర్స్ కొరత వుందని అంటున్నారు గానీ, నిజంగా డాక్టర్స్ చేరడం లేదు. అది నాకు కూడా తెలుసు . సంబంధిత మంత్రిగారి దృష్టికి తీసుకెళ్లి త్వరలో సమాధానం పంపించడం జరుగుతుంది.

**جناب احمد ابن عبداللہ بلعلہ:** ڈپٹی اسپیکر صاحب ! اب تک حیدرآباد میں سوائن فلواور ملیریا کا مرض تھا، لیکن آج کی تاریخ میں حیدرآباد میں سب سے زیادہ مریضوں کی تعداد ہے تو وہ ڈینگو سے متاثر لوگوں کی ہے، اوراس کی وجہ ہے، حیدرآباد میں بڑھتے ہوئے مچھر۔ حیدرآباد میں مچھر اتنے بڑھ گئے ہیں کہ آپ اس کا اندازہ بھی نہیں لگا سکتے۔ ہر طرف جہاں بھی پانی ٹھہرا ہوا ہے، stagnation ہے، وہاں مچھروں کی پیداوار بڑھتی جارہی ہے۔ ہمارے علاقے میں مچھروں کو مارنے کی دوا کا چھڑکاؤ بھی برابر نہیں کیا جارہا ہے، جس کی وجہ سے آج کئی لوگ ڈینگو سے متاثر ہورہے ہیں۔ اس کی دوا تک ہمارے پاس موجود نہیں ہے۔ تو میں آپ کے ذریعہ حکومت سے یہ چاہوں گا کہ مچھروں کو ختم کرنے کے لئے دوا کا چھڑکاؤ کیا جائے، کیونکہ آج ڈینگو سے متاثر چھوٹے معصوم بچوں سے دواخانے بھرے ہوئے ہیں، اور یہ مرض سوائن فلو سے زیادہ جان لیوا ہے، کیونکہ سوائن فلو کا mortality rate کم ہے، جبکہ ڈینگو کا mortality rate 80%-90% ہے۔ میں آپ کے ذریعہ یہ کہنا چاہوں گا کہ آج شہر میں بے انتہا مچھر ہو گئے ہیں، اور مچھروں کو مارنے کے لئے GHMC کی طرف سے کوئی دوا کا استعمال نہیں کیا جارہا ہے۔ ہر وارڈ میں، پرانے شہر میں خاص طور پر Musi Beautification Project کی وجہ سے زیادہ مچھر پیدا ہورہے ہیں۔ تو میں آپ کے ذریعہ یہ کہنا چاہوں گا کہ جنگی پیمانے پر مچھروں کا مارنے کی دوا کا چھڑکاؤ کیا جائے اس لئے کہ آج بات کریں تو منھ میں مچھر چلے جارہے ہیں۔

శ్రీమతి గల్లా అరుణ కుమారి : అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాం, సంబంధిత మంత్రిగారి దృష్టికి తీసుకెళ్లి సమాధానం పంపిస్తాం .

## అర్జీల సమర్పణ

శ్రీ యన్.అమర్‌నాథ్‌రెడ్డి (పలమనేరు): అధ్యక్షా, మా నియోజకవర్గం హెడ్‌క్వార్టర్ అయిన పలమనేరు పట్టణంలో బలహీన వర్గాలకు చెందిన ఒక హాస్టల్ వుంది. అందులో 200 మంది విద్యార్థులున్నారు. పలమనేరు పట్టణ garbage అంతా ఆ హాస్టల్ చుట్టుప్రక్కల వేస్తున్నారు. దీని మూలంగా హాస్టల్‌లో వుండే విద్యార్థుల ఆరోగ్యం దెబ్బతింటోంది. గత పది, పదిహేను సంవత్సరాలుగా ఈ విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకొస్తున్నాం . చివరికి హ్యూమన్ రైట్స్ కమిషన్ దృష్టికి కూడా తీసుకెళ్లడం జరిగింది, అయినా కూడా సమస్య పరిష్కారం కాలేదు. పలమనేరు మున్సిపాలిటీలో కొత్తగా దానికి భూమి కూడా కేటాయించడం జరిగింది. దయచేసి దాన్ని అక్కడికి మార్చమని మీద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ పిటిషన్‌ను పంపిస్తున్నాను.

(పిటిషన్‌ను గౌరవ ఉపసభాపతికి సమర్పించారు.)

శ్రీ జి. కిషన్ రెడ్డి : అధ్యక్షా, ఇంతకు ముందు మిత్రులు ఖాన్‌గారు కూడా చెప్పడం జరిగింది. ఈరోజు జైళ్ల శాఖలో పని చేస్తున్నటువంటి అనేక మంది సిబ్బంది indiscrimination కు గురవుతున్నారు. వారికి సంబంధించిన అనేక సమస్యలను పరిష్కారం చేయాలని కోరుతున్నాను. అదే విధంగా నగర పోలీసు విభాగంలో పని చేస్తున్న సుమారు 40 మంది నెలకు రూ. 1298/- ల జీతంలో పని చేస్తున్నారు. ఈ రెండు అంశాలను పరిశీలించి వారి సమస్యలను పరిష్కారం చేసి న్యాయం చేయాలని కోరుతున్నాను.

(పిటిషన్‌ను గౌరవ సభాపతికి సమర్పించారు. )

ఉ 11.50

MR. DEPUTY SPEAKER : We will go into petitions.

శ్రీ ఆర్. ప్రకాష్ రెడ్డి ః అధ్యక్షా, నర్సంపేట నియోజక వర్గానికి సంబంధించి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వెయ్యి మంది విద్యార్థులు వున్నారు........

( అంతరాయం )

శ్రీ ఇ. దయాకర్ రావు ః మేము టిటిడి ఇస్యూ మీద పోరాటం చేస్తాము.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ ః దయాకర రావు గారూ, కూర్చోండి. Please sit down, please sit down.........................................

( అంతరాయం )

శ్రీ ఇ. దయాకర్ రావు ః మీరు ఈవెనింగ్ పెట్టండి, మా ఇస్యూ టిటిడిది వుంది, రానీయకుండా చేస్తున్నారు, మెంబర్స్ అంతా మాట్లాడాలి.

శ్రీ ఈ. రాజేందర్ ః అధ్యక్షా, సెంట్రల్ ప్రెస్ ఎంప్లాయిస్ గత అనేక సంవత్సరములుగా ప్రభుత్వ జీవో ప్రకారంగా వాళ్ల సొసైటీకి ఇళ్ల జాగాలు కేటాయించాలని చెప్పి వారు కోరడం జరిగింది. దానిని సానుకూలంగా చేయాలని చెప్పి మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ ః పిటీషన్ పంపించండి రాజేందర్ గారూ, don't worry.

( అంతరాయం )

This is not workout in this House. Please sit down. I have given opportunity for 12 of your party members to-day. This is not the way to behave in this House. Just because one Member behaves like that, the other senior members should advice him What is this behaviour? Every member will be given an opportunity to-day because tomorrow is the last day. Rajendra garu ..

శ్రీ గాలి ముద్దుకృష్ణమ నాయుడు (నగరి)ః ఇప్పుడు 12 గంటలు అవుతుంది, మళ్లీ ఒకటిన్నరకు ఆకలి అవుతుంది.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ ః పిటీషన్ పంపించండి రాజేందర్ గారూ,

శ్రీ ఈ. రాజేందర్ ః టీచర్ల నియామకం సందర్భంగా 2008, డిశెంబరు 6వ తారీఖున ఎలిజిబిలిటీ టీచర్స్‌కు నోటిఫికేషన్ ఇచ్చింది. అందులో ఎలిజిబిలిటీ టీచర్స్‌కు, స్కూల్ అసిస్టెంట్స్‌కు, బిఇడి., చదివిన వారికి సంబంధించి నోటిఫికేషన్ జారీ చేశారు. బిఇడికి డిమాండ్ లేకుండా వుంది. కానీ మొన్న మళ్లీ ఒక ఫ్రెష్ నోటిఫికేషన్ ఇచ్చారు.

( టిటిడికి సంబంధించిన అంశానికి సంబంధించి మాట్లాడడానికి అవకాశం ఇవ్వాలంటూ తెలుగుదేశం పార్టీకి చెందిన శాసన సభ్యులు '' గోవిందా, గోవింద '' అంటూ కేకలు పెడుతూ సభా కార్యక్రమములకు అంతరాయం కలుగజేయసాగారు )

(పిటిషన్‌ను గౌరవ సభాపతికి సమర్పించారు. )

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ ః రాజేందర్ గారూ, పిటీషన్ ఇవ్వండి.

శ్రీమతి వంగా గీతా విశ్వనాధ్ ః సర్, ఇప్పటి వరకూ 12 మంది ఇస్తే ఏమీ మాట్లాడలేదు, మేము చెప్ప డానికి వస్తే గొడవ చేస్తున్నారు. కిర్లంపూడి షుగర్స్ స్టాఫ్ అండ్ వర్కర్స్, పిఠాపురంనకు సంబంధించిన విషయం సార్ ఇది. 2000వ సంవత్సరంలో ఈ షుగర్ ఫ్యాక్టరీని లాకౌట్ చేశారు. 9 నెలలుగా వాళ్లకు జీతాలు లేక 450 కుటుంబాలు చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. ఇప్పటికే ఇందులో 30 మంది ఆల్‌రెడీ చనిపోవడం జరి గింది. వర్కర్స్‌కు రావలసిన 30 కోట్ల రూపాయలు, రైతులకు రావలసిన 3 కోట్ల రూపాయలు ఇప్పించలేక ఈ ఫ్యాక్టరీకి సంబంధించిన యాజమాన్య నిర్లక్ష్య వైఖరి వల్ల చాలామంది జీవితాలు దుర్భరం అవుతున్నాయి. వీటి కోసం ఈ స్టాఫ్ యూనియన్‌కు సంబంధించిన పిటీషన్‌ను మీకు పంపిస్తున్నాము.

(పిటిషన్‌ను గౌరవ సభాపతికి సమర్పించారు. )

శ్రీమతి పి.యం. కమలమ్మ (బద్వేలు)ః అధ్యక్షా, మా బద్వేలు నియోజక వర్గములోని బద్వేలులో ఆర్ టిసి డిపో కలదు. ఆర్‌టిసి డిపోకు గత కొన్ని సంవత్సరాలుగా ఆర్‌టిసి బస్సులు అలాట్‌మెంట్ లేదు. అలాగే సూపర్ లగ్జరీలు, సూపర్ బస్సులు, సూపర్ డీలక్స్‌లు అన్నీ కూడా దెబ్బతిన్నాయి. ఈ కారణం చేత నియోజక వర్గంలో గానీ, ఆ చుట్టుప్రక్కల ప్రాంతాలలోని ప్రజలు ప్రయాణం చేయడానికి చాలా ఇబ్బందిగా వుంది. కనుక బద్వేలు డిపోకు కొత్త బస్సులను ఏర్పాటు చేయవలసిందిగా తమరి ద్వారా సంబంధిత అధికారులను కోరుతు న్నాము. ఇంకొక విషయం ఏమంటే బద్వేలు డిపో గ్యారేజీలో నీరు చేరుతుంది. ఈ గ్యారేజీని రిపేరు చేయడా నికి సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని తమరి ద్వారా కోరుతున్నాను.

( టిటిడికి సంబంధించిన అంశానికి సంబంధించి మాట్లాడడానికి అవకాశం ఇవ్వాలంటూ తెలుగుదేశం పార్టీకి చెందిన శాసన సభ్యులు '' గోవిందా, గోవింద '' అంటూ కేకలు పెడుతూ సభా కార్యక్రమములకు అంతరాయం కలుగజేయసాగారు )

శ్రీ కె. సమ్మయ్య (సిర్‌పూర్)ః అధ్యక్షా, నా దురదృష్టం ఏమో గానీ ఎప్పుడు నేను మాట్లాడాలని అను కున్నా ఏదో ఒక గొడవ అవుతూనే వుంటుంది. ఎందుకంటే ఇప్పటిదాకా సభ్యులు మాట్లాడారు, సభ ప్రశాంతంగా వుంది. కానీ మాలాంటి కొత్త సభ్యులు మాట్లాడేటప్పుడు కనీసం ఒక్క నిమిషం అయినా వూరు కుంటే మా సమస్యలు చెప్పుకుంటాము.

( తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం )

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ : రెండు రోజుల నుండి మీరెంత సమయం తీసుకున్నారో మీకే తెలుసు. మీ సభ్యులకు కూడా అవకాశం ఇచ్చాము. ఇతర సభ్యులు మాట్లాడుతూ వున్నప్పుడు మీరు కొంచెం ఓపిక పట్టాలి. దాదాపు సమావేశాల చివరి రోజుకు దగ్గరగా వున్నాము.

శ్రీ గాలి ముద్దు కృష్ణమనాయుడు : దేవస్థానం ఇష్యూ చర్చించండి సార్.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ : మీరు ఛైర్‌ని తప్పు పడితే ఎట్లా? కూర్చోండి. This is not the way to react. Please see the records, how many are given an opportunity to speak. If one member does not know, other members should advise him.

శ్రీ కె. సమ్మయ్య : అధ్యక్షా, సిర్పూరు నియోజక వర్గములో ఇయస్ఐ హాస్పిటల్ వుంది. ప్రజలు చాలా మంది వస్తూ వుంటారు, కానీ డాక్టర్స్ లేనందున ప్రిన్సిపల్ సెక్రటరీ గారిని ఇంతకు ముందు కూడా కోరడం జరిగింది. కౌన్సిలింగ్ చేస్తున్నాము, కౌన్సిలింగ్ తరువాత డాక్టర్స్‌ను పంపిస్తామని వారు చెప్పారు కానీ ఇప్పటి వరకూ డాక్టర్స్‌ను పంపలేదు. మొన్న కూడా మళ్లీ అడిగితే సిర్పూరు నియోజక వర్గానికి డాక్టర్స్‌ను ఎవరిని పంపినా కూడా పోవడం లేదని అన్నారు. మాకు వున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి, ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకు పోవడం జరిగింది. ఇంత చేసిన తరువాత కూడా కాగజ్ నగర్ ప్రజలకు ఇంత అన్యాయం జరుగుతుంది. కనీసం ఒక లక్ష జనాభా వుంటుంది అక్కడ. పెద్ద పేపర్ మిల్లు కూడా వుంది. ఆ పేపరు మిల్లు ఎంప్లాయిస్‌కు సంబంధించిన ఇలాంటి సమస్యలను పట్టించుకోకపోతే దానికి ఎవరు బాధ్యులో వెంటనే తెలియజేయాలి.

శ్రీమతి గల్లా అరుణ కుమారి : నోట్ చేసుకోవడం జరిగింది, సంబంధిత మంత్రి గారి దృష్టికి తీసుకు వెళ్లి సమాధానం పంపించడం జరుగుతుంది.

MR.DEPUTY SPEAKER: All the Papers including the agenda are deemed to have been laid on the Table of the House.

### సభా సమక్షము నందు ఉంచబడిన పత్రములు

A copy of the Annual Report of the Andhra Pradesh Information Commission for the year 2008, as required under Section 25(4) of the Right to Information Act, 2005.

## 1997-98; 1998-99; 1999-2000; 2000-01; 2001-02; 2002-03; 2003-04 సంవత్సరాలకు అధిక వ్యయ గ్రాంట్ల కొరకు అభ్యర్థనలు

SRI D.SRIDHAR BABU (MINISTER FOR HIGHER EDUCATION): Sir, With your permission on behalf of Minister for Finance I beg to move :

"That the Government be granted a sum not exceeding Rs. 40512,00,535/- for the excess expenditure in the year 1997-98 as per the heads of demands shown in the Notice dated 31.07.2009".

"That the Government be granted a sum not exceeding Rs. 310,62,84,746/- for the excess expenditure in the year 1998-99 as per the heads of demands shown in the Notice dated 31.07.2009

"That the Government be granted a sum not exceeding Rs. 846,31,07,555/- for the excess expenditure in the year 1999-2000 as per the heads of demands shown in the Notice dated 31.07.2009

"That the Government be granted a sum not exceeding Rs. 414,29,37,185 for the excess expenditure in the year 2000-01 as per the heads of demands shown in the Notice dated 31.07.2009".

"That the Government be granted a sum not exceeding Rs. 427,69,00,373/- for the excess expenditure in the year 2001-02 as per the heads of demands shown in the Notice dated 31.07.2009"

That the Government be granted a sum not exceeding Rs. 546,25,43,290/- for the excess expenditure in the year 2002-2003 as per the heads of demands shown in the Notice dated 31.07.2009".

"That the Government be granted a sum not exceeding Rs. 9303,23,63,745/- for the excess expenditure in the year 2003-04 as per the heads of demands shown in the Notice dated 31.07.2009".

**2009-2010 సం.పు వార్షిక ఆదాయ-వ్యయ పట్టిక (బడ్జెట్)- పై**
**గ్రాంట్ల కొరకు అభ్యర్థనలపై (18వ రోజు ఓటింగ్)**

అభ్యర్థన నెం. I (1) – రాష్ట్ర శాసన మండలి
అభ్యర్థన నెం. II (2) – గవర్నరు, మంత్రిమండలి
అభ్యర్థన నెం. III (3) – న్యాయ పరిపాలన
అభ్యర్థన నెం. IV (4) – సాధారణ పరిపాలన
అభ్యర్థన నెం. IX (9) – విత్తపాలన, ప్రణాళిక, సర్వేలు, గణాంకాలు
అభ్యర్థన నెం. XIX (19) – సమాచారం, పౌర సంబంధాలు

(ప్రతిపాదించబడినవి)(అనుబంధము-1)

SRI D.SRIDHAR BABU (MINISTER FOR HIGHER EDUCATION): With your permission on behalf of Minister for Finance I beg to move :

"That the Government be granted a sum not exceeding Rs. 57,67,33,000/- under Demand No.1 (1) - State Legislature".

SRI D.SRIDHAR BABU (MINISTER FOR HIGHER EDUCATION): With your permission on behalf of the Chief Minister I beg to move :

"That the Government be granted a sum not exceeding Rs. 12,81,90,000/- under Demand No.II (2) - Governor and Council of Ministers".

SRI D.SRIDHAR BABU (MINISTER FOR HIGHER EDUCATION): With your permission on behalf of Minister for Law Courts, Technical Education and I.T.Is. I beg to move :

"That the Government be granted a sum not exceeding Rs. 353,87,01,000/- under Demand No. III (3) - Administration of Justice".

SRI D.SRIDHAR BABU (MINISTER FOR HIGHER EDUCATION): With your permission on behalf of Chief Minister I beg to move :

"That the Government be granted a sum not exceeding Rs. 416,32,18,000/- under Demand No. IV(4) - General Administration and Elections".

SRI D.SRIDHAR BABU (MINISTER FOR HIGHER EDUCATION): With your permission on behalf of Minister for Finance I beg to move :

"That the Government be granted a sum not exceeding Rs. 8369,92,78,000/- under Demand No. IX (9) Fiscal Administration, Planning, Surveys and statistics".

SRI D.SRIDHAR BABU (MINISTER FOR HIGHER EDUCATION): With your permission on behalf of Minister for Information , Public Relations and Tourism I beg to move :

"That the Government be granted a sum not exceeding Rs. 134,79,37,000/- under Demand No. XIX (19) - Information and Public Relations".

MR.DEPUTY SPEAKER: All the demands are moved.
Now tea-break for 10 minutes.

(At 11.58, am the House was adjourned for tea for ten minutes.)

("టీ" విరామానంతరం సభ మ. **12.16** నిముషములకు ప్రారంభమైనది)
(గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

MR. SPEAKER: Now, I will request the Minister for Revenue to move the motion for Demands for Grants for Excess Expenditure for the years 1997-98, 1998-99, 1999-2000, 2000-01, 2001-02, 2002-03 and 2003-04.

SRI DHARMANA PRASADA RAO **:** Sir, on behalf of the Minister for Finance and Legislative Affairs, I beg to move :

1) That the Government be granted a sum not exceeding Rs.405,12,00,535/- for he excess expenditure in the year 1997-98 as per the Heads of Demands shown in the notice dated 31-07-2009.

2) That the Government be granted a sum not exceeding Rs.310,62,84,746/- for the excess expenditure in the year 1998-99 as per the Heads of Demands shown in the Notice, dated.31-07-2009.

3) That the Government be granted a sum not exceeding Rs.846,31,07.555/- for the Excess Expenditure in the year 1999-2000, as per the Heads of Demands shown in the Notice, dated.31-07-2009.

4) That the Government be granted a sum not exceeding Rs.414,29,37,185/- for the Excess Expenditure in the year 2000-01, as per the Heads of Demands shown in the notice, dated. 31-07-2009.

5) That the Government be granted a sum not exceeding Rs.427,69,00,373/- for the Excess Expenditure in the year 2001-02, as per the Heads of Demands shown in the notice, dated 31-07-2009.

6) That the Government be granted a sum not exceeding Rs.546,25,43,290/- for the Excess Expenditure in the year 2002-03, as per the Heads of Demands shown in the notice, dated 31-07-2009.

7) That the Government be granted a sum not exceeding Rs.9303,23,63,745/- for the Excess Expenditure in the year 2003-04, as per the Heads of Demands shown in the notice, dated 31-07-2009.

MR. DEPUTY SPEAKER: Motion moved. Now, the question is:

1) That the Government be granted a sum not exceeding Rs.405,12,00,535/- for he excess expenditure in the year 1997-98 as per the Heads of Demands shown ijn the notice dated 31-07-2009.

2) That the Government be granted a sum not exceeding Rs.310,62,84,746/- for the excess expenditure in the year 1998-99 as per the Heads of Demands shown in the Notice, dated.31-07-2009.

3) That the Government be granted a sum not exceeding Rs.846,31,07.555/- for the Excess Expenditure in the year 1999-2000, as per the Heads of Demands shown in the Notice, dated.31-07-2009.

4) That the Government be granted a sum not exceeding Rs.414,29,37,185/- for the Excess Expenditure in the year 2000-01, as per the Heads of Demands shown in the notice, dated. 31-07-2009.

5) That the Government be granted a sum not exceeding Rs.427,69,00,373/- for the Excess Expenditure in the year 2001-02, as per the Heads of Demands shown in the notice, dated 31-07-2009.

6) That the Government be granted a sum not exceeding Rs.546,25,43,290/- for the Excess Expenditure in the year 2002-03, as per the Heads of Demands shown in the notice, dated 31-07-2009.

7) That the Government be granted a sum not exceeding Rs.9303,23,63,745/- for the Excess Expenditure in the year 2003-04, as per the Heads of Demands shown in the notice, dated 31-07-2009.

(Pause)

The Motion was adopted and the Demands were granted.

MR. SPEKER : Now, statement by the Chief Minister.

## వివరణ

## బి.హెచ్.ఇ.ఎల్., ఎన్.టి.పి.సి. సంయుక్త భాగస్వామ్యంతో చిత్తూరు జిల్లాలోని మన్నవరంలో నెలకొల్పు భారీ విద్యుత్ పరికరాల పరిశ్రమ గురించి

డా.వై.ఎస్. రాజశేఖర రెడ్డి: అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చరిత్రకు సంబంధించి మన్నవరంలో ఇవ్వాళ బి.హెచ్.ఇ.ఎల్, ఎన్.టి.పి.సి సంయుక్త భాగస్వామ్యంతో నెలకొల్పబోయే భారీ విద్యుత్ పరికరాల పరిశ్రమ ఒక సరికొత్త మలుపుగా నిలబడిపోతుంది. తెలుగు వారి ప్రగతికి ఎలుగెత్తిన పిలుపు అవుతోంది. మన్నవరంలో ఎన్.టి.పి.సి, భెల్ భారీ విద్యుత్ పరికరాల పబ్లిక్ సెక్టార్ పరిశ్రమ మనదని, మనదేనని కేంద్రం ప్రకటించడం ఎనిమిదిన్నర కోట్ల తెలుగు ప్రజలకు జరిగిన గౌరవంగా, సత్కారంగా భావిస్తున్నాను.

మ.12.20

ఆంధ్రప్రదేశ్ అన్నా, తెలుగువారన్నా యూపీఏ చైర్‌పర్సన్ శ్రీమతి సోనియా గాంధీగారికి, ప్రధాని మన్మోహన్ సింగ్‌గారికి ప్రత్యేకమైన ప్రేమాభిమానాలున్నాయని, ఎవరెన్ని వత్తిడులు తెచ్చినా, ఎన్ని రాష్ట్రాలు పోటీ పడినా కూడా ఈ జాయింట్ వెంచర్ ప్రాజెక్టు మన రాష్ట్రానికే ఇస్తారని నేనైతే మొదటినుంచి చెబుతూనే వచ్చాను. ఆ మాట నిజమైంది. నామాట నిజంగా నిలబడింది. దేశం మొత్తంలోనే ఆంధ్రప్రదేశ్‌కు చాలా ఇతర రాష్ట్రాలు పోటీ పడ్డా మన రాష్ట్రానికే అగ్ర తాంబూలమన్న నిజానికి కేంద్రం చేసిన ఈ మంజూరు గీటురాయి.

(అధికార పక్ష సభ్యుల నుంచి చప్పట్లు)

ప్రజాభివృద్ధి పనుల్లో ఒక పటిష్టమైన మైలురాయిగా నిలబడిపోతుంది. ఆరు వేల మందికి ప్రత్యక్షంగా, ముప్పై వేల మందికి పరోక్షంగా ఈ పరిశ్రమ వల్ల ఉపాధి లభిస్తుంది. అందుకోసం ఏర్పడే సుమారు నాలుగు వందల అనుబంధ పరిశ్రమలు ఊపిరిపోసి, ఆరు వేల కోట్ల రూపాయల పరిశ్రమ తెలుగువారి కీర్తి కిరీటంలో విశాఖ ఉక్కు కర్మాగారం తరువాత ఇన్నాళ్లకు, ఇన్నేళ్లకు మరలా మరో కలికితురాయిగా ప్రకాశించనుంది.

(అధికార పక్ష సభ్యుల నుంచి చప్పట్లు)

మాట ఇస్తే గురి తప్పదని, మా ప్రభుత్వం ఇస్తున్నదని అటు కేంద్రంలోనూ, ఇటు రాష్ట్రంలోనూ ప్రభుత్వం ఏర్పాటుకు ప్రజలు తెలిపిన సంపూర్ణ మద్దతును ఇనుమడింప జేస్తూ కేంద్రం తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయానికి, ప్రధాని డా.మన్మోహన్ సింగ్‌గారికి, శ్రీమతి సోనియా గాంధీ గారికి యావత్ తెలుగు ప్రజల తరపున పూర్తి

కృతజ్ఞతాభివందనలు తెలియజేసుకుంటున్నాను.

(అధికార పక్ష సభ్యుల నుంచి చప్పట్లు)

దేశం మొత్తానికి నవరత్నాలుగా పేరుగాంచిన ప్రభుత్వ రంగ సంస్థల్లో అతి పెద్ద విద్యుదుత్పత్తి సంస్థ ఎన్‌టీపీసి, మరో కేంద్ర ప్రభుత్వ భారీ విద్యుత్ పరికరాల సంస్థ బీహెచ్‌ఇఎల్ – ఈ రెండూ సంయుక్తంగా విద్యుత్ పరికరాల తయారీని చేపడతాయి. ఇందుకోసం ప్రత్యేకంగా ఎన్‌టీపీసీ–బీహెచ్‌ఇఎల్ పవర్ ప్రాజెక్ట్ ప్రైవేట్ లిమిటెడ్ అనే జాయింట్ వెంచర్‌ను కేంద్రం నెలకొల్పింది. ఈ రెండు నవరత్న కంపెనీల భాగస్వామ్యంతో నెలకొల్పబోయే సంస్థలో బాయిలర్లు టర్బైన్‌లు, ఇతర విద్యుత్ పరికరాల సంస్థ ఏర్పాటుతో తిరుపతి సమీపంలోని శ్రీకాళహస్తికి దగ్గరలోని మన్నవరం గ్రామానికి ప్రపంచ పటంలో సుస్థిర ఖ్యాతి లభిస్తుంది. ఇంతటి విశిష్టమైన ప్రాజెక్టు మన రాష్ట్రానికి లభించడంలో కృషిచేసిన కేంద్ర భారీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీ విలాస్‌రావ్ దేశ్‌ముఖ్ గారికి, కేంద్ర విద్యుత్ శాఖ మంత్రి శ్రీ సుశీల్ కుమార్ షిండేగారికి కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను. ఏ ప్రగతిని, ఏ ప్రయోజనాలను ఆశించి రాష్ట్ర ప్రజలు మా పైన నమ్మకంతో 2009 ఎన్నికలలో సంపూర్ణమైన మద్దతునిచ్చి మహత్తరపూర్వకమైన విజయాన్ని అందించారో, ఆ ప్రజల నమ్మకానికి లభించిన తొలి మహత్తరమైన ఫలితం ఇది. ఆంధ్రప్రదేశ్‌కు ఈ ప్రాజెక్టు తప్పకుండా వస్తుందనే నమ్మకంతో మన్నవరం వద్ద ఈ ప్రాజెక్టుకై సుమారు 750 ఎకరాల భూమిని ఇప్పటికే కేటాయించడం జరిగింది. ప్రజలకు తమపై ఉండే నమ్మకానికి, ప్రజల పట్ల తమకు ఉన్న అంకిత భావానికి అసంఖ్యాక యువతకు రాబోయే ఉపాధి, ఉద్యోగావకాశాలు కల్పించి, ఇటువంటి ప్రాజెక్టులు నిజమైన నిర్వచనం చెబుతాయి. నిజానికి మన హైదరాబాదు శివార్లలోని రామచంద్రాపురంలోని బీహెచ్‌ఇఎల్ పరిశ్రమలో ఇవాళ రోల్స్‌లో ఉన్న ఉద్యోగుల సంఖ్య 5500. దానికంటె మన్నవరంలో స్థాపించబోయే పరిశ్రమ భారీ పరిశ్రమగా అవతరించబోతున్నది. దీనికి సంబంధించి సుమారు 400 అనుబంధ పరిశ్రమలు కూడా వస్తాయి. వాటిలో మంచి ఉద్యోగావకాశాలు వస్తాయి. అందుకోసం నేను మీ అనుమతితో చిన్న స్టేట్‌మెంట్ చదువుతాను. Please bear with me.

## Statement of Dr Y.S. Rajasekhara Reddy, Chief Minister of Andhra Pradesh on 'NTPC-BHEL Project in Chittoor District, in the A.P. Legislative Assembly on 31st August, 2009

*****

Government of India has allocated power equipment manufacturing unit of the NTPC – BHEL joint venture to Andhra Pradesh. This is expected to bring in about Rs. 6,000 Crores investment to the State.

Public Sector Navaratna Companies National Thermal Power Corporation (NTPC) and Bharat Heavy Electricals Limited (BHEL) have joined hands to set up a major power equipment-manufacturing unit.

NTPC-BHEL Power Projects Private Limited will setup the green field plant that will be manufacture equipment for thermal, hydro and gas based power plants.

The plant is expected to provide direct employment to 6,000 persons and indirect employment to over 25,000 persons as per the company estimates.

The State government has allotted 750 acres of government land for the unit at a nominal price of Rs.100 per acre at Mannavaram village of Srikahalasti Mandal in Chittoor district. The State Government would provide required infrastructure for the unit such as assured water and power supply, and connecting roads as per the industrial policy for the mega projects.

This is major industrial project coming up in the State in the public sector after the Vizag Steel Plant. This plant will enable setting up of about 400 ancillary units in the area giving major boost to the industrialization thus resulting in huge employment opportunities in the backward region.

The project's location is an instance of Government of India's goodwill for the State. On behalf of Telugu people, we thank UPA Chairperson Smt. Sonia Gandhi for her support to locate this project in Andhra Pradesh.

We are grateful to the Prime Minister Dr. Manmohan Singh for allocating this prestigious project to the State within the first 100 days of UPA government. We also thank Union Minister of Power Sri Sushil Kumar Shinde and Union Minister for Heavy Industries Sri Vilas Rao Deshmukh for their role in sanctioning the project to the State.

Dr. Y.S. RAJASEKHARA REDDY
CHIEF MINISTER

## సభా కార్యక్రమము

### టిటిడికి సంబంధించిన అంశాన్ని చేపట్టడం గురించి

(తెదేపా సభ్యులు శ్రీ పి.అశోక్ గజపతిరాజుగారు టిటిడి అంశం గురించి ప్రస్తావించారు)

శ్రీ గాలి ముద్దుకృష్ణమ నాయుడు : అధ్యక్షా, ఉదయం మేం ఇక్కడికి వచ్చిన తరువాత క్వశ్చన్ అవర్‌కు ముందే తమరిని రిక్వెస్ట్ చేశాం. ఈరోజు తిరుమల తిరుపతి దేవస్థానానికి సంబంధించిన అంశానికి చాలా ప్రాధాన్యత ఉందని అక్కడ బంగారు నగలకు కూడా రక్షణ లేకుండా పోతుందని చెప్పాం. అక్కడ వీఐపీ దర్శనాల కేటాయింపులు కూడా అస్తవ్యస్తంగా ఉన్నాయి. అదే విధంగా ఇల్లీగల్‌గా గోదావరి నదిపై, కృష్ణా నదిపై మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాలు అక్రమ ప్రాజెక్టులు కడుతున్నారు. దానితో మన రాష్ట్రంలోని ప్రాజెక్టులు ఎండిపోయే పరిస్థితి వస్తున్నది. రాష్ట్రంలోని ప్రాంతాలు ఎడారిగా మారిపోయే పరిస్థితి వచ్చింది. వంశధార నదిపై ఒరిస్సా ప్రభుత్వం కూడా ప్రాజెక్టులు కడుతుంది. కావున ఆ అంశాలను మీరు చర్చకు అనుమతించాలని, జీరో అవర్ లేకుండా చేయమని మేం రిక్వెస్ట్ చేశాం . తమరు అందుకు ఒప్పుకున్నారు. కొశ్చన్ అవర్ పూర్తి కాగానే అనగా తొమ్మిదిన్నర లేదా పది గంటలకు పూర్తి చేసి తిరుమల తిరుపతి దేవస్థానం అంశం టేకప్ చేస్తామని మీరు ప్రామిస్ చేశారు. కానీ ఇప్పుడు సమయం 12.30 అవుతుంది. పది గంటలు ఎక్కడ, పన్నెండున్నర గంటలు ఎక్కడ? ఇప్పటికీ కూడా మీరు దేవస్థానం విషయం కూడా చేపట్టకుండా మీరు ఎక్కడికో వెళుతున్నారు. ఇది ప్రాధాన్యత కలిగిన అంశం . దానిమీద మీరు డిస్కషన్ తీసుకోండి.

MR.SPEAKER : Please sit down.

శ్రీ గాలి ముద్దుకృష్ణమ నాయుడు : అధ్యక్షా, అవన్నీ తీసుకున్నారు. సంతోషం. లంచ్ కూడా ఏర్పాటుచేసి సాయంకాలం దాకా ఈ రెండు అంశాల మీద చర్చకు చేపట్టండి. దీనిలో నష్టం ఏముంది? ఒక రోజు మనం అదనంగా కూర్చుంటే ఏమీ కాదు కదా. తప్పకుండా లంచ్ ఏర్పాటుచేసి సభను ఎక్స్‌టెండ్ చేసి ఈ రెండు అంశాలమీద చర్చ జరిగే విధంగా మీరు తప్పకుండా సహకరించాలని మా పార్టీ తరపున ప్రార్థిస్తున్నాం .

శ్రీ ఈటెల రాజేందర్ : అధ్యక్షా, నేను బీఏసీలో రెండు చేతులు జోడించి చెప్పాను. గత ముప్పై రోజులనుంచి సమావేశాలు జరిగినా కూడా ఓపెన్ కాస్ట్ మైనింగ్ గురించి కానీ, అదే విధంగా ఎగువ రాష్ట్రాల అక్రమ ప్రాజెక్టుల గురించి గానీ, తెలంగాణ ప్రాంతంలోని నిరుద్యోగ యువత ఉపాధికోసం దుబాయ్‌కు వలసల గురించి చర్చ జరగాలని కోరాం. కనీసం ఈవేళ చివరిసారిగా ఒక రిక్వెస్ట్ చేస్తున్నాను. తిరుమల తిరుపతి దేవస్థానం అంశం చర్చించిన తరువాత అవసరమైతే మూడు లేదా నాలుగు గంటలు సభను పొడిగించి అక్రమ ప్రాజెక్టులమీద చర్చ జరగాలని తమరిద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

మ.12.30

("టిటిడి ఆస్తులను, ఆభరణాలను, పవిత్రతను కాపాడండి" అని రాసి ఉన్న బ్యానర్‌ను బిజెపి సభ్యులు శ్రీ జి.కిషన్‌రెడ్డి మరియు శ్రీ ఇ.లక్ష్మీ నారాయణ సభలో ప్రదర్శించసాగారు)

మిస్టర్ స్పీకర్ : రామారావు గారి ఇష్యూ అబ్‌రప్ట్‌గా ఆగిపోయింది. 5 నిమిషాలు మినిస్టర్ గారు......

(ప్రతిపక్ష సభ్యులచే సభకు అంతరాయం)

Bear with me for 5 minutes.  మినిస్టర్ గారు 5 నిమిషాలు చెబుతారు.

(అంతరాయం)

మినిస్టర్ గారూ 5 నిమిషాల్లో పూర్తి చేయండి. ప్లీజ్, ప్లీజ్ మరలా డిలే అవుతుంది దయచేసి కూర్చోండి.  TTD is an important subject.   Please, please....

(అంతరాయం)

please take your seats.

( ఆ సందర్భంలో తెలుగుదేశం పార్టీకి చెందిన కొంత మంది సభ్యులు "గోవిందా, గోవింద "
అని నినాదాలు చేయసాగారు)

5 నిమిషాల్లో మినిస్టర్ గారు పూర్తి చేసిన తరువాత మనం టిటిడి అంశానికి వెళదాం.

(నినాదాలు కొనసాగింపు)

శ్రీమతి పి.సబిత  :  అధ్యక్షా,

("ఏడు కొండల వాడా, వెంకట రమణా, గోవిందా, గోవింద" అని అంటూ కొంత మంది తెలుగుదేశం పార్టీ
సభ్యులు
సభకు అంతరాయం కల్గించసాగారు)

మిస్టర్ స్పీకర్ :   One minute,  చీఫ్‌విప్ గారూ మాట్లాడండి.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క  (మధిర):  అధ్యక్షా, మీరు చెప్పిన అభిప్రాయాలను వ్యతిరేకించాలనో లేక వేరే ఆలోచన మాకేమీ లేదు కానీ తప్పనిసరిగా సభ దృష్టికి, మీ దృష్టికి తీసుకు రావలసిన ఒక అంశముంది. గౌరవ సభ్యులు రామారావు గారి అంశం గురించి....

(అంతరాయం)

నేను ఇక్కడ ఉపన్యాసాలు చెప్పడం లేదు. ఆ అంశం గురించి గౌరవ సభ్యులు నరసింహులు గారు మాట్లాడిన తరువాత కనీస ధర్మం దానికి సమాధానం చెప్పవలసిన బాధ్యత ప్రభుత్వం పైన, కాంగ్రెస్ పార్టీ పైన ఉంది. దాని తరువాత టిటిడి అంశం కూడా అంతే ప్రాముఖ్యత కలిగిన అంశమని మేము భావిస్తున్నాం. మా బాధ్యత ప్రకారం మాకు సమాధానం చెప్పడానికి మా సభ్యురాలికి అవకాశం ఇవ్వాలని కోరుతున్నాను.

("గోవిందా, గోవింద " అన్న నినాదాలు కొనసాగింపు)

మిస్టర్ స్పీకర్  :  మినిస్టర్ గారూ, 5 నిమిషాల్లో పూర్తి చేయండి.

## 344 నియమము క్రింద ప్రస్తావించబడిన అంశము
## విషయం: కొవ్వూరు నియోజక వర్గ శాసన సభ్యునిపై కేసులను గురించి

శ్రీమతి పి.సబిత : అధ్యక్షా, గౌరవ శాసనసభ్యులు రామారావు గారి గురించి, గౌరవ శాసనసభ్యులు నరసింహులు గారు మాట్లాడారు. ఏదైతే నేను అసెంబ్లీ దృష్టికి తీసుకు రావడం జరిగిందో, ఆరోజు ఆ కాలేజీలో అక్కడ జరిగిన ఇన్సిడెంట్స్ ఏవైతే ఉన్నాయో అవన్నీ చాలా వివరంగా సభ దృష్టికి తీసుకొని రావడం జరిగింది. అక్కడ జరిగిన ఇన్సిడెంట్స్ ఏవీ కరెక్ట్ కాదని, వాళ్లు మాట్లాడిన మాటల్లో ఒక్క మాట కూడా చెప్పలేదు. గౌరవ శాసన సభ్యులు నరసింహులు గారు వారి పార్టీ తరఫున మాట్లాడారు. అంతకు ముందు అసెంబ్లీలో ఆరోజు కాలేజీలో జరిగిన ఇన్సిడెంట్లు గానీ, ఆ విద్యార్థినుల పట్ల ఎంఎల్ఏ గారి ప్రవర్తన గానీ అసెంబ్లీ దృష్టికి తీసుకొని రావడం జరిగింది. కానీ దాంట్లో ఒక్కటి కూడా ఇది కరెక్ట్ కాదు, మీరు చెప్పింది తప్పని ఒక్కటి కూడా కనీసం మెన్షన్ చేయలేక పోయారు. దీంట్లో మరొకసారి సభ దృష్టికి తీసుకు వస్తాను.

(అంతరాయం)

MR.SPEAKER : Please take your seats.

శ్రీమతి పి.సబిత : ఆరోజు అక్కడ జరిగిన ఇన్సిడెంట్లన్నీ బేస్ చేసుకొని ఆరోజు గౌరవ శాసనసభ్యుల మీద కేసు నమోదు చేయడం జరిగింది. దాంట్లో కొన్ని విషయాలు మరొక్కసారి సభ దృష్టికి తీసుకు వస్తున్నాను. ఎంఎల్ఏ గారు కాలేజీలో ఉండి కూడా ఆరోజు లేరని చెప్పించడం ఒకటి. ఆరోజు ఎంఎల్ఏ గారు ట్యాంకు పైన దాక్కున్న విషయం వాస్తవమా కాదా అనే అంశం ఒకటి తీసుకు వచ్చాను. అదేవిధంగా కాలేజీలో ఉన్నా కూడా అక్కడ ఉన్న గన్‌మెన్లు గానీ, అక్కడ ఉన్న వాళ్ల ప్రిన్సిపాల్ గాని ఎంఎల్ఏ గారు లేరని పదే, పదే చెప్పడం వల్ల కూడా అనుమానం రావటం జరిగింది. ఎంఎల్ఏ గారు పోలీస్ డిపార్టుమెంట్ వారిని దాదాపు 3 గంటలు అక్కడ వెయిట్ చేయించిన విషయం ఒకటి సభ దృష్టికి తీసుకొని రావడం జరిగింది. ముఖ్యంగా ఒకే బిల్డింగులో బాయ్స్‌కి, గరల్స్‌కి కాలేజీ రన్ చేయటం ఇవన్నీ సభ దృష్టికి తీసుకొని రావడం జరిగింది.

మిస్టర్ స్పీకర్ : మినిస్టర్ గారూ, కన్‌క్లూడ్ చేయండి.

శ్రీమతి పి.సబిత : ముఖ్యంగా ఒకటి గమనించాలి. ఆ స్టూడెంట్స్ అందరూ జూన్ 9 వ తారీఖునే కాలేజీలో జాయిన్ అయ్యారు. 14వ తారీఖున సంఘటన జరిగింది. 20 వ తారీఖున వాళ్ల పేరెంట్స్ వచ్చి తీసుకొని వెళ్లారు. ఒకవేళ నిజంగా అక్కడ ఏమీ జరగకుండా ఉంటే ఎందుకు వాళ్ల పేరెంట్స్ రావలసి వచ్చింది? ఎందుకు వారిని అక్కడ నుంచి తీసుకు పోయారో ఒకసారి సభలో ఉన్న సభ్యులందరూ ఆలోచించాలని మీ దృష్టికి తీసుకొని వస్తున్నాను. గౌరవ శాసన సభ్యులు నరసింహులు గారు మాట్లాడుతూ, చాలా విషయాలు మాట్లాడారు. మొదలు పెడుతూనే ఇది దురదృష్టకరమన్నారు. నిజంగానే చాలా దురదృష్టకరం. అసెంబ్లీలో చట్టాలు చేయాల్సిన మనము ఇలాంటి విషయం చర్చకు రావడం నిజంగా చాలా దురదృష్టం. ముఖ్యంగా గౌరవ శాసన సభ్యులు పార్టీ తరఫున మాట్లాడుతూ, ఇంకొక మాట చెప్పారు. ఎంఎల్ఏ గారు ఒక దళితుడు, కాబట్టి దళితులను వేధిస్తున్నదీ ప్రభుత్వం అనే పద్ధతిలో గౌరవ శాసనసభ్యులు సభ దృష్టికి తీసుకొని రావడం జరిగింది.

(అంతరాయం)

అధ్యక్షా, ఒక్క నిమిషం సభను ఆర్డర్‌లో పెట్టండి. వాళ్లే అడిగారు, వాళ్లే వినడానికి సిద్ధంగా లేరు. రామారావు గారిని ఒక సమిధగా ఉపయోగించుకోవడానికి తెలుగుదేశం పార్టీ వాళ్లు ప్రయత్నం చేస్తున్నారని దీని వలన అర్థమవుతున్నది. ఎంఎల్ఏ గారు ఒక దళితుడు కాబట్టి దళితులను వేధిస్తుంది ఈ ప్రభుత్వం అని ఆరోజు ఫోకస్ చేయడానికి ప్రయత్నం చేశారు. కానీ సభ కూడా ఒక విషయం గమనించాలి. ఎవరైతే ఆరోజు ఇన్సిడెంట్‌కు కారణమైన అమ్మాయిలు ఎవరైతే ఉన్నారో, ఆ అమ్మాయిలు కూడా దళితులనే విషయాన్ని గమనించాలి. ఉన్న ఐదుగురు అమ్మాయిల్లో ఒక్క అమ్మాయి తప్ప, నలుగురు అమ్మాయిలూ దళితులే. కంప్లైంటు ఇచ్చింది కూడా ఒక దళితుడే. దయచేసి కులాన్ని అడ్డుపెట్టుకొని తప్పును కప్పిపుచ్చుకోవడానికి ప్రయత్నం చేయవద్దని సభ దృష్టికి తీసుకు వస్తున్నాను. ట్యాంకు పైన దాక్కున్నారా లేదా అనేది ఆరోజు పేపర్లలో చాలా క్లియర్‌గా వచ్చింది. సభలో ఎంఎల్ఏ గారు నేను బయట ఉన్నాను అని చెప్పారు. కాబట్టి ట్యాంకు దగ్గరకి ఎలా వెళ్లారని ఒక్కసారి గమనించాలి. అక్కడ జరిగిన పరిస్థితులు దాదాపుగా ఎంఎల్ఏ గారే స్వయంగా ఈ సభలో చెప్పడం జరిగింది. 70 మంది పోలీసులు ఉన్నారని చెప్పడం జరిగింది. అవన్నీ బేస్ చేసుకొని ఆయన మీద కేసు నమోదు చేయడం జరిగింది.

(టిడిపి సభ్యులు "గోవిందా, గోవింద " అని నినాదాలు కొనసాగించారు)

మిస్టర్ స్పీకర్ : కన్‌క్లూడ్ చేయండి.

శ్రీమతి పి.సబిత : రెండు నిమిషాల్లో ముగిస్తాను. ఆర్‌డిఓ గారు చెబితేనే వాళ్లకు టీసీలిచ్చి పంపిచ్చామని గౌరవ శాసన సభ్యులు నరసింహులు గారు ఈ సభ దృష్టికి తీసుకొని వచ్చారు. కానీ ఒకటి గమనించాలి. ఆర్‌డిఓ గారు ఎంఎల్ఏ గారికి ఒక మెసేజ్ పంపించారు. తెల్లవారుజామున ఏడు గంటలకి తహశీల్‌దార్‌ని తరువాత విమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ ఆఫీసర్‌ని పంపిస్తాను, టీసీలను విద్యార్థులకు హ్యాండవర్ చేయమని చెప్పడం జరిగింది. కానీ గౌరవ శాసన సభ్యులు రామారావు గారు ఏమి చేసారంటే తెల్లవారుజామున 5 గంటలకే ఆఫీసర్స్ రాకముందే ఈ అమ్మాయిలని టీసీలు ఇచ్చి పంపడం జరిగింది. అంటే అమ్మాయిలను అధికారులతో కాంటాక్ట్ కాకుండా చూడటం జరిగిందని ఒకటి మనవి చేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ : కన్‌క్లూడ్ చేయండి.

శ్రీమతి పి.సబిత : ఇంకొక విషయం తీసుకు వచ్చారు. వాళ్ల అబ్బాయిని ఎస్కార్ట్‌గా ఇచ్చి పంపించాను, కుటుంబ సభ్యులుగా చూసుకున్నాను, నా కూతుళ్లుగా చూసుకున్నాను అని చెప్పారు. అంటే నేను సభ ద్వారా ఆ శాసన సభ్యులను అడిగేది, మీ కాలేజీలో చదువుతున్న ప్రతి స్టూడెంట్‌కి టీసీ ఇచ్చి పంపేటప్పుడు మీ అబ్బాయిని ఎస్కార్ట్‌గా పంపిస్తారా ? ఒకటి ఆలోచించండి. ప్రత్యేకంగా ఈ కేసులోనే ఎందుకు వాళ్లబ్బాయిని ఎస్కార్టుగా ఇచ్చి పంపించారని ఒకసారి గమనించాలని మిమ్మల్ని కోరుతున్నాను. ఇంకొక మాట కూడా చెప్పారు. ఆరోజు చాలా తేలికగా ఒక మాటన్నారు. ఎంఎల్ఏ గారి మీద కేసు పెట్టారు. చివరకు ప్రభుత్వం ఏమి నిర్ణయించిందంటే, అమ్మాయి చెయ్యి పట్టుకున్నారు, చున్నీ పట్టుకున్నారు అనే అపవాదుతో నిర్ణయించారని చెప్పారు. అంటే తెలుగుదేశం పార్టీ వాళ్లు అమ్మాయిల చున్నీ లాగినా, చెయ్యి లాగినా తప్పు లేదనే సంకేతాన్ని పంపిస్తున్నారా? ఒకటి గమనించండి, గౌరవ శాసన సభ్యులుగా ఉండి చెయ్యి

పట్టి లాగడం తప్పు లేదని, చున్నీ పట్టుకొని లాగడం తప్పు లేదని అంటే మహిళల మీద ఎలాంటి గౌరవముందో ఒకసారి మిమ్మల్ని గమనించమని కోరుతున్నాను.

మ.12.40

శ్రీమతి పి. సబిత : ముఖ్యంగా ఇంకొక మాట మాట్లాడారు. సీఎం గారు ఎమ్మెల్యేగారి చేయిపట్టుకుని లాగుతున్నారు ఆకర్ష్‌లో పడటం లేదు అని, మాకు అవసరం లేదు ఎమ్మెల్యే గారి చేయిపట్టుకుని లాగాల్సిన అవసరం మా ముఖ్యమంత్రి గారికి లేదు. మా ప్రభుత్వాన్ని 5 సంవత్సరాలు బాగా రన్ చేయమని రాష్ట్ర ప్రజలు మాకు మంచి తీర్పు ఇచ్చున్నారు కాబట్టి, ఆ అవసరం మాకు లేదనే విషయాన్ని మరొకసారి సభ దృష్టికి తీసుకువస్తున్నాను. ఇంకొక మాట చెప్పారు. అమ్మాయిలు అక్కడ నుండి ఇక్కడకు వచ్చి, కంప్లెయింట్ ఇస్తూ వుంటే, ఆ కంప్లెయింటును బేస్ చేసుకుని ఎంక్వైరీ చేస్తే, అమ్మాయిలు అక్కడ నుండి ఇక్కడకు వచ్చిన తరువాత, గౌరవ చంద్రబాబు నాయుడు గారు ఏం మాట్లాడారు అధ్యక్షా? అమ్మాయిలకు డబ్బులిచ్చి మేనేజ్ చేసారనే మాట మాట్లాడారు. నిజంగా ఇది మహిళా జాతిని కించపరిచేదిగా వుందని మీకు మనవిచేస్తున్నాను. ఈ రోజేదో ఎమ్మెల్యే గారిని మేము పార్టీలోకి పిలిస్తే రావడం లేదని కేసు పెట్టామని చెప్పారు. కానీ, ఎమ్మెల్యే గారిపై గతంలో కూడా కేసులున్నాయి. కిడ్నాపింగ్ కేసు గాని, ల్యాండ్ గ్రాబింగ్ కేసు గాని వుండటం జరిగింది. మరి అప్పుడు కూడా గౌరవ శాసన సభ్యులు రామారావు గారు ఎమ్మెల్యే కాదు. కానీ, గతంలో కూడా వీరి మీద కేసులున్నాయనే విషయాన్ని ఒక్కసారి సభ దృష్టికి తీసుకురావడం జరుగుతోంది. ముఖ్యంగా..

(ఈ దశలో తెలుగుదేశం పార్టీకి చెందిన పలువురు గౌరవ సభ్యులు టి.టి.డి. మీద చర్చించాలని కోరుతూ గౌరవ సభాపతి గారి పోడియం వద్దకు వచ్చి సభకు అంతరాయం కలిగించసాగారు)

MR. SPEAKER : We are going to finish in one minute. Please go back.. Please go back.. Don't disturb the House.. We are going to finish it in one minute. Please go back.. TTD issue is very important. In one minute she will finish. Don't force me to adjourn the House..

శ్రీమతి పి. సబిత : అమ్మాయిలిచ్చిన కంప్లెయింట్ మీద ప్రభుత్వం బాధ్యతగా రియాక్ట్ అయ్యింది. గతంలో అమ్మాయిల మీద ఎలాంటి అటాక్‌లు జరిగినా కూడా కనీసం అప్పట్లో తెలుగుదేశం ప్రభుత్వం స్పందించలేదనేదానికి చిన్న ఉదాహరణ చెబుతాను..

(INTERRUPTIONS)

MR. SPEAKER : Don't force me to adjourn the House.. TTD is a very important issue. Please …

శ్రీమతి పి. సబిత : గతంలో యాసిడ్ అటాక్ జరిగినప్పుడు, ఒక చిన్న విషయం మీ దృష్టికి తీసుకురావాలి. గతంలో అనురాధ అనే అమ్మాయి మీద యాసిడ్ దాడి జరిగింది. ఆ అమ్మాయి గతంలో చంద్రబాబు నాయుడు గారి ప్రభుత్వమున్నప్పుడు ఒక అప్పీల్ చేసుకోవడం జరిగింది. యాసిడ్ అటాక్‌లో..

(తెలుగుదేశం పార్టీకి చెందిన గౌరవ సభ్యులు స్పీకర్ గారి పోడియంను చుట్టుముట్టి సభకు అంతరాయం కలిగించసాగారు)

MR. SPEAKER : I don't allow people to come into the Well. I will adjourn the House if you don't relent. Please go back. Please go back.

శ్రీమతి పి. సబిత : యాసిడ్ అటాక్‌లో ట్రీట్‌మెంట్ తీసుకోవడానికి ఇబ్బందిగా వుంది, ప్రభుత్వం నుంచి నష్టపరిహారం ఇప్పించమని ఆ రోజున్న చంద్రబాబు నాయుడి గారి ప్రభుత్వాన్ని అడగడం జరిగింది. ఆ రోజు ప్రభుత్వం దాన్ని తిరస్కరించి, ఇది పర్సనల్ విషయం, ప్రభుత్వం కాంపెన్సేషన్ ఇవ్వాల్సిన అవసరం లేదంటే, ఆ అమ్మాయి హైకోర్టుకి పోవడం జరిగింది. హైకోర్టు కాంపెన్సేషన్ ఇవ్వమంటే, వీళ్ల ప్రభుత్వం తరపున చంద్రబాబు నాయుడు గారు సుప్రీం కోర్టుకు వెళ్లారు. ఒక అమ్మాయి మీద వ్యక్తిగతంగా కాంపెన్సేషన్ ఇవ్వాల్సిన అవసరం లేదని సుప్రీంకోర్టుకు వెళ్లారు. సుప్రీంకోర్టు కూడా మొట్టికాయలు వేసి, తప్పకుండా ప్రభుత్వం కాంపెన్సేషన్ ఇవ్వాలని చెప్పిన తరువాత గాని స్పందించలేదు గతంలో వున్న చంద్రబాబు నాయుడు గారు. మహిళలపై జరిగిన అటాక్‌కు సంబంధించి. అధ్యక్షా, ఒకటి మీ దృష్టికి తీసుకురావాలి. ఈ రోజు రెండు, మూడు విషయాలు.. మీ కాలేజీ ఒకే బిల్డింగ్‌లో..

మిస్టర్ స్పీకర్ : మినిస్టర్ గారూ.. కంక్లూడ్ చేయండి.

శ్రీమతి పి. సబిత : అధ్యక్షా, మాట్లాడలేకపోతున్నాను...

(అప్పటికే గౌరవ సభాపతి గారి వెల్‌ను చుట్టుముట్టిన తెలుగుదేశం పార్టీ గౌ. సభ్యులు సభకు తీవ్ర అంతరాయం కలిగించసాగారు)

మిస్టర్ స్పీకర్ : రైట్ మినిస్టర్ గారూ.. కంక్లూడ్ చేసేయండి. లాస్ట్ పాయింట్..

శ్రీమతి పి. సబిత: ఒకే బిల్డింగ్‌లో బాయ్స్, గర్ల్స్ రెండు హాస్టల్స్ నడుస్తున్నాయి. మరి బాధ్యత గల ప్రభుత్వంగా యాక్షన్ తీసుకోవాలా, లేదా అనేది ఒక్కసారి ఆలోచించండి. ఒకవేళ మళ్లీ అలాంటిది తీసుకున్నా కూడా దళితులు కాబట్టి, ప్రతిపక్ష ఎమ్మెల్యే కాబట్టి యాక్షన్ తీసుకున్నారనే అపనింద వేసే ప్రయత్నం చేస్తారు. కానీ, ఈ రోజు రాష్ట్రంలో జరిగిన ఇన్సిడెంట్ వల్ల, కేరళలో అయితే ఒక వారం రోజులపాటు పేపర్లలో కథనాలు వచ్చాయి. ఆంధ్ర రాష్ట్రానికి పిల్లలను పంపించకండి, అక్కడ రక్షణ లేదని, ఆంధ్రరాష్ట్రం పరువు పోయే విధంగా అక్కడి పేపర్లలో వచ్చింది, ఒక్క ఇన్సిడెంట్ వల్ల. బాధ్యతగల ఎమ్మెల్యేగా వుండి, ఇలాంటి ఇన్సిడెంట్ జరగడానికి కారణమైన ఎమ్మెల్యే వల్ల ఆంధ్రరాష్ట్రం పరువు పోయింది. రాష్ట్ర ప్రజలకు ఎమ్మెల్యే గారు క్షమాపణ చెప్పాలనేది ఒకటి. రెండవది, మహిళలను చులకన భావంతో తీసిపడేస్తూ, మహిళలకు విలువ లేనట్టు, మహిళలకు వ్యక్తిత్వమే లేనట్టు మాట్లాడిన తెలుగుదేశం పార్టీ వాళ్లు మహిళలకు క్షమాపణ చెప్పాలి.

మిస్టర్ స్పీకర్ : రైట్.. కంక్లూడ్ చేయండీ.....

శ్రీమతి పి.సబితః దళితులమని చెప్పి, దళిత అమ్మాయిల మీదనే ఈ రోజు ఈవిధంగా ప్రవర్తించినందుకు దళితులకు కూడా తెలుగుదేశం పార్టీ తరపున క్షమాపణ చెప్పాలని కోరుతున్నాను.

MR. SPEAKER : Please conclude.

(స్పీకర్ పోడియం వద్ద నిలబడిన తెలుగుదేశం పార్టీ గౌ. సభ్యులు "ఏడు కొండలవాడా, వెంకట రమణా – గోవిందా, గోవిందా " అంటూ నినాదాలు చేస్తూ సభకు అంతరాయం కలిగించసాగారు)

Please.. Please…. Now, we will take up Short Discussion on the TTD issue.

(ఈ దశలో స్పీకర్ పోడియం వద్ద నిలబడి సభకు అంతరాయం కలిగిస్తున్న తెలుగుదేశం పార్టీకి చెందిన గౌ. సభ్యులు తిరిగి తమ, తమ స్థానాలకు వెళ్లారు)

(తెలుగుదేశం పార్టీకి చెందిన గౌ. సభ్యులు డా. నాగం జనార్ధనరెడ్డి మరియు శ్రీ ఎం. నర్సింహులు గార్లు తమకు మాట్లాడేందుకు అవకాశమివ్వాలని తమ స్థానం వద్ద నిలబడి పట్టుబట్టారు)

I think it's enough. Again you don't divert it. Please sit down. It's enough. ఇప్పుడు, మీరు మాట్లాడారంటే Government also seeks for reply. Will stop it here.

We will go into TTD issue. One from each Party. Please confine to the facts.

DR. N. JANARDHAN REDDY : Sir, we want to protest.

MR. SPEAKER : Do you want to register Protest? Yes, take the opportunity for protesting.

(అంతరాయం)

డా. నాగం జనార్ధనరెడ్డి : అధ్యక్షా, మంత్రి గారు ఈ సభను తప్పుదోవ పట్టిస్తున్నారు. ఎందుకు చెబుతున్నానంటే, అక్కడ డెడ్ బాడీ లేదు. అక్కడ రేప్ చేయబడ్డ విక్టిమ్ ఎవ్వరూ లేరు. అక్కడివి రక్తం మరకలు కావని తరువాత తెలిసింది.

(ఈ దశలో అధికారపక్ష గౌ. సభ్యులు కొందరు తమ స్థానాల వద్ద నిలబడి డా.నాగం జనార్ధనరెడ్డి గారి ప్రసంగానికి అంతరాయం కలిగించసాగారు)

MR. SPEAKER : He is on Protest, please sit down.. Please take your seats.

డా. నాగం జనార్ధనరెడ్డి : మా శాసనసభ్యుడు పారిపోవలసిందో, నక్కి దాక్కోవాల్సిన అవసరమో లేదు. బయట మూడు, నాలుగు వేల మంది గుమికూడినారు. దానికోసమని చెప్పి, సిఐ గారు చెబితేనే బిల్డింగ్ మీదకి ఎక్కినాడు. మంత్రి గారు ఈ వాస్తవాన్ని గ్రహించాలి. ఇక రెండవ విషయం సార్. ఎఫ్ఐఆర్ ఇచ్చినారు. ఆ ఎఫ్ఐఆర్‌లో 18 వ తేదీనాడు సంఘటన జరిగిందని ఇచ్చినాడు. ఆ ఎఫ్ఐఆర్ తప్పని, మర్డర్ జరగలేదని, రేప్ జరగలేదని, ఇవాళ అక్కడున్నవి రక్తపు మరకలు కావని కూడా నిర్ధారణయ్యింది. నిర్ధారణయ్యిన తరువాత, ఆ ఎఫ్ఐఆర్‌ను కొనసాగించడం సెక్షన్ 173 క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ ప్రకారం అది తప్పా, కాదా? మంత్రి గారిని చెప్పమని అడుగుతున్నాను..

మిస్టర్ స్పీకర్ : జనార్ధనరెడ్డి గారూ.. I will dis-connect your Mike within one minute, if you don't complete.

డా. నాగం జనార్ధనరెడ్డి : సార్, ఇంకొక దానికి మా నిరసనను తెలియజేస్తున్నాము.

మిస్టర్ స్పీకర్ : ప్రొటెస్ట్ చేసి కూర్చోండి. ప్రొటెస్ట్ చేసి కూర్చుంటారో, వాకౌట్ చేస్తారో మీ ఇష్టం.

డా. నాగం జనార్ధనరెడ్డి : ఆ యొక్క విద్యార్థులు వచ్చి, మంత్రి గారిని కలిసిన విషయాన్ని కూడా స్టేట్‌మెంట్‌లో పొందుపరచనేలేదు. ఇవాళ కొత్త కథలు అల్లుతున్నారెందుకు? దానికి మా నిరసన తెలియజేస్తున్నాం. ఇవాళ ముఖ్యమంత్రి గారి పేషీ మానవ హక్కుల సంఘానికి అపాయింట్‌మెంట్ ఇచ్చింది. ఇవాళ ముఖ్యమంత్రి గారు దీంట్లో ప్రథమ ముద్దాయి. ముఖ్యమంత్రి గారు ముద్దాయి అయినప్పుడు... (మైకు కట్ చేయబడింది)

MR. SPEAKER : We will go into Short Discussion. టీడీపీ నుంచి ఎవరు మాట్లాడుతున్నారు?

(తిరిగి డా. నాగం జనార్ధనరెడ్డి గారికి మైకు ఇవ్వబడింది)

డా. నాగం జనార్ధనరెడ్డి : వాస్తవాలు అన్నింటినీ చెప్పకుండా, ఇవాళ సభను తప్పు దోవ పట్టించి, ఇవాళ మన యొక్క దేవస్థానాల యొక్క మొత్తం సంఘటనలు సభ ద్వారా చర్చకు రాకూడదని, ప్రాజెక్టులు చర్చకు రాకూడదని, ~~ఈ~~ రోజు ~~ఈ~~ ప్రభుత్వం కుట్ర చేస్తున్నందుకు మేము మా నిరసనను తెలియజేస్తున్నాము. ఇవాళ ~~ఈ~~ యొక్క ప్రభుత్వం, ~~ఈ~~ మంత్రి గారు ఆ మంత్రి పదవికే అర్హులు కారు. నేను ఎందుకు చెబుతున్నానంటే, పద్దెనిమిది నాడు కేసు పెడితే, 14 న జరిగిన సంఘటనకు, 18 నాడు కేసుకు మీరు ఎలా చేస్తారో చెప్పండి.. (మైకు కట్ చేయబడింది)

MR. SPEAKER : Right. Amaranadha Reddy Garu on TTD. Please sit down Janardhana Reddy Garu… Please sit down.. Please sit down...

(అంతరాయం)

శ్రీమతి పి. సబిత : అధ్యక్షా, నేను మొన్న కూడా ఒక మాట చెప్పాను. 18 వ తేదీన అక్కడ జరిగిన ఇన్సిడెంట్‌తోనే ఆ రోజు పోలీసు డిపార్టుమెంట్ వాళ్లు వెళ్లి ..

MR. SPEAKER : We will stop it here.

శ్రీమతి పి. సబిత : అధ్యక్షా, ఒక్క నిమిషం. వాళ్లు వెళ్లడం జరిగింది. కానీ, నెక్స్ట్ డే ఎస్పీ గారూ, కలెక్టర్ గారూ వెళ్లి ఎంక్వైరీ చేసున్నారు. కానీ, అక్కడ ఇన్సిడెంట్ జరిగింది. అక్కడ వాళ్ల పిల్లల సెల్‌ఫోన్స్ రావడం లేదు అని వాళ్ల కజిన్ బ్రదర్ ఇక్కడ శైలజానాథ్‌కి సంబంధించినతను 25 వ తేదీ నాడు ఫ్యాక్స్ మెసేజ్ ఇచ్చాడు. అది కూడా అందులో మెన్షన్ చేసాను. ఇందులో నేను సభ దృష్టికి తీసుకువచ్చింది ఒక్కటి తప్పు అని చెప్పమనండి. సభకు ఒక్కటైనా ఇది తప్పు జరిగిందని చెప్పమనండి. అధ్యక్షా, గౌరవ శాసనసభ్యులు మీకు ఫోటోలు ఇచ్చారు. ఇంతకుముందు కూడా ఫోటోలు టీవీలో చూపించమని చెప్పారు. నేను కూడా టీవీలో చూపించమంటున్నాను.

ఇవి గౌరవ శాసన సభ్యులు మీకు ఇచ్చిన ఫోటోలు. అమ్మాయిల రూపం గల, వారి రూపు వున్నట్టు, వారు కూడా రూము ముందు నిల్చొని ఫోటోలు దిగినట్టు వున్న ఫోటోలు కూడా మీకు ఇచ్చారు.

(సార్, వాటర్ ట్యాంకు క్రింద నిలబడ్డాడని అనేదానికి ఎన్ని కల్పితాలు, ఎన్ని కట్టుకథలు సార్.. అంటూ తెలుగుదేశం పార్టీకి చెందిన గౌ. సభ్యులు శ్రీ ఎం. నర్సింహులు గారు తమ స్థానం వద్ద నిలబడి సభకు అంతరాయం కలిగించసాగారు)

MR. SPEAKER : We will stop it here.. Please sit down… One minute… కూర్చోండి.

మ.12.50

MR.SPEAKER: Your party has already protested and the Government has already replied. Now we will go to the TTD issue.

(ఈ సందర్భంలో గౌరవ సభ్యులు శ్రీ ఎం.నర్సింహులుగారు సభ్యులు శ్రీ టి.వి.రామారావుగారికి సంబంధించిన అంశం పై మాట్లాడుటకు, తనకు ఒక్క నిమిషం సమయం ఇవ్వాల్సిందిగా గౌరవ సభాపతిగారిని అభ్యర్థించసాగారు)

MR.SPEAKER: After the party has expressed protest how do you expect me to give a chance? Now please take your seat.

శ్రీ ఎం.నర్సింహులు : అధక్షా, మంత్రిగారు అంత సేపు మాట్లాడారు, నేను కాదనడం లేదు, ఒక్క నిమిషం అవకాశమివ్వండి, గౌరవ ముఖ్యమంత్రిగారికి ఒక విజ్ఞప్తి చేస్తాను. హౌస్ మొత్తాన్ని అవమానపరిచే విధంగా ఉంది, ఒన్ సైడ్ ఆర్గ్యుమెంట్ ఉండకూడదు సార్.. ఈ విషయంలో ఏమి జరిగింది, ఎందుకు జరిగింది, నేను కూడా చెబుతాను, ఒక శాసన సభ్యుడ్ని ఈ విధంగా అవమానపరచడం పద్ధతి కాదు. (మైక్ లేకుండా మాట్లాడారు)

(అంతరాయం)

MR.SPEAKER: Amaranatha Reddy garu...........

శ్రీ ఎన్.అమరనాథ్‌రెడ్డి : అధ్యక్షా, హౌస్‌ని ఆర్డర్‌లో పెట్టండి మాట్లాడతాను.

మిస్టర్ స్పీకర్ : మీ మెంబర్స్‌ని నన్ను ఆర్డర్‌లో పెట్టమంటే ఎట్లాగాండీ. మీ మెంబర్స్‌ని మీరే ఆర్డర్‌లో పెట్టుకోవాలి. (ప్రధాన ప్రతిపక్ష నాయకుడిని ఉద్దేశించి)

(ఈ సందర్భంలో గౌరవ సభ్యులు శ్రీ ఎం.నర్సింహులుగారు మరియు ప్రధాన ప్రతిపక్ష సభ్యుల నుండి సభకు తీవ్ర అంతరాయం కొనసాగింది)

MR.SPEAKER: Narsimhulu garu please resume your seat. ఈ అంశాన్ని అనుకున్నదానికంటే ఎక్కువ సమయం మనం చర్చించాం, దయచేసి కూర్చోండీ.. TTD is a very important subject for all of us. One from each party. Amaranatha reddy garu…

(ఈ సందర్భంలో గౌరవ సభ్యులు శ్రీ ఎం.నర్సింహులుగారు మరియు ప్రధాన ప్రతిపక్ష సభ్యుల నుండి సభకు తీవ్ర అంతరాయం కొనసాగింది)

We are wasting the valuable time of the House. Please sit down. Please take your seat. Please resume your seat. Amaranatha reddy garu, if you don't speak I will go to the next party. I cannot help it. Your Members are only disturbing. ……..Now from the PRP Chiranjeevi garu..... పీఆర్‌పీ నుండి చిరంజీవి గారు, మాట్లాడండీ.

(ఈ సందర్భంలో గౌరవ సభ్యులు శ్రీ ఎం.నర్సింహులుగారు మరియు మరి కొందరు ప్రధాన ప్రతిపక్ష సభ్యుల నుండి సభకు అంతరాయం కొనసాగింది)

(At that juncture, Sri Chiranjeevi garu rose from his seat to speak)

(ఈ సందర్భంలో గౌరవ సభ్యులు శ్రీ ఎన్.అమరనాథ్‌రెడ్డి గారు హౌస్‌ని కంట్రోల్లో పెట్టాల్సిందిగా గౌరవ సభాపతిని కోరుతూ, తాను మాట్లాడుటకు సిద్ధంగా ఉన్నానని గౌరవ సభాపతిగారికి విన్నవిస్తున్నారు)

Chiranjeevi garu, I am sorry. Please sit down. Yes, Amarnath Reddy garu.......

శ్రీ ఎన్.అమరనాథ్‌రెడ్డి : అధ్యక్షా, గత కొంత కాలంగా తిరుమల తిరుపతి దేవస్థానంలో జరిగే సంఘటనలను మనం చూస్తే, ప్రపంచంలో ఉన్నటువంటి వేలాది భక్తుల పవిత్రతకు ..

(ఈ సందర్భంలో "వేలాది కాదు కోట్లాది భక్తులు " అని ట్రెజరీ బెంచీల నుంచి వినిపించింది)

మనోభావాలకు, పవిత్రకు సంబంధించిన అంశం ఇది. కోట్లాది మంది హిందువుల సాంస్కృతి, సాంప్రదాయాలకు సంబంధించిన కార్యక్రమం. దీంట్లో నేనేదో రాజకీయల కొరకు మాట్లాడటం లేదు. భక్తితో, ఆ దేవుడి పై ఉన్న నమ్మకాన్ని, ఈరోజు అనుమానాలు వస్తుంటే దానికి సంబంధించి నేను మాట్లాడుతున్నాను గానీ.. మీరు వేరే విధంగా అనుకోవద్దని ఈ సందర్భంగా నేను మనవిచేస్తున్నాను.

MR.SPEAKER: Let us all be constructive.

## లఘుచర్చ
## తిరుమల తిరుపతి దేవస్థానము గురించి

శ్రీ ఎన్.అమరనాథ్‌రెడ్డి : ఈరోజు టీటీడీలో వెంకటేశ్వర స్వామికి ఉండే నగలుకు సంబంధించి చూస్తే, దాదాపు రూ.50 వేల కోట్లకు పైన ఉన్నాయని చెప్పి అనుకుంటున్నారు. దానికి కూడా కరెక్ట్‌గా ఎవరి దగ్గర అంచనాలు లేవు. అదేవిధంగా, అక్కడ జరిగేటువంటి సంఘటనలు ఒకటొకటి చూస్తే, ఈరోజు అక్కడ ఎంతోమంది హిందువులం, మనం భక్తితో, నిలువు దోపిడి ఇచ్చేటువంటిది సందర్భాన్ని ఒక్కసారి మనం ఆలోచిస్తే, అక్కడ మనం భక్తితో మన వంటి పైన ఉన్నటువంటివన్నీ కూడా హుండీలో వేసేటువంటి సాంప్రదాయం మనకుంది. అక్కడ వేసిన బంగారం గాని, డబ్బులు గాని, ఆ భక్తులు అది సక్రమంగా భక్తితో ఉండాలనేటువంటిది, అక్కడ ఉండే దేవునికి సంబంధించిన కార్యక్రమాలకు అది ఉపయోగించాలనే ఆలోచన ప్రతిఒక్క భక్తుకి ఉన్నది. అక్కడ జరిగేటువంటి సంఘటనలను మనం చూస్తే, ఏదైదే మనం భక్తితో వేసే

బంగారం ఉందో, దానిని మళ్లీ కరిగించి, దానిని డాలర్ రూపంలోకి తీసుకువచ్చి, మళ్లా అది భక్తులకిచ్చే కార్యక్రమం చేస్తున్నారు. అక్కడ హుండీలో పడిన బంగారాన్ని మరి ఏదైతే బంబేలో ఉండే మింట్‌కు మనం పంపిస్తున్నామో.. ఇక్కడ నుంచి ఎంత బంగారం మనం పంపిస్తున్నాం? తిరిగి ఎంత బంగారం మనకు వస్తుంది? దానికి తరుగు రూపంలో ఎంత ఉందనేది మాత్రం దయచేసి భక్తులందరికీ చెప్పాల్సిన బాధ్యత అక్కడ ఉండే టీటీడీ అధికారులపై ఉంది.

అదేవిధంగా, ఉత్సవ విగ్రహాలను బయట దేశాలకు దుబాయికిగాని, అమెరికాగాని బయట దేశాలకు తీసుకుపోయిన సందర్భాలున్నాయి. ఇక్కడున్న ఉత్సవ విగ్రహాలను బయటి దేశాలకు తీసుకువెళ్లినప్పుడు అవి తిరిగి మళ్లీ తెచ్చేటప్పుడు అవి నిజమైన విగ్రహాలు వస్తున్నయా? లేదా? అనేటువంటి అనుమానాలు కూడా భక్తులందరికీ ఉన్నదని ఈ సందర్భంగా నేను మనవిచేస్తున్నాను. అదేవిధంగా మొన్నటికిమొన్న, దళిత గోవిందం అనే కార్యక్రమాన్ని చేయడం జరిగింది. దళిత వాడలకు ఏవైతే విగ్రహాలు మనం తీసుకువెళ్లతామో.. ఆ విగ్రహాలకు సంబధించి డూప్లికేట్ విగ్రహాలను టీటీడీలో తయారు చేసింది. ఆ డూప్లికేట్ విగ్రహాలు ఏవైతే దళిత వాడలలోకి తీసుకువెళ్లామో.. అప్పుడు ఆ దళిత వాడలలో కూడా అలజడి స్టార్ట్ అయ్యింది. దీనికి సంబంధించి టీటీడీనే డూప్లికేట్ విగ్రహాలు తయారు చేసే కార్యక్రమాలు జరిగినప్పుడు, మరి అక్కడున్నటువంటి నగలు కూడా బయటకొచ్చినపుడు ఎందుకు డూప్లికేట్ తయారు చేయకూడదు అనేదాని పైన కూడా ఆలోచించమని ఈ సందర్భంగా నేను ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. అదేకాకుండా అక్కడ డాలర్ శేషాద్రిగారని, ఆయన్ని అక్కడ బొక్కసానికి ఇన్‌చార్జ్‌గా పెట్టారు. ఆయన దగ్గరే రెండు తాళాలు ఉన్నాయని చెప్పి, పత్రికలలో కూడా వార్తలు చదివాను. మరి అక్కడ ఒకే వ్యక్తిని, గతంలో డాలర్ల కుంభకోణం జరిగినప్పుడు అనుమానపడిన వ్యక్తిని, మరి ఈ సందర్భంగా జరిగినప్పుడు మరి ఆయనకే ఎందుకు అక్కడ కంటిన్యూటీ ఇవ్వాల? ఎందుకు ఆయనకు మళ్లా ఎక్స్‌టెన్షన్ ఇచ్చే కార్యక్రమం తీసుకున్నారో, చెప్పాల్సిన అవసరమున్నది.

అదేకాకుండా, ఆయనకు ఎక్స్‌టెన్షన్ ఇచ్చేటప్పుడు కూడా, మరి నాకుగాని ఎక్స్‌టెన్షన్ ఇవ్వకపోతే పెద్దల బండారం బయట పెడతానని చెప్పిన సదర్భాలున్నాయి. ఆ పెద్దల బండారం ఏదనేది కూడా దయచేసి చెప్పాల్సిన అవసరముందని ఈ సందర్భంగా నేను మనవిచేసుకుంటున్నాను. వీటన్నింటికంటే కూడా గతంలో క్రింద కోదండ రామ స్వామి ఆలయంలో ఉండే నగలు బయట తాకట్టుకు వెళ్లిన విషయం కూడా ఒక్కసారి మనం దృష్టిలో పెట్టుకోవాలి. అదేకాకుండా, ఈ నగలకు సంబంధించి బెజవాడ గోపాల్ రెడ్డిగారు 2008లో కోర్టులో కేసు వేశారు. ఈ కేసు వేసిన తరువాత ఆ కేసును విత్‌డ్రా చేసుకుంటే రూ.10 కోట్లు ఇస్తమని చెప్పిన సందర్భన్ని కూడా ఒక్కసారి మనం ఆలోచిస్తే, ఈ అనుమానాలన్ని కూడా బలపడేదానికి అవకాశం ఉంది. అదేకాకుండా, బయట ఆ యొక్క నగలును, దేవునికి అలంకరించి, ఉత్సవాలు చేసేటప్పుడు, తీసుకువచ్చేటప్పుడు, అక్కడుండే రాళ్లు గాని, వజ్రాలుగాని, కెంపులు గాని ఏమైనా పడిపోతే, దానికొక విలువకట్టారు. దానిని రాళ్లు పడిపోయినప్పుడు రూ.20, రూ.50 విలువకడితే, గతంలో ఎప్పుడో శ్రీకృష్ణ దేవరాయలు, మైసూరు మహారాజుగారు ఇచ్చినటువంటి ఆభరణాలలో రూ.20, రూ.50 విలువచేసే రాళ్లు ఉంటాయా? అని కూడా ఒక్కసారి ఆలోచించిమని నేను కోరుతున్నాను. ఇవన్నీ కూడా ఈ అనుమానాలకు తావిచ్చేటప్పుడు, దానిని సక్రమంగా ఉన్నాయా లేవా అని చెప్పాల్సిన బాధ్యత ప్రభుత్వం పైన ఉంది, దానిని చెప్పమని నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను. దానికి సంబంధించి బాంబేలో ఇంటర్నేషనల్ జమలాజికల్ ఇన్స్టిట్యూట్ అనేదొకటి ఉంది, దాని ద్వారా పరీక్ష చేయిస్తే, అక్కడ నిజమైనటువంటి ఆభరణాలున్నాయా?

నకిలీవేమైనా ఉన్నాయా? ఎంత విలువ కలిగి ఉన్నవి? అనేది ఎనాలసిస్ చేసి చెప్పే ప్రయత్నం చేయమని ప్రభుత్వానికి నేను విజ్ఞప్తి చేస్తున్నాను. నగలుకు సంబంధించి మరి బయట టీటీడీకి సంబంధించిన కార్యక్రమాలు, అవినీతి కార్యక్రమాలు చాలా జరుగుతున్నాయి. ఈరోజు టీటీడీలో ప్లాస్మా టీవీల కుంభకోణం కావొచ్చు, భక్తి ఛానల్ కావచ్చు, అదేవిధంగా, క్యాంటిన్‌లో పరికరాల కొనుగోలులోకావచ్చు వీటన్నింటిలో కూడా చాలా అక్రమాలు జరిగాయని గతంలో చాలా సందర్భంలో కూడా మేం మాట్లాడటం జరిగింది. ఈరోజు ఏదైతే ప్లాస్మా టీవీలు గాని, క్యాంటిన్లకు సంబంధించిన వస్తువులుగాని, వాటిని రూ.10 లక్షలు దాటితే ఖచ్చితంగా టెండర్ పిలవాలనే నిబంధన ఉంది. దానిని తుంగలో తొక్కి రూ.10 కోట్లకు పైన కూడా నామినేషన్ ఇచ్చేటువంటి కార్యక్రమాలు చేశారంటే, ఏవిధంగా వాళ్లు దానిని దృష్టిలో పెట్టుకొని చేస్తున్నారనేది ఆలోచించమని నేను కోరుతున్నాను.

మ.1.00

ఇవన్నీ కూడా కేవలం ముఖ్యమంత్రిగారో, మంత్రిగారో చెప్పి చేయించారని నేను అనడం లేదు. కేవలం అక్కడ జరుగుతున్న సంఘటనలు బయటకు తెలిసినప్పుడు దానిని సీరియస్‌గా తీసుకోమని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. లేకపోతే అనుమానాలు ప్రభుత్వంపైన వస్తాయని కూడా నేను ఈ సందర్భంగా మీకు మనవి చేస్తున్నాను.

అదే విధంగా బోర్డులో ఉండే సభ్యులు దర్శన టికెట్లను ఏ విధంగా ఇస్తున్నారంటే బయట సినిమా హాళ్లలో టికెట్లను ఏ విధంగా బ్లాక్‌లో అమ్ముకుంటున్నారో అదే విధంగా దర్శన టికెట్లను అమ్ముకోవడానికి ప్రయత్నం చేస్తున్నారు.

మిస్టర్ స్పీకర్:- అమర్‌నాథ్ రెడ్డి గారూ, తొందరగా కన్‌క్లూడ్ చేయండి.

శ్రీ ఎన్. అమర్‌నాథ్‌రెడ్డి:-అధ్యక్షా, ఇది చాలా ముఖ్యమైన అంశం కనుక దయచేసి మా జిల్లాకు సంబంధించింది కాబట్టి మీరు అర్థం చేసుకోండి.

తిరుపతిలో దర్శన టికెట్లను హోటళ్ల లో కూడా ఇచ్చే కార్యక్రమాలు చేస్తున్నారంటే అక్కడి పరిస్థితులు ఏ విధంగా ఉన్నాయనేది ఒకసారి ఆలోచించాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుకుంటున్నాను. అదే విధంగా దేవస్థానంలో దర్శనానికి తీసుకువెడితే డైరెక్టుగా కొంత మంది మల్టీ నేషనల్ కంపెనీల వారి కోసమే అక్కడుండే బోర్డులున్నాయనే పరిస్థితులు ప్రస్తుతం కనిపిస్తున్నాయి.

నిన్నటికి నిన్న పి.సి.సి అధ్యక్షుల వారు కూడా డైరెక్టుగా దర్శనానికి వెళ్లిన సందర్భాలు నేను పత్రికలలో చూశాను. అంటే పెద్ద పెద్ద మల్టీ నేషనల్ కంపెనీలకు సంబంధించిన వాళ్లందరూ వెంకటేశ్వరస్వామి వారి దర్శనానికి వెళ్లే కార్యక్రమాలు ఏర్పాటు చేయడంలోనే తిరుపతిలో ఉన్న బోర్డు సభ్యు లు గాని అధికారులు గాని నిమగ్నమయ్యారా అనేది పత్రికలలో చూస్తే ప్రతి ఒక్కరు కూడా ఆలోచించాల్సిన పరిస్థితి ఉన్నది. నిజంగా ఉండే భక్తులు గంటల తరబడి రోజుల తరబడి బయట కాచుకుని కూర్చునే పరిస్థితి ఏర్పడుతున్నదంటే దానిని ఒకసారి సీరియస్‌గా ఆలోచించమని నేను ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

అదే కాకుండా, టి.టి.డి కి సంబంధించిన ఆస్తులను ఒకసారి పరిశీలించినట్లైతే గత పాలక మండలిలో ఉన్న వారికే పూర్తిగా అక్కడ ఉన్న కాటేజెస్‌ను ఇచ్చి వారు అమ్ముకునే పరిస్థితి గతంలో జరిగింది. అదే విధంగా మఠాలకు సంబంధించి ఇరవై మఠాల పైన ఇప్పటికే ఉంటే మళ్లీ ఏడు మఠాలకు అదనంగా అయిదు వేల చదరపు గజాల స్థళం కేటాయించారు. అది కూడా పర్యావరణానికి సంబంధించిన భూమిని కేటాయించారు. తిరుపతి కొండపైన పర్యావరణాన్ని రక్షించవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపైన ఉన్నది. ఆ విధంగా కాకుండా ఆ స్థలంలో ఉండే చెట్లను కూడా నరికివేసి ఆ భూమిని మఠాలకు దారాదత్తం చేసే పరిస్థితి వసంటే ఏ విధంగా టి.టి.డిని తీసుకువెలుతున్నారనేది ఆలోచించుకోమని నేను ఈ సందర్భంగా కోరుతున్నాను. ఈ విధంగా టి.టి.డిలో కార్యక్రమాలన్నీ అవకతవకలు జరుగుతుంటే అక్కడి పాలక మండలిలో ఆధిపత్యం కోసం కొట్లాడుకుంటున్నారు. పాలక మండలి సభ్యులు స్వంతంగా గుడి నిర్మించుకుంటే దానికి టి.టి.డి నుంచి నిధులిచ్చి దేవుడి పూలకు, అర్చనలకు డబ్బులు ఇచ్చే కార్యక్రమాలు చేస్తున్నారు.

దీని గురించి నేను అడిగేదేమిటంటే తిరుపతి కొండ క్రింద ప్రైవేటు ఆలయాలు కడితే దాని కోసేరుకు సంబంధించి కూడా టి.టి.డి కి సంబంధించిన డబ్బులు ఇచ్చే కార్యక్రమాలు చేస్తున్నారు. అంతే కాకుండా దాని ప్రక్కనే ఉన్న పేరూర్ అనే గ్రామంలో వెంకటేశ్వర స్వామి వారి తల్లిగారైన వకుళమాత ఆలయం ఉంది. ఆ ఆలయంలో కనీసం దీపం కూడా పెట్టే పరిస్థితి లేకుంటే మరి ప్రక్కనే ఉన్న ప్రైవేటు ఆలయాలకు డబ్బులు ఇచ్చే కార్యక్రమాలు చేస్తుంటే పరిస్థితి ఏ విధంగా ఉందనేది ఒకసారి ఆలోచించుకోమని మీ ద్వారా కోరుతున్నాను.

అదే విధంగా కొండపైన అన్యమత ప్రచారం ఎక్కువగా ఉన్నది. దాన్ని కూడా దయచేసి దృష్టిలో పెట్టుకోమని నేను ఈ సందర్భంగా కోరుతున్నాను. హిందువులు కానటువంటి వ్యక్తులు ఎవరైనా తిరుపతి కొండపైకి దేవుని దర్శనానికి వెళితే అక్కడ ఒక రిజిస్టర్ వుంటుంది అందులో సంతకం చేసి దేవుడిపైన నమ్మకం ఉందని చెబితే వెంకటేశ్వర స్వామి వారి దర్శనానికి వెళ్లే పరిస్థితి ఉన్నది. అయితే కొండపైన గడచిన సందర్భాలు, సంఘటనలను ఒకసారి చూసినట్లైతే కొండపైకి ఎవరైనా వి.ఐ.పిలు వస్తే రంగనాయకులు స్వామి ఆలయంలో వారికి వస్త్రం కప్పుతారు. ఇప్పుడు ఆ విధంగా కాకుండా ప్రధాన అర్చకుల వారు కొండ క్రిందకు వచ్చి హిందువులు కానటువంటి వ్యక్తులకు వస్త్రం కప్పే పరిస్థితి వచ్చిందంటే భక్తులు ఏ విధమైన బాధతో ఉంటారో ఒకసారి ఆలోచించుకోమని చెబుతున్నాను.

అంతే కాకుండా అక్కడున్న ఆలయంలోని ప్రధాన అర్చకులు రమణ దీక్షితులవారు ఏమైనా యాగాలు చేయాలనుకుంటే ఆలయానికి సంబంధించి చేయాలి. ప్రధాన అర్చకులు మూల విరాట్‌కు సంబంధించి అక్కడ పూజలు చేయాలి. అలా కాకుండా బయటకు వచ్చి ప్రైవేటు యాగాలు 2004 సంవత్సరంలో ఒకసారి చేశారు. మొన్న ఎన్నికల ముందు కూడా ఒకసారి చేశారు. ఆ విధంగా ప్రైవేటు యాగాలు కూడా చేసే పరిస్థితి అక్కడ ఉన్నదంటే ఏ విధంగా దాన్ని వాడుకుంటున్నారనేది ఒకసారి ఆలోచించమని నేను ఈ సందర్భంగా కోరుతున్నాను.

ఈ విధంగా అక్కడ జరిగే అక్రమాలు, అవినీతి, అధికార దుర్వినియోగం మొదలైనవి భక్తుల యొక్క మనోభావాలు దెబ్బతినే విధంగా ఉన్నాయి. ప్రపంచ దేశాలలో ఏ ఇన్‌స్టిట్యూషన్‌కో, మఠానికో ఇన్ని వేల కోట్ల రూపాయల విలువ చేసే నగలు గాని, బంగారు గాని ఉండే పరిస్థితి లేదు. అందువల్ల దాన్ని కాపాడాల్సిన బాధ్యత మనందరిపైనా ఉన్నది. దాని గురించి ప్రజలకు చెప్పాల్సిన బాధ్యత కూడా ప్రభుత్వానికి ఉన్నది. కాబట్టి

ప్రభుత్వం దాన్ని గురించి పూర్తిగా ప్రజలకు చెప్పి నమ్మకం కలిగించాలి. ఆ నమ్మకంతోనే హిందువులందరం బ్రతుకుతున్నాం. ఆ విధంగా నమ్మకం కలిగించే ప్రయత్నం ఖచ్చితంగా చేయాలని ఈ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. ఇప్పుడు జరిగే సంఘటనలన్నీ దృష్టిలో పెట్టుకోవాలి.

ఎందుకంటే గడచిన అయిదు సంవత్సరాలలో ముగ్గురు ఛైర్మన్‌లు ఉన్నారు. మొదటి ఛైర్మన్‌గారేమో పూర్తిగా గెస్ట్‌హౌస్‌లు ఇచ్చే కార్యక్రమంలో మునిగిపోయారు. రెండవ ఛైర్మన్‌గారేమో పూర్తిగా కొత్త కొత్త కార్యక్రమాలన్ని పెట్టి వాటికి టి.టి.డి నిధులను దుర్వినియోగం చేశారు. ఇప్పుడు వచ్చిన ఛైర్మన్‌గారేమో పూర్తిగా మల్టీ నేషనల్ కంపెనీల వారి మేలు కోరి వారికి కలిసొచ్చే కార్యక్రమాలన్ని చేస్తున్నారు. ఇవన్నీ కూడా దయచేసి బయటకు చెప్పాలి, ఇవన్నీ జరగకుండా ఆపాలి. ఇవన్నీ జరుగకుండా ఆపడానికి ఖచ్చితంగా నేను .................

(గౌరవ మంత్రి గారు బొత్సా సత్యనారాయణ నుంచి అంతరాయం)

శ్రీ ఎన్. అమర్‌నాథ్‌రెడ్డిః-దయచేసి నేను ఎవ్వరినీ విమర్శించడానికి మాట్లాడటం లేదు. తిరుమల తిరుపతి వెంకటేశ్వరస్వామి వారిపైన ★★ *డైరెక్టుగా, ఇన్-డైరెక్టుగా ఆ జిల్లాలో మేమందరం బ్రతుకుతున్నాం. అందువల్ల ఆ నమ్మకాన్ని పోగొట్టవద్దని చెప్పడానికే నేను ఈరోజు మాట్లాడుతున్నాను గాని నేను ఎవ్వరిని విమర్శించడానికో లేక తప్పు పట్టడానికో మాట్లాడటం లేదు. అక్కడ జరిగే అక్రమాలు, అన్యాయాలు తెలిసిన తర్వాత దానిపైన సీరియస్‌గా ఉండమని కోరుతున్నాను.

(ఈ దశలో గౌరవ మంత్రి బొత్సా సత్యనారాయణ గారు అధ్యక్షా, అధ్యక్షా ఒక నిమిషం మైకు ఇవ్వమని కోరసాగారు)

శ్రీ బొత్సా సత్యనారాయణః- అధ్యక్షా, అమర్‌నాథ్ రెడ్డి గారు మాట్లాడుతూ ఆ జిల్లా వాళ్లందరం దేవుడి మీద ★★ అన్నారు. దేవుడి మీద ఎవరూ ★★ ప్రపంచం యావత్తు కూడా ముఖ్యంగా ఆంధ్ర రాష్ట్రమంత కూడా దేవుడి మీద నమ్మకంతో బ్రతుకుతున్నాం కాని ★★ మీద మేం బ్రతకడం లేదు. దేవుడి మీద నమ్మకంతో బ్రతుకుతున్నాం. మనందరం పవిత్రమైన తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామి వారి గురించి మాట్లాడుకుంటున్నాం. ఈ విషయాన్ని కేవలం ఆంధ్ర రాష్ట్ర ప్రజలే కాకుండా భారత దేశ ప్రజలందరు చూస్తున్నారు. అందువల్ల ఏం మాట్లాడినా ఆ స్వామి వారి యెడల విశ్వాసం పోకుండా, మన తాలూకు విశ్వాసాన్ని , సంప్రదాయాల్ని పెంపొందించుకుంటూ మాట్లాడాల్సిన అవసరమున్నది. అందువల్ల రాజకీయ లబ్ధి కోసం దయచేసి మాట్లాడే ప్రయత్నం చేయొద్దని మా సోదరుడిని కోరుతున్నాను.

శ్రీ ఎన్. అమర్‌నాథ్‌రెడ్డిః-అధ్యక్షా, ఆయన శ్రీకాకుళం జిల్లాకు చెందిన వారు. నేనేమో చిత్తూరు జిల్లాకు చెందిన వాడిని. నా భాష వారికి అర్థం కాకపోతే నేను ఏం చేసేది. నేను చెప్పిందల్లా తిరుమల తిరుపతి దేవస్థానంలో దేవుడు ఉన్నాడని నమ్మకం ఉండి భక్తులు వస్తుంటే క్రింద నుంచి పైవరకు దర్శనం కోసం భక్తుల లైను ఉంటుంది. మానవులు రక రకాలుగా బ్రతుకుతున్నారు, దాని గురించి మాట్లాడుతున్నాను గాని వారు వేరే రకంగా అర్థం చేసుకుంటే నేనేం చేయాలి. ఆయన అలవాటు అదేనేమో సార్.

* Expunged as ordered by the Chair

MR.SPEAKER:- Please leave it there. leave it there. సబ్జెక్టు మాట్లాడండి.

శ్రీ బొత్సా సత్యనారాయణః- అధ్యక్షా, దేవుడి మీద ఎవరు ★★ ఎవరు బ్రతుకడం లేదు అనేది అందరికి తెలుసు గాని దయచేసి అలాంటి వ్యక్తిగత విమర్శలు చేయడం మాత్రం objectionable. దానికి ఆయన క్షమాపణ చెప్పాలి. ఆయన ఏం చెబుతున్నారనే దానికి రికార్డు తీయండి. దేవుడి మీద ★★ చెప్పాడు. దేవుడి మీద ★★ అవసరం, అఘాయిత్యం వారికో లేక వారి పార్టీకో ఉన్నది గాని మాకెవ్వరికీ ఆ అవసరం లేదు.

MR.SPEAKER:- I will remove it from the records.
మ.1.10

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్: (కం) ఓ.కె. సత్తిబాబు గారు, మినిస్టర్ గారు, ఒక నిమిషముండి. I will remove it from the Records. Please, one minute....... మంత్రిగారు కూర్చోండి. మనం ఈ అంశాన్ని సీరియస్‌గా తీసుకుని చర్చిస్తున్నాం. మీరే ఆలోచించండి. ఇప్పుడు మీరు చెప్పినదాంట్లో, పొరపాటు వుందని చెప్పి ఆయన కరెక్ట్ చేశారు తప్ప, అందులో వేరే ఉద్దేశం లేదండి. విషయమేమిటంటే, అమర్‌నాథ్ రెడ్డి గారు మాట్లాడుతూ, "దేవునిపైన ★★" "దేవుని పైన ★★ లేదు, దేవుడిపైన విశ్వాసంతో ★★" చెప్పారు. Please withdraw or else it will not go into the record. Let us leave it there, please............ It will not go into the Records. ఇప్పుడు చర్చించుకుంటున్న అంశం చాలా సీరియస్ ఇష్యూ. కాబట్టి రన్నింగ్ కామెంట్రీ లేకుంటే బాగుంటుంది. అమర్‌నాథ్ రెడ్డి గారు,

శ్రీ ఎన్.అమర్‌నాథ్‌రెడ్డి: నేను ఇప్పుడు కూడా చెబుతున్నాను కదా! నేను వేరే ఉద్దేశంతో మాట్లాడలేదు. ఆయనకు, నాకు చాలా దూరం కాబట్టి, మా బాష వేరు, ఆయన బాష వేరు కాబట్టి అర్థం చేసుకుని వుండవచ్చు. కావున నేను దేవుడిపైన ★★ అంటే, దేవుడిపైన డైరెక్ట్‌గా, ఇన్‌డైరెక్ట్‌గా గానీ రకరకాలుగా, జిల్లా ఆధారపడి వుందనే ఉద్దేశంతో చెప్పాను గానీ, వేరే ఉద్దేశంతో చెప్పలేదు. అంతేగాని, ఆయన దాన్ని వేరే ఉద్దేశంతో ఆలోచించుకుని, కోపగించుకుంటున్నారు. దయచేసి కోపం తెచ్చుకోవద్దని నేను వారిని కోరుతున్నాను.

(అంతరాయం)

అంతేగాని నేనేమి ఈఓల్డ్‌కాను సార్ అదే విధంగా ఈ టెంపుల్‌లో వుండేటటువంటి నగలు గానీ, ఇవన్నీ నాలుగు సంవత్సరాలుగా అక్కడ వుండి, ఈమధ్యనే బదిలీ అయ్యారు. అవన్నీ వారి కంట్రోల్‌లోనే వుంటాయి. ఆమె అక్కడ వున్నప్పుడే, క్రింద శ్రీ కోదండరామస్వామి ఆలయంలోని నగలు బయటకు పోయాయి. గత నాలుగు సంవత్సరాలుగా దానికి సంబంధించిన ఆడిట్ కూడా జరుగలేదు. కాబట్టి దాన్ని దృష్టిలో పెట్టుకుని, దానిపై ఏమైనా పరీక్షలుంటే కూడా వారిపై పరీక్షలు పూర్తిచేసి, వాటిపై విచారించమని నేను ప్రభుత్వాన్ని కోరుకుంటున్నాను. ఇప్పుడు అక్కడ కొంతమంది పైననే విచారణ జరుగుతున్న పరిస్థితులు వున్నాయి కాబట్టి అలాగాకుండా పూర్తిగా అందరిని దృష్టిలో పెట్టుకోవాల్సిందిగా ప్రభుత్వాన్ని కోరుకుంటున్నాను. నేను ప్రభుత్వాన్ని ఒకటే కోరుకుంటున్నాను. ఏది ఏమైనా, భక్తుల్లో దేవుడిపై ఒక నమ్మకం పోయే పరిస్థితి అయితే ఈరోజున కనబడుతుంది. అదే విధంగా తిరుమల తిరుపతి దేవస్థానంలో జరుగుతున్నటువంటి అవినీతిపైన, అక్రమాలపైన ప్రతి ఒక్కరు కూడా రాష్ట్రంలో మాట్లాడుకుంటున్నారు. ఈరోజు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోనే

గాకుండా యావత్ మన భారత దేశంలో మరియు ప్రపంచ దేశాల్లో కూడా ఈ తిరుమల తిరుపతి దేవస్థానంలో ఏమి జరుగుతుందో అనేటటువంటి అనుమానాలు ప్రతి ఒక్కరికి వున్నాయి. ఈ అనుమానాలను నివృత్తి చేయడానికి ఖచ్చితంగా మీరు ముందుకువచ్చి దీనిపై ప్రభుత్వాన్ని ఒక హౌస్ కమిటీని వేయమని చెప్పండి. అందరం కలిసి అక్కడ ఏమి జరిగిందనే విషయాన్ని పరిశీలిద్దాం. వాస్తవాలను బయటకు తీసుకువద్దాం. ప్రభుత్వం భావిస్తున్నట్టుగా, అక్కడ ఏమి జరగలేదని అనుకుంటే, అందులో తప్పేమి లేదు. అందరం కలిసి అక్కడ మంచి కార్యక్రమాలను సక్రమంగా చేపట్టేందుకు కృషిచేద్దామని నేను మీద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. ఖచ్చితంగా తిరుమల తిరుపతి దేవస్థానం అంశంపైన హౌజ్ కమిటీని వేయాల్సిందిగా మీద్వారా ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాను.

(ప్రతిపక్షపార్టీ సభ్యుల చప్పట్లు)

శ్రీ ఆనం వివేకానందరెడ్డి(నెల్లూరు-రూరలల): నమస్కారం అధ్యక్షా. ఈరోజు జరుగుతున్నటువంటి చర్చ చాలా అసందర్భమైన చర్చ. అసలు వీళ్లు ఏదో, ఎక్కడో మాట్లాడుతున్నారు. వస్తువు దొరికింది, దొంగ తనం జరిగింది, లేకపోతే కుదువ పెట్టబడింది, అది కోదండరామస్వామివారి దేవస్థానంలో. దానికి పరిమితమైన టువంటి,

(ప్రతిపక్షపార్టీ సభ్యులైన సర్వశ్రీ గాలి ముద్దుకృష్ణమనాయుడు, డా.నాగం జనార్ధన్‌రెడ్డి, ఎల్. రమణ, ధూళిపాళ్ల నరేంద్రకుమార్, ఎ.రేవంత్‌రెడ్డి, రెవూరి ప్రకాష్‌రెడ్డి, కె. దయాకర్ రెడ్డి గార్లచేత సభకు అంతరాయం)

ఉండవయ్యా, ఎందుకు ముద్దన్న. అంటే, వాళ్లు మాట్లాడడం వల్ల నాకు డిస్టర్బ్ అవుతుంది. ఎందుకంటే, ఆ దేవుని మీద ఇక్కడ చాలామంది మాట్లాడుతున్నారు. ఆ దేవుడు మా కుల దైవం. అటువంటి మా కుల దైవం మీద లేని, పోని అబాంధాలు మాట్లాడుతూ వుంటే, ఆఖరికి............

(అంతరాయం)

సార్, ఆఖరికి బిల్లేసిన వాళ్ల పేరు కూడా సరిగ్గా తెలియకుండా మాట్లాడుతున్నారు. ఆయన బెజవాడ గోవిందరెడ్డి అండి. బెజవాడ గోపాల్‌రెడ్డి అని సభ్యులు మాట్లాడుతున్నారు. ఆయన చనిపోయి చాలా రోజులైంది. అటువంటి పరిస్థితుల్లో డాలర్స్ గురించి మాట్లాడారు. బంగారును బాంబే మింట్‌కు పంపిస్తే, అక్కడ కూడా తప్పు జరిగిందని చెప్పేటటువంటి పరిస్థితి ఈ సభలో జరగడమనేది చాలా శోచనీయమైన విషయం, విచారించదగినటువంటి విషయం. నా ఉద్దేశంలో వీళ్లకు నమ్మకం ఎక్కడ కనబడుతుందంటే, ఇక్కడ జూబ్లీహిల్స్‌లో వుండే ★★కనుక ఐతే, అప్పుడు గానీ కరెక్టుగా రావు సార్, లెక్కలు.

(ప్రతిపక్షపార్టీ సభ్యులైన సర్వశ్రీ గాలి ముద్దుకృష్ణమనాయుడు, డా.నాగం జనార్ధన్‌రెడ్డి, ఎల్. రమణ, ధూళిపాళ్ల నరేంద్రకుమార్, ఎ.రేవంత్‌రెడ్డి, రెవూరి ప్రకాష్‌రెడ్డి, కె. దయాకర్ రెడ్డి గార్లచేత సభకు అంతరాయం)

MR.SPEAKER: One minute. Please take your seat. No, It will not go into record. Please take your seat Mr.Vivekananda Reddy. Yes, Chandrababu Naidu garu,

శ్రీ నారా చంద్రబాబునాయుడు: నేను మీద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. ఇప్పటికే శ్రీ వెంకటేశ్వరస్వామి పవిత్రత మంటకలిసింది. Furtherగా, ఇష్ట ప్రకారంగా మాట్లాడి, మంటకలపొద్దండి. ఆ పవిత్రను కాపాడేవిధంగా మాట్లాడితే బాగుంటుంది. రాజకీయంగా ఇష్టమొచ్చినట్టుగా మాట్లాడి, ఇంతకు మునుపు

కూడా constructive suggestions ఇచ్చారు. చెప్పాలంటే, చాలా విషయాలున్నాయి. ఇటీవల జరిగిన సంఘటనల గురించి మీకు కూడా తెలుసు. మీరు ఆ జిల్లా వాసులు. అంశానికి సంబంధించిన మంత్రిగారు వున్నారు. ఏ మతానైనా సరే, ఆ మతంలో వుండే నమ్మకాన్ని వమ్ముచేసే విధంగా మీరు మాట్లాడడం మంచిది కాదు. ఆ విషయం మనమందరం గుర్తుపెట్టుకుంటే చాలా బాగుంటుంది. ఇదే విధంగా రెచ్చిపోయి మాట్లాడితే, హౌస్‌లో మీకు మైక్ వచ్చింది, మీరు గవర్నమెంట్‌లో వున్నారు కాబట్టి ఇష్ట ప్రకారం మాట్లాడవచ్చు గానీ, బయట మాట్లాడితే మాత్రం మీరు తలెత్తుకుని తిరిగే పరిస్థితి వుండదు. అది గుర్తుపెట్టుకోవాలని మాత్రం నేను విజ్ఞప్తిచేస్తున్నాను.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్: అందరికి ఒక విషయం చెబుతున్నాను. ఇప్పుడు చర్చించుకుంటున్న అంశం గురించి, అందరు సభ్యులు మాట్లాడుతున్నటువంటి అంశం ఏమిటంటే, కోట్లాది మంది ప్రజలకు విశ్వాసం వున్న దైవం గురించి మాట్లాడుకుంటున్నాం కాబట్టి దయచేసి అందరు దాన్ని మనసులో పెట్టుకుని మాట్లాడితే బాగుంటుంది. ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మంది ప్రజల యొక్క మనోభావాలకు సంబంధించిన దైవంపై మనం సభలో చర్చించుకుంటున్నాం. వారి మనోభావాలు దెబ్బతినకుండా, ఇంకా వారికి దైవంపై విశ్వాసం కల్గించే విధంగా మనమందరం మాట్లాడాల్సిన అవసరం ఖచ్చితంగా మన అందరిపైన వుంది.

శ్రీ ఆనం వివేకానందరెడ్డి: అధ్యక్షా, ఈరోజున రాష్ట్రంలో వున్న దేవాలయాల్లో పనిచేసే అర్చకుల పరిస్థితి ఎట్లా వుందంటే, ప్రతి దేవస్థానంలో, అది పెద్దదికానివ్వండి, చిన్నది కానివ్వండి. దీప,ధూప నైవేద్యాలకు సైతం ఆస్థి లేనటువంటి దేవస్థానాల్లో పనిచేసేటటువంటి అర్చకులను కూడా ప్రజలు ఈరోజున ఈగలాభాకు, ఈ రచ్చకు, ఈ రాజకీయ లబ్ధి కోసం చేసేటుటువంటి ప్రయత్నానికి, ఈరోజున వుండే అర్చకులనందరిని ఒక ★★ చూసేటటువంటి పరిస్థితి ఈరోజున వుంది. అమ్మవారి ఒక ముక్కుపుడక కనపడకపోతే, దాన్ని కూడా అనుమానించేటటువంటి పరిస్థితి. అదే విధంగా నగలు పెడితే, ఈ నగలు కరెక్టా లేకపోతే ★★ అనేటటువంటి అనుమానపు పరిస్థితి. అటువంటి పరిస్థితికి ఈరోజు ఈ సభ దిగజార్చింది ప్రతి ఒక్కరిది అని మాత్రం నేను మనవి చేస్తున్నాను. మీరేమైనా అనుకొండి.

(అంతరాయం)

మీకేమి తెలుసు కాబట్టి, అక్కడ జరిగింది అదే. ఈరోజు జరుగుతున్నది అదే. కోదండ రామస్వామి దేవస్థానంలో...........

(అంతరాయం)

MR.SPEAKER: Please Vivekananda Reddy garu, don't get exited. That will not go into the Record.

శ్రీ ఆనం వివేకానందరెడ్డి: సార్, నన్ను చెప్పనీయండి. ఇది నా ఆవేదన. భక్తితో కూడుకున్నటువంటి ఆవేదన సార్ నాది.

(అంతరాయం)

ప్రతి ఒక్క అర్చకుని యొక్క ఆవేదనను మీకు వినిపిస్తున్నాను. ప్రతి ఒక్క అర్చకుని యొక్క ఆవేదనను, వారి యొక్క ఆక్రోశాన్ని మీకు వినిపిస్తున్నాను ఈ సభ ద్వారా. నేనేమి తప్పు మాట్లాడడం లేదు. మీగు

రించి, మీరు చేసిన మంచి గురించి కూడా చెబుతాను, చంద్రబాబు నాయుడు గారు. నిజంగా చెబుతాను సార్, చంద్రబాబు గారు. అమ్మతోడు. మీ మంచి గురించి కూడా నేను చెబుతాను. మీరు కూడా మంచి చేశారు. నేను చెప్పే మాటలు ఒక నిమిషం వినండి. నా మాట వినండి సార్.

మిస్టర్ స్పీకర్: వివేకానందరెడ్డి గారు సబ్జెక్టులోకి రండి. We don’t have enough time. సబ్జెక్టులోకి వచ్చి, కంక్లూడ్ చేయండి.

శ్రీ ఆనం వివేకానందరెడ్డి: అధ్యక్షా, క్రైస్తవులకు వాటికన్ సిటిలో వుండేటటువంటి, పోప్ నివసించేటటువంటి పరిస్థితి, అది వారికి ఎంతగా హెవెన్‌లాగ కనిపిస్తోందో, ముస్లీమ్ మైనార్టీలకు జన్నత్‌గా భావించబడేటటువంటి మక్కా ఏ విధంగా భావించబడుతుందో, శ్రీ తిరుమల తిరుపతి దేవస్థానం ఈ ప్రపంచంలో వుండేటటువంటి కోట్లాది మంది హిందువులు అంత పవిత్రంగా భావిస్తారు ఈరోజు. అటువంటి పవిత్ర దేవాలయం మీద ఈరోజు కోట్లాది మంది ప్రజలు నిరాజనాలర్పించేటటువంటి దేవస్థానమండి ఆ వెంకటేశ్వరస్వామి దేవస్థానం. అటువంటి దేవస్థానం యొక్క పవిత్రను గురించిగానీ, ప్రతిష్టలను గురించిగానీ మనం వ్యంగోక్తులతో మాట్లాడితే మాత్రం శాపగ్రస్తులవుతారని మాత్రం మీకు మనవి చేస్తున్నాను.
మ.1.20

ఈ రోజు కోట్లాది మంది ప్రజలు నీరాజనాలు అర్పించేటటువంటి ఆ వెంకటేశ్వరస్వామి దేవస్థానం యొక్క పవిత్రత గురించి కాని ప్రతిష్ట గురించి కాని మనం వ్యంగ్యోక్తులతో మాట్లాడితే మాత్రం శాపగ్రస్తులు అవుతారని చెప్పి మీకు మనవిచేస్తున్నాను. ఈయొక్క కులాలు, మతాలు ఏమైనా కావచ్చు, ఈ రోజు పవిత్రమైనటువంటి, దివ్యమైనటువంటి, మానవాతీతశక్తి ఒకటి వున్నది. ఏ కులానికైనా, ఏ మతానికైనా అనాలోచితంగా కాని, అనుకొని కాని, అనుకోకుండా కాని, మనం ఈ రోజు రాజకీయ ఊబిలోకి లాగుతున్నాము. కోదండరామ స్వామి దేవస్థానంలో జరిగినటువంటి దొంగతనాన్ని తీసుకొచ్చి టిటిడి యావత్తు సంస్థకు, వ్యవస్థకు చుట్టడం అనేది అధర్మం అని నేను భావిస్తున్నాను. అందుకే చెప్పాను అర్చకులని చెప్పబడే బ్రాహ్మణోత్తములను అవమానాలపాలు చేస్తున్నాము. ఇవి అన్నీ కూడా మాట్లాడి మాత్రం మీకు తెలియకుండానే వారియొక్క విశ్వాసాన్ని కాపాడవల్సినటువంటి చట్ట సభ ఇది అని మాత్రమే నేను కోరుకుంటున్నాను. ఈ దైవశక్తి, ఈ పవిత్రత గురించి ఆలయ ప్రతిష్ట గురించి, అసలు నగలు గురించి ఎంతమందికి తెలుసు, ఒకసారి ఆలోచించండి. అక్కడ వున్న నగలు గురించి ఎవరికి తెలుసు. అక్కడ జరుగుతున్న వాటి గురించి ఎవరికి తెలుసు? అన్నీ అనుమానాలే, ఉత్త కాకమ్మ కబుర్లు తప్ప వేరొకటి లేదని మాత్రం నేను మనవిచేస్తున్నాను. వజ్ర వైడూర్యాలు, రత్నకిరీటాల గురించి ఏమి తెలుసునని ఇవాళ అందరు మాట్లాడుతున్నారు. కొంతమంది అయితే ఆ కెంపులు పగిలిపోయాయని అంటున్నారు. అసలు కొంతమంది వజ్రాలు, ఇవి అన్ని కూడా రాలిపోయాయి, అవి గాజు పెంకులు అని చెబుతున్నారు. ఇవి అన్ని మనం నమ్మాలా, వీళ్లు ఏమైనా జమాలిస్టులా? ఒక విషయాన్ని మాత్రం ఈ సభ దృష్టికి తీసుకొని వస్తున్నాను. సంభావన, కనీసం అంగవస్త్రాలు కూడా లేకుండా ఈ రోజు గ్రామాల్లో అర్చకులు చినిగిపోయిన పంచెలతో ఆధావళి వస్త్రాన్ని కప్పుకొని దూప, దీప నైవేద్యాలు, వారు తిన్నా, తినకపోయినా సరే భగవంతుడికి మహాప్రసాదం పెడుతున్నారు. అటువంటి వారిని మనం ఊబిలోకి లాగడం అనేది మాత్రం ఇవాళ చాలా తప్పు, నేను అందరికి మనవిచేస్తున్నాను. ఈ సభలో మనందరం మాట్లాడడంవల్లే ప్రతి గ్రామంలో అర్చకులు నిందలపాలు అవుతున్నారు. నిన్న అర్ధరాత్రప్పుడు జొన్నవాడలో నేను దేవస్థానం గురించి

మాట్లాడడం చూశాను. నగర ఉత్సవాలు జరిగేటప్పుడు గిల్టు నగలు గాక అసలు నగలు పెడతారా? 200, 300 సంవత్సరాల క్రితం భగవంతునికి సమర్పించిన నగలు ఇంకా ఎక్కడైనా పెడతారని చెబుతారా?

ఈ పరిస్థితులను ఆధారం చేసుకొని రాజశేఖరరెడ్డిగారి ప్రభుత్వం అర్చక వెల్ఫేర్ ఫండ్‌ను ఏర్పాటు చేసిందని మనవిచేస్తున్నాను. అంతేకాదు అర్చకుల పిల్లలకు ఎడ్యుకేషన్ లోన్, హోం లోన్, మెడికల్ రియంబర్సుమెంటు, మ్యారేజిలోను, వారి జీతభత్యాలను 10 వేల రూపాయల వరకు పెంచిన ప్రభుత్వం అని తమరి ద్వారా మనవిచేస్తున్నాను.

కోదండరామస్వామి వారి దేవస్థానంలో పోయినటువంటి నగలు, ఆ తస్కరించబడిన ఆ దీక్షతుల వారిని చూస్తే నిజంగా జాలివేస్తుంది. అటువంటి దౌర్భాగ్య పరిస్థితులు, దారిద్ర్య పరిస్థితులు అతని ఆరోగ్యం సైతం బాగులేని పరిస్థితుల్లో అ భగవంతుని నగ తీసుకొనిపోయి కుదవ పెట్టుకున్నాడు. మన కళ్లకు కట్టినట్లు కనబడుతుంది అది తప్పు కాదు, పెద్దవాడు కాబట్టి తప్పు అనవచ్చు అని చెప్పి నేను అనడంలేదు. అతనే నిజంగానే తినేవాడు అయివుంటే ఆ ఇంట్లో ఉండడు, అతని సహధర్మచారిణి చూసినప్పుడు అటువంటి పరిస్థితి తల్లి ముఖాన వుండవచ్చు. అతను ఎక్కువ సంపాదించి వుండి వుంటే ఆ పరిస్థితులు ఆయన చేసేవాడు కాదు. అది చూసుకొనే ఈ రోజు వారి అందరికి 10 వేల రూపాయలు జీతభత్యాలు ఇచ్చే పరిస్థితి కనబడింది. అయితే ఒక విషయాన్ని నేను మనవిచేస్తున్నాను. ఆ రోజు రామదాసు ఖజానాలో కట్టవల్సిన డబ్బుతోటి దేవాలయం కట్టాడు అంటే ఆ నవాబు కూడా దర్బారులో రామదాసు గారికి శిక్ష వేయలేదు. అతనికి శిక్ష విధించారు అది రామభద్రుడు విధించిన శిక్ష తప్ప ఇది ఇంకొకటి కాదు. దీక్షతుల వారిని ఏ లై డిక్టర్ పట్టుకొంది, అతనే ఒప్పుకున్నారని మీ ద్వారా మనవిచేస్తున్నాను. టిటిడి దేవస్థానంయొక్క ప్రశస్త్యం గురించి మనం మాట్లాడుకోవలసి వస్తే మొదట శ్రీరంగం గురించి వచ్చిన రంగనాధస్వామి విగ్రహం గురించి మాట్లాడుకోవాలి. శ్రీరంగం నుంచి ఆ రోజు గజనీమహ్మద్, ఘోరీమహ్మద్, యుద్దానికి వచ్చి దానిని తస్కరించినప్పుడు అక్కడ వున్నటువంటి బ్రాహ్మణులు వందల మైళ్లు కాలినడకన ఆ విగ్రహాన్ని ఎత్తుకొని వచ్చి 128 సంవత్సరాల టిటిడిలో భద్రపర్చారు అంటే అది ఎంత పట్టిష్మైందో, ఎంత పవిత్రమైందో ఎంత భద్రత కల్గిందోఒకసారి ఆలోచించండని నేను మనవిచేస్తున్నాను.దేవుడుయొక్క సొత్తును ఎవరు సంగ్రహించినా ఈ ప్రభుత్వం ఉపేక్షించదు అంత కన్నా ముందు ఆ వెంకటేశ్వరస్వామి ఉపేక్షించడు అని మాత్రం మనవిచేస్తున్నాను. ఎవరైనా సరే ఇటువంటి కార్యక్రమాలు చేస్తే వాళ్లను భగవంతుడే శిక్షిస్తాడు అనే మాట వాస్తవం అని చెప్పి మీకు మనవిచేస్తున్నాను. దానికి ప్రత్యేకమైన నిదర్శనం నిన్న జరిగినటువంటి కోదండరామస్వామి దేవస్థానంలో దొరికినటువంటి నగలు అని మాత్రం అని చెప్పి మనవిచేస్తున్నాను. ఎందుకంటే అపోహలకు పోయి చెప్పవద్దు, ఒట్టి, ఒట్టిమాటలు చెప్పవద్దు, ఒక మాటలో చెప్పాలంటే హథీరామ్‌జీ మఠం వుంది కదా ఆ మఠం మీద ఎన్ని మాట్లాడారు అండీ ఈ రోజు ఆ నగలు అన్నీ అక్కడ వున్నాయి. ఈ అసత్యాలకు, పుకార్లకు, న్యూస్ మేకర్లకు, వాళ్లకి అదే సమాధానం అని చెప్పి నేను మనవిచేస్తున్నాను. అంతేకాదు అందరికి నేను మనవిచేసేది ఒకటే. దీంట్లో రంధ్రాన్వేషణ వద్దు, చంద్రబాబునాయుడుగారు నేను మీకు మరీ చెబుతున్నాను. ముఖ్యంగా అమరనాథ్‌రెడ్డి పాపం ఆయన ఏమి మాట్లాడలేదు, అన్నీ పెద్దాయన చెబితే మాట్లాడాడు, ఆయన ఏమి మాట్లడలేదు. నేను ఒకటే చెబుతున్నాను. అటువంటి వాటిల్లో రంధ్రాన్వేషణ అనేది రంధ్రాన్వేషణ ప్రాణంగా భావించే వాళ్లు ప్రతిపక్షనాయకులు. ఈ సందర్భంగా నేను ఒక విషయాన్ని

మాత్రం గుర్తు చేస్తున్నాను. వారు నాకన్నా కొన్ని నెలలు పెద్ద సర్, అయినా కూడా ఆయనకు మాత్రం ఒక భాగవతాన్ని వినిపించదల్చుకున్నాను. సర్, నీకంటే గుణవంతులైన రాజశేఖరరెడ్డిగారిని చూసి సంతోషించు, మీకంటే తక్కువగావున్నటువంటి మీ ఎంఎల్ఏలు గురించి వారి మీద సానుభూతి చూపించు. నీతో సమానమైనటువంటి మా మీద ప్రేమ చూపించు, స్నేహం చేయి, ఆ రోజు నీకు బాధ కల్గితే అప్పుడు అడుగు అని భగవత్‌గీత చెబుతుంది.

మ.1.30

("ఏమి మాట్లాడుతున్నారు, ఇష్టం వచ్చినట్లు మైక్ ఇచ్చి మాట్లాడితే ఎట్లా సార్ '' అంటూ తెలుగు దేశం పార్టీ సభ్యులు డి. నరేంద్ర కుమార్, ఎన్. అమర్‌నాథ్ రెడ్డి తమ స్థానం నుంచి స్పీకర్ పోడియం దగ్గరకు వెళ్లారు )

MR.SPEAKER: Go and sit down. I will be naming you. Don't make a habit of coming here. Please go and sit down.

శ్రీ ఆనం వివేకానంద రెడ్డి: అధ్యక్షా, మాతో సహకరించండి, ఈ యొక్క దేవస్థానం యొక్క పవిత్రతను మనందరం కలిసి కాపాడుదాం. మనందరం కూడా కలిసి కాపాడవలసిన అవసరం వుంది. ఎవరు ఏమన్నా, ఎవరు తప్పు చేసినా సరే శిక్షించడానికి సిద్ధంగా వుంది. నేను ఒక విషయాన్ని మాత్రం మీకు మనవి చేస్తున్నాను హైకోర్టులో జగ్నాథ రావు రిటైర్డ్ జడ్జి ద్వారా అక్కడ ఎంక్వైరీ జరుగుతుంది. అక్కడ లెక్క తేలుస్తున్నారు, ఈ రోజు వరకు జరిగిన దాంట్లో ఎలాంటి పొరపాట్లు లేవు అని అధికారులు చెప్పారు. అయినా కూడా ఇక్కడ ఇంకా పొరపాట్లు జరుగుతున్నాయని చెబుతున్నారు. అటువంటి మాటలు వద్దు సార్. ఆ అన్వేషణ పూర్తి అయినా తర్వాత జడ్జి గారి యొక్క నివేదిక వచ్చిన తర్వాత ఎవరైనా సరే భగవంతుని సొత్తు కాజేసిన దానికి నట్ట నడిరోడ్డులో ఉరి తీయడానికి ఈ ప్రభుత్వం సిద్ధంగా వుంది. ఉరి తీయడానికి రెడీగా వున్నాం, సంసిద్దంగా వుంది ఈ ప్రభుత్వం, చిత్త శుద్ధితో సహకరించి పని చేస్తుంది ఈ ప్రభుత్వం.......

**(తెలుగు దేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం)**

అంతేగాని, అపోహలతో, అనుమానాలతో, రాజకీయ దుర్వుద్దేశ్యాలతో ఈ యొక్క సంప్రదాయాలను, టిటిడి దేవస్థానాన్ని ఎవరూ కూడా అవమానపరచకూడదని చెబుతూ నేను సెలవు తీసుకుంటున్నాను.

( తెలుగు దేశం పార్టీ సభ్యుల నుండి " ఆయన ఏమి మంత్రి " అంటూ కామెంట్స్)

## 2009-2010 సం.పు వార్షిక ఆదాయ-వ్యయ పట్టిక (బడ్జెట్)- పై

**గ్రాంట్ల కొరకు అభ్యర్థనలు (ఆమోదించబడినవి)**

**అభ్యర్థన నెం. XVIII (18) - గృహనిర్మాణం**

**అభ్యర్థన నెం. XXI (21) - సాంఘిక సంక్షేమం**

**అభ్యర్థన నెం. XXII (22) - గిరిజన సంక్షేమం**

**అభ్యర్థన నెం. XXIII (23) - వెనుకబడిన తరగతుల సంక్షేమం**

**అభ్యర్థన నెం. XXIV (24) - అల్ప సంఖ్యాక వర్గాల సంక్షేమం**

**అభ్యర్థన నెం. XXV (25) - మహిళ, శిశు మరియు వికలాంగుల సంక్షేమం**

అభ్యర్థన నెం. XI (11) – రోడ్లు, భవనాలు, ఓడరేవులు

అభ్యర్థన నెం. XXXIII (33) – పెద్ద తరహా, మధ్య తరహా నీటి పారుదల

అభ్యర్థన నెం. XXXIV (34) – చిన్న తరహా నీటి పారుదల

అభ్యర్థన నెం. XXXV (35) – ఇంధనం

అభ్యర్థన నెం. XXVII (27) – వ్యవసాయం

అభ్యర్థన నెం. XXVIII (28) – పశు సంవర్థన, మత్స్యాగారము

అభ్యర్థన నెం. XXX (30) – సహకారం

అభ్యర్థన నెం. XXXVIII (38) – పౌరసరఫరాల నిర్వహణ

అభ్యర్థన నెం. XII (12) – పాఠశాల విద్య

అభ్యర్థన నెం. XIII (13) – ఉన్నల విద్య

అభ్యర్థన నెం. XIIV (14) – సాంకేతిక విద్య

అభ్యర్థన నెం. XV (15) – క్రీడలు, యువజన సేవలు

అభ్యర్థన నెం. XVI (16) – వైద్య, ఆరోగ్యం

అభ్యర్థన నెం. XVII (17) – పురపాలక, పట్టణాభివృద్ధి

అభ్యర్థన నెం. XXXI (31) – పంచాయితీరాజ్

అభ్యర్థన నెం. XXXII (32) – గ్రామీణాభివృద్ధి

అభ్యర్థన నెం. V (5) – రెవిన్యూ, రిజిస్ట్రేషన్

అభ్యర్థన నెం. VI (6) – ఆబ్కారీ నిర్వహణ

అభ్యర్థన నెం. VII (7) – వాణిజ్య పన్నుల నిర్వహణ

అభ్యర్థన నెం. VIII (8) – రవాణా నిర్వహణ

అభ్యర్థన నెం. X (10) – హోం పాలన

అభ్యర్థన నెం. XX (20) – కార్మిక, ఉపాధి కల్పన

అభ్యర్థన నెం. XXVI (26) – మత సంబంధ ధర్మాదాయాల నిర్వహణ

అభ్యర్థన నెం. XXIX (29) – అడవులు,శాస్త్ర సాంకేతిక విజ్ఞానం పర్యావరణం

అభ్యర్థన నెం. XXXVI (36) – పరిశ్రమలు, వాణిజ్యం

అభ్యర్థన నెం. X XXVII (37) – పర్యాటన, కళలు, సంస్కృతి

అభ్యర్థన నెం. XXXIX (39) – ఇన్ఫర్‌మేషన్ టెక్నాలజీ, కమ్యూనికేషన్లు

అభ్యర్థన నెం. XL (40) – ప్రభుత్వరంగ సంస్థలు

అభ్యర్థన నెం. XX (20) – కార్మిక, ఉపాధి కల్పన

అభ్యర్థన నెం. XXVI (26) – మత సంబంధ ధర్మాదాయాల నిర్వహణ

అభ్యర్థన నెం. XXIX (29) – అడవులు,శాస్త్ర సాంకేతిక విజ్ఞానం పర్యావరణం

అభ్యర్థన నెం. XXXVI (36) – పరిశ్రమలు, వాణిజ్యం

అభ్యర్థన నెం. X XXVII (37) – పర్యాటన, కళలు, సంస్కృతి

అభ్యర్థన నెం. XXXIX (39) – ఇన్ఫర్‌మేషన్ టెక్నాలజీ, కమ్యూనికేషన్లు

అభ్యర్థన నెం. XL (40) – ప్రభుత్వరంగ సంస్థలు

అభ్యర్థన నెం. I (1) – రాష్ట్ర శాసన మండలి

అభ్యర్థన నెం. II (2) – గవర్నరు, మంత్రిమండలి

అభ్యర్థన నెం. III (3) – న్యాయ పరిపాలన

అభ్యర్థన నెం. IV (4) – సాధారణ పరిపాలన

అభ్యర్థన నెం. IX (9) – విత్తపాలన, ప్రణాళిక, సర్వేలు, గణాంకాలు

అభ్యర్థన నెం. XIX (19) – సమాచారం, పౌర సంబంధాలు

(అనుబంధము–2)

The Question is :

"That the Government be granted a sum not exceeding Rs. 1801,35,94,000/- under Demand No. XVIII (18) - Housing.

"That the Government be granted a sum not exceeding Rs. 1580,65,87,000/- under Demand No. XXI (21) - Social Welfare".

"That the Government be granted a sum not exceeding Rs. 770,99,98,000/- under Demand No. XXII (22) - Tribal Welfare.

"That the Government be granted a sum not exceeding Rs. 1305,56,31,000/- under Demand No. XXIII (23)- Backward Classes Welfare".

"That the Government be granted a sum not exceeding Rs. 226,75,35,000/- under Demand No. XXIV (24) - Minority Welfare".

"That the Government be granted a sum not exceeding Rs. 1648,24,50,000/- under Demand No. XXV (25) - Women, Child and Disabled Welfare".

"That the Government be granted a sum not exceeding Rs. 3428,97,10,000/- under Demand No. XI (11) - Roads, Buildings and Ports".

"That the Government be granted a sum not exceeding Rs. 206,41,25,35,000/- under Demand No. XXXIII (33) - Major and Medium Irrigation.".

"That the Government be granted a sum not exceeding Rs. 1693,37,12,000/- under Demand No. XXXIV (34) - Minor Irrigation".

"That the Government be granted a sum not exceeding Rs. 6258,40,43,000/-under Demand No. XXV (35) - Energy".

"That the Government be granted a sum not exceeding Rs. 1476,88,87,000/- under Demand No. XXVII (27) - Agriculture".

"That the Government be granted a sum not exceeding Rs. 635,84,,73,000/- under Demand No. XXVIII (28) - Animal Husbandry and Fisheries".

"That the Government be granted a sum not exceeding Rs. 196,75,2000/- under Demand No. XXX (30) - Co-operation".

"That the Government be granted a sum not exceeding Rs. 3710,49,33,000/- under Demand No. XXXVIII (38) - Civil Supplies Administration".

"That the Government be granted a sum not exceeding Rs. 8413,75,02,000/- under Demand No. XII (12)- School Education".

"That the Government be granted a sum not exceeding Rs. 1919,82,33,000/- under Demand No. XIII (13) - Higher Education".

"That the Government be granted a sum not exceeding Rs. 817,44,40,000- under Demand No. XIV (14) - Technical Education".

"That the Government be granted a sum not exceeding Rs. 78,29,79,000/- under Demand No. XV (15) - Sports and Youth Services".

"That the Government be granted a sum not exceeding Rs. 3821,40,70,000/- under Demand No. XVI (16) - Medical and Health".

"That the Government be granted a sum not exceeding Rs. 3826,75,33,000/- under Demand No. XVII (17) - Municipal Administration and Urban Development".

"That the Government be granted a sum not exceeding Rs. 2964,31,85,000/- under Demand No. XXXI (31) - Panchayat Raj ".

"That the Government be granted a sum not exceeding Rs.3068,54,66,000/- under Demand No. XXXII (32) - Rural Development ".

"That the Government be granted a sum not exceeding Rs. 1453,76,89,000/- under Demand No. V (5) - Revenue Registration and Relief'".

"That the Government be granted a sum not exceeding Rs. 275,55,89,000/- under Demand No. VI (6) - Excise Administration".

"That the Government be granted a sum not exceeding Rs. 325,07,23,000/-- under Demand No. VII(7) - Commercial Taxes Administration".

"That the Government be granted a sum not exceeding Rs.90,43,66,000/- under Demand No. VI II(8) - Transport Administration".

"That the Government be granted a sum not exceeding Rs. 2995,79,88,000/- under Demand No. X(10) - Home Administration".

"That the Government be granted a sum not exceeding Rs.347,04,04,000 /- under Demand No. XX (20) - Labour and Employment"..

"That the Government be granted a sum not exceeding Rs. 30,30,31,000- under Demand No. XVI(26) - Administration of Religious Endowments".

"That the Government be granted a sum not exceeding Rs.352,72,14,,000/- under Demand No. XIX (29) - Forest, Science , Technology and Environment".

"That the Government be granted a sum not exceeding Rs.875,98,93,000 /- under Demand No. XXXVI (36)) - Industries and Commerce".

"That the Government be granted a sum not exceeding Rs.49,70,66,000 /- under Demand No. XXXVII(37) - Tourism Art and Culture".

"That the Government be granted a sum not exceeding Rs.42,74,63,000/-- under Demand No. XXXIX(39) - Information Technology and Communication".

"That the Government be granted a sum not exceeding Rs.2, 29,14,000/- under Demand No. XXXX (40) - Public Enterprises".

"That the Government be granted a sum not exceeding Rs.57,67,33,,000/- under Demand No. (I) 1 - State Legislature".

"That the Government be granted a sum not exceeding Rs.12,81,90,000/- under Demand No.II (2)- Governor and Council of Ministers".

"That the Government be granted a sum not exceeding Rs.353,87,01,000 /- under Demand No. III (3)- Administration of Justice".

"That the Government be granted a sum not exceeding Rs416,32,18,000/- under Demand No. IV (4) - General Administration and Elections".

"That the Government be granted a sum not exceeding Rs.8369,92,78,000/- under Demand No. IX (9) - Fiscal Administration Planning Surveys and Statistics".

"That the Government be granted a sum not exceeding Rs. 134,79,37,000/- under Demand No. XIX (19) - Information and Public Relations".

(PAUSE)

The Motion was carried and the demands were granted.

Cut motions No.1 to 539 were lost.

మ.1.40

## లఘుచర్చ (కొనసాగింపు)

### తిరుమల తిరుపతి దేవస్థానము గురించి

శ్రీ కె. చిరంజీవి(తిరుపతి)ః అధ్యక్షా, కొన్ని వందల కి.మీ దూరం నుండి భక్తి ప్రపత్తులతో ఒక భక్తుడు కలియుగ దైవమైన శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకోవడానికి ఎంతో ఉత్సాహంతో బయలుదేరి, తీరా అక్కడకు వెళ్లిన తర్వాత, అక్కడ ఉన్న సదుపాయాల దృష్ట్యా నానా అగచాట్లు, నానా బాధలు పడుతూ ఆఖరికి ఒక్క సెకను సమయమైనా దర్శనం దొరుకుందా లేదా అనే ఉత్కంఠతో ఉండి, సెకను దర్శనం దొరకగానే ఎంత ఆనందం పొందుతాడో అదే ఆనందం ఈ రోజున నేను పొందుతున్నాను. ఎందుకంటే, ఈ సభ చాలా రోజులుగా సుధీర్ఘంగా జరుగుతోంది. ఎప్పటి నుంచో నాకు మాట్లాడటానికి అవకాశం కల్పించమని తమరిని అడుగుతున్నాను. ముఖ్యంగా తిరుపతి నియోజక వర్గానికి చెందిన ఒక ఎమ్ఎల్ఏ గా నేను ఈ విషయానికి చాలా ప్రాధాన్యతను ఇస్తూ, మాట్లాడదామనుకుంటుంటే, నాకు ఆ అవకాశం దొరుకుతుందా, దొరకదా అనుకున్నాను. ఇప్పుడు సమయం 1.30 గంటలు అయిపోతోంది. నాకు మాట్లాడే అవకాశం రాదనుకున్నాను.

భగవంతుడి కడసారి చూపు దక్కిన భక్తునికి ఎంత ఆనందంగా ఉంటుందో, ఆ రకంగా ఈ మైకు దొరికినందుకు, నాకు నిజంగా చాలా సంతోషంగా ఉంది.

టిటిడికి సంబంధించిన అంశం చాలా సీరియస్ అంశం. ఇది కేవలం టిటిడికి సంబంధించిన డబ్బు, నగలు, దేవాలయం, దాని ఆస్థిపాస్థులే కాకుండా, కోట్లాది భక్తులు వారి యొక్క మనోభావాలు, వారి నమ్మకాలు, వారి విశ్వాసాలు వీటి చుట్టూ ఉన్న పెద్ద సమస్య. మన గౌరవ సభ్యులు ఆనం వివేకానంద రెడ్డి గారు మాట్లాడుతూ, క్రైస్తవులు వ్యాటికన్ సిటీని, మహమ్మదీయులు మక్కాను స్వర్గంలా భావిస్తారని అన్నారు. అదే విధంగా హిందువులకు కలియుగ దైవమైన శ్రీ వేంకటేశ్వర స్వామి వారి సన్నిధానం స్వర్గమే. కాని, భక్తులు శీతాకాలంలో, వర్షాకాలంలో తిరుపతికి వెళితే వారు అక్కడ పాట్లు పడుతున్నారు. అక్కడ ఏమి తినాలో, ఎక్కడ పడుకోవాలో కూడా తెలియని పరిస్థితులలో అక్కడకు వెళ్లిన భక్తులు నరకయాతన పడుతున్నారనే విషయం తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను. తిరుమల తిరుపతి దేవస్థానం ఆదాయం రాబట్టడంలో ప్రపంచంలోనే రెండవ స్థానంలో ఉంది. టిటిడికి రోజుకు రు.1.50 కోట్ల ఆదాయం వస్తుంది. అంటే నెలకు దాదాపు రు.45 కోట్ల ఆదాయం వస్తుంది. రక రకాల సేవల రూపంలో, ప్రసాదాల రూపంలో, కేశ సంపదపై, మొత్తం మీద సంవత్సరానికి రు. 2,000 కోట్లు ఆదాయం ఉంటుందనే విషయం ప్రతి ఒక్కరికి తెలిసినదే. అంత ఆదాయం వస్తున్నప్పుడు అక్కడకు వచ్చే భక్తులకు కావలసిన కనీస సదుపాయాలను కలుగచేస్తున్నారా అంటే, అది అక్కడ జరగడం లేదు. అయినప్పటికీ, భగవంతుని దర్శనార్ధం భక్తులు అక్కడకు వస్తున్నారంటే, భక్తులలో ఎంత ప్రగాఢమైన విశ్వాసం ఉంది, ఆ విశ్వాసాన్ని నిలబెట్టుకోవడానికి అక్కడ ఉన్న అధికారులు ఏమి చేస్తున్నారు? అక్కడ పాలకమండలి ఏమి చేస్తుంది? ఆయా బాధ్యతలు స్వీకరించిన వారు ఏమి చేస్తున్నారు? వారి మీద నిఘా ఉంచవలసిన, దృష్టి సారించవలసిన, అదుపులో వుంచుకోవలసిన ప్రభుత్వం ఏ రకంగా చర్యలు తీసుకుంటున్నదో అనే అంశాలను చాలా సీరియస్‌గా ఆలోచిరిచవలసిన అవసరం ఉంది. ప్రతి ఒక్కరూ లోపల అవకతవకలు ఏమీ జరగడం లేదని, అంతా చిత్తశుద్ధితో ఉన్నారని, ప్రతి ఒక్కరికి పాపభీతి ఉంది అని గుండె మీద చేయి వేసుకొని ఎవరైనా చెప్పగలరా? ఇంత ఆర్యూ చేస్తున్న గౌరవ సభ్యులు అక్కడ ఏమీ అవకతవకలు జరగడంలేదని ఘంటాపథంగా చెబుతున్నారు. అక్కడ ఏమీ జరగడం లేదు, అంతా ప్రతిపక్షం వారు , మిగతా బాధ్యత గల వారు, భక్తి ప్రవక్తలు ఉన్న భక్తులు మాత్రమే రెయిజ్ చేస్తున్నారు తప్ప, అక్కడ ఏమీ జరగడంలేదని గౌరవ సభ్యులు చెప్పగలరా? చెప్పలేరు. ఎందుకంటే, అక్కడ అవకతవకలు ఉన్నాయి, అక్రమాలు జరుగుతున్నాయి.

స్వామివారి ఆస్తిపాస్తులను ఆసరాగా తీసుకొని వారందరూ పబ్బం గడుపుకుంటున్నారు. స్వామివారి సేవ చేద్దామనే దృక్పథంతో కాకుండా, అక్కడ ఎనలేని సంపద ఉందని, అది ఏదో విధంగా దోచుకోవచ్చనే ఉద్దేశ్యంతో అక్కడ కొంతమంది సిబ్బంది చేరుతున్న మాట వాస్తవం. అలాంటి వారిని ప్రక్షాళన చేయడానికి ఏ విధమైన చర్యలు చేపడుతున్నారు? ఎవరో ఒకరు పిల్ వేసి, టిటిడికి సంబంధించిన నగల్లో అవకతవకలు ఉన్నాయి అంటే, హైకోర్టువారి ఆదేశాల మేరకు, అప్పుడు టిటిడి అనుబంధ ఆలయమైన, కోదండ రామాలయంలోని అర్చకుడు చేసిన అవకతవకలు బయటపడ్డాయి. అది ఒక తీగ మాత్రమే. తీగ లాగితే టిటిడిలో ఉన్న డొంక కదులుతుంది. అసలయిన వ్యవహారం అక్కడే ఉంది. ఈ వ్యవహారం ఈ రోజుది కాదు. ప్రభుత్వం ఏమంటుందంటే, వారు విచారణ చేశారు కాబట్టే ఈ సంఘటన బయటపడిందని, వారి చిత్తశుద్ధి వారికుందని అంటున్నది. కాని, వారికై వారు ఈ విచారణ చేసి ఉంటే వారికి చిత్తశుద్ధి ఉంది అనుకోవచ్చు. అందుకు వారికి హేట్సాఫ్. కాని, హైకోర్టు ఆదేశాల తర్వాత చేయడాన్ని వారు ఎంతవరకూ

ఆపాదించుకోగలరు? ఇది ఈ రోజుది కాదు. బి.వి. రమణకుమార్ అనే ఐపిఎస్ ఆఫీసర్, 2008 సంవత్సరంలో చాలా క్లియర్‌గా ఒక రిపోర్టు ఇచ్చారు. అందులో 300 డాలర్ల కుంభకోణం బయటపడింది. అందుకుగాను సంబంధిత సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని చెప్పారు. వారు ఇచ్చిన రిపోర్టులోనే చాలా విపులంగా ఇచ్చారు.

చాలా విలువైన డైమండ్ల స్థానే, గాజు కూడా మార్చే అవకాశం ఉందని, నగల విలువ కూడా సరిగా కట్టడం లేదని వారి రిపోర్టులో తెలిపారు. అక్కడ ఉన్న కొంతమంది అధికారులు బి.వి.రమణకుమార్ గారికి ఓరల్‌గా చెప్పారట. అక్కడి సిబ్బంది అక్కడ జరుగుతున్న ఊరేగింపులో, పింక్ డైమండ్‌పై కాయిన్స్ విసిరేసి, డైమండ్ పగిలిందని చెప్పారట. వారు అలా చెప్పడం చాలా హాస్యాస్పదంగా ఉంది. డైమండ్ హార్డెస్ట్ మెటల్ . అలాంటి డైమండ్‌ను కోయాలంటే డైమండే కావాలి. అలాంటిది కాయిన్స్ వేయడం వల్ల పగిలిందంటే, గాజు డైమండ్ అనే అనుమానం ఎందుకు రాదు? అదే ఉద్దేశ్యంతో మాట్లాడుతున్నప్పుడు, గౌరవ సభ్యులు గాజుని పెట్టారా అని వెటకారంగా మాట్లాడుతున్నారు. దేవుడికి సంబంధించిన విషయంలో ఎవరూ ఎగతాళి చేయడం లేదు. వ్యంగ్యాలు మాట్లాడటం లేదు. గౌరవసభ్యులు దానిని ఆ విధంగా మార్చి చెప్పడం చాలా బాధాకరంగా ఉంది. ఇది జరిగిన సత్యం . వందల కోట్ల విలువ చేసే పింక్ డైమండ్ ముక్కల రూపంలో అక్కడ ఉంది. అంటే, పింక్ డైమండ్‌ను మార్చి దాని స్థానే గాజు పెట్టారనే అనుమానం రావడం సహజం . శ్రీవారి నగల విలువలు చూస్తుంటే, చాలా దారుణంగా ఉన్నాయి. నగలు పూర్వకాలం నుండి ఉన్నాయి. శ్రీవారి నగలు ఎవరు భద్రపరుస్తున్నారు? అవి ఎవరి ఆదీనంలో ఉన్నాయి? ఊరేగింపులు, ఉత్సవాలలో డైమండ్స్ వూడిపోవడం జరిగితే, వాటి విలువ ఎవరు కడతారు? ఐదు రూపాయలు, పది రూపాయలు వజ్రాలు కూడా అందులో పొందుపరచి ఉన్నాయంటే, ఈ రోజుల్లో అది చాలా హాస్యాస్పదంగా ఉంటుంది. వారు చెపుతున్నది ఏ నాటి ధర? అదే ధర ఈనాటికి కొనసాగిస్తున్నారంటే, వాటి విలువను వేసే వారు ఎవరు? వారికి ఉన్న అర్హతలు ఏమిటి? స్వామివారికి రు.50,000 కోట్లకు పైబడి నగలు ఉన్నాయని అంచనా. అక్కడ ఉన్నవి ఒరిజినల్ నగలా? లేక మార్పులు చేశారా? డూప్లికేట్ నగలు ఉన్నాయా? అనే పలు అనుమానాలు కూడా వస్తున్నాయి.
మ.1.50

ఒక్క నగల విషయమే కాకుండా అప్పట్లో రమణ కుమార్ గారిచ్చిన దానిలో అక్కడున్న ఒక క్లర్కు డాలర్ శేషాద్రి గారని వుండేవారు. ఆయన మీద అనుమానాలు ఉండి, ఆయనతో బాటు అప్పట్లో కొంతమందిని సస్పెండు చేయాలంటే, వారిని నామమాత్రంగా సస్పెండు చేసి, తిరిగి వారిని 3 రోజులలో రివోక్ చేసి, పెట్టుకు న్నారు. రమణాచారి గారు తమ స్వదస్తూరీతో రాసిన రిపోర్టు ఉంది. అందులో కూడా ఈ అనుమానాలు నిజం అని రూఢి అవుతున్నాయి అని, వారి మీద క్రిమినల్ చర్యలు తీసుకునే అవకాశం ఉంటే తీసుకోవచ్చు అని ఆయన కూడా ఆ రిపోర్టులో రాసిచ్చారు. అది కూడా ఇక్కడే వుంది అధ్యక్షా. అయితే వాళ్లు ఇన్ని చేసినప్పటికీ వాళ్ల మీద చర్యలు ఎందుకు తీసుకోలేదు? వాళ్లు బలిపశువులా? వాళ్ల వెనక ఎవరైనా వున్నారా? వాళ్ల వెనక రాజకీయ సపోర్టు ఉండి, వారిని ఎవరైనా నడిపిస్తున్నారా? వారిని మళ్లీ 3 రోజులలో సస్పెన్షన్ రివోక్ చేసి తీసుకు న్నారంటే, వాళ్లు బయటకు వెడితే నిజాలు బయటకు వస్తాయనే భయాలతో అవి రాకుండా వుండాలనే అను మానాలతో మళ్లీ వారిని వెనక్కు తీసుకున్నారా అనే అనుమానాలు అందరిలో వున్నాయి. వాటిని నివృత్తి చేయా ల్సిన అవసరం ఈనాడుంది అధ్యక్షా.

అలాగే జగన్నాధరావు గారితో ఒక కమిటీ వేశారన్నారు. వీరికి రిపోర్టు ఇచ్చేవారు, సమాధానం చెప్పే వాళ్లు శేషాద్రి గారు, ప్రభాకరరెడ్డి, మరో వ్యక్తి మరియు బాలాజీ అనే అకౌంట్సు అధికారి. వీళ్లు ఏం నిజాలు చెబుతారు? వీళ్ల మీదే నిందారోపణలు, అనుమానాలు ఉన్నాయి. వీళ్లు నిజాలు ఏం చెబుతారు? నిజాలు చెప్పాలంటే, బి.వి. రమణ కుమార్ గారు, అప్పట్లో ఇ.వో. గా ఉన్న రమణా చారి గారు చెప్పాలి. అలాగే ఆంజ నేయ రెడ్డి గారనే ఆయనతో కమిటీ వేశారు. ఆయనని కూర్చోబెడితే ఆయన చెబుతారు. అలాంటి వాళ్లతో నిజాలు బయటకు వస్తాయి తప్ప, లేకపోతే కేవలం మొక్కుబడిగా వుంటుంది. జగన్నాధరావు గారి కమిటీ 8 నెలల నుంచి చేస్తున్నారు. ఇంతవరకూ ఎలాంటి వాస్తవాలూ బయటకు రాలేదు. వాస్తవాలు బయటకు వచ్చినా సరైన చర్యలు తీసుకుంటారన్న నమ్మకం కూడా లేదు.

ఇక అవినీతి విషయానికి వస్తే, లడ్డూలలో అవినీతి జరుగుతోంది. అలాగే అక్కడ ఎస్.వి. భక్తి ఛానల్ అని వుంది. దానిని ఎస్వి భుక్తి ఛానల్ అంటున్నారు. అంతగా అవినీతి జరుగుతోంది అంటున్నారు. రూ.300 కోట్లు పెడితే వచ్చే ఆదాయం రూ.5 లేక 6 కోట్లు. అది ఎవరి కోసం పెట్టారు? ఆ విధంగా అది వక్ర మార్గాన వెడుతూ, ఫండ్సు వెడుతున్నాయి అంటే వాటి మీద నిఘా లేదు. ఇలా చాలా విషయాలలో అవినీతి జరుగుతోంది అధ్యక్షా.

ఇక టిటిడి పాలక మండలిని ప్రక్షాళన చేయకపోతే ఇది ఇట్లాగే కొనసాగుతుంది. అధికార పార్టీలో ఉన్న వారు ఎవరైతే అన్ఎంప్లాయిడ్గా వున్నారో, వారికి దానిలో స్థానం కల్పించి సభ్యులుగా చేస్తున్నారు. అంటే టిటిడి పాలక మండలిని రాజకీయ పునరావాస కేంద్రంగా మార్చారన్నది వాస్తవం. అంటే అనేక అవినీతి ఆరోప ణలు, దేవాలయ పవిత్రతను మంట గలిపే సంఘటనలూ జరిగేయి అధ్యక్షా.

అక్కడ 'తుడా' ఛైర్మన్ గా వున్న వ్యక్తి ఎక్స్ అఫీషియో మెంబర్గా టిటిడి బోర్డులో వున్నారు. చాలా కాలంగా లోకల్ ఎమ్మెల్యేగా, ప్రజల చేత ఎన్నుకోబడిన వ్యక్తిని ఎక్స్ అఫీషియో మెంబరుగా సభ్యత్వం ఇవ్వాలని వున్నా దానిని పక్కన బెట్టి, నామినేట్ చేయబడిన ఒక ఛైర్మన్ని రాజకీయంగా ఎక్స్అఫీషియో మెంబరుగా ఇవ్వడం అనేది, ఆ మండలిలో ఉన్నదంటే అది ఎంతవరకూ ధర్మమో ఆలోచించాలి. తర్వాత అదే వ్యక్తి టిటిడి బోర్డు ఛైర్మన్ కూడా కావడం మనం చూశాము. మళ్లీ తుడా ఛైర్మన్ని ఎక్స్ అఫీషియో మెంబరుగా పెట్టారు. ఆ మెంబరు ఎట్లా స్వలాభానికి వాడుకుంటున్నారూ అంటే, అక్కడ ఒక గుడిని కట్టి, దానిని టిటిడికి అనుబంధ దేవాలయంగా చేసి, వచ్చిన నిధులన్నీ దానికి మరల్చి ఆ విధంగా వాడుకుంటున్నారు. రాష్ట్రంలో ఎన్నో దేవాల యాలు రిపేర్లకు, అభివృద్ధికీ నోచుకోకుండా వుంటే, ఇక్కడ ఈ విధంగా వ్యాపారంగా వాడుకుంటున్నారనే అను మానాలు వస్తున్నాయి. ఎందుకంటే, నెలకి లక్ష రూపాయలు ఆయన పువ్వుల కోసం డ్రా చేసుకుంటున్నారు. సిమెంటు రోడ్సు వేసుకుంటున్నారు. ఆర్చీలు కట్టుకుంటున్నారు. ఈ రకంగా పాలకమండలిలో ఆయన తన ప్రమేయాన్ని వాడుకోవడం చాలా అన్యాయం అని భావిస్తున్నారు. కాబట్టి దీనిపై ఎంక్వయిరీ చేసి, తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

అధ్యక్షా, మూడు నాలుగేళ్ల క్రితం అనుకుంటాను, టిటిడిలో అన్నమయ్య జయంతి ఉత్సవాలు జరి గాయి. అక్కడ భోజన నిర్వహణలో రూ.40 లక్షలు దుర్వినియోగం అయ్యాయనే ఆరోపణలు వచ్చాయి. అలాగే కళ్యాణమస్తు, దళిత గోవిందం అనే కార్యక్రమాలు నిర్వహించారు. వాటిలో కొన్ని కోట్ల రూపాయలు దుర్వినియోగం అయ్యాయి. వాటికి సంబంధించి వార్తాపత్రికలలో మీడియాలో చాలా సుస్పష్టంగా వచ్చాయి.

ఇన్ని అక్రమాలు జరుగుతూ వుంటే ప్రభుత్వం ఆ రోజు గాని, ఈ రోజు గానీ ఏమీ చేయలేకపోయారు. ఇప్పుడు ఇలా మాకు మాట్లాడే అవకాశం ఇచ్చారు. ఇవి ఎంత వరకూ ఆచరిస్తారు? ఎంతవరకూ నిఘా వేస్తారు? ఎంత వరకూ సీరియస్‌గా దీనిని తీసుకుంటారు – అనే వాటి మీద పలు అనుమానాలు ఉన్నాయి. ఆంజనేయ రెడ్డి గారు దీని మీద ఒక నివేదిక ఇచ్చారు. రిపోర్టు ఇచ్చి అంత కాలం అయినప్పటికీ దాని మీద ఏం చర్యలు తీసుకున్నారనే దాని మీద క్లారిటీ లేదు. టిటిడి పరిపాలనా వ్యవహారాలను పరిశీలించడానికి మేనేజింగ్ కమిటీ అనేది ఒకటి ఏర్పాటు చేయాలని టిటిడి చట్టంలో ఉన్నదానిని ఆయన ఎత్తి చూపేరు. అలాగే ఆడిట్ విభాగాన్ని సమర్థవంతంగా నిర్వహించాలని, ప్రతి నెలా ఆడిట్ జరగాలని చెప్పారు. కాని గత 3 సంవత్సరాల నుంచి అసలు ఆడిటింగే జరగడం లేదు అంటే అది చాలా శోచనీయమైన విషయం. చిన్న చిన్న కంపెనీలు కూడా ఫైనాన్షియల్ విషయంగా ఆడిట్ చేస్తారు. కాని ఇంత పెద్ద ఇన్‌కం ఉన్న దేవాలయంలో, వ్యవస్థలో ఆడిటింగ్ గత మూడేళ్ల నుంచీ జరగడం లేదు. ఆడిటింగ్ అనేది లోకల్‌గా కాకుండా రాష్ట్రానికి సంబంధించి, బాధ్యతాయుతమైన ఒక ఆడిటింగ్ కమిటీని వేయాలని, లేదా 'కాగ్' లాంటి వారికి ఒకసారి అవకాశం ఇవ్వాలి. ఎందుకంటే, ఆ నగలు, రత్నాలు, వజ్రాలు అనేవి ఎంత విలువ చేస్తాయి, ఈ రోజుకు ఎంత విలువ చేస్తాయి అనేది ఖచ్చితంగా విలువ కట్టగలిగితే, ఎక్స్‌పర్ట్ జెమాలజిస్టుల చేత, అంతర్జాతీయ సాయి వ్యక్తుల చేత సర్టిఫికెట్ ఇప్పించి విలువ కట్టించగలిగితే భవిష్యత్తుకి అది ఒక ప్రామాణికంగా వుంటుంది. ఈ రోజు ఏ నగకి, ఏ వజ్రానికి ఎంత అని ఖరీదు కట్టగలిగిన వాళ్లు లేరు. నోటికి ఎంత వస్తే అంత. రోజు రోజూ రేట్లు పెరుగుతున్నప్పటికీ గత సంవత్సరం ఉన్న రేటుకి 5 రూపాయలు, 10 రూపాయలు, 200 రూపాయలు ఎక్కువ అని చెప్పి రాయడం, లేక అదే రేటు కంటిన్యూ చేయడం అనేది చాలా దురదృష్టకరమైన విషయం.

అలాగే ఆయన చెప్పిన రెండు విషయాలు – గత ఐదేళ్లుగా పాలకమండలి తమ ఇష్టానుసారం వ్యవహరించింది అని. నిధులు దుర్వినియోగం చేసిందన్నారు. భక్తుల మనోభావాలు దెబ్బ తీసిందన్నారు. తిరుమల పవిత్రతను దెబ్బ తీసిందన్నారు. తిరిగి భక్తుల మనోభావాలను పునరుద్ధరించడానికి తక్షణమే బోర్డును ప్రక్షాళన చేయాలని అన్నారు. గతంలో జరిగిన అక్రమాలు, అవినీతి ఆరోపణలపై విచారణ జరిపి, బాధ్యులను కఠినంగా శిక్షించాలని చాలా స్ట్రాంగ్‌గా ఇచ్చారు. దాని మీద ఎటువంటి చర్యా తీసుకోలేదు. దీని మీద ఏమిటి ప్రొసీడింగ్ అనే దానిపై ప్రతి వారికీ బాధ్యత ఉంది. అక్కడ జరుగుతున్న అవకతవకల మీద, అక్రమాల మీద ఎవరికీ డౌటు లేదు, ఖచ్చితంగా జరుగుతున్నాయి. అలాగే రాజకీయ ప్రమేయం అనేది పాలకమండలిలో ఉంది. కేవలం సేవా దృక్పథంతో ఉన్న వాళ్లు మాత్రమే దానిలో సభ్యులుగా ఉండాలి. అలాంటి వాళ్లు రాష్ట్రంలో చాలా మంది ఉన్నారు. అలాంటి వారిని అందులో నియమించేలా చర్యలు తీసుకోవాలి. పొలిటికల్ నిఘా వుండవచ్చు. కాని అంతర్గతంగా స్వయంప్రతిపత్తిని వారికి వదలివేసి, వాళ్లు నిర్ణయాలు తీసుకునేలా వుండాలని తెలియజేస్తూ, నా డిమాండ్సు ఏమిటంటే, అధ్యక్షా, నేను కొద్ది రోజుల క్రితం కోరినట్లు సిబిఐ ఎంక్వయిరీ వేయాలన్నది వాస్తవం. అలాగే చాలామంది కోరుతున్నట్లు దీని మీద ఒక హౌస్ కమిటీ వేయాలి. దాని వల్ల నిజా నిజాలు తెలుస్తాయి. ఎవరూ ఎవరినీ ఇన్‌ఫ్లుయెన్సు చేయలేరు కాబట్టి ఆ విధంగా కోరుకుంటున్నారు. లేని పక్షంలో ఇక్కడ ఉన్న ఒక సిన్సియర్ ఐఎఎస్ అధికారిని గాని, ఐపిఎస్ అధికారిని గాని, అందరికీ ఆమోదయోగ్యమైన వ్యక్తిని, అందరూ 'ఎస్' అనుకుంటే వారిని వెయ్యండి. చిత్తశుద్ధితో చేయండి. తిరిగి భక్తులలో భక్తి విశ్వాసాలు నెలకొల్పేలా చేయండి. ఎంతో కష్టంతో వచ్చే భక్తులకు కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయండి. స్వామి వారిని దర్శించుకున్నామన్న తృప్తితో బాటు, అక్కడికి వెడితే స్వర్గంలా వుంటుందని భక్తులు మానసికంగా భావించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. నాకీ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

మ. 2.00

శ్రీ కె.ఈశ్వర్ (ధర్మపురి): అధ్యక్షా, ఈ రోజు తిరుమల తిరుపతి దేవస్థానం పై జరుగుతున్నటువంటి చర్చ ఏదైతే వుందో, ఆ తిరుమల తిరుపతి మన రాష్ట్రంలోనే ఒక గొప్ప పుణ్య క్షేత్రం . యావద్భారత దేశంలోను, ప్రపంచంలోని దేశాలన్నింటిలోకి కూడా తిరుమల తిరుపతి దేవస్థానానికి ఒక ప్రత్యేకమైన గుర్తింపు ఉంది. భారత దేశంలో కోట్లాది మంది ప్రజల యొక్క భక్తుల, ప్రజల మనోభావాలకు సంబంధించినటువంటి విషయం యిది. తిరుమల తిరుపతి దేవస్థానికి ప్రతి రోజూ, అనునిత్యం వేలాది, లక్షలాది మంది భక్తులు ఎంతో, భక్తితో కోరికలతో కదలి వచ్చి తిరుమల తిరుపతి దేవస్థానంలో శ్రీ వేంకటేశ్వర స్వామిని దర్శించు కుంటారు, వారికున్న భక్తి శ్రద్ధలను కనబరుచుకుంటారు. అందుకోసం అనేక విధాలుగా వారు భగవంతుడికి లాంఛనాలు, నిలువు దోపిడీలు సమర్పించుకునేటువంటి ఆనవాయితీ వున్నటువంటి ఒక గొప్ప పుణ్య క్షేత్రం యిది.

మరి దీనిలో గత 20 రోజులుగా తిరుమల తిరుపతి దేవస్థానంలో అనేకమైనటువంటి అవకతవకలు జరుగుతున్నాయి అని మనకు వార్తల ద్వారా తెలిసింది. తిరుమల తిరుపతి దేవస్థానం పై వచ్చిన ఆరోపణలలో రూ. 50 వేల కోట్లకు సంబంధించిన ఆస్తులపై ప్రభుత్వ నియంత్రణ కొరవడింది. దేనిపైనా కూడా యిక్కడ నియంత్రణ లేదు. అక్కడున్న పాలక మండలి పూర్తిగా విఫలమైంది. దానిని నియంత్రించడంలో ప్రభుత్వం యొక్క వైఫల్యం పూర్తిగా వుందని గత 20 రోజులుగా పేపర్లలో పుటలు పుటలుగా వార్తలు వస్తున్న విషయం మనం చూస్తున్నాం. ఈ రోజు ఈ విషయంపై ఏవైతే ఆరోపణలు వస్తున్నాయో వాటిని నివృత్తి చేసే విషయమై ప్రభుత్వం పైన , అక్కడున్నటువంటి పాలక మండలి పైన ఎనలేని బాధ్యత వుంది. ఆ విధంగా నివృత్తి చేసి ప్రజలకు ఆ విషయాన్ని తేటతెల్లం చేయవలసిన బాధ్యత కూడా వాటి మీద వుంది.

ఈ విషయమై ఈ రోజు సభలో ఈ విధంగా చర్చ జరగడం అంటే అది తిరుమల తిరుపతి దేవ స్థానం యొక్క ప్రతిష్ఠను దిగజార్చినట్లుగా గౌరవ సభ్యులు ఎవరో మాట్లాడినట్లుగా మేం విన్నాము. ఇది ఒకసారి ఒక వ్యవస్థలో గాని, ఒక సంస్థలో గాని ఇటువంటివి జరిగినప్పుడు ఆ విషయాలను నివృత్తి చేయవలసిన బాధ్యత ప్రభుత్వం తప్పనిసరిగా తీసుకోవలసిన అవసరం వుంది. దానిని ప్రక్కకు పెట్టి , దానిని నివృత్తి చేయకుండా ఇక్కడ ఏమీ జరగలేదని, ఆ విషయాలను కప్పిపుచ్చడం కోసం చేసే ప్రయత్నం ఏదైతే వుందో అది కరెక్టు కాదు.

ఈ విషయం మనందరం చెబుతున్న విధంగా కోట్ల మంది ప్రజలకు సంబంధించిన , వారి విశ్వాసానికి సంబంధించిన విషయం ఇది. కాబట్టి పార్టీలకు అతీతంగా ఖచ్చితంగా ప్రభుత్వం ఈ విషయాన్ని నివృత్తి చేయవలసిన అవసరం కలిగి వుంది. అసలు యిక్కడ ఏం జరిగింది? ఈ విషయం ఏ విధంగా వెలుగులోకి వచ్చిందో మనం చూస్తే, రూ. 50 వేల కోట్లకు పైగా విలువ కలిగిన శ్రీవారి నగలకు తగు రక్షణ కల్పించాల్సిందిగా ప్రజలు దాఖలు చేసిన వ్యాజ్యం పైన రాష్ట్రంలో వున్నటువంటి అత్యున్నత న్యాయస్థానం ఒక ప్రతి ష్ఠాత్మకమైన తీర్పు యివ్వడం ద్వారానూ, తర్వాత, యిక్కడ 300 స్వర్ణ నాణేలు వాటికి సంబంధించిన వివరాల విషయంలో గత సంవత్సరం ముగ్గురు అధికారులపై చర్య తీసుకుని మళ్లీ వెంటనే ,తక్షణమే వాళ్లపై

తీసుకున్న చర్యను  రీఓక్ చేసి తిరిగి వారిని  ఎందుకు నియమించవలసి వచ్చిందనే విషయాలను తేల్చి చెప్పవలసిందిగా కూడా కోర్టు యిచ్చిన తీర్పు ద్వారా  మనకు ఈ విషయాలు వెలుగులోకి వచ్చాయి.

దాని సిలసిలా శ్రీ కోదండ రామ స్వామి దేవాలయంలో  జరిగినటువంటి 12 ఆభరణాలను తాకట్టు పెట్టడం అనే విషయం ప్రపంచానికంతటకూ తెలియజేయబడింది. ఆ విషయం వెలుగులోకి వచ్చింది. ఆభరణాలను తాకట్టు పెట్టిన విషయం వాస్తవం .  అక్కడ వున్న ప్రధానార్చకులు  ఆయన రూ. 10 లక్షల పై చిలుకు తీసుకు రావడం వాస్తవం .

ఒకసారి మనం ఆలోచించినట్లైతే, ఇక్కడ  తిరుమల తిరుపతి  దేవస్థానం వారు ప్రతి ఆరు నెలలకూ ఒకసారి  వ్యవస్థ నియంత్రణచేయడం జరుగుతుంది. దానికి సంబంధించి  ముందే డేట్సు ప్రకటించడం వల్ల , వారికి వారు చేసిన  తప్పు నుంచి తప్పించుకునే అవకాశం  కలిగింది. ఆ విధమైన  అవకాశం కల్పించే విధంగా ఈ నియంత్రణ వ్యవస్థ వుంది. అందుచేత  అందులో వున్న 4 నగలను వారు  విడిపించడం అన్నది  వాస్తవం.

32 దేవాలయాలు తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్నాయి.  ఈ తిరు మల తిరుపతి దేవస్థానం నిర్వహిస్తున్న ప్రతి ఆలయంపైనా కూడా యిటువంటి అనేకమైన అనుమానాలు ఈ రోజు వున్నాయి.

గత 30 సంవత్సరాలుగా తిరుమల తిరుపతి దేవస్థానంలో  ఏ రకమైన ఆడిట్సూ  నిర్వహించబడ లేదు.  ఈ 30 సంవత్సరాలుగా లాకర్సులో వున్న దేవుడి నగలకు గాని, దేవాలయాలలో వున్నటువంటి నగలకు గాని తనిఖీలు జరగలేదు.  అలా తనిఖీలు  చేయకపోవడానికి కారణం ఏమిటి?  అలాగే, ఈ విధంగా జరగడం వాస్తవాలు కావచ్చు, అవాస్తవాలు కావచ్చు.  ఈ రోజు పత్రికలలో వస్తున్నటువంటి అనేకమైనటువంటి కథనాలను ఖచ్చితంగా నివృత్తి చేయవలసిన బాధ్యత ప్రభుత్వం తీసుకోవలసిన అవసరం వుంది. తిరుమల తిరుపతి దేవస్థానాకి సంబంధించిన  32 దేవాలయాలతో బాటు, తిరుమల తిరుపతి దేవస్థానానికి సంబంధించిన నిధులకు సంబంధించిన విషయాన్ని ప్రభుత్వం ప్రజలకు ఖచ్చితంగా  తెలియజేయాలి.  ప్రజల విశ్వాసానికి సంబంధించిన  ఈ రూ. 50 వేల కోట్ల  ఆస్తుల పరిరక్షణ  చేయవలసిన బాధ్యత కూడా ప్రభుత్వంపై వుంది. తిరుమల తిరుపతి దేవస్థానంలో అనేక విషయాలలో తప్పులు  జరుగుతున్నట్లుగా ఈ రోజు మనం పత్రికలలో చూస్తున్నాం.  దేవాలయాలకు సంబంధించి వేలాది  ఎకరాల  భూములు కూడా అన్యాక్రాంతం  అవుతున్న విషయాలను కూడా మనం పత్రికలలో చదువుతున్నాం .   ఆ విషయాలలో ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలంటే, ఇందులో జరుగుతున్న అవకతవకలన్నీ కూడా బయటకు రావలసిన అవసరం వుంది.  అవన్నీ బయటకు రావాలంటే, నిజాలు నిగ్గుతేలాలంటే  తప్పనిసరిగా ఒక సభా సంఘాన్ని ఏర్పాటు  చేయాలి.  తద్వారా ప్రజలకు మనం ఏదైతే విశ్వాసాన్ని కల్పించాలనుకుంటున్నామో  అది కల్పించబడుతుంది.  అప్పుడే , ఈ విషయంలో ఎటువంటి తప్పూ జరగలేదనీ, లేదా తప్పు జరిగితే ఈ రకమైన తప్పు జరిగింది , దీనిపైన మేము ఈ చర్య తీసుకున్నామనే  విధమైన బాధ్యత మనం తీసుకోవాల్సిన అవసరం వుంది కాబట్టి,  తెలంగాణా రాష్ట్ర కమిటీ పక్షాన దీనిపై ఒక హౌస్ కమిటీని వేయవలసిందిగా నేను డిమాండు  చేస్తున్నాను.

మ.2.10

శ్రీ జి. మల్లేష్: అధ్యక్షా, తిరుమల తిరుపతి దేవస్థానానికి సంబంధించిన సమస్యలపైన మరొక్కసారి ఈ శాసనసభలో మాట్లాడవలసిన పరిస్థితి ఏర్పడింది. తిరుమల తిరుపతి దేవస్థానంలో అవకతవకలు, అవినీతి కార్యక్రమాలు ఈ రోజే ప్రారంభం కాలేదు. ఇదే శాసనసభలో గతంలో పలు సందర్భాలలో చర్చ జరిగింది. ప్రపంచవ్యాప్తంగా కోటానుకోట్లమంది వచ్చిపోయే ఒక ముఖ్యమైన దేవాలయానికి సంబంధించిన విషయంలో రాంగ్ ఇండికేషన్స్ పోతున్నాయి. ఇది అత్యంత బాధాకరమైన విషయం, మొన్న జరిగిన బంగారు డాలర్లకు సంబంధించిన అంశంకావచ్చు, ఈరోజు ఆభరణాలు కుదవపెట్టిన అంశం కావచ్చు. రూ.50,000 కోట్లకుపైగా ఆస్తులు ఉన్న ఈ తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డ్‌కు సంబంధించిన గైడ్‌లైన్స్‌కు విరుద్ధంగా, రెగ్యులేషన్స్‌కు విరుద్ధంగా, నియమ నిబంధనలకు విరుద్ధంగా అక్కడ చాలా దురదృష్టకరమైన సంఘటనలు జరుగుతున్నాయి. జాయింట్ లాకర్‌లో పే అండ్ ఎకౌంట్స్‌కు సంబంధించిన ఫైనాన్షియర్స్‌ద్వారా, ఎకౌంట్స్ సెక్షన్స్‌కి సంబంధించినవారిద్వారా జాయింట్ ఎకౌంట్ పెట్టాలని ఉన్నప్పటికీ, చీఫ్ ఎకౌంట్స్ ఆఫీసర్ మరియు ఫైనాన్స్ ఎడ్వైజర్ అధీనంలో అది ఉండాలనే నిబంధన ఉన్నప్పటికీ అది అమలుజరగలేదు. అక్కడ ప్రధానంగా ఒక లాబీ, బలమైన లాబీ ఆ దేవాలయంలో పనిచేస్తోంది. ఆ లాబీ వారు అనుకున్నవిధంగా త్రిప్పటానికి ఆ దేవాలయంలో ఎన్ని తతంగాలు చేయాలో అన్ని తతంగాలూ చేస్తున్నారు. ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటికీ ఆ ప్రభుత్వంలో ఉన్నవారిని ఇన్‌ఫ్లుయెన్స్ చేస్తున్నారు. ఇటువంటి సంఘటనలు జరుగుతున్నాయి. ప్రభుత్వం సరైన పద్ధతిలో నియమ నిబంధనల ప్రకారం జరపవలసిన అవసరం ఉన్నది. నేను ఈ నెల 26వ తేదీని తిరుమల వెళ్లాను. నేను నాస్తికుడిని. అయినప్పటికీ నా భార్య కోరిక మీదట వెళ్లాను. ఆమె నన్ను ఒకటే కోరుకున్నది, ఈ దేవున్ని అయినా నాకు చూపించండని కోరుకున్నది. ఎందుకు కాదనాలని ఆమెను తీసుకెళ్లాను. దేవుని మంత్రిగారు కూడా ఇప్పుడే వచ్చారు, మరీ సంతోషం. నేను నాస్తికుడిని అయినప్పటికీ స్వయంగా ఆమెతోపాటు వెళ్లి మ్రొక్కుకున్నాను. నన్ను తిరుపతి దేవుడు ప్రభావితం చేశాడు. ఒక సి.పి.ఐ. ఎమ్.ఎల్.ఎ. వచ్చాడని కొంతమంది ప్రముఖులు నా గెస్ట్‌హౌస్‌కు వచ్చారు. దీనికి సంబంధించిన వివరాలు వారు చెప్పారు. ఈరోజు అనైతికమైన వ్యక్తులకు టి.టి.డి. బోర్డ్ అధ్యక్ష పదవి కట్టబెట్టారు. మొన్నటిదాకా టి.డి.పి.లో ఉన్న వ్యక్తిని తీసుకువచ్చి ఇక్కడ ఛైర్మన్‌గా పెట్టి ప్రమోషన్ ఇవ్వటం, ఒకసారి నేరస్తుడని ఋజువైన ఆయనకు మరలా ప్రమోషన్స్ కల్పించడం జరిగింది. ఇటువంటి అనైతికమైన వ్యక్తులను ఒక పవిత్రమైన దేవాలయంలో ఉంచటంవలన ఈరోజు చర్చ జరుగుతున్నది. తిరుపతిలో చాలా దారుణమైన పరిస్థితులు ఉన్నాయి. ఈ దేవాలయంపై ఆధారపడి బ్రతికే కార్మికులకు సరైన వేతనాలు లేవు. అర్చకులకు కడుపునిండా తిండి దొరకటంలేదు. క్రిందిస్థాయివారికి తిండి దొరకటంలేదు. పైస్థాయిలో ఉన్నవారు కుబేరులుగా బలిశారు. కోట్ల రూపాయల దుర్వినియోగం జరుగుతోంది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ కంట్రోల్‌లో ఉన్న దీనికి సంబంధించిన అంశాలను పరిశీలించటానికి ఒక హౌస్ కమిటివేసి ఈ సమస్య పరిష్కారం చేయాలని కోరుతున్నాను. ప్రభుత్వం దీనిపై స్పందించి వెంటనే ఒక హౌస్ కమిటివేసి విచారణ జరపాలని సి.పి.ఐ. పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నాను.

శ్రీ జి. కిషన్‌రెడ్డి: ఇంతకుముందు చెప్పినట్లు మన తిరుమల తిరుపతి దేవస్థానం వాటికన్, జెరూసలెం అదేవిధంగా మక్కా మసీదులు ఆయా మతస్తులకు ఎంత పవిత్రమైన స్థలాలో హిందువులకు తిరుమల తిరుపతి అంత పవిత్రమైనది. ఏటా కోట్లాదిమంది స్వామివారిని దర్శనం చేసుకుంటారు. సంవత్సరానికి రూ.1300 కోట్లు ఆదాయం వస్తుంది. ప్రపంచంలోని అన్ని మతస్తులలో అతి పేదవారు మన హిందువులు. ఇతర మతస్తులకంటే హిందువులు పేదవారైనప్పటికీ మన మందిరానికే ఎక్కువ ఆదాయం వస్తుంది. ఎంత భక్తిభావంతో భక్తులు దేవాలయానికి కానుకలు సమర్పిస్తున్నారో దీనినిబట్టి అర్థంచేసుకోవచ్చు. కలియుగ వైకుంఠం అనే మాటను సార్థకం చేస్తూ రాత్రింబవళ్లు నిరంతరాయంగా భక్తుల గోవిందనామస్మరణ ప్రతిధ్వనించే ఈ తిరుమల తిరుపతి దేవస్థానం ఆంధ్రప్రదేశ్‌లోనిది. పేదవాడి గుడిసెనుండి మొదలుపెడితే పెద్దపెద్ద భవనాలవరకు వెంకటేశ్వరస్వామి ఫోటో లేని ఇల్లు ఆంధ్రదేశంలో లేదు. ప్రతి ఇంటికి వెంకటేశ్వరస్వామివారితో అవినాభావ సంబంధం ఉన్నది. ఆధ్యాత్మికమైన సంబంధం తిరుపతితో ఉన్నది. ఆ విషయాన్ని టి.టి.డి. గుర్తించవలసిన అవసరం ఉన్నది, పాలకమండలి గుర్తించవలసిన అవసరం ఉన్నది. ఈనాడు విద్యాసంస్థలుగాని, హాస్పటల్స్‌గాని ఇతర ప్రభుత్వ కార్యక్రమాలన్నీ కూడా టి.టి.డి. నిధులతోనే నడుస్తున్నాయి. ప్రభుత్వ కార్యక్రమాలకు టి.టి.డి. నిధులు ఖర్చుపెట్టకుండా చూడాలి. భక్తుల కోసం, హిందూ సమాజం కోసం, హిందు సంస్కృతి పరిరక్షణకోసం ఖర్చుపెట్టవలసిన నిధులు ఇతర కార్యక్రమాలకు ప్రభుత్వం మళ్లిస్తోంది. అటువంటి సంఘటనలను మనం చూస్తున్నాము. ఆ విషయం ఆలోచించవలసిన అవసరం ఉన్నది. ఎండోమెంట్ అడ్మినిస్ట్రేషన్ ఫండ్స్‌క్రింద 7% తిరుపతి డబ్బు మనం ప్రభుత్వానికి ఇస్తున్నాము. అది సంవత్సరానికి ఎంతవుతుంది? ఎంతమేరకు ఖర్చుపెడుతున్నాము? ఈరోజు ఫిక్స్‌డ్ డిపాజిట్స్‌క్రింద ఏయే బ్యాంక్‌లలో ఎంత డబ్బు ఉన్నది? ఆ బ్యాంక్‌లనుండి మనం ఏరకంగా ఇంట్రెస్ట్ తీసుకుంటున్నాము? ఈ అన్ని విషయాలను ప్రజలు తెలుసుకోవాలి. ఈరోజు దేవునికి సంబంధించిన నగలు, ఆస్తుల వివరాలు హైకోర్ట్ ఆదేశంద్వారా ఎంక్వైరీ చేస్తుంటే తెలిసింది తప్ప తిరుమల తిరుపతి దేవస్థానంవారి రొటీన్ పర్యవేక్షణద్వారా తెలియలేదు. ఈ విషయాన్ని ప్రభుత్వం, టి.టి.డి. బోర్డ్ తెలుసుకోవాలి.

గతంలో శ్రీ కృష్ణ దేవరాయలువారు ఏడుసార్లు స్వామివారి దర్శనం చేసుకుని స్వామివారికి నగలు సమర్పించారు. ఆరోజు రాజులు ఇచ్చిన నగలు అన్నీ ఈరోజు ఉన్నాయా? ఈ విషయం ప్రజలు తెలుసుకోవలసిన అవసరం ఉన్నది. శ్రీ కృష్ణ దేవరాయలువారు స్వామివారికి సమర్పించిన నగలు, వజ్రాలు, కిరీటాలు ఇప్పటివరకు ఉన్నాయా, లేదా? ఆ విషయం తేల్చాలి. ప్రజలలో ఒక ఆందోళన ఉన్నది. పత్రికలు, ప్రచార సాధనాలలో వస్తున్న వార్తలు చూసిన తరువాత తిరుమల తిరుపతి దేవస్థానానికి సంబంధించిన నగలు ఉన్నాయా, లేదా, అసలు ఎక్కడకు వెళ్లాయనే అనుమానాలు ప్రజల్లో ఉన్నాయి. ఈ విషయంలో నేను అర్చకున్ని తప్పుపట్టటంలేదు. ఆ

అర్చకుడు బ్యాంక్‌లో తాకట్టుపెట్టాడా లేక ప్రైవేట్ వ్యక్తివద్ద తాకట్టు పెట్టాడా అన్నది సెకండరి. మన వ్యవస్థ ఎంత వైఫల్యం చెందిందో ఆలోచించాలి. ఈరోజు ఒక్క అర్చకునిదే బాధ్యత కాదు. అర్చకునిగా ఉన్న వ్యక్తి తాకట్టుపెడుతుంటే పర్యవేక్షణ చేయవలసిన ప్రతి వ్యక్తి, టి.టి.డి.కి సంబంధించిన వ్యక్తులు బాధ్యత వహించవలసి ఉన్నది.

300 డాలర్స్‌కు సంబంధించిన కుంభకోణం జరిగిన విషయం మనకు తెలుసు. టి.టి.డి.లో ప్రభుత్వ శాఖలను మించిన అవినీతి ఉన్నది. కాంట్రాక్ట్‌లలో అవినీతి. మిగతా కార్యక్రమాల జోలికిపోను. టి.టి.డి. మెంబర్లకు కార్లు కొనిచ్చాము. ఎందుకు కొనివ్వాలి? అంత సేవ చేయలేనటువంటి వ్యక్తులకు, సొంత కార్లలో రాలేనటువంటి వ్యక్తులకు, ట్యాక్సీలలో తిరగలేనటువంటి వ్యక్తులను ఎందుకు బోర్డ్ మెంబర్లుగా చేయాలి? ఈరోజు ఛైర్మన్స్‌ను నియమిస్తున్నాము. ఛైర్మన్స్ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. ఛైర్మన్‌కాగానే ఆయన మనసులో ఉన్న స్కీమ్‌పెట్టి వందల, కోట్ల రూపాయలు ఖర్చుపెట్టే అధికారం టి.టి.డి. ఛైర్మన్స్‌కు ఏమైనా ఇచ్చారా? అది దేవుని డబ్బు. దేవుని కోసమే ఆ డబ్బు ఖర్చుపెట్టాలి తప్ప టి.టి.డి.గాని, మెంబర్స్‌గాని ఇష్టారాజ్యంగా ఖర్చుపెట్టుకునే సాంప్రదాయం ఎవరిచ్చారు? ఈరోజు లగ్జరీ కార్స్ కొన్నారు. ఈ విషయం ఆలోచన చేయవలసిన అవసరం ఉన్నది.

మిస్టర్ స్పీకర్: కంప్లీట్ చేయండి.

శ్రీ జి. కిషన్‌రెడ్డి: అధ్యక్షా, ఒక్క నిమిషం. చాలా ఇంపార్టెంట్ విషయం. ఈరోజు కోట్లాదిమంది ప్రజల హృదయాలలో ఉన్నటువంటి విషయం.

MR. SPEAKER: One minute. I understood. అందుకనే మీకు మాట్లాడటానికి ఎక్కువసేపు అవకాశం ఇచ్చాను. Please try to conclude as fast as possible.

**మ. 2.20**

శ్రీ జి.కిషన్ రెడ్డి : తిరుమలలో గతంలో అనేకసార్లు అన్యమత ప్రచారం జరిగింది. ఇటీవల కూడా తిరుపతిలోని ఆర్‌టీసీ బస్సులో వేరే మతానికి చెందిన వారు ప్రచారం చేసుకోవడం, అట్లాగే పద్మావతి విశ్వవిద్యాలయం, శ్రీ వేంకటేశ్వర విశ్వ విద్యాలయాలకు చెందిన హాస్టల్ రూములలో కూడా అన్యమత ప్రచారం జరుగుతున్నట్లు మనం పేపర్లలో వార్తలు చదివాం. దురదృష్టమేమంటే ప్రభుత్వ లెక్కలు చెబుతున్న ప్రకారమే ఎండోమెంట్ శాఖ పరిధిలో 37,602 దేవాలయాలుండగా, వాటికి సంబంధించి నాలుగు లక్షల ఎకరాల పై చిలుకు భూములున్నాయి. అందులో సుమారు 34 వేల ఎకరాల భూమి అన్యాక్రాంతమైంది. టిటిడి భూములకు సంబంధించిన వివాదాలు అనేక కోర్టుల్లో ఉన్నాయి. అట్లాగే బాంబేలో కూడా టిటిడికి సంబంధించిన కొన్ని ఆస్తులుండాలి. అవి ఉన్నాయో లేదో చెప్పాల్సిన అవసరమున్నది ఇక టిటిడి అమలు చేస్తున్న నిత్యాన్నదాన పథకానికి సంబంధించి భక్తుల నుంచి సేకరించిన విరాళాలను ఫిక్స్డ్ డిపాజిట్లలో వేసి వాటి

ద్వారా వచ్చే వడ్డీ నుంచి భక్తులకు ఉచితంగా భోజన సౌకర్యం కల్పించాల్సి వుండగా ఆ డబ్బును టిటిడి విద్యా సంస్థలకు, హాస్టళ్లకు మళ్లించడం జరుగుతున్నది. భక్తులు దేవుడి కోసం సమర్పించుకున్న విరాళాలను అట్లా మళ్లించకూడదని తెలియజేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ : కిషన్ రెడ్డి గారూ, ఇప్పటికే చాలా సేపయింది. ఇక కంక్లూడ్ చేయండి.....

శ్రీ జి.కిషన్ రెడ్డిః ఇక పవిత్రత విషయానికి వస్తే చాలా కాలంగా అక్కడ పవిత్రతకు భంగం కలుగుతున్నది. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక యూత్ కాంగ్రెస్ వాళ్లు ఊరేగింపు నిర్వహించడం, అట్లాగే కొండపైన టాపాకాయలు పేల్చడం జరిగింది. అట్లాగే టిటిడిలో సీడీల విషయంలోనూ, ప్లాస్మా టీవీల కొనుగోలు విషయంలోనూ అనేక అక్రమాలు జరిగాయి. వైకుంఠ ఏకాదశి పర్వదినాన ఏకంగా 20 వేల పాసులివ్వడం వల్ల సామాన్య భక్తులు దేవుని దర్శనం కోసం అనేక ఇబ్బందులు పడ్డారు. దైవ దర్శనానికి వచ్చిన సామాన్య భక్తులకు ఈ విధంగా ఇబ్బందులు కలిగించడం ఎంతవరకు సమంజసమని నేను ప్రశ్నిస్తున్నాను.

టిటిడిలో పని చేస్తున్న వారిలో అనేక మంది పదవీ విరమణ పొందిన తరువాత కూడా మళ్లీ ఎక్స్‌టెన్షన్‌లు పొంది కొనసాగుతున్నారు. ఈ విధంగా రిటైర్ అయిన వాళ్లను అక్రమ పద్ధతుల్లో ఎక్స్‌టెన్షన్లివ్వడం ద్వారా దుర్వినియోగం చేస్తున్నారు. అట్లాగే ఎంతోమంది యంగ్ అండ్ డైనమిక్ ఐపిఎస్ అధికారులుండగా రిటైర్డ్ ఐపీఎస్ అధికారులను విజిలెన్స్ అధికారులుగా నియమించాల్సిన అవసరమేమొచ్చింది?

దేవస్థానంలో ఇష్తికార్ దర్శనాన్ని అర్హత లేని వారికి కూడా కల్పిస్తున్నారు. ట్రస్ట్ బోర్డు వారు దేవస్థానం నిధులను తమ సొంత గ్రామాలలోని అభివృద్ధి కార్యక్రమాలకు వినియోగిస్తున్నారు.

ఇక గౌరవ సభ్యులు చిరంజీవి గారు చెప్పినట్లు దేవస్థానానికి ప్రాచీన కాలం నుంచి ప్రముఖులు సమర్పిస్తున్న వజ్రాలు, ఆభరణాలు, నగలు మొదలైన వాటిని మారుతున్న కాలానికి అనుగుణంగా ప్రస్తుత పరిస్థితులను బట్టి కచ్చితంగా అప్రైజల్ చేయించాల్సిన అవసరమున్నది.

మిస్టర్ స్పీకర్ : కిషన్ రెడ్డి గారూ, ఇక కంక్లూడ్ చేయండి.....

శ్రీ జి.కిషన్ రెడ్డిః అయిపోంది అధ్యక్షా, ప్రభుత్వ మిచ్చిన నోట్‌లో దేవుని నగలకు సంబంధించి జరిగిన అక్రమాల విషయంలో టిటిడి తప్పు లేదని, ఎండోమెంట్ శాఖ తప్పు లేదని చెప్పారు. ఈ దేవస్థానం యొక్క నగల విషయంలో కూడా హైకోర్టు ద్వారా జరిగిన ఇన్సిడెంటు మేరకు మాత్రమే టిటిడి చర్య తీసుకుందితప్ప లేకపోతే ఏమాత్రం పట్టించుకునే వారు కాదు .....

మిస్టర్ స్పీకర్ః కిషన్ రెడ్డి గారూ, హైకోర్టు ద్వారా ఇన్సిడెంటు జరగలేదు .....

శ్రీ జి.కిషన్ రెడ్డిః అదే అధ్యక్షా, హైకోర్టు ద్వారా ఇన్సిడెంటు తెలిసిందంటున్నాను. హైకోర్టు ఆదేశం మేరకే ఈ ఇన్సిడెంటు బైటికొచ్చిందని దాని అర్థం ..... ఇక ఈ రోజు రాష్ట్రంలోని దేవాలయాలలోపని

చేస్తున్న పూజారులు కాని, అర్చకులు కాని చాలా మంది తమ కుటుంబాలను కూడా పోషించుకోలేక కటిక దారిద్ర్యాన్ని అనుభవిస్తున్నారు. వారికి కనీసం అటెండర్‌కు వచ్చే జీతం కూడా రావడం లేదు. హైందవ సమాజం కోసం పని చేస్తున్న ఈ పూజారులకు సరియైన జీతాలివ్వకుండా ఆ డబ్బును వేరే కార్యక్రమాలకు మళ్లిస్తున్నారు. హైందవ సమాజం కోసం, ధార్మిక కార్యక్రమాల కోసం పని చేస్తున్న ఎండోమెంటు శాఖకు మన ఆర్థిక మంత్రి రోశయ్య గారు నిధులు ఇవ్వరు. కాని మిగతా మతస్తులకు ఇస్తారు. ..... ఈ రోజున ఎండోమెంటు శాఖలో పని చేస్తున్న వివిధ దేవాలయాలలోని పూజారులు, అర్చకులు, ఉద్యోగులకు సరియైన జీతాలు రాని పరిస్థితులో వాళ్లు ఆయా దేవాలయాలకున్న ఆస్తిపాస్తుల ద్వారా వచ్చే ఆదాయం నుంచి మాత్రమే జీతాలు పొందేపరిస్థితి ఉన్నది.

మిస్టర్ స్పీకర్ః కంక్లూడ్ చేయండి .....

శ్రీ జి.కిషన్ రెడ్డిః సార్, చివరిగా నేను చెప్పేదేమంటే దేవాలయ పాలకమండలులకు చాలా ప్రాధాన్యమున్నది. దేవాలయ పాలక మండళ్లను రాజకీయ పునరావాస కేంద్రాలుగా చేయకూడదు. ఈ రోజున దేవాలయ పాలకమండళ్లలో దైవం పట్ల విశ్వాసం, భక్తి భావన, ఆధ్యాత్మిక భావాలు సేవా భావన లేని వారిని నియమించకూడదు. అలాంటి వారిని నియమించడం వలన దేవస్థానాలలో పవిత్రత పోతుంది. దేవుడి కోసం పని చేస్తున్న మతాధిపతులు, పీఠాధిపతులు అలాంటి వాళ్లను మాత్రమే పాలకు మండళ్లలో నియమించాలి. ఈ రోజున టిటిడి బోర్డు సభ్యులు దేవుని సేవకు కాకుండా టిటిడి సభ్యత్వాన్ని అడ్డు పెట్టుకొని తమ సొంత వ్యాపారాలను, తమ సొంత పలుకుబడిని పెంచుకోవడానికే కృషి చేస్తున్నారు తప్ప దేవుని సేవ కోసమో, లేక భక్తుల సౌకర్యాల కోసమో దేవస్థానం పవిత్రత కోసం ఏమాత్రంపని చేయడం లేదు. అందుకే బోర్డు సభ్యులుగా అంకితభావం, దైవ సేవ, ఆధ్యాత్మిక భావనలున్న వారిని మాత్రమే నియమించాల్సిన అవసరమున్నది.

మిస్టర్ స్పీకర్ః కిషన్ రెడ్డి గారూ, ఇప్పటికే చాలాసేపు మాట్లాడారు. ప్లీజ్ కంక్లూడ్ ....

శ్రీ జి.కిషన్ రెడ్డిః అయిపోయింది అధ్యక్షా .... ఇక చివరిగా నా డిమాండ్ ఏమిటో చెప్పి ముగిస్తాను..... నేను సీబీఐ ఎంక్వయిరీ వేయమని కోరడం లేదు. ఎందుకంటే ప్రభుత్వం ఇప్పటికే చాలా వాటికి సీబీఐ ఎంక్వయిరీకి ఆదేశించింది. అందుకే నిజంగా మీకు టిటిడి వ్యవస్థ బాగుపడాలని వుంటే మంచి వారితో ఒక హౌస్ కమిటీని వేయండి. ఆ హౌస్ కమిటీ ద్వారా కచ్చితంగా మనం మంచి సలహాలూ, సూచనలూ ఇద్దాం. టిటిడిని అనేక విషయాలలో ప్రక్షాళన చేయడానికి, ప్రజల్లో ఒక కాన్ఫిడెన్స్ క్రియేట్ చేయడానికి ప్రభుత్వం ఏమాత్రం భేషజాలకు వెళ్లకుండా చిత్తశుద్ధితో ముందుకొచ్చి హౌస్ కమిటీ వేయాలని నేను డిమాండ్ చేస్తున్నాను.

శ్రీ కె.రోశయ్యః అధ్యక్షా, కిషన్ రెడ్డి గారికి సమాచారం కోసం ఈ విషయం తెలియజేస్తున్నాను. కిషన్ రెడ్డి గారు మాట్లాడుతూ హైందవ సమాజం కోసం, పవిత్ర స్థలాల కోసం ఏమాత్రం సదుపాయాలు కల్పించటం లేదన్నారు. హిమాలయ పర్వతాలలో వున్న కైలాస మానస సరోవర యాత్రికులకు సహాయం చేయటానికి ఈ సంవత్సర బడ్జెట్‌లో ప్రకటించాం. ఈ సంవత్సరం నుంచే అది మొదలైంది.

మిస్టర్ స్పీకర్ః కిషన్ రెడ్డి గారూ, లాస్ట్ టైం మీరు ఈ విధంగా ఒక సజెషన్ ఇచ్చారు. మీ సజెషన్‌కు ముఖ్యమంత్రిగారు సానుకూలంగా స్పందించి చేశారు .....

శ్రీ జూలకంటి రంగారెడ్డిః అధ్యక్షా, ఈ రోజు ఎంతో ప్రసిద్ధి గాంచిన, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో కూడా గుర్తిపు పొందిన టిటిడిలో జరిగిన అక్రమాలు, అవినీతి, దొంగతనాలు, ఆస్తిపాస్తులు మొదలైన విషయాలపై మనం చర్చించుకుంటున్నాం. పవిత్రమైన ఈ సభలో మనం అనేక విషయాలపైన ఏ విధంగా మాట్లాడుకుంటున్నామో మనం చూస్తునే ఉన్నాం. ఇప్పుడు టిటిడి విషయాలపైన కూడా మనం హద్దులు దాటి కొంచెం ఎక్స్‌ట్రాగా మాట్లాడడం జరుగుతున్నది కాబట్టి ఆ ఏడుకొండల స్వామి క్షమించడని అర్థం చేసుకుంటే మంచిది. ముఖ్యంగా టిటిడికి అనుబంధంగా వున్న 28 దేవాలయాలలో ఒకటైన కోదండరామస్వామి దేవాలయంలో వెంకటరమణ దీక్షితులు గారు 300 గ్రాముల బంగారు ఆభరణాలను కుదువపెట్టి రు. 8 లక్షలు తీసుకున్నట్లుగా విజిలెన్స్ వారు చెప్పారు. విజిలెన్స్ వారు ఏం చెప్పారంటే మంచైనా, చెడైనా ఆ కోదండరాముడే తనతో చేయించినట్లుగా దీక్షితులు గారు చెప్పారట ! ఇది ఎంతవరకు నిజమో ఆలోచించాల్సిన అవసరమున్నది. అదేవిధంగా టిటిడికి సంవత్సరానికి రు. 1300 కోట్లు నుంచి రు. 1500 కోట్లు వరకు ఆదాయం వస్తున్నది. ప్రతి రోజూ సగటున 70 వేల మంది భక్తులు రావడం జరుగుతున్నది.

మ. 2.30

రూ. 50వేల కోట్లకు సంబంధించిన ఆస్తి ఇది. దీన్ని కాపాడే విషయంలో ప్రభుత్వానికి ప్రధానమైన ఒక బాధ్యతనేది ఉంటుంది. దేవున్ని తయారు చేసుకుంటున్నది మనమే . దేవునికి సొమ్ములు పెట్టినా, డబ్బులు పెట్టినా, నగలు పెట్టినా , ఇంకా ఏమి పెట్టినా విశ్వాసంతో, నమ్మకంతో, కోట్లాది మంది భక్తులు వీటిని కానుకల రూపంలో అందించడం జరుగుతోంది. అక్కడ వున్న సొమ్ములన్నీ దేవునివే. పెట్టేది మనమే, తినేది మనమే . కాబట్టి సక్రమమైన పద్ధతిలో దాన్ని నడిపించవలసిన బాధ్యత వున్నదో లేదో ఆలోచన చేయవలసిన అవసరం వుంది. దేవునికి మనం సేవ చేయవలసిన అవసరం లేదు, దేవునికి సేవ చేసేంత పెద్ద వాళ్లం కాదు మనం . ఆ దేవుడే మనకు సేవ చేస్తున్నాడు, ఆయనే మనల్ని ఈ ప్రకృతిలో పుట్టించాడు. మీరేమి పాపాలు చేయకుండా, మోసాలు చేయకుండా, ఎవరి సొమ్ము తినకుండా, నా సొమ్ము తినకుండా , మీరు నలుగురికి సేవ చేయండని దేవుడు చెబుతున్నాడు. అయితే ఆ దేవునికి దండం పెట్టి అనేక పాపాలు, అక్రమాలు చేస్తున్నారు. కాబట్టి దేవుని పేరు చెప్పి మనం మోసాలు చేయడం, టక్కరి చేయడం తప్పు , ఆ నోరులేని దేవున్ని నోరుగొట్టి ఎందుకు ఈవిధంగా చేస్తున్నారన్నది ఆలోచించాలి. ఆ నోరులేని దేవుని పేరు చెప్పి, దండం పెట్టి ఆయన సొమ్ములు ఆరగించడం జరుగుతోంది. అందుకే దీన్ని ప్రజలు, విశ్వాసం వున్న భక్తులు క్షమించరు.

(అధికార పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

దేవుడు మాకు ఒకటే చెప్పాడు . మీపనేదో మీరు చేసుకోండయ్యా, ఊర్కే నాచుట్టూ తిరగవలసిన పని లేదనిచెప్పాడు, మేము అదే పని చేస్తున్నాం . కాబట్టి విశ్వాసంతో వెళ్లే భక్తులు క్షమించే పరిస్థితి ఉండదు. నమ్మకంతో, విశ్వాసంతో భక్తులు వెళ్లి డబ్బులు, నగలు, కిరీటాలు, సొమ్ములు దేవుడికి పెడుతున్నారు. వారి విశ్వాసం దెబ్బతినకుండా, వారి మనసులు గాయపడకుండా , దాని పవిత్రను కాపాడవలసిన బాధ్యత టిటిడి

పాలకవర్గంపై, ప్రభుత్వంపై వుంది. రాజకీయ జోక్యం ఎక్కువగా ఉండడం వల్ల, తరచుగా పాలక మండలిని మార్చడం వల్ల ఈ విధంగా జరుగుతోంది. ఇంతకు ముందు అనేకమంది సభ్యులు చెప్పారు, రాజకీయాలకు అతీతంగా వున్న వాళ్లు ఛైర్మన్‌గా, డైరెక్టర్లుగా ఉంటే ఇక్కడ ఎలాంటి పొరపాట్లు జరగకుండా వుంటాయని అనేక మంది పెద్దలు, పండితులు చెప్పారు. దాని గురించి మనం ఆలోచించకుండా రాజకీయాలకు దాన్ని ప్రభుత్వాలు వాడుకోవడం జరుగుతోంది. దాని వల్ల అనేక సమస్యలు రావడం జరుగుతోంది. సార్, టిటిడి అంత అందంగా వుండడానికి, కోట్ల రూపాయల ఆదాయం రావడానికి కారణం అక్కడ పని చేస్తున్న అర్చకులు, అక్కడ పని చేస్తున్న ఉద్యోగులే. కానీ ఆ అర్చకుల పొట్ట కొడుతున్నారు, ఆ ఉద్యోగుల పొట్టగొట్టి కోట్ల రూపాయలు కూడగట్టి ఎవరికో దొంగలకు కట్టబెట్టడం జరుగుతోంది. 24 గంటలు కష్టపడి పని చేస్తూ ఆ అందమైన కొండను కాపాడుతున్న, ఆ దేవుని చుట్టూ వుండి పని చేస్తున్న ఆ కష్ట జీవుల విషయంలో, శ్రమ పడుతున్న వారి విషయంలో, అర్చకులు, ఉద్యోగుల విషయంలో ఎందుకు శ్రద్ధ తీసుకోరు? ఈనాడు టిటిడిలో కాంట్రాక్ట్ బేసిస్ మీద 8వేల మంది పని చేస్తున్నారు. వాళ్లకు నెలకు రూ. 2వేల జీతం ఇచ్చే పరిస్థితి కూడా లేదు. గుండు కొట్టించుకునే వారి దగ్గర నుంచి పది రూపాయలు వసూలు చేస్తున్నారు. అయితే ఆ గుండు కొట్టే వారికి కూడా నేడు మీరు గుండు కొడుతున్నారు. వాళ్లు అనేక మంది నేడు తిండి లేక అవస్థలు పడు తున్న పరిస్థితి వుంది. ఈరోజు అర్చకులుగా వున్న వారు దొంగతనం చేశారంటే – అయ్యా, పిల్లలు పెద్దవాళ్లు అయ్యారు, వాళ్లను చదివించలేకపోతున్నాను, పిల్లలకు పెళ్లిళ్లు చేయలేకపోతున్నామని తప్పు చేసిన అర్చకుడు చెప్పడం జరిగింది. ఇన్ని వేల కోట్లను కూడబెట్టామన్నది కాదు, ఆ అన్ని వేల కోట్లను కూడబెట్టడానికి ఎవరైతే శ్రమ పడుతున్నారో వారి సమస్యలు మీరు పట్టించుకోండి . వారికి కనీస వేతనాలు ఇవ్వండి. వాళ్ల బతుకుల గురించి కూడా ఆలోచన చేయాలి. ఈరోజు పశువులను ప్రత్యేకంగా సాకడానికి మీరు సంవత్సరానికి రూ. 30కోట్లు ఖర్చుపెడుతున్నారు. కనీసం రూ. 10కోట్లు ఖర్చు పెట్టండి మనుష్యుల కోసం . పశువుల మీద వున్న శ్రద్ధ మనుష్యుల మీద వుండదా? అన్ని వేల మందికి రూ. 10కోట్లు ఖర్చు పెట్టలేరా? అక్కడ పని చేస్తున్న వారి విషయంలో మీరు సరిగా బాధ్యత వహించడం లేదు. పాలకవర్గం వాళ్లు తమకు ఇష్టంవచ్చినట్లుగా డబ్బులు ఖర్చు పెట్టుకుంటున్నారు. కష్టపడే వారికి మాత్రం తగిన ప్రాధాన్యత లేకపోవడం వల్లే ఈ సమస్యలన్నీ వస్తున్నాయి. ప్రభుత్వాలు మాత్రం మా పొరపాటు ఏమీ లేదు, మేమంతా బాగా చేస్తున్నామన్నది కాకుండా , దాని పవిత్రను కాపాడడానికి కావలసిన చర్యలు తీసుకోండి. దేవాదాయశాఖమంత్రిగారు పెద్దమనిషి , అను భవం వున్న వారు కాబట్టే వారిని కోరుతున్నాను, మీరు ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకోండి. ఈ దేవాలయంతో బా టుగా రాష్ట్రంలో ఇంకా కొన్ని ప్రధాన దేవాలయాలున్నాయి, యాదగిరిగుట్ట, వేములవాడ, కనకదుర్గమ్మ, సింహాద్రి అప్పన్న దేవాలయాలున్నాయి. అనేక చోట్ల అవకతవకలు జరుగుతున్నాయి. మొత్తం ప్రధానమైన దేవాలయాలన్నింటి మీద ఒక హౌస్ కమిటీ వేయండి. హౌస్ కమిటీ వేయడం వల్ల మీ గౌరవం పెరుగుతుందే తప్ప మరొకటి కాదు. సమగ్ర సమాచారం రావాలంటే హౌస్ కమిటీ వేయండి. టిటిడికి సంబంధించిన పాల కవర్గాన్ని వెంటనే రద్దు చేయండి. మొత్తం టిటిడి వ్యవహారాన్ని అధ్యయనం చేసి ఒక నివేదికను సమర్పించడా నికి సభాసంఘం వేయాలి. రాజకీయ జోక్యం లేకుండా చూడాలి. అక్కడ నిత్యం పనిచేస్తున్న ఉద్యోగుల సంక్షేమం కోసం చర్యలు తీసుకోండి. భక్తుల వసతికి ప్రాధాన్యతను ఇచ్చి, వసతి గృహాలు, వైద్యం, ప్రశాంత వాతావరణం కల్పించాలి. రాష్ట్రంలో ఎక్కడా అమ్ముడుబోనంత మద్యం తిరుపతిలో అమ్ముడుబోతోంది, అవి ధంగా తాగుతున్నారు. తాగుబోతులందరూ కూడా – వేరే అని కాదు సార్ – రాష్ట్రంలో మొత్తం ఎక్కడా లేనంత ఆదాయం తిరుపతిలో వస్తోంది. కాబట్టి ఇది కూడా ఆలోచించాలి. దాన్ని పవిత్రమైన స్థలంగా చూడాలా లేక అపవిత్రంగా వుండాలా అన్నది ఆలోచించాలి. ఈ రకమైన చర్యలు తీసుకుని, హౌస్ కమిటీ వేయాలని నేను డిమాండ్ చేస్తున్నాను.

MR. SPEAKER : Rangareddy garu, Tirupati is different from Tirumala.

డాక్టర్ యన్. జయప్రకాశ్ నారాయణ్ : అధ్యక్షా, నేను కేవలం నాలుగు సూచనలకు మాత్రమే పరిమితం అవుతున్నాను వివరాలలోకి వెళ్లకుండా. ఇటీవలి సంఘటనలు చాలా మందిలో సందేహాలు కలిగించాయి. నమ్మకం, విశ్వాసం సడలే ప్రమాదం వుంది. అయితే గోరంతలు కొండంతలు చేయకుండా వెంటనే ఈ విశ్వాసాన్ని పునరుద్ధరించండి. అవకతవకలు వున్న మాట వాస్తవం . కానీ భయంకరమైన దోపిడీ వుందని నేను అనుకోవడం లేదు. నేను ప్రభుత్వాన్ని కోరేదేమంటే – ఈ ఆభరణాలన్నీ ఏ మేరకున్నాయనే నమ్మకాన్ని పునరుద్ధరించడం కోసం దేశంలోనే ప్రసిద్ధులైన RBI appraisers, International Gemology Institution నుంచి నిపుణులు, Reputed jewelers యొక్క నిపుణులు – వీరందరితో ఒక కమిటీ వేసి, వెంటనే వెరిఫై చేయించి, వాస్తవాలు బయటపెట్టి ప్రజలలో నమ్మకాన్ని పునరుద్ధరించండి, భయాందోళలను తొలగించండి. ఒకవేళ ఎవరైనా తప్పులు చేసినట్లు వెల్లడైతే నిర్దాక్షిణ్యంగా శిక్షించండి. మొన్ననే నేను విన్నాను. శ్రీకృష్ణదేవరాయలు ఎన్నో సందర్భాలలో దైవ దర్శనం చేసుకుని, ఆభరణాలను ఇచ్చి, కొందరు అక్కడ దోపిడీ చేశారని తెలిస్తే వాళ్ల తలలు తీయించాడట . నేడు తలలు తీయించలేకపోయినా కఠినమైన శిక్షలు కావాలి. ఇంతకు ముందు పెద్దలు చిరంజీవి గారు చెప్పారు, ఆనాటి వ్యాల్యూను అప్రైజ్ చేస్తున్నారని చెప్పారు. అలాగా కుండా కరెంటు వ్యాల్యూను అప్రైజ్ చేయడానికి శాశ్వత యంత్రాంగాన్ని ఏర్పాటు చేయండి. దీనికి ప్రస్తుతం వున్న in-house యంత్రాంగం పనికి రాదు. పాపం, వాళ్లు చాలా ఒత్తిడిలో వుండి తమ పనులు చేస్తుంటారు. కాబట్టి నేను ఇంతకు ముందు చెప్పిన బయటి నిపుణులతో ఒక శాశ్వత యంత్రాంగాన్ని ఏర్పాటు చేయండి. కేవలం ఆభరాణాలు, ఆస్తులను పరిరక్షించడం, వాటి విలువను కాపాడడం, అప్రైజ్ చేయడం వీరి పనిగా వుండాలి. గతంలో 1996 వరకున్న మిరాశీదార్లు ఏమి చేసేవారంటే, వీళ్లు సంవత్సరానికి ఒకసారి ఛార్జ్‌ను తర్వాతి మిరాశిదారునికి హ్యాండోవర్ చేసే వారు. "జాడితి" అనేది ఉండేది బ్రహ్మోత్సవం నాడు . ఆనాడు మొత్తం ఆభరణాలను లెక్కగట్టి తర్వాతి మిరాశిదారునికి ఛార్జ్ ఇచ్చేవారు. ఇప్పుడు అలాంటిది లేదు. అందుచేత సంవత్సరానికి ఒకసారి " మూల విరాట్ "ను దర్శించుకునే ఏర్పాటు చేయండి, ఆభరాణాలన్నీ తీసి జాగ్రత్తగా ఆడిటింగ్ చేయండి. ఒకటి – పర్మనెంట్ సెక్యూరిటీ మ్యూజియం ఒక దానిని ఏర్పాటు చేసి రొటేషన్ బేసిస్ మీద ఈ ఆభరాణాలను ప్రదర్శించండి. రెండు – భగవంతుడు భక్తులందరికీ దేవుడు కానీ విఐపి లకు కాదు . మూడు – డిస్క్రిషనరీ కోటా తీసేయండి. దేవాలయంలో కొందరు పలుకుబడి వున్నవారు ఆ కోటాను పొందుతున్నట్లుగా మహాప్రచారం . ఈరోజు బ్లాక్ మార్కెట్లో 1+3 అమ్ముడు పోతోందనే మాట విన్నాను. ఇదేమి భాష అని అడిగితే అప్పుడు నాకు చెప్పారు.

మ 2.40

అధ్యక్షా, టిక్కెట్టు వంద రూపాయలు రేటు అయితే మూడు వందల రూపాయల బ్లాకు అని చెప్పి సినిమా హాళ్లలోలాగా. ఇన్‌స్టాంట్ దర్శనం అంటే 30 వేల నుండి 40 వేల రూపాయల దాకా వుంటుంది కొన్ని సందర్భాలలో. శేషవస్త్రాన్ని కేవలం 5గురికి మాత్రమే దేశంలో ఇవ్వాలి. రాష్ట్రపతి, ఉప రాష్ట్రపతి, ప్రధాన మంత్రి, గవర్నర్, ముఖ్యమంత్రి, కానీ ఇవాళ ఎవరికి పలుకుబడి వుంటే వారికి ఇచ్చేస్తున్నారు. కాబట్టి discretionary quotaలు తీసివేసి అన్‌లిమిటెడ్ పెయిడ్ టిక్కెట్స్ పెట్టండి. పారలల్ లైన్ పెట్టి మెయిన్ గేటు దగ్గర పెయిడ్ టిక్కెట్స్ వాళ్లు జాయిన్ అయ్యే ఏర్పాటు చేయండి. అడ్వాన్స్ బుకింగ్ లేకుండా చేయండి. ఆనాడు ఎవరైతే పెయిడ్ టిక్కెట్స్‌లో వుంటే వాళ్లు వెళ్లే ఏర్పాటు చేయండి.

మిస్టర్ స్పీకర్ ః పూర్తి చేయండి

డా. జయప్రకాష్ నారాయణ ః అధ్యక్షా, నేను సూచనలకే పరిమితం అవుతాను. ఒక్క నిమిషం ఓపిక పట్టండి. ఫ్రీ కాటేజెస్ విషయంలో శ్రద్ధ తీసుకోండి. విఐపి కాటేజెస్ పట్టించుకుంటాము గానీ ఫ్రీ కాటేజెస్ గురించి పట్టించుకోవడం లేదు. మూడవది టిటిడి ఛార్టర్‌ను ఉల్లంఘిస్తున్నాము. ఈ చట్టం చేసింది కేవలం ఆలయాల నిర్వహణ కోసం, ధర్మ ప్రచారం కోసం. కానీ విఐపి కాటేజెస్, బాలాజీ భవన్, arbitrary donations. ఉదాః– తుమ్మలగుంట అనే గ్రామంలో తిరుపతి రూరల్ మండలంలో చిన్న వెంకటేశ్వర స్వామి దేవాలయానికి 3 కోట్ల రూపాయలు ఇచ్చారు, ఎందుకో, ఏమిటో దేవుడికే అర్థం కావాలి arbitrary donation. టి.వి. ఛానల్ గురించి పెద్దలు చిరంజీవి గారు చెప్పారు. '' ఓం నమో వేంకటేశాయ '' అనే ప్రోగ్రాంకి 15 కోట్ల రూపాయలు మంజూరు చేసి, తొలి విడతగా 3 కోట్ల రూపాయలు శాంక్షన్ చేసి, 85 లక్షల రూపాయలు ఖర్చు పెట్టి, అధ్వాన్నంగా వుందని దానిని రద్దు చేశారు. భగవంతుడి సేవ కోసమని దేశంలో మహోన్నతులు ఎందరో చాలా ఉచితంగా, సంతోషంగా వచ్చి చేశారు, మంచిది. కోట్లు ఖర్చు పెట్టి తగలపెట్టడం దారుణం. ఇన్‌కం ట్యాక్స్ ఎగ్జెంప్షన్ కూడా కండిషనల్‌గా వుంది. ఇలాగే కొనసాగితే పోయే ప్రమాదం వుంది. ప్రాజెక్టు పేరుతో 2 వేల కోట్ల రూపాయలు ఖర్చు పెడుతున్నారు. దానిలో చాలా ఈ ధార్మిక సంబంధమైనటువంటివి కాకుండా ఇతర యాక్టివిటీస్ వున్నాయి. చివరి అంశం. టిటిడి బోర్డును వెల్ఫేర్ డిపార్టుమెంట్ Article 25-2(A) క్రింద ఒక చట్టాన్ని దేవాలయాల మీద ఏ మేరకు చేయవచ్చు అంటే 'restricting the economic, financial political or other secular activity'. రెండవది - 'Social Welfare and Reform and to re-open Temples to all Castes'. అంతేకానీ మత సంబంధమైన వ్యవహారాల కోసం కాదు. దీనిని పూర్తిగా రాజకీయాలకు అతీతంగా ప్రభుత్వం చేసి పూర్తిగా తగ్గించాలి. బ్రిటన్‌లో Churches' of Englandకు బ్రిటీష్ మహారాణి నోషనల్‌గా అధిపతి ఈవేళ కూడా. కానీ ఆమె ఏమీ జోక్యం చేసుకోదు. అక్కడ Churches' of Englandకు ఆమెను అధిపతిగా నియమించినా ఏ మాత్రం కూడా దానిలో ప్రభుత్వ ప్రమేయం లేకుండా జాగ్రత్తపడతారు. అందుచేత మన ఎండోమెంట్ చట్టంలో పీఠాధిపతులతో, కొందరు పెద్దలతో, రిటైరైనటువంటి, నైపుణ్యం వున్నటువంటి వారితో ఒక ధార్మిక మండలి ఏర్పాటు కోసమని చెప్పి ఒక ప్రొవిజన్ వుంది. పీఠాధిపతులు ముఖ్యంగా శృంగేరి స్వామి లాంటి వారితో మీరు ఒక ...కొలేజం... ఏర్పాటు చేయండి. ఏర్పాటు చేసి వారితో మీరు టిటిడి బోర్డులాగా చేయించండి. దానిలో ఎక్స్–అఫీసియో మెంబర్ లేకుండా చేయండి. ఇది పదవి ద్వారా వచ్చేది కాదు. కేవలం ధర్మ సంస్థకు, ధార్మికమైన ఆలోచనలు వున్న వారు మాత్రమే రావాలి. వారితో ఏర్పాటు చేసి ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌కు పూర్తి బాధ్యతలు, అధికారాన్ని ఇవ్వండి. ముఖ్యంగా టెంపుల్ నిర్వహణలో గానీ, రిసెప్షన్‌లో గానీ జోక్యం లేకుండా చూడండి. రిసెప్షన్‌లో బాగా ఎక్కువ అవకతవకలు వున్నాయి. అవి చేసినట్లయితే దేవాలయ పవిత్రతను కాపాడవచ్చు, భక్తుల నమ్మకాన్ని మళ్లీ పెంచవచ్చు మనకు మత సంబంధమైన విషయాలలో జోక్యం లేకుండా. నిజంగా, నిజాయితీగా చట్టం, రాజ్యాంగం వీటిని పాటించే అవకాశం వుంటుంది, ఆ పని చేయవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

(అంతరాయం )

( టిటిడి అంశానికి సంబంధించి మాట్లాడేందుకు అవకాశం ఇవ్వవలసిందిగా శ్రీ గాలి ముద్దు కృష్ణమ నాయుడు సభకు అంతరాయం కలుగజేయసాగారు )

మిస్టర్ స్పీకర్ : మీ పార్టీకి అయిపోయింది. No,no please Naidu garu, please. I will give you opportunity for clarifications. Both Parties – Congress and TDP have taken only 20 Minutes each. Please.

శ్రీ గాదె వెంకట రెడ్డి : స్పీకర్ సర్, వెంకటేశ్వర స్వామి దేవాలయం చాలా ప్రపంచ ప్రఖ్యాతిగాంచినది. ఈ స్వామి వారికి కలియుగ ఆరాధ్య దైవం అనే పేరు కూడా వుంది. త్రేతా యుగంలో, ద్వాపర యుగంలో రాముడు..

( తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి నవ్వులు )

ఏంది నవ్వుతున్నారయ్యా? అందువల్ల ఈ కాలంలో కలియుగంలో మనకు ప్రత్యక్షంగా కనిపించే దేవుడు వెంకటేశ్వర స్వామి అని చెప్పక తప్పదు. చాలా కాలం నుండి పల్లవులు, చోళులు, కృష్ణదేవరాయలు వీళ్లందరూ కూడా అనేక రకాలైనటువంటి ఆభరణాలు ఇచ్చారు, పోషించారనే విషయం కూడా మనం ఆలోచించుకోవలసిన అవసరం వుందని చెప్పి మనవిచేస్తున్నాను. ఏది ఏమైనా ఒక్కటి మాత్రం నేను మనవిచేస్తున్నాను. కోదండరామ స్వామి దేవాలయంలో జరిగిన సంఘటనను దృష్టిలో పెట్టుకొని తిరుమల తిరుపతి దేవస్థానంలో అంతా అరాచకం జరిగిందని అందరూ చెప్పే మాట న్యాయం కాదు, ధర్మం కాదని మనవిచేస్తున్నాను. తిరుమలలో ఎక్కడా అన్యాయం, అక్రమం జరగలేదు. కానీ ఎక్కడ జరిగిందంటే ఇప్పుడు కోదండరామస్వామి ఆలయంలో వున్న అర్చకులు రమణ దీక్షితులు గారు ఆభరణాలను తాకట్టు పెట్టి 8 లక్షల రూపాయలు అప్పు తీసుకున్నాడు కాబట్టి ఇది బయటకు వచ్చిందనే మాట మీకు మనవి చేస్తున్నాను. అందుకనే ప్రభుత్వం గానీ, తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు గానీ అందరూ కూడా వెంటనే స్పందించారు. 406 అంటే Criminal Breach of Trust, 409 అంటే Criminal Mis-appropriation, 381 సెక్షన్స్ క్రింద కేసు నమోదు చేసి వారిని రిమాండ్‌కు పంపించడం జరిగిందనే మాట కూడా మనవి చేస్తున్నాను. రెండవదేమంటే ఈ ఆస్తులు ఎవరైతే తాకట్టు పెట్టుకున్నారో వారిని కూడా రిమాండ్‌కు పంపించి శిక్షిస్తున్నాము. ఈ ప్రభుత్వం గానీ, టిటిడి గానీ ఎవరైతే పెద్దవారైనా, చిన్నవారైనా తప్పు చేస్తే సహించి ఊరుకునే ప్రశ్న లేదని కూడా మీకు ఈ సందర్భంగా మనవి చేయాలని అనుకుంటున్నాను, తప్పక చర్యలు తీసుకుంటాము. దీనిలో వెనుక ఎవరున్నారు, ముందు వున్నారా, లేకపోతే ఎవరైనా ఏమైనా చేస్తున్నారు అంటే ముఖ్యమంత్రి గారు వుండగా, నేను దేవాదాయ శాఖ మంత్రిగా వుండగా అది జరిగే పనికాదు. ఆ విషయాన్ని దృష్టిలో పెట్టుకోవలసిన అవసరం వుంది.

( మీరు వుండగానే జరిగిందని అంటూ తెలుగుదేశం పార్టీ శాసన సభ్యుల నుండి అంతరాయం )

ఏమి జరిగిందయ్యా చెపుతాను వుండు, తొందర పడతావే? ఎవరో అర్చకుడు నగలు తాకట్టు పెట్టి అప్పు తీసుకున్నాడు, ఇది మంత్రిగారికి సంబంధం అంటావా, టిటిడి వారికి సంబంధం అంటావా లేకపోతే ముఖ్యమంత్రి గారికి సంబంధం వుందని అంటారా? ఈ విషయం గురించి అంత తొందరగా ఆలోచించడం మంచిది కాదు. కానీ ఒక్కటి మాత్రం మనవి చేస్తున్నాను. పేపర్ల ద్వారా గానీ, మనం మాట్లాడే మాటల వల్ల గానీ ప్రజలలో వెంకటేశ్వర స్వామి మీద ఒక రకమైనటువంటి భక్తి సన్నగిల్లే విధంగా మనం మాట్లాడుతున్నాము, మంచిది కాదు. వెంకటేశ్వర స్వామిని భక్తి శ్రద్ధలతో పూజించవలసినటువంటి అవసరం ఈ హౌస్‌లో అందరికీ వుంది. అందువల్ల వెంకటేశ్వర స్వామి దేవాలయం మీద, వెంకటేశ్వర స్వామి మీద భక్తి సన్నగిల్లే విధంగా మాట్లాడడం గానీ, చేయడం గానీ ఎంతవరకూ సమంజసమో మీరు ఆలోచన చేయవలసిన అవసరం వుంది. అర్చకుల విషయంలో గానీ, దేవాలయ ఆస్తుల పరిరక్షణ గానీ, దేవాలయం బాగా వుండాలనే పరిస్థితులు కానివ్వండి, అర్చకులు, అందులో పనిచేసే అధికారులు చాలా ప్రధాన భూమిక పోషిస్తున్నారు. వెంకటేశ్వర స్వామి వారి దేవాల

యానికి సంబంధించి 1996లో మిరాసీదారుల వ్యవస్థ పోయినప్పుడు సంభావనా అర్చకులుగా ఈ దీక్షితులు గారి తండ్రి గారు, అమ్మగారు పనిచేశారు. అర్చకుల జీతాలకు సంబంధించి ఒక విషయాన్ని మనవి చేయాలను కుంటున్నాను. 3వేల రూపాయల నుండి జీతాన్ని ఈనాడు 10 వేల రూపాయలు చేశాము. అంతేకాదు, అర్చ కుల వెల్ఫేర్ ఫండ్‌కు సంబంధించి కూడా 75 కోట్ల రూపాయల విలువైన ఫండ్ వుంది. అర్చకులు అవస్థలలో వున్నప్పుడు, కూతుళ్లకు, కొడుకులకు పెండ్లిళ్లు చేసుకోవాలనుకున్నప్పుడు, అలాగే విద్యా సౌకర్యాలు కలుగజే యాలన్నా, గృహాలు కట్టుకోవాలన్నా లోన్ కావాలంటే ఇవన్నీ అర్చకుల వెల్ఫేర్ ఫండ్ నుండి చేస్తున్నామనే మాట మీకు మనవి చేస్తున్నాను. అర్చకుల వెల్ఫేర్ ఫండ్ యొక్క బాగోగులు చూడడానికి గాను 2004వ సంవత్స రంలో ముఖ్యమంత్రి గారు మ్యానిఫెస్టోను కూడా పెట్టడం జరిగింది. ఏదైతే మ్యానిఫెస్టోలో అర్చకుల బాగోగు లను చేయాలని కోరుకున్నామో, అదే విధంగా అర్చకులకు సంబంధించినంత వరకూ అన్ని సౌకర్యాలను కలుగజే యాలనే ఆలోచనతో ముఖ్యమంత్రి గారు వున్నారని మనవి చేస్తున్నాను. అర్చకుల యొక్క బాగోగులు, వెల్ఫేర్ ఈ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మీకందరికీ మనవి చేస్తున్నాను.

మ.2.50

అధ్యక్షా, సెపరేట్‌గా చల్లా కొండయ్య గారి కమీషన్‌ను ఆధారం చేసుకొని టి.టి.డికి చట్ట రీత్యా రుపకల్పన చేశామని మనవిచేస్తున్నాను. 1987 చట్ట ప్రకారం ... చాప్టర్ 14లో ఉంది. సెక్షన్ 95 మొదలుకొని సెక్షన్ 112 వరకూ ఈ కార్యక్రమాలున్నాయని తెలుపుతున్నాను. ప్రభుత్వానికి కూడా కొన్ని అధికారాలు ఉన్నాయనే విషయాన్ని జ్ఞాపకం చేస్తున్నాను. దేని పైనైనా రెవ్యూ, రివిజన్ చేయడానికి ప్రభుత్వానికి చట్టపరంగా అధికారాలున్నాయని మనవి చేస్తున్నాను.

ఇక ట్రస్ట్ బోర్డ్ విషయం గురించి ప్రస్తావించారు. పేపర్‌లో వచ్చిన దానిని ఆధారం చేసుకొని ఒకరిద్దరు వచ్చి, ట్రస్ట్ బోర్డు బాగాలేదు, ట్రస్ట్ బోర్డ్ సరిగ్గా పని చేయడం లేదు, ట్రస్ బోర్డు అవినీతికి పాల్పడుతుంది, ట్రస్ట్ బోర్డ్ సభ్యులు అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారు అని అన్నారు. అది న్యాయబద్ధంగా లేదని మనవి చేస్తున్నాను. ట్రస్ట్ బోర్డ్‌కి సంబంధించి నేను ఎవరినీ సమర్థించలేదు. ట్రస్ట్ బోర్డ్ సభ్యుల గురించి కొంత మంది మాట్లాడారు. ఆ విషయాన్ని క్షుణ్ణంగా పరిశీలించి విచారణ జరిపించడానికి ప్రయత్నం చేస్తాము. పాలక మండలిని ఎందుకు రద్దు చేయాలి అన్న విషయాన్ని మనము ఆలోచించుకోవాలి. ప్రస్తుత పరిస్థితిలో పాలకమండలిని రద్దు చేయడం కుదరదని తెలుపుతున్నాను. ఏదైనా అనుమానం ఉండి, allegations ఉంటే ప్రక్షాళన చేయాలి. Allegations లేనప్పుడు మనం దీని గురించి ఆలోచించవలసిన అవసరం లేదు. ప్రధానంగా అందరూ, హౌస్ కమిటీ వేయాలని మాట్లాడారు. ఎందుకండీ హౌస్‌కమిటీ? శేషాద్రి డాలర్ విషయం వచ్చింది. సుప్రీం కోర్టు రిటైర్డ్ జడ్జితో ఒక కమిటీని వేశారు. అదే విధంగా ప్రభుత్వం కూడా డిపార్ట్‌మెంటల్ కమిటీ వేసి ఎంక్వయిరీ చేయమని చెప్పడం జరిగింది. 2000 సంవత్సరం జనవరిలో జస్టిస్ జగన్నాథరావు గారి కమీషన్ వే యడం జరిగింది. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఏవైతే బయటకి వచ్చాయో, వాటిని గురించి డిపార్ట్‌మెంటల్ కమిటీ వేయడం జరిగింది. శేషాద్రి డాలర్ కుంభకోణానికి సంబంధించి రెండు కమిటీలు ఉన్నాయి. మేము ఏ విధమైన చర్య తీసుకోవాలి, ఏ విధమైన చర్యను తీసుకోబోతున్నామనే అంశాలు వారిచ్చే రిపోర్ట్ ఆధారంగా ఉంటుంది. రమణ కుమార్ నివేదిక అంటున్నారు. దాని మీద చర్యలు తీసుకున్నాము. చిరంజీవి గారు ఒక విషయం మాట్లాడారు. అయ్యా మూడు రోజులలోనే ఎందుకు చేయవలసి వచ్చిందని అన్నారు. ఈ.ఓ, రమణాచారి గారు యాక్షన్ తీసుకున్నారు. He has to work under the control of the Board. So, the Board has taken a decision. ఏమని, మళ్లీ రీఇన్‌స్టేట్ చేయాలని నిర్ణయించారు. మళ్లీ

వెంటనే ప్రభుత్వానికి నివేదికను పంపించారు. ఆ నివేదికను ఆధారం చేసుకొని డిపార్ట్‌మెంటల్ ఎంక్వయిరీ, జస్టిస్ జగన్నాథరావు గారి కమిటీని వేయడం జరిగింది. ప్రధానంగా భద్రత లేదని allegations వస్తున్నాయి. భద్రత అంటే మాకు, we have got ఇన్విజిలేషన్. విజిలెన్స్ ఆఫీసర్స్ ఎస్.పి ర్యాంక్ వారున్నారు. 1500 మంది కానిస్టేబుల్స్, డిప్యూటి సూపరింటెండెంట్ అఫ్ పోలీస్‌లు, సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు, సబ్ ఇన్‌స్పెక్టర్లు ఈ విధంగా పెద్ద సంఖ్యలో తిరుమల తిరుపతి దేవస్థానానికి సంబంధించి అన్ని చోట్లా ఉన్నారు. పరకామణి దగ్గర అదే విధంగా బయట అన్ని చోట్లా విజిలెన్స్‌కి సంబంధించి చాలా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తున్నారు. కట్టుదిట్టంగా అమలుపరుస్తున్నాము. తిరుమల తిరుపతి దేవస్థానానికి సంబంధించి ఆస్తులు చాలా ఉన్నాయి. తమిళనాడులో, మన రాష్ట్రంలో ఉన్నాయి. ఆస్తులకు సంబంధించి ఏ విధమైన allegation రాలేదని మనవిచేస్తున్నాను. ఏవైనా allegations ఉంటే తప్పకుండా చర్య తీసుకోడానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందని మనవిచేస్తున్నాను.

అధ్యక్షా, ప్రధానంగా అందరూ అకామొడేషన్ గురించి మాట్లాడారు. నలభై వేల మంది భక్తులకు అకామొడేషన్ ఉంది. పెద్ద వాళ్లకు కాటేజీలు కడుతున్నారనే మాట అన్నారు. ముఖ్యమంత్రి గారు ఎకలాజికల్ కండిషన్స్‌ని దృష్టిలో పెట్టుకొని ఒక నిర్ణయాన్ని తీసుకున్నారు. కాటేజీలు కట్టినంతవరకూ కట్టి, further గా no question of construction of any buildings, so far as Tirumala is concerned అని ఆదేశాలు ఇవ్వడం జరిగింది. చౌల్ట్రీలు, కాటేజీలు కట్టడానికి అవకాశం లేదని మీకు మనవి చేస్తున్నాను.

భక్తులకు అనేక సౌకర్యాలను కల్పిస్తున్నాము. ఫ్రీ ట్రాన్స్‌పోర్టేషన్‌ని ప్రొవైడ్ చేస్తున్నాము. బస్సులను పెడుతున్నాము. కాటేజీలు కడుతున్నాము, రాత్రి పూట భక్తులు పడుకోడానికి షెడ్స్ ఏర్పాటు చేస్తున్నామని తెలియజేస్తున్నాను. భక్తులకు అన్ని విధాలా సౌకర్యాలను కల్పించేందుకు ఎప్పటికీ ఈ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని మనవి చేస్తున్నాను. వారి దర్శనానికి సంబంధించి ముఖ్యమంత్రి గారు కొన్ని విషయాలు చెప్పారు. భక్తులకు తొందరగా దర్శనం కలుగజేసే ఏర్పాటు చేయండి, వి.ఐ.పి దర్శనాలను తగ్గించండి, రెలిజియస్ సెంటిమెంట్స్‌ని కాపాడండి అని ఈ మూడు డైరెక్షన్స్‌ని ముఖ్యమంత్రి గారు ఇచ్చారు. ఆ ప్రకారం తప్పకుండా నిర్వహిస్తాము. దళారి వ్యవస్థ ఉంది, టికెట్లు అమ్ముకుంటున్నారు అని చెబుతున్నారు. We will re-examine that. దీనికి సంబంధించినంతవరకూ స్ట్రీమ్‌లైన్ చేస్తాము. టెంపుల్‌లో ఉన్న అధికారులకు ఎంత మందికి టికెట్లు ఇవ్వాలి, పరిస్థితి ఏమిటి, ఏ విధంగా చేయాలని ఒక ఖచ్చితమైన పద్ధతిని మనం ఆలోచించవలసిన అవసరం ఉంది. రాష్ట్ర వ్యాప్తంగా, దేశ వ్యాప్తంగా వి.ఐ.పిలు చాలా మంది ఉన్నారు. ముఖ్యమంత్రులు, మంత్రులు, ఎం.పీలు, ఎం.ఎల్.ఏలు చాలా మంది తిరుమలకు వస్తుంటారు. పెద్ద పెద్ద వాళ్లు వస్తున్నప్పుడు మనం వాళ్లను కూడా ఇతర భక్తులు వలే ట్రీట్ చేయడం ఎంతవరకూ సమంజసమనేది అందరూ ఆలోచించుకోవాలి.

నేను ప్రివిలేజెస్ కమిటీ ఛైర్మన్‌గా పనిచేశాను. ఎం.ఎల్.ఏలు, ఎం.ఎల్.సీలు, ఎం.పిలు, మంత్రులు తిరుమల వస్తున్నారు, వీళ్లకు ఏ విధమైన కార్యక్రమాలను నిర్వహించాలి, ఏమి చెయ్యాలని, తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులతో సంప్రదించి, వారి సలహాలను తీసుకోవడం జరిగింది. బ్రేక్ దర్శనం ఉంది. బ్రేక్ దర్శనాన్ని కొంచెం తగ్గిద్దామని నేను అంటున్నాను. ఎప్పుడు పడితే అప్పుడు బ్రేక్ దర్శనం పెడుతున్నారు, అది మంచిది కాదు, దీనిని స్ట్రీమ్‌లైన్ చెయ్యాలనే ఆలోచన ఉంది. శాసనసభ్యులు, మంత్రులు, ఎం.పిలు, నాయకులు అక్కడికి వెళ్తుంటారు. నాయకులంటే ఇతర నాయకులు కాదు, పర్టిక్యులర్ కేడర్ అన్న మాట. మనం వాళ్లకి

దర్శనానికి  అవకాశం కల్పించాలా వద్దా లేక అందరినీ ఈక్వల్‌గా ట్రీట్ చెయ్యాలా అన్న విషయం పై ఆలోచించాలి. అందరూ ఆలోచించండి. ఇందులో మాకేమి అభ్యంతరం లేదు. ఎం.ఎల్.ఏలు, ఎం.ఎల్.సీలు, ఎం.పీలు అందరూ, మామూలు భక్తుల వలే క్యూలోనే వెళ్లాలి అని అంటే, we are the first persons to accept your suggestions provided all of you accept that. యునానిమస్‌గా అందరి అభిప్రాయం ఉండాలి కాని ఏదో లబ్ధి కోసం ఈ విధంగా మాట్లాడడం మంచిది కాదు.

సెక్యూరిటీకి సంబంధించి నేను చెప్పాను. బంగారు ఆభరణాల వెరిఫికేషన్‌కి సంబంధించి, మంచి అప్రైసర్స్ ఉంటే బాగుంటుందని జయప్రకాశ్ నారాయణ గారు చెప్పారు. తప్పకుండా, మంచి అప్రైసర్స్‌ని పెడతాము. బంగారు ఆభరణాలు మంచివా, చెడ్డవా అని తెలుసుకోడానికి డైమండ్ ఎక్స్‌పర్ట్స్‌ని పిలిపిస్తాము. చిరంజీవి గారు కూడా ఈ విషయం గురించి చెప్పారు. తప్పకుండా ఈ విషయంలో శ్రద్ధ తీసుకుంటామని తెలుపుతున్నాను. ఆంజనేయ రెడ్డి కమిటీ వేశారని అన్నారు. We will examine that. If there are any good suggestions, we will accept them. If they are not feasible, we may not accept them. దాని పై కూడా విచారణ జరిపిస్తామని తెలుపుతున్నాను. డాలర్ శేషాద్రి విషయంపై కూడా ఒక విషయాన్ని మనవి చేయాలి. ఈ డాలర్ విషయానికి సంబంధించి వెంకట చలపతి అనే ఆయన శేషాద్రి గారికి ఒక లెటర్ రాసారు. అయ్యా, మూడు వందల డాలర్లు కనపడం లేదు, ఏమిది కథ అని అన్నప్పుడు వెంటనే టి.టి.డి వాళ్లు సి.బి, సి.ఐ.డి వారిని ఎంట్రస్ట్ చేశారు. ఎంట్రస్ చేసిన తరువాత కూడా they are not satisfied. అప్పుడు మళ్లీ, ఇంకా అథర్స్ ఉన్నారని దానిని దృష్టిలో పెట్టుకొని ఇ.ఓ గారు, రమణ కుమార్ అనే విజిలెన్స్ ఆఫీసర్‌ని వేయడం జరిగింది. ఆ రమణ కుమార్ రిపోర్ట్‌లో ఉన్న విషయం ఏమింటటే, శేషాద్రి గారికి ప్రమేయం ఉంది, ఇంకా ఇతరులున్నారని అంటే అప్పుడు వెంటనే టి.టి.డి ఇ.ఓ గారు యాక్షన్ తీసుకోవడం జరిగింది. సస్పెండ్ చేయాలని డిసైడ్ చేశారు. తరువాత మళ్లీ రీఇన్‌స్టేట్ చేయాలని కూడా డిసైడ్ చేశారు. ఆ విషయంలో ప్రభుత్వం వెనక్కి వెళ్లదని తెలుపుతున్నాను. డిపార్ట్‌మెంటల్ యాక్షన్ తీసుకోమని చెప్పాము. జస్టిస్ జగన్నాథరావు గారు ఏవైతే ఫైండింగ్స్ ఇస్తారో, వాటికి తప్పకుండా ప్రభుత్వం కట్టుబడి ఉంటుందని మనవి చేస్తున్నాను. బంగారు ఆభరణాలకు సంబంధించి, ఏ విధంగా సేఫ్‌గార్డ్ చెయ్యాలి, ఎలా చెయ్యాలనే విషయంలో వారిని కూడా సలహాలు అడగడం జరిగింది. ఎనిమిది మాసాలయ్యింది, ఏ విధమైన యాక్షన్ తీసుకోలేదని మిత్రులు ఎవరో అన్నారు.
మ.3.00

ఈ మధ్యనే నేను ఒక స్టేట్‌మెంట్ ఇచ్చాను. ఎవరైనా సరే దీనికి సంబంధించిన విషయాలలో మీరు ఇచ్చే సజెషన్స్, సమాచారాన్ని తీసుకుంటామని కూడా చెప్పడం జరిగింది. శాసనసభ్యులకు, ప్రజా ప్రతినిధులకు విజ్ఞప్తి చేస్తున్నాను. ఏదైనా ఖచ్చితమైన సమాచారం ఉంటే వారికి కూడా పంపించండి, మాకు కూడా పంపించండి. ఆ కాగితం దయచేసి కమీషన్‌కు పంపిస్తామని మనవిచేస్తున్నాను. కాబట్టి తిరుమల తిరుపతి దేవస్థానానికి సంబంధించినంతవరకు మన దేశంలోనే అతి పెద్ద దేవాలయమని కూడా మనవి చేస్తున్నాను.

ముఖ్యమంత్రిగారు మొన్ననే అన్నారు. భారతదేశంలోని అన్ని దేవాలయాల్లో అత్యంత పరిశుభ్రత పాటించే దేవాలయం తిరుమల తిరుపతి దేవస్థానమని అంటున్నారు. బెస్ట్ అడ్మినిస్ట్రేషన్ టెంపుల్ కూడా. ప్రపంచ ప్రఖ్యాతి గాంచినది తిరుమల తిరుపతి దేవస్థానమని తెలియజేస్తున్నాను. సభ్యులు చాలా మంది ఈ అంశంపై మాట్లాడారు. అమర్‌నాథ్‌రెడ్డిగారు, చిరంజీవిగారు, వివేకానందరెడ్డిగారు మాట్లాడారు. వారు

మాట్లాడుతూ ప్రధానంగా చెప్పిన అంశమేమంటే హౌస్ కమిటీ వేయాలని అడిగారు. కిషన్‌రెడ్డిగారు, మల్లేష్‌గారు మిగిలినవారందరూ కూడా హౌస్ కమిటీ వేయాలన్నారు. ఇపుడు హౌస్ కమిటీ వేయాల్సిన అవసరం లేదు. హౌస్ కమిటీ వేయడానికి తగిన పరిస్థితి ఇక్కడ లేదు. ఘోరాతి ఘోరం జరిగి ఉంటే వెయ్యాలి గానీ ఎపుడు పడితే అప్పుడు హౌస్ కమిటీ వేయడం మంచిది కాదు, సమంజసం కాదని చెబుతున్నాను.

కోదండ రామస్వామి దేవాలయంలోని నగల తాకట్టు విషయాన్ని దృష్టిలో పెట్టుకొని తిరుమల తిరుపతి దేవస్థానంలో అంతా బాగాలేదని, అవినీతిమయమైందని, అక్రమాల పాలైందని వాదన చేయడం న్యాయం కాదు. కొన్ని పత్రికల్లో వచ్చిన విషయాలను గురించి కూడా మనవి చేస్తున్నాను. హాథీరాంజీ మఠంలో ఇరవై కోట్ల రూపాయల హాంఫట్ అన్నారు. మరలా ఆ పత్రికలే అక్కడ అన్ని బాగానే ఉన్నాయని, ఆభరణాలు భద్రంగా ఉన్నాయని చెప్పారు. పత్రికల్లో వచ్చిన వార్తలను మేం పరిగణనలోకి తీసుకొంటాం. కానీ పత్రికల్లో వచ్చిన వార్తలన్నీ నిజం అనుకొని భ్రమపడి వెంకటేశ్వర స్వామి దేవాలయ నిర్వహణపై అభాండాలు వేస్తే సౌమ్యంగా ఉండదని, మంచిది కాదని మనవిచేస్తున్నాను. మల్లేష్‌గారు మాట్లాడుతూ, ఆయనకు అంతకు ముందు దేవుని మీద నమ్మకం లేదన్నారు. కానీ ఆయన భార్య పట్టుదలతో దేవుని చూడాలని తిరుమలకు వెళ్లారు. తిరుమల దేవాలయంలో వేంకటేశ్వర స్వామిని దర్శించుకున్న తర్వాత ఈయన కూడా మారిపోయారు. వెంకటేశ్వర స్వామి నీలో ప్రవేశించి నిన్ను అంగీకరించారని నేననుకుంటున్నాను. అందువలన వేంకటేశ్వరస్వామివారి పట్ల అందరూ భక్తిశ్రద్ధలతో ఉండాలి. మనమందరం ఉంటున్నాం కూడా. కొంతమంది అసలు స్వామే లేడని, వెంకటేశ్వర స్వామి లేడని వారి అభిప్రాయాలు వారు అంటున్నారు. సంతోషం . మల్లేష్‌గారు ఇప్పటికైనా తెలుసుకొని స్వామిమీద విశ్వాసం కలుగుచేసుకున్నందుకు వారిని అభినందిస్తున్నాను.

అమరనాథ్‌రెడ్డిగారు చాలా విషయాలు చెప్పారు. దళిత గోవిందం విషయం, ఎస్వీ భక్తి ఛానల్ విషయం గానీ మీరనుకుంటున్న విధంగా పేపర్లలో వచ్చిన విధంగా మూడు వందల కోట్ల రూపాయల ప్రశ్నే లేదు. దాంట్లో ఇప్పటివరకు ఖర్చు చేసింది నలభై రెండు కోట్ల రూపాయలు మాత్రమే. ఈ మొత్తంలో కొన్న మెషినరీ విలువ సుమారు 23 కోట్ల రూపాయలని గమనించాలి. కొంతమంది ఆరోపణ ఏమంటే ఎపిసోడ్స్‌ను కొంతమందికి ఇచ్చారని, కొంతమందికి ఇవ్వలేదని ఆరోపణ చేశారు. దానిమీద ఎంక్వయిరీ వేసి we have stopped all those episodes to be given to anybody. కానీ ఇపుడు ఎపిసోడ్స్ ఇవ్వడంలేదు. దానిని సరైన పద్ధతిలో చేస్తున్నామని చెబుతున్నాను.

ఇంకొక సభ్యుడు ఇపుడు దేవస్థానంలో ఫైనాన్షియల్ అడ్వైజర్ లేరని చెప్పారు. ఫైనాన్షియల్ అడ్వైజర్ పోస్టు లేకపోయినా చీఫ్ అకౌంట్స్ ఆఫీసర్ ఉన్నారు, వారు సక్రమంగా పనిచేస్తున్నారని తెలియజేస్తున్నాను. Anyhow, the Government will consider the issue relating to the appointment of Financial Advisor. ఎస్వీ భక్తి ఛానల్ విషయం గురించి కూడా తప్పు చెప్పారు. తిరుమల తిరుపతి దేవస్థానం ద్వారా చాలా సేవలు చేస్తున్నాం. వైద్య రంగంలో, విద్యా రంగంలో చాలా సేవలు చేస్తున్నాం. భారత సంస్కృతి, సాంప్రదాయాలను ప్రచారం చేయడానికి దేవస్థానం ద్వారా కృషి చేస్తున్నాం. భజనలు, కోలాటాలు, హరికథలద్వారా భాగా భక్తి ప్రచారంచేయడానికి ప్రచారం చేస్తున్నాం. అందువలన సక్రమమైన పద్ధతిలో సమగ్రమైన విషయాలన్నింటిని ఆలోచించి హిందూ మత ధర్మ శాస్త్రాన్ని కాపాడుతున్నాం. ఆ విధంగా తిరుమల తిరుపతి దేవస్థానం బాగా పనిచేస్తుందని మనవిచేస్తున్నాను.

కళ్యాణమస్తు కార్యక్రమంద్వారా ఇప్పటివరకు ఇరవై ఎనిమిది వేల వివాహాలు దేవస్థానంవారు చేశారు. దళిత కాలనీలలో ఎక్కడైనా రామాలయం నిర్మించుకోవడానికి లక్ష రూపాయల వరకు ఇచ్చే కార్యక్రమం చేస్తున్నాం. దేవాదాయ, ధర్మాదాయ శాఖ లెక్కల ప్రకారం ఈ రాష్ట్రంలో మొత్తం 36,000 దేవాలయాలున్నాయి. దేవాదాయ, ధర్మాదాయ శాఖకింద చేరని దేవాలయాలు, నైవేద్యం, ధూప దీపాలకు నోచుకోకుండా రాష్ట్రంలో సుమారు ఇరవై వేల వరకు ఉన్నాయని అంచనా వేశాం. ముఖ్యమంత్రిగారు పదవీ బాధ్యతలు స్వీకరించిన తరువాత ఈ దేవాలయాలలను పరిరక్షించాలని నిత్యం నైవేద్యం ఉండాలని, అక్కడి అర్చకులు ఆ కార్యక్రమాలు నిర్వర్తించాలనే ఉద్దేశంతో 2006వ సంవత్సరంలో ధూప, దీప, నైవేద్యం పేరుతో కార్యక్రమాలు ఏర్పాటుచేశాం. ఇప్పటికి 3170 దేవాలయాలకు ఈ పథకం కింద నెలకు 2500 రూపాయలు అర్చకులకు ఇస్తున్నాం. అర్చకులను పట్టించుకోవడం లేదని ఇందాక ఎవరో అన్నారు. అర్చకులకు దేవాలయాలలో పూజలు చేస్తేనే, నైవేద్యం ఉంటేనే బాగా వర్షాలు పడతాయని, ప్రజలు సుఖంగా ఉంటారనే మంచి ఉద్దేశంతో రాజశేఖరరెడ్డిగారు ఈ కార్యక్రమం ప్రవేశపెట్టారు. ఈ పథకం విస్తరించవలసిన దేవాలయాలు రాష్ట్రంలో ఇంకా చాలా ఉన్నాయి. వచ్చే అయిదు సంవత్సరాల కాలంలో అన్ని దేవాలయాలలో ఈ సౌకర్యాలు ఏర్పాటు చేయాలనే ఆలోచన ఉంది. తప్పక చేస్తామని మీ అందరికీ మనవిచేస్తున్నాను.

భూములు అన్యాక్రాంతమైనాయని కొంతమంది అన్నారు. అన్యాక్రాంతమైన భూముల విషయంలో తగు చర్యలు చేపట్టడానికి గాను ప్రత్యేకంగా రాష్ట్ర స్థాయిలో ట్రిబునల్ పెట్టాం. వివిధ డిప్యూటీ కమీషనర్ల దగ్గర సుమారు 2700 కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. వాటి సత్వర పరిష్కారంకోసమే ట్రిబ్యునల్ ఏర్పాటుచేశాం. దీనికై జీవో కుడా జారీ చేశాం. అంతే కాదు, ధర్మ ప్రచార పరిషత్ చట్టం కూడా తీసుకొచ్చాం. అర్చకులను, ఫిలాంత్రోపిస్టులను, మతాధిపతులను ధర్మ ప్రచార పరిషత్తులో సభ్యత్వం కలిగించే విషయం కూడా పరిశీలిస్తున్నాం. కొద్ది రోజుల కాలంలోనే ధర్మ ప్రచార పరిషత్‌కు కూడా రూల్స్ అండ్ రెగ్యులేషన్స్ పబ్లిష్ చేశాం. We have called for objections and objections have come. We have considered the objections. We are going to constitute a Dharmik Parishad. But I do not want to say the exact date on which the Dharmik Parishad will come into operation. 1987లో ఒక చట్టం ప్రవేశపెట్టారు. ఆ చట్టానికి అనుగుణంగా కార్యక్రమాలు తప్పకుండా చేస్తామని చెబుతున్నాను. అర్చకులకు సంబంధించినంతవరకు ఒక విషయం చెప్తే కొంత మందికి కోపం వస్తుందేమో? అర్చకుల సంక్షేమ నిధికి సంబంధించి తొమ్మిది కోట్ల రూపాయలు ఉంటే అర్చక సంక్షేమ నిధిని తీసివేయాలని తిరుమల తిరుపతి దేవస్థానం వారు వెళ్లి సుప్రీంకోర్టులో దావా వేశారు. అది ఎంతవరకు సమంజసం? పేర్లు చెప్పడం పద్ధతి కాదు, బాగుండదు. ఎవరు చేశారని చెప్పకపోయినా మీకు అందరికీ అర్థం అయిందనుంటున్నాను. ఇంకొక విషయం కూడా జ్ఞాపకం చేయాలి. మహబూబ్‌నగర్ జిల్లాకు సంబంధించిన సంఘటన గురించి చెబుతున్నాను. జ్ఞాపకం చేసుకోమంటున్నాను. అర్చకుడు ఒకాయన ఆత్మహత్య చేసుకొన్నారు. ఆమ్యామ్యాలకు ఆహుతైన అర్చకుడు అని వచ్చింది. ఆమ్యామ్యా అంటే ఏమిటి? ఎక్కడైతే అర్చకులు కష్టాల్లో, నష్టాల్లో ఉన్నప్పుడు ఈ ప్రభుత్వమే ముందుకు వచ్చి సహాయం చేయాలి. అందుకనే ఈ అంశాన్ని మా పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టాం. పెట్టిన విధంగా అర్చకులకు సకల సౌకర్యాలు ఏర్పాటుచేసి దీనిని మెరుగుపరచడానికి కృషి చేస్తున్నాం. దేవాలయాలకు సంబంధించినంతవరకు ప్రభుత్వం వైఫల్యం చెందిందని పేపర్లలో వస్తున్నది. ఏమిటీ ప్రభుత్వ వైఫల్యం చెందిందా? ఎక్కడో కోదండరామస్వామి దేవాలయంలోని నగలు తాకట్టు పెట్టడం ఏమిటి? దేవస్థానాల నిర్వహణలో ప్రభుత్వం వైఫల్యం చెందింది అనడం ఏమిటి? ఇది సమంజసం కాదు. విజయవాడలోని కనకదుర్గమ్మ గుడిలో అమ్మవారి కిరీటం పోయింది. ఆ కిరీటాన్ని దొంగలు కొట్టేశారు.

తరువాత మరలా ఏదో కిరీటం తీసుకొచ్చి పెట్టారు. ఆ సంఘటన 1998లో జరిగిందనుకుంటాను. అప్పుడు నేను కుడా ఈ సభలో సభ్యునిగా ఉన్నాను. అప్పుడు ప్రభుత్వం వైఫల్యం అంటారా, లేకపోతే ప్రభుత్వం బాగా పని చేసిందా?

మ.3.10

ఇంకో విషయం ఈ సందర్భంగా......

(తెలుగుదేశం పార్టీ నుంచి కొంత మంది గౌరవ సభ్యులు "సింహాచలంలో కూడా దొంగతనం జరిగింది" అన్నారు)

సింహాచలానికి సంబంధించి నేను మనవి చేస్తున్నాను, సింహాచలం దేవస్థానం యొక్క ఆస్థులు, భూములను కాపాడటానికి ఈ ప్రభుత్వం కంకణం కట్టుకుంది. 1700 ఎకరాలు ఈనాడు ఆక్రమణలో ఉన్నాయి. ఈ ఆక్రమణలన్నీ బయటకు తీసుకు రావడానికి ప్రయత్నం చేస్తున్నామని మనవి చేస్తున్నాను.

(తెలుగుదేశం పార్టీ సభ్యులచే అంతరాయం)

అంత తొందర పడితే ఎట్లా తమ్ముళ్లు? కొంచెం సేపు ఆగండి. ఎక్కడైతే తిరుమలలో safety, security, లేదని మనం అనుకుంటున్నామో, దురదృష్టం ఏమిటంటే ఇది మనం అనుకోవలసిన విషయం కాదు. మన మాజీ ముఖ్యమంత్రి గారికే safety లేదు, వారి మీద అఘాయిత్యానికి తలపడ్డారని మనం అంటే is it the fault of the Government? మరి గవర్నమెంటు యొక్క వైఫల్యమేనా, మనం ఆలోచించుకోవలసిన అవసరం ఉందని మనవి చేస్తున్నాను. అందువలన దీన్ని ఏదో అవకాశం తీసుకొని ప్రభుత్వం మీద నిందలు వేసే కార్యక్రమం మానుకోండి. వెంకటేశ్వర స్వామి మీద భక్తి విడచిపెట్టవద్దనే మాట మీ అందరికీ మనవి చేస్తు, ఈ విషయంలో రాజకీయం చేయాలని ప్రయత్నం చేస్తే అంత సబబుగా లేదని మనవి చేస్తున్నాను.

నకిలీ నగలు అని మాట్లాడుతున్నారు. నకిలీ నగలు అని చెప్పడానికి ఏమి ఆధారమో నాకు అర్థం కావడం లేదు. ఊరికే నకిలీ నగలు పెట్టారని అంటే, ఓడు, ఓడు అంటే అంతా ఓడన్నట్లు. ఈ విధంగా మాట్లాడటం ధర్మం కాదు, పద్ధతి కాదు. మనం వెంకటేశ్వర స్వామిని కించపరచిన వాళ్లమవుతామని నేను భావన చేస్తున్నాను. దేవాలయాల పరిరక్షణ విషయంలో ఈ ప్రభుత్వం కట్టుబడి ఉంది. వాళ్ల ఆస్థుల రక్షణ కొరకు కట్టుబడి ఉందని మనవి చేస్తున్నాను. హిందు ధర్మ ప్రచారాన్ని బాగా ప్రచారం చేయటానికి కట్టుబడి ఉంది ఈ ప్రభుత్వం. అర్చకులకు సంబంధించినంత వరకు అర్చకులు లేకపోతే దేవాలయాలు కూడా లేవనే అభిప్రాయం ఉన్నటువంటి వాళ్లం, కాబట్టి వాళ్లకు కూడా సకల సౌకర్యాలు కలుగజేసి వారి జీవనభృతి పెంచడానికి కూడా ప్రయత్నం చేస్తామనే మాటను మీ అందరికీ మనవి చేస్తున్నాను. ఒకటే చెబుతున్నాను. ఈ ప్రభుత్వం ఆడిన మాట తప్పే ప్రభుత్వం కాదు. చెప్పిన మాట చేసే ప్రభుత్వం ఇది.

(ఈ సందర్భంలో అధికార పక్షం నుంచి హర్షధ్వానాలు)

కాబట్టి ఇంకో విషయం కూడా ఈ సందర్భంగా చెప్పాలి. ట్రాన్స్‌పరెన్సీ విషయం వచ్చింది. అందుకనే జూన్, 22 వ తేదీన ముఖ్యమంత్రి గారు కూడా వచ్చారు. We have taken a bold decision. ఇంత వరకూ ఈ దేవాలయాల యొక్క ఆస్థులు బంగారం కావచ్చు, వెండి కావచ్చు, భూములు కావచ్చు, అన్నీ వెబ్‌సైట్‌లో పెట్టి దీన్ని ప్రజలకు తెలియచేయాలి.ఏదన్నా పొరపాటున అధికారులు చెప్పకుండా దాచి పెట్టి ఉంటే చర్య తీసుకోవడానికి కూడా అక్టోబర్, 2 వ తేదీన వెబ్‌సైట్‌ను ముఖ్యమంత్రి గారిచేత, మా ఆర్థిక శాఖామాత్యులు

రోశయ్య గారు కూడా ఉన్నారు కాబట్టి వారి చేతుల మీదుగా రిలీజ్ చేయటానికి మేము ప్రయత్నం చేస్తామని మనవి చేస్తున్నాను. కాబట్టి హైకోర్టుకి సంబంధించినంత వరకు ఈ ప్రభుత్వం చెబితేనే చేస్తున్నారు అని అంటున్నారు. ఇది చాలా పొరపాటనే మాటను మనవి చేస్తున్నాను. హైకోర్టులో దావాకు సంబంధించినంత వరకు ఎవరో గోవిందరెడ్డో ఎవరో ఒకాయన దావా వేశాడు. ఆస్తులు ఎన్ని ఉన్నాయని అడిగాడు. ఆయన అడిగినంత మాత్రానే ఈ దేవాలయంలో తప్పులు జరిగాయి, తిరుపతి, తిరుమల దేవస్థానంలో అపవిత్రత వచ్చింది, తిరుమల దేవస్థానంలో అన్యాయం జరిగింది, అక్రమాలు జరిగాయనే మాట అనుకుంటే చాలా పొరపాటని మనవి చేస్తున్నాను. ఎవరో చెప్పారు. ఆయన్ని చంపడానికి ప్రయత్నం చేస్తున్నారు. రు.10 కోట్లు నాకివ్వడానికి ప్రయత్నం చేశారని అంటే మనం అసెంబ్లీలో ఉన్నాము. శాసనసభలో ఉన్నప్పుడు ఒక ఎలిగేషన్ చేసినప్పుడు ఫలానా ఆయన, ఫలానా ఆయనకి ఫోన్ చేశాడు కాబట్టి ఈ విషయం నేను చెబుతున్నానని చెప్పాలి. అంతే గానీ రు.10 కోట్లు తిన్నారని ఆయన అన్నారని అంటే ఎవరు రు.10 కోట్లు ఇస్తానని ఫోన్ చేసింది ఎవరు? ఎవరు చేశారని అడుగుతున్నాను. అందువలన మనం శాసనసభ్యులుగా ఉన్నప్పుడు అందులోనూ వెంకటేశ్వర స్వామి గురించి మాట్లాడుకునేటప్పుడు వేగ్‌గా ఎలిగేషన్ చేయడమనేది అంత మంచి పద్ధతి కాదని నేను మనవి చేస్తున్నాను. తప్పక ఇన్వెంటరీ నడుస్తుంది. తప్పక ఆస్తులు చాలా ఉన్నాయి. వేంకటేశ్వర స్వామికి సంబంధించినంత వరకు ఆ ఆస్తుల వివరాలన్నీ సమర్పించడానికి హైకోర్టు వారు టైము కూడా ఇచ్చియున్నారు. ఆ విషయాల లోపలికి పోకుండా నేను మనవి చేసేదేమంటే, మేజర్‌గా ఉన్న విషయాలు ఇవే. అకామడేషన్ విషయం గురించి నేను చెప్పాను. దర్శనాలకు సంబంధించి స్ట్రీమ్‌లైన్ చేస్తామని చెప్పాను. తరువాత రమణ కుమార్ డాలర్ వ్యవహారం గురించి కూడా చెప్పాను. ఏదైతే మెయిన్‌గా హౌస్ కమిటీ కావాలని చెప్పారో ఏ సభ్యులు మాట్లాడినా ఏమి చేసినా ప్రధానంగా మాట్లాడిన సమస్యలు ఇవే కాబట్టి నేను విడి విడిగా అందరికీ చెప్పే దానికన్నా.....

డా.నాగం జనార్ధన్‌రెడ్డి : కాయిన్స్‌తో కొడితే పింక్ డైమండ్స్ పగిలి పోయాయని చిరంజీవి గారు చెప్పారు.

SRI GADE VENKATA REDDY : One second, Sir, it is there. It has already appeared in the Press. Let us verify how far it is true and how far it is not true? అందుకని we don't want to comment on that issue.

శ్రీ కె.చిరంజీవి : రమణ కుమార్ గారు రాసిన రిపోర్టులోనే డైమండ్ పగిలిందని రాసారు.

శ్రీ గాదె వెంకటరెడ్డి : రమణ కుమార్ గారు రాసిన రిపోర్టులోనే.....అందువలన ఈ డైమండ్ పగిలిందా? డైమండ్‌ను డైమండ్‌తోనే కొట్టాలనే మాటను చిరంజీవిగారు చెప్పారు.

డా.నాగం జనార్ధన్‌రెడ్డి : వాస్తవమే కదండీ.

శ్రీ గాదె వెంకటరెడ్డి : అవన్నీ పేపర్‌లో వచ్చినవి కదండీ, మనకు మాత్రం ఏమి తెలుసు? పేపర్‌లో వస్తుంటాయి.

శ్రీ కె.చిరంజీవి : రిపోర్టును గౌరవ సభాపతి ద్వారా మీకు పంపించాము.

శ్రీ గాదె వెంకటరెడ్డి : అల్‌రైట్, ఓకె. It is there . That appeared in the Ramana Kumar report. We will get the report and enquire it again. We will let you know what exactly has happened. అందుకని మీరు దేవస్థానానికి సంబంధించినంత వరకు ఇప్పుడే చెప్పారు. That is also under enquiry. ఆ విషయం కూడా నిజమా, అబద్ధమా ఎంక్వైరీ చేయించి మీకు కన్ఫర్మేషన్ చేస్తానని మీకు మనవి చేస్తున్నాను. Suppose something goes wrong, something happens, we are prepared to take action on anybody, however great he or she might be. That is the policy of the Government.

(INTERRUPTIONS)

మిస్టర్ స్పీకర్ : ప్లీజ్, ప్లీజ్. మినిస్టర్ గారూ మీరు కన్‌క్లూడ్ చేయండి.

శ్రీ గాదె వెంకటరెడ్డి : స్పీకర్ సార్, ఇవన్నీ మాట్లాడుతుంటారు. నేను ఇందాక కూడా ఒకటే చెప్పాను.

(డా.నాగం జనార్ధన్‌రెడ్డి చే సభకు అంతరాయం)

Again I am repeating. ఆభరణాలకు సంబంధించినంత వరకు, ఆస్తులకు సంబంధించినంత వరకు వేంకటేశ్వర స్వామికి సంబంధించినంత వరకూ బాగా భద్రంగానే ఉన్నాయి. You don't worry about that. మీరు కూడా ప్రజల్లో ....

("మీ దగ్గరున్నాయా" అని తెలుగుదేశం పక్షం నుంచి అన్నారు)

ఎవరయ్యా, మీ దగ్గరున్నాయా అని అన్నది? మాట్లాడేటప్పుడు సభ్యత ఉండాలి. మనం 3 లక్షల ప్రజలకు ప్రతినిధులము, మనం శాసన సభలో మాట్లాడేటప్పుడు మనం ఏమి మాట్లాడుతున్నాం ప్రజలు ఏమనుకుంటున్నారనే విచక్షణా జ్ఞానం లేకపోతే మనం చేయగలిగింది ఏమీ లేదు.

(ఆ సందర్భంలో డా.నాగం జనార్ధన్‌రెడ్డి లేచి మాట్లాడటానికి అవకాశం ఇవ్వమని కోరగా – ట్రెజరీ బెంచెస్ నుంచి అభ్యంతరాలు వ్యక్తం చేయసాగారు)

MR.SPEAKER : Let him conclude, please sit down. Janardhan Reddy garu, please sit down. I will give opportunity to one member from your party on clarifications.

శ్రీ గాదె వెంకటరెడ్డి : స్పీకర్ గారూ, నేను చెప్పింది వారు బాగా అర్థం చేసుకోలేదు. ఒక్క మాట చెబుతాను. రమణ కుమార్ రిపోర్టు ఎప్పుడు వచ్చింది? దాని మీద యాక్షన్ తీసుకున్నారా లేదా అనే సమస్య ఒకటి వచ్చింది. రమణ కుమార్ రిపోర్టు ఉండబట్టే E.O. గారు గవర్నమెంటుకి రిపోర్టు చేశారు. అయ్యా ఈ సంఘటన జరిగింది, శేషాద్రి మాత్రమే కాదూ, ఇంకా 19 మంది ఉన్నారు వారి మీద యాక్షన్ తీసుకోండని చెప్పడం జరిగింది. అదంతా ఈ ప్రభుత్వం వచ్చిన తరువాతనే జరిగిందని మనవి చేస్తున్నాను. 07.07.2009న డిపార్టుమెంటల్ ఎంక్వైరీ కోసం ఒన్ మ్యాన్ కమీషన్ కూడా వేశాము. అంతకు ముందే 2009, జనవరిలో జగన్నాధరావు కమిటీ వేసి దీని మీద ఎంక్వైరీ చేయమని చెప్పటం కూడా జరిగింది. What can we do? Are we suppressing the facts? No, we are not suppressing any thing......

(డా.నాగం జనార్ధన్‌రెడ్డిచే అంతరాయం)

శ్రీ గాదె వెంకటరెడ్డి : కాబట్టి మేము సప్రెస్ చేసే ప్రశ్న లేదు. దాని మూలంగా తప్పకుండా యాక్షన్ తీసుకుంటామనే మాట మనవి చేస్తున్నాను. అంతేకాదు, ఆభరణాలకు సంబంధించినంతవరకు గాని, ఇంకొకటి ఒక్క మాట... ఏదైతే బాంబేకి బంగారం తీసుకెళుతున్నామో, అది మళ్లా వచ్చేటప్పుడు మోసం జరుగుతుందనే మాట చెబితే, ఇక మేం ఎవ్వరం కూడా ఏం చెప్పగలిగేది లేదనే మాట మీ అందరికీ మనవిచేస్తున్నాను.

(డా. నాగం జనార్ధనరెడ్డి గారి నుంచి అంతరాయం)

MR. SPEAKER : Please sit down.

అందుకనే తిరుపతిలోనే ఇదంతా కూడా.. ఆ విధంగా నేను మనవి చేస్తున్నాను. తప్పకుండా తిరుపతిలో కూడా ఇటువంటి కార్యక్రమాలు పెట్టాలనే ప్రయత్నం చేస్తున్నామనే మాట మనవి చేస్తున్నాను. పెద్దలందరూ కూడా సూచించారు. అన్నీ కూడా సమగ్రంగా దృష్టిలో పెట్టుకుని, తిరుమల తిరుపతి దేవస్థానానికి సంబంధించినంత వరకు అన్ని విషయాలపై శ్రద్ధ తీసుకుంటాం. ప్రజల్లో భక్తి, విశ్వాసాలు పెంచడానికి అన్ని చర్యలు తీసుకున్నాం, తీసుకుంటాం. దీని గురించి మీరు బాధపడాల్సిన అవసరం లేదు. కానీ, మీరు ప్రజల్లోకి వెళ్లి భక్తి, విశ్వాసాలు లేవు, కోల్పోతున్నారు అనంటే ఇది నమ్మేది కాదు. ఇంకొక విషయం కూడా ఈ సందర్భంగా చెప్పాలి. భక్తి, విశ్వాసాలు లేవనే పరిస్థితి వుంటే రోజు, రోజుకి భక్తుల సంఖ్య పెరిగిపోతోంది, కలెక్షన్స్ కూడా పెరిగిపోతున్నాయి. అందువల్ల నేను మనవి చేస్తున్నాను. తప్పనిసరిగా, దీని విషయంలో ఆలోచించాల్సిన అవసరం లేదు. మీకు ఒక్కటే మనవి చేస్తున్నాను. ఏదైనా మంచి జరగాలంటే సూచనలివ్వండి. మంచి సూచనలు తీసుకుని తిరుమల తిరుపతి దేవస్థానంలో ఏదైనా పొరపాట్లు వుంటే, వున్నాయని నేను అనుకోవడం లేదు. ఒకవేళ పొరపాటున వుంటే వాటిని సరిదిద్దడానికి, స్ట్రీమ్‌లైన్ చేయడానికి ఎప్పుడూ కూడా ఈ ప్రభుత్వం సిద్ధంగా వుందనే మాట మీకందరికీ మనవిచేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

(అధికార పక్ష సభ్యులు బల్లలు చరిచారు)

డా. వై.ఎస్. రాజశేఖర్‌రెడ్డి : అధ్యక్షా, మంత్రి గారు చాలా నిశితంగా జవాబు చెప్పిన తరువాత, నేను పెద్దగా చెప్పవలసిన పనిలేదు కానీ, I will just take about 3 - 4 minutes. అధ్యక్షా, సమస్యల్లా దిగువ తిరుపతిలో కోదండరామ స్వామి టెంపుల్‌లో ఒక పూజారి, కొన్ని నగలను కుదువపెట్టడం జరిగింది. నిజంగా జరగకూడనిదే జరిగింది. ఈ విషయం ప్రభుత్వం, అడ్మినిస్ట్రేషన్ దృష్టికి వస్తూనే, తత్సంబంధిత అధికారుల దృ ష్టికి వస్తూనే, ఏ మాత్రం ఆలస్యం లేకుండా, very prompt and strong action was taken. The ornament was recovered. ఎవరైతే కుదువపెట్టుకున్నారో, కుదువపెట్టుకున్న వాళ్లపైన కూడా చర్యలు తీసుకోబడ్డది. Necessary cases and other things have been properly booked. ఇది కొంత వినయంగా నేను మనవి చేయాలి. ఇదొక హిందూ సెంటిమెంట్‌కు సంబంధించిన సమస్య. కొన్ని లక్షల, కోట్ల మంది భక్తులు ప్రతి సంవత్సరం కోట్ల రూపాయల ఆదాయాన్ని వారి భక్తి ద్వారా దేవుడికి సమర్పించుకుంటున్నప్పుడు, ఆ డబ్బు సక్రమంగా వాడబడుతున్నదా, లేదా? అనేది సమస్య. దీనికిగాను ప్రత్యేకంగా గడచిన నలభై, యాభై సంవత్సరాలుగా, తిరుమల తిరుపతి దేవస్థానాన్ని సక్రమంగా నిర్వహించే విషయంలో.. నేను ఈ ప్రభుత్వం అనడం లేదూ, ఇంతకుముందు ప్రభుత్వం అనడం లేదు. Successive Governments have been very,

very pro-active in this. తిరుమల తిరుపతి దేవస్థానానికి సంబంబధించి ఈ అసెంబ్లీ ప్రత్యేకమైన చట్టానికి రూపకల్పన చేసింది. In fact, ఇవాళ్టి రోజున నాకు తెలిసి, in my experience, నేను చాలా టెంపుల్స్ చూశాను. నేపాల్‌లో, అస్సాంలో, వెస్ట్ బెంగాల్‌లో చాలా చోట్ల టెంపుల్స్ చూశాను. తమిళనాడు, రామేశ్వరంలో కూడా చూశాను. కానీ, ఎక్కడా కూడా తిరుమల తిరుపతి దేవస్థానం మెయింటెయిన్ చేస్తున్నంత బాగా, ఏ ఒక్కచోట కూడా టెంపుల్స్ మెయింటెయిన్ చేసే పరిస్థితి నేనైతే చూడలేదు. It is one of the cleanest temples. అన్ని వేల మంది.. యావరేజిన నాకు తెలిసి.. ఒక్కో రోజు ఎక్కువ మంది వస్తారు గాని, ప్రతిరోజూ యావరేజిన 70, 80 వేల మంది అక్కడికి వస్తూ వుంటారు. అంతమందికి అకామడేషన్.. కొండపైన కొంతమందికి.. నేను ఇంతకుముందు ఎప్పుడో ఒకసారి పోయినప్పుడు చెబితే, కొండపైన అకామడేషన్ ఎక్కువ చెయ్యకండి, ఎన్విరాన్‌మెంట్ ప్రాబ్లం వస్తుంది, ఎన్విరాన్‌మెంటలిస్టులు కూడా దాని గురించి అబ్జెక్షన్ చేస్తున్నారు అని అన్నారు. కొండ క్రిందనే అకామడేషన్ ఎక్కువ చేస్తే.. కంకణం లాంటివి ఏదో ఏర్పాటు చేస్తే... అంటే సువర్ణ కంకణంలాంటివి ఏర్పాటు చేస్తే, అవసరమున్న మేరకే పొద్దున్నే పైకిపోయి, సాయంత్రానికి క్రిందకి వచ్చే ఏర్పాటుచేసుకుంటారు. క్రిందనే వాళ్లు గనుక వుంటే, వాళ్లు కాణిపాకంకో, శ్రీకాళహస్తికో అటో, ఇటో పోయి వచ్చే దానికి అవకాశముంది కాబట్టి, more of the accommodation we should do down the hill అని చెప్పడం జరిగింది. ముఖ్యంగా టెంపుల్‌కు సంబంధించిన సెక్యూరిటీ విషయంలో, ఆక్టోపస్ లాంటి ఆర్గనైజేషన్‌ను ఇన్‌వాల్వ్ చేసినాము. The best striking force in the State ఆక్టోపస్ అని కొత్తగా ఏర్పాటు చేసిన సందర్భంలో.. ఎందుకంటే, ఎప్పుడైనా కూడా సెక్యూరిటీకి సంబంధించిన సమస్య ఎప్పుడొస్తుందో తెలియదు గాని, ఎప్పుడైనా రావడానికి అవకాశం వుంది. గుజరాత్‌లో, అటువంటి చోట్ల ఇటువంటి సమస్యలు వచ్చాయి కాబట్టి, అటువంటి సమస్యలు ఇక్కడ కూడా రాకుండా వుండాలనే ఉద్దేశంతో, best of securities ఏర్పాటు చేసే ప్రయత్నం చేస్తున్నాము. సెక్యూరిటీ విషయంలో ఎక్కడా కూడా కాంప్రమైజ్ కావడం లేదు. దానితోబాటు సాధారణ భక్తులకు సంబంధించి, ఏదోఒక విధంగా వాళ్లు వెయిట్ చేసే సమయం తగ్గించే విషయంలో అయితేనేమి, more of amenities కలుగజేసే విషయంలో అయితేనేమీ, పైన ఫ్రీ ఫుడ్ ఇచ్చే విషయంలో అయితేనేమీ ఎక్కడా కూడా కాంప్రమైజ్ లేకుండా చాలా పద్ధతిగా చేసే ప్రయత్నం చేస్తున్నాము. ఇటువంటి ఇష్యూ ఏదైనా వచ్చినప్పుడు, నేనల్లా కోరేదేమంటే, let us all rise. ఏదైనా చిన్న, చిన్న సమస్యలున్నప్పుడు, ఆ సమస్యను పిన్‌పాయింట్ చేద్దాం, ఐడెంటిఫై చేద్దాం, సిస్టంను ఇంకొంచెం బాగా కరెక్ట్ చేద్దాం, ఇంకొంచెం డీటేల్డుగా చేసి మళ్లామళ్లా ఇటువంటి సమస్యలు రాకుండా చూసే ప్రయత్నం చేద్దాం. అంతేగాని, సమస్య వస్తూనే అసలు ప్రభుత్వం వుందా, ప్రభుత్వం పనిచేస్తోందా, ప్రభుత్వం నిద్రపోతోందా? అని రాజకీయంగా చేసే ప్రయత్నాన్ని దయచేసి చేయవద్దని కోరుతున్నాను.

ఈ ప్రభుత్వం గడిచిన నాలుగు సంవత్సరాల్లో చాలా విషయాల్లో అంటే అర్చకుల విషయంలోనూ, కొన్ని దేవాలయాల్లో ధూపదీప నైవేద్యాలు సరిగ్గా లేకపోతే, వాటికి సంబంధించి ఇంతకుముందు లేని, జరగని చోటల్లా కూడా జరిపించే ప్రయత్నాలు చేస్తున్నాం. 3,500 టెంపుల్స్‌ను ఇప్పటికే ఆ స్కీములోకి తీసుకొచ్చాం. ప్రతిచోట కూడా ఎక్కడైనా గాని హిందూ సెంటిమెంట్‌కు సంబంధించి ఏ కొంచెం నష్టం, డ్యామేజీ కలుగకుండా వుండే ప్రయత్నాన్ని బాగా సీరియస్‌గా చేస్తున్నాము. దీనికి సంబంధించి ఇంతకుముందు కొన్ని డాలర్లు మిస్ అయ్యాయని, మొన్న రమణరావుకి సంబంధించిన... రమణరావు అంటే లోకల్ సెక్యూరిటీ ఆఫీసర్.. రమణకుమార్ నుంచి ఆ రిపోర్టు వస్తే, అప్పుడు ఒక One Man Enquiry Commission వేసాము. By the retired Supreme Court Judge Jagannadha Rao Garu. He has been appointed by the Government. In response to the dollar scam of TTD ఆయనతో ఒక ఎంక్వైరీ కమీషన్‌ను వేసి he has

been requested to suggest for safe custody and for prevention of such incidents. అంటే సిస్టమ్స్‌ను ఇంకా బాగా కరెక్ట్ చేసి, మళ్లీమళ్లీ ఎక్కడా కూడా ఇలాంటివి జరగకుండా, ఇంతకుముందు రమణకుమార్ ఇచ్చిన రిపోర్టులో some dollors are missing, ఎందుకు మిస్సయ్యాయి అని ఓరల్‌గా నేను ఎంక్వైరీ చేస్తే, అప్పుడు అన్నదేమంటే, కొంతమంది ఎవరైనా బాగా వివిఐపిలు వచ్చినప్పుడు, వారికి దేవునికి సంబంధించిన డాలర్లను మొమెంటోగా ఇచ్చేస్తారంట, అవి కొన్నిచోట్ల రిజిస్టర్ కాలేదు, ఈ సంఖ్య కూడా పెద్దగా లేదు అని అన్నారు. అయినప్పటికీ, అది కూడా తప్పే కదా, సిస్టంను కరెక్టు చేసుకోవాలనే వుద్దేశంతోనే దాన్ని చెక్ చేయడం జరిగింది. ఇది గాక, మళ్లీ ఇప్పుడు హైకోర్టులో కూడా దీనికి సంబంధించిన ఇన్వెంటరీస్ ఏవిధంగా వున్నాయి? ఆ ఇన్వెంటరీస్ అన్నీ కూడా సిస్టమేటిక్‌గా చేస్తున్నారా, లేదా అనే పద్ధతుల్లో అది కూడా చూడటం జరుగుతోంది. హైకోర్టు ఎంక్వైరీ కూడా జరుగుతోంది. ఒకపక్క జస్టిస్ జగన్నాథరావు కమీషన్ ఎంక్వైరీ చేస్తోంది, డీటేల్డుగా పోతోంది. హైకోర్టు దీనికి సంబంధించిన ఇన్వెంటరీస్‌కు సంబంధించిన విషయాలు అన్నీ కూడా చూస్తోంది. ఇదిగాక దీనికి సంబంధించి జూలై నెలలో ఈ సమస్య వస్తే, దీనికి మళ్లా ఇంకొక ఆఫీసర్ల కమిటీ వేసారు. ఎక్కడైనా కూడా, డిపార్టుమెంటల్ కమిటీ, ఎప్పుడు ఏ విషయం వచ్చినా కూడా we are not taking things easy. Complacency ప్రభుత్వంలో లేనే లేదు, లోకల్ అడ్మినిస్ట్రేషన్‌లో లేనే లేదు, టిటిడి అడ్మినిస్ట్రేషన్‌లో లేనేలేదు. ఎక్కడ ఏ సమస్య వచ్చినా కూడా చాలా సీరియస్‌గా ప్రభుత్వం తీసుకుని, ఏ ఒక్కచోట కూడా సెంటిమెంట్ దెబ్బతినకుండా వుండేట్టు, కామన్ మ్యాన్‌కు సంబంధించిన మేలులు బాగా ఫోకస్డ్‌గా చేసే ప్రయత్నంలో, ఏ కొంచెం కూడా రాజీపడకుండా చేస్తామనే విషయాన్ని మనవిచేస్తూ, let's all try and see to it that......... ఎక్కడైనా, ఏ ఒక్కరికిగాని, ఏ చిన్న సమస్య వచ్చినాగాని.. మీరందరూ పోతూ వుంటారు కాబట్టి, ఎక్కడైనా ఏ చిన్న సమస్య మీ దృష్టికి వచ్చినా కూడా please bring it to the notice of the Minister. We will definitely try and see that needful steps are taken to make better the administration. Thank you.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు : అధ్యక్షా, మంత్రి గారు, అదేమాదిరిగా ముఖ్యమంత్రి గారు చాలా సింప్లిఫై చేసారు. మనం ఇక్కడ హౌస్‌లో ఏం చర్చించుకున్నా, బయట ఏం మాట్లాడుతున్నారనేది కూడా చాలా ముఖ్యం. గడచిన 10 రోజులుగా టీవీల్లో గాని, మీడియాలో గాని వాస్తవాలన్నీ బయటకు తీసుకురావడం.. వీళ్లే కాదు అధ్యక్షా.

మ.3.30

ఈరోజు హైకోర్టు కూడా చాలా స్పష్టంగా కొన్ని ఆదేశాలు ఇచ్చారు. అవి ఇక్కడ మంత్రిగారుగాని, ముఖ్యమంత్రిగారుగాని ఎక్కడా ప్రస్తావనకు తీసుకురాలేదు. అదృష్టవశాత్తు స్వామి పై ప్రజలకు విశ్వాసం ఉండబట్టి సరిపోయింది, లేకపోతే ఈపాటికి వెంకటేశ్వర స్వామికి భూమి కూడా లేకుండా నిరుపేదను చేసేవాళ్లు అని చెప్పి, అబ్జర్వేషన్ ఇచ్చారు. అవును అధ్యక్షా, ఇది సీరియస్‌గా హైకోర్టు ఇచ్చిన అబ్జర్వేషన్స్, దీనిని కూడా మనం తీసుకోవాల్సిన అవసరముంది. అంతేకాకుండా, ఇవన్నీ తీసుకొని మనం ఏవిధంగా ముందుకు పోవాలి, ఏ విధంగా స్ట్రీమ్‌లైన్ చేస్తారో చెప్పకుండా, ఏమి లేదని బ్యాడ్ కేసుని ఒక అడ్వకేట్ ఏవిధంగా ఆర్గ్యూ చేస్తారో, ఆ విధంగా వెంకట్‌రెడ్డిగారు ఆర్గ్యూ చేశారు. వెంకట్ రెడ్డిగారు మీరు దేవుని తరపున ఆర్గ్యూ చేయండి, మేం సంతోషపడతాం, దేవుని తరపున కాకుండా, ఎవరైతే దేవుణ్ని మోసం చేస్తారో వాళ్ల తరపున మీరు ఆర్గ్యూ చేసి, కేసును దోషుల తరపున ఆర్గ్యూ చేయడం మంచిది కాదు వెంకట్‌రెడ్డిగారూ.. అదే మీరు చేశారు. ఈరోజు ఒక మాట అన్నారు అధ్యక్షా హైకోర్టు, తాహసీల్దారు కూడా బాధ్యతాయుతంగా చార్జ్ మరొకరికి అప్పగిస్తారు. అలాంటిది, స్వామి వారి బంగారు డాలర్ల విషయంలో లెక్కలుండాలి కాదా! 15.5 లక్షల డాలర్లు కనిపించకుండాపోతే.. ఎప్పుడు ఎన్ని పోయాయి అనే లెక్కలు కూడా లేవని మాట్లాడారు.

మిస్టర్ స్పీకర్ : లీడర్ ఆఫ్ అపోజిషన్ గారూ.. kindly hear me. Firstly, the matter is subjudice. It is in the court. కోర్టులో కేసు జరుగుతుంది ఒకటి. రెండవది, జుడీషియల్ ఎంక్వారీ, One Judicial Officer is enquiring into these things. ఈ రెండు మనస్సులో పెట్టుకొని చెప్పండి.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు : హైకోర్టు జడ్జిమెంట్స్ కూడా మనం ఇక్కడ చర్చించుకుంటాం. హైకోర్టులో ఉన్నప్పుడు కూడా మనం శాసనసభలో కొన్ని నిర్ణయాలు తీసుకుంటాం. ఈరోజు వెంకటేశ్వర స్వామి విషయంలో హైకోర్టులో ఒక పిటీషనర్ ఉన్నాడు కాబట్టి, మనం ఇక్కడ చర్చించకుండా పోవడం లేదు, మనం కూడా చర్చిస్తున్నాం.

మిస్టర్ స్పీకర్ : నేను చెబుతున్నదీ.. ఆ వచ్చింది ఇంటీరియం జడ్జిమెంట్, I don't know what you are referring to… eng….

శ్రీ నారా చంద్రబాబు నాయుడు : నేనేమంటున్నానంటే అధ్యక్షా కామెంట్స్..

MR.SPEAKER: Comments are different and we are not talking about it now.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు : అధ్యక్షా, నేను కామెంట్స్ కాదు, ఆదేశాలు కూడా చెబుతున్నాను. ఆదేశాలు ఏమిచ్చారంటే, తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వార్యంలో మాస్టర్ జాబితాలో ఉన్న ఆభరణాల వివరాలు, ప్రస్తుతం ఉన్న వెండి, బంగారు నగలు, వజ్రాలు పూజాసామగ్రితోసహా అన్ని నగలుకు సంబంధించిన వివరాలు సీల్డ్ కవర్‌లో పెట్టి, అక్టోబర్ 31 లోపు ఇవ్వమన్నారు. రెండవది మీరు చూస్తే, ఫైనాన్షియల్ అడ్వజర్ లేరంటే, ఛీఫ్ అకౌంటెంట్ ఉన్నాడు, బ్రహ్మాండంగా ఉన్నాడని మంత్రిగారు అంటున్నారు. ప్రతి సంవత్సరం నగల లెక్కింపుగానీ.. పరిశీలన లేకుండా పోవడం, ఆడిట్ నిర్వహించకుండా పోవడం.. ఈవో తిరుమల తిరుపతి దేవస్థానం, ప్రభుత్వంలో ఎవరు బాధ్యత అని అడిగారు, మన ఈవో ఒక మాట చెప్పారు, నేను పూర్తిగా రస్పాన్స్‌బులిటీ తీసుకోలేనంటే.. కాదు మీరు తీసుకోండీ.. వెంకటేశ్వర స్వామి నగలకు ఏవిధంగానైతే సెక్యూరిటీనిస్తామో... మీకు కూడా ఆ విధంగా సెక్యూరిటీనిస్తామనీ.. కోర్టులు అబ్జర్వ్‌చేసే పరిస్థితి వచ్చింది.

మిస్టర్ స్పీకర్ : చంద్రబాబు నాయుడు గారూ.. We can not make comments on the Court.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు : నో, ఇవన్నీ ఆదేశాలండీ.. కోర్టు కామెంట్స్ కాదండీ..

MR.SPEAKER: Comments we can not discuss here please.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు : ఇవన్నీ డైరెక్షన్ అండీ. I am talking about directions.

MR.SPEAKER: If it is a judgment it is different.

శ్రీ గాలి ముద్దు కృష్ణమ నాయుడు : డైరెక్షన్

MR.SPEAKER: It is not direction; their comments are different from Judgment. Comments are different from this thing please..

శ్రీ నారా చంద్రబాబు నాయుడు : నేను చెప్పేది డైరెక్షన్స్ అండీ, High Court directions I am saying. ఈ గవర్నమెంట్ చేయాల్సిన బాధ్యతల్ని చెప్పింది, ఆ విషయాలను నేను చెబుతున్నాను, వాళ్లు చాలా స్పష్టంగా చెప్పారు.

మిస్టర్ స్పీకర్ : మీరే కాంమెంట్ అన్నారు, హైకోర్టు కామెంట్ చేసిందన్నారు.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు : కామెంట్ కాదు సార్, హైకోర్టు ఆదేశాలని చెబుతున్నాను.

శ్రీ గాదె వెంకట్‌రెడ్డి : అబ్జర్వేషన్.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు : అబ్జర్వేషన్ కాదండీ, ఆదేశాలిచ్చారు మీ ఈవోకి, టీటీడీ ఈవోకి ఆదేశాలిచ్చారు.. మీకు, ఆదేశాలకు, అబ్జర్వేషన్‌కి తేడా తెలియకపోతే నేనేమి చేయలేను. చాలా స్పష్టంగా ఆదేశాలిచ్చారు. నగల లెక్కింపులో అవకతవకల పై ఆగష్టు 11న విజిలెన్స్ కమీషన్ ఇచ్చే నివేదికపై ఏం చర్య తీసుకున్నారో తెలియజేయాలని చాలా స్పష్టంగా అడిగారు. మీరు ఇప్పుడు మేం అడిగితే ఏం చెబుతున్నారు, మళ్లా ఎగ్జామిన్ చేస్తామంటున్నారు. రిపోర్టు ఎప్పుడో ఇచ్చారు, ఏం యాక్షన్ తీసుకున్నారో మీరు చెప్పాల్సిన అవసరముంది. ఆకరకు తనకు వచ్చే బెదిరింపులు, ప్రలోభాలకు సంబంధించి, పిటీషన్ అఫిడవిట్ ధాఖలుచేయాలి, అది కూడా చెప్పారు. బయట బెదిరిస్తున్నారంటే మీరు అన్నారు ఎవరు బెదిరించలేదన్నారు, కోర్టే డైరెక్షన్ ఇచ్చింది. ఇవన్నీ కూడా ఫైల్ చేయమని ఇచ్చారు. అధ్యక్షా, ఇవన్నీ చూసిన తరువాత ఈరోజు తిరుమల తిరుపతి దేవస్థానంలో చాలా వరకు ఇలాంటి అవకతవకలుగాని చాలా సమస్యలున్నాయి. అధ్యక్షా, ఇప్పుడొకసారి మీరు ఆలోచిస్తే, పాలక మండలి గురించి మంత్రిగారు మాట్లాడారు. ఏమీ డిఫరెన్స్‌లు లేవు, ఏదైనా ఉంటే, చాలా లైట్‌గా మాట్లాడుతూ, అలాంటివి ఉంటే పరిష్కారం చేస్తామనేవిధంగా మాట్లాడారు. మీ ముఖ్యమంత్రిగారు మాట్లాడారు, ఒక కుటుంబంలో కూడా కలహాలుంటాయి, ఆ విధంగా తీసుకుంటామని మాట్లాడారు. మీరు ఇక్కడ చూస్తే, ఆదికేశవులు నాయుడు పైన సభ్యుల ఆరోపణలున్నాయి. ఏమనీ.. గెస్ట్ హౌసులోని గదులన్నింటినీ.. సొంత అవసరాలకు వాడుకొంటున్నారు, అదేమాదిరిగా అన్న దానానికి ఇచ్చిన నిధుల్ని, భారీఎత్తున దుర్వినియోగం చేశారు, సొంత అతిథి గృహానికి దేవస్థానం నిధులు వినియోగించారు. స్వామివారి దర్శనానికి పెద్దఎత్తున టికెట్లు అమ్ముకున్నారు, సుప్రభాతం, అర్చన, విఐపీ దర్శనాలు, వారోత్సవ సేవలకు సంబంధించి, వేల సంఖ్యలో తన వారికి అప్పజెప్పి, వాళ్లను అనుమతించారు, టీటీడీ అతిథిభవనాన్ని డీకే సొంత భవనంగా ఉపయోగించుకున్నారని వారు ఆరోపించారు, తిరిగి టీటీడీ బోర్డు ఛైర్మన్, మెంబర్స్ పైన చెప్పారు, తుమ్మలకుంట గ్రామంలో చెవిరెడ్డి ఆధ్వార్యంలో నిర్వహిస్తున్న ఆలయానికి టీటీడీ నిధులు ఖర్చుపెడుతున్నారని చెప్పి, దీనికి అవసరమేమివచ్చిందని వారు ఆరోపించారు. 2007-08లో చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి విఐపీ దర్శనాలకు ఏ మేరకు ఉపయోగించుకున్నారో చెప్పమని వారు చెప్పారు. అంటే విఐపీ దర్శనానికి ఇచ్చే టికెట్లు కూడా అమ్ముకుంటున్నారు అనే విధంగా, ఒకరినొకరు ఆరోపణలు చేసుకున్న తరువాత ఇది సీరియస్ విషయం కాదా మీకు, ఇక కమిటీ ఎందుకండీ.. నేను అడుగుతున్నాను. దేవుని యొక్క పవిత్రను కాపాడాలంటే, మీరు మేం చెప్పక్కర్లేదు. ఆ రోజే టీటీడీ బోర్డ్ కమిటీని పూర్తిగా రద్దు చేసుంటే, ప్రజలు మిమ్మల్ని అప్రిషియేట్ చేసేవారు. నేనడుగుతూన్నాను, ఇప్పుడు కూడా మెకమాటం ఎందుకని

అడుగుతున్నాను. ఈరోజు స్పెసిఫైడ్ అథారిటీ ఉంది. మీరొక నమ్మకాన్ని కల్పించండి, మాటల్లో నమ్మకాన్ని కల్పించలేరు. కొన్ని యాక్షన్స్ తీసుకోవాలి. ఈరోజు పేపర్లో వచ్చాయి, హైకోర్టు అబ్జర్వ్‌చేసింది, కౌన్సిల్లో డిస్కస్‌చేశారు, ఈరోజు అసెంబ్లీలో మేమందరం కూడా రమణ కుమార్ రిపోర్టు కూడా పెట్టాం, చాలా విషయాలు మీకు చెప్పాం, ఎప్పుడైనా అధ్యక్షా, ఆరోపణలు లేకపోతే అవకతవకలు, కొన్ని మాత్రమే మన దృష్టికొస్తాయి, చాలా ధారణంగా జరుగుతుంది. మిమ్మల్నందరినీ నేను అడుగుతున్నాను అధ్యక్షా, రాష్ట్రంలో, దేశంలో ఇంత పెద్దఎత్తులన భక్తులు చర్చిస్తున్నారు. అక్కడ టీవీలు పెట్టి మాట్లాడుతుంటే, వెంకటేశ్వర స్వామి ఎప్పుడ కరుణిస్తాడు, మాకు ఎప్పుడు దర్శనం సరిగ్గా జరుగుతుంది, ఈ అవకతవకలు పూర్తిగా ఎప్పుడు కంట్రోల్ అవుతాయోనని అడిగే పరిస్థితికొచ్చారు.

మిస్టర్ స్పీకర్ : ప్లీజ్ కంక్లూడ్.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు : ఇలాంటివి వచ్చినపుడు, మంత్రిగారిని నేను అడుగుతున్నాను, ఒక ప్రక్కన టీటీడీ బోర్డును డిసాల్వ్ చేయడం, ఇమీడియట్‌గా మీరు డిసాల్వ్ చేసి, స్పెసిఫైడ్ అథారిటీని వేయండి, దీనివల్ల ఏమి నష్టంలేదు, ఒక నమ్మకం కలుగుతుంది, కాన్ఫిడెన్స్ బిల్డప్ అవుతుంది, పవిత్రను ఏవిధంగా కాపాడుకోవాల్నో, ఇక్కడి నుంచి ప్రారంభించే అవకాశం వస్తుంది. అర్చకుల విషయం చెప్పారు, చాలా సంతోషం, అవసరమైతే ఇంకా లిబరల్‌గా ఇద్దాం. అవినీతి లేకుండా, వాళ్ల కుటుంబాలు కూడా బాగుండాలి, వాళ్ల కుటుంబాలు బాగుండాలంటే, అర్చకులకు ఉండే వెల్ఫేర్ ఫండ్ గాని, జీతాలుగాని పెంచుదాం, ఇంకా ఎక్కువ ఇవ్వండి, మేం కూడా పూర్తిగా సమర్థిస్తాం, అందరం కలిసి, అర్చకుల్ని అన్ని విధాల ఆదుకుంటే వాళ్లు కూడా పూజలుగాని భక్తి గాని ఇవన్నీ పెంచే అవకాశం వస్తుంది.

అదేమాదిరిగా ఈరోజు ఇవన్నీ ఉన్నాయి కాబట్టి, వారిని నేను అడుగుతున్నాను ఒక హౌస్ కమిటీ వేయండి. హౌస్ కమిటీ వేసి, వాస్తవాలను తీసుకొద్దాం. అక్కడ ఇంకా ఏమైనా తప్పులుంటే, మీకు మొహమాటం ఉండొచ్చు. మీరు ఒక విషయం ఆలోచించండి వెంకట్‌రెడిగారు, మీరు ఇన్ని విషయాలు చెప్పారు, ఇంత జరిగితే నిన్న మీ పీసీసీ ప్రసిడెంట్ అక్కడికి వెళ్లి, మహాద్వారం ద్వారా లోపలికి వెళ్లారు. నేనడుగుతున్నాను, ఇది సరైన చర్య అని అడుగుతున్నాను. ప్రపంచమంతా వాచ్ చేసిన సమయంలో పీసీసీ ప్రెసిడెంట్ నేరుగా మహాద్వారాం ద్వారా వెళ్లి, అకరకు అడిగితే, ఆయన్ని వికలాంగుడి క్రింద చిత్రీకరించారు. ఆయన్ని ఫిజికల్లీ హ్యాండీ క్యాప్డ్ క్రింద చిత్రీకరించారు. ఇదెక్కడి న్యాయం, మీరు దేవుని ముందరనే తప్పు చేసి, ఆ తప్పును కప్పిపుచ్చుకోవడానికి మీ పీసీసీ అధ్యక్షుడినే వికలాంగుడిగా సృష్టించే పరిస్థితికి మీరు వచ్చారంటే, ఇది న్యాయమా? అని అడుగుతున్నాను. ఇది మంచిది కాదు.

మిస్టర్ స్పీకర్ : కంక్లూడ్ చేయడి.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు : ఇంకొక ప్రక్క ఈరోజు జువలరీగానీ, గోల్డ్‌గానీ...

(ఈ సందర్భంలో మీ పీరియడ్‌లో మహాద్వారం ద్వారా వంద మంది పోయారని ట్రెజరీ బెంచీల నుంచి అధికార పక్ష సభ్యులు అన్నారు)

మా ఇంటిలో ఎవరు కూడా అట్లా పోయో వాళ్లు కాదయ్యా.. మీ మాదిరిగా దారుణంగా.. నేనిప్పుడు కూడా క్యూలో పోతున్నాను గుర్తుపెట్టుకోండి. 9 సంవత్సరాలలో ఏ రోజు పేపర్లో ఒక నెగెటివ్ ఆర్టికల్ రాలేదు. నేను ఎప్పుడు కూడా మహా ద్వారం ద్వారా పోలేదు, మీరు చూసారు ఆ జిల్లాలో, నేనెప్పుడూ ఒక పద్ధతి ప్రకారం, ఇప్పుడు కూడా మీకేదైనా మాట్లాడితే చాలా విషయాలు బయటకొస్తాయి. నేను రాజకీయం చేయదల్చుకోలేదు.
మ.3.40

ఈరోజు కూడా తిరుమల తిరుపతి దేవస్థానంలో జరిగే అవకతవకల గురించి ఇక్కడ చర్చకు రావడం దురదృష్టకరం. వెంకటేశ్వర స్వామి వారికి జరిగే అపవిత్రతను హౌస్‌లో చర్చించడమంటేనే నేను నామోషీగా భావిస్తున్నాను. ఎందుకంటే వెంకటేశ్వర స్వామి వారి పవర్ దెబ్బతింటే చాలా ప్రమాదం వస్తుంది. నేను ఇప్పటికి కూడా ఒకటే చెబుతున్నాను, ఇక్కడుండే సభ్యులు ఏమైనా అనుకోవచ్చు గాని చరిత్ర చెబుతున్నదేమిటంటే వెంకటేశ్వర స్వామి వారికి అపచారం చేసిన ఏ వ్యక్తి అయినా సరే జీవితంలో బాగు పడలేదు, బాగు పడరు, ఇది వాస్తవం, అది జరిగి తీరుతుందనే నమ్మకం నాకున్నది.

(అధికార పక్ష సభ్యుల నుంచి అంతరాయం)

మీరేమీ చేయకపోతే మీరు బాధ పడవలసినవ అవసరం లేదు. మీరేమైనా తప్పు చేస్తేనే మీరు బాధ పడండి. మీరు కూడా మంచి చేస్తే మీరు బాధ పడాల్సిన అవసరం లేదు. వెంకటేశ్వర స్వామి వారి నగలు, డైమండ్లకు సంబంధించి ఒక ఇంటర్నేషనల్ రెప్యూటెడ్ ఆర్గనైజేషన్ ద్వారా వ్యాల్యుయేషన్ వేయించి వాటి వివరాలను ఇంటర్నెట్‌లో పెట్టాలి. దీని గురించి ప్రజలందరికి తెలియాలి. ఎక్కడ కూడా అవకతవకలు జరగకుండా చూడాల్సిన అవసరం ఉన్నది. స్వామి వారికి యాభై అయిదు వేల కోట్ల రూపాయల విలువ చేసే బంగారం, ముప్పై, ముప్పై అయిదు వేల కోట్ల రూపాయల విలువ చేసే భూములు బాంబే, చెన్నయ్, ఊటీ మరియు ఇంకా అనేక ప్రాంతాలలో ఉన్న ఆస్తుల వివరాలను ఇంటర్నెట్‌లో పెట్టి ఒకవేళ ఏదైనా ల్యాండ్ డిస్‌ప్యూట్‌లో ఉంటే ఆ డిస్‌ప్యూట్ ఎవరెవరి మధ్యన ఉందనేది కూడా ఇంటర్నెట్‌లో పెట్టాల్సిన అవసరం ఉన్నది.

ఇంకొక విషయం ఏమంటే భక్తులకు సంబంధించిన దర్శనాలు గాని, వి.ఐ.పి దర్శనాలు కట్ చేయడం గాని, తిరుమలలో స్వామి వారి అర్చనకు సంబంధించి గాని, సేవలకు సంబంధించిన టికెట్లను ట్రావెల్ ఏజెన్సీలో అమ్ముతున్నారంటే బ్లాక్ మార్కెట్‌లో అమ్మే పరిస్థితికి దిగజారడం చాలా దారుణం. ఇది నేను మాట్లాడటం కాదు. తిరుపతికి వెళ్లి చూస్తే అక్కడ సామాన్య ప్రజానీకం కూడా మాట్లాడే పరిస్థితి వస్తున్నది.

అదే విధంగా కాటేజెస్ గురించి సభ్యులు మాట్లాడారు. పేదవారి కొరకు అక్కడ ఒక కాటేజీ కట్టాలన్నా లేకుంటే ఒక ధర్మశాల కట్టాలన్నా ఈ ప్రభుత్వానికి ఎన్విరాన్‌మెంటు గుర్తుకొచ్చింది. నేను అడిగేదేమంటే మీ ప్రభుత్వం వచ్చిన తర్వాత యాభై ప్రైవేటు కాటేజెస్‌ను కట్టడం కొరకు అనుమతి ఇచ్చారు. ప్రైవేట్ కాటేజెస్ కట్టుకునే వారేమో డబ్బులు గెస్ట్ హౌస్‌లకు ఇచ్చారు కనుక వెంటనే ఏవైతే భూములు యాభై కాటేజెస్ కట్టడం కొరకు ఇచ్చారో అవి టి.టి.డి వారు టేకోవర్ చేయమని మీ ద్వారా మినిస్టర్ గారిని డిమాండ్ చేస్తున్నాను.

అదే విధంగా భక్తి ఛానల్‌కు సంబంధించి నేను అడిగేదేమంటే భక్తి ఛానల్‌ను పెట్టాల్సిన అవసరం ఎందుకు వచ్చింది? మనకు పదిహేను ఛానళ్లు ఉన్నాయి. వెంకటేశ్వర స్వామి వారి గురించి ప్రమోషన్

చేయమని అడిగితే ప్రతి ఒక్క ఛానల్ వారు ప్రతి రోజు రెండు మూడు గంటలు చేసే పరిస్థితి ఉన్నప్పుడు భక్తి ఛానల్ కోసం నలభై రెండు కోట్ల రూపాయలు ఖర్చు పెట్టాల్సిన అవసరం ఏమున్నది ? అందులో డాక్యుమెంట్లు తీయడంలో కూడా అవకతవకలు జరిగాయి. ఇలాంటివన్నీ చేయడం కరెక్ట్ కాదు.

అదే విధంగా సెంట్రుకలు ఆక్షన్ వేయడంలో గాని, వస్తు సామాగ్రిని కొనడంలో గాని, ధర్మ ప్రచారంలో గాని పెద్దయెత్తున అవకతవకలు జరుగుతున్నాయి. ఇవన్నీ బయటకు రావాలంటే నేను ప్రభుత్వాన్ని మళ్లీ ఒకసారి డిమాండ్ చేసేదేమంటే దీనికి సంబంధించి ఒక హౌస్ కమిటీని వేయండి, మేం రాజకీయం చేయము, మేం పూర్తిగా సహకరిస్తాం, మనందరం కలిసి వెంకటేశ్వర స్వామి వారి పవిత్రతను కాపాడదాం. వెంకట్ రెడ్డి గారు చెప్పినట్లుగా మన కలియుగ దైవం అయిన వెంకటేశ్వర స్వామి వారి పవిత్రతను కాపాడుకుందాం. మీకైనా ఆ నమ్మకం ఉండాలి. ఆ నమ్మకం మీకుంటే హౌస్ కమిటీకి ఒప్పుకోవలసిందిగా మరొక్కసారి డిమాండ్ చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె. చిరంజీవిః- అధ్యక్షా, నేను చాలా స్పెసిఫిక్‌గా మాట్లాడతాను. ఇందాక మంత్రిగారి స్టేట్‌మెంటులో అసలు టి.టి.డిలో ఏ రకమైన అవకతవకలు జరగలేదు, అంతా బాగుందని చెప్పారు. కేవలం కోదండ స్వామి వారి ఆలయంలో మాత్రమే అవకతవకలు జరిగాయి, దానికెందుకు ఇంత రాద్ధాంతం చేస్తున్నారనే మాట మాట్లాడారు. అసలు వచ్చిన అనుమానాలకు గాని ఇన్నాళ్ల నుంచి జరిగిన అవకతవకలు గాని లేనట్లుగా వారు మాట్లాడుతుంటే చాలా హాస్యాస్పదంగా అనిపిస్తున్నది. అది కూడా కోర్టు వారి ఆదేశాల మేరకు అక్కడ ఇంక్వైరీ జరిగితే ఆ చిన్న పూజారి అతను ఏ అవసరం కోసం చేశాడో ఎందుకు చేశాడో తెలియదు కాని ఉన్నటువంటి అవకాశాన్ని ఆ రకంగా దుర్వినియోగం చేసుకున్నాడు. టి.టి.డిలో మాత్రం ఏవిధమైన అవకతవకలు జరగలేదంటున్నారు. మళ్లీ ఏ కోర్టు ఆదేశాలిస్తే వారు త్వరితగతిన ఇంక్వైరీ చేస్తారు, తద్వారా ఏ విషయాలు బయట పడతాయనేది భవిత్యత్తులో మనందరం కలిసి ఎదురు చూడాలి. కాని ఇప్పుడు మాత్రం టి.టి.డిలో ఏ విధమైన అవకతవకలు జరగడం లేదని ప్రభుత్వం హామీ ఇస్తున్నది.

అలాగే ముఖ్యమంత్రి గారు చెప్పిన విషయం ఏమిటటంటే వి.ఐ.పిలు వస్తే గనుక డాలర్లు ఇస్తారు, ఆ విధంగా కొన్ని జరిగాయని చెప్పారు. ఎంత మంది వి.ఐ.పిలకు ఎలా ఇస్తే ఏం జరుగుతుంది. వెంకటాచలపతి అనే ఒక షరాఫ్ లెక్కల్లో మూడు వందల డాలర్లు తగ్గాయని చెబితే దాని మీద ఎలాంటి గొడవ లేకుండా రూ.62 వేల చిల్లర ఇచ్చి, ఇది ఎక్కడో అక్కడ సర్దుకో తర్వాత చూసుకుందామని ఇచ్చిన మాట వాస్తవమా కాదా అని అడుగుతున్నాను. ఈ విషయం కూడా రమణ కుమార్ గారి రిపోర్టులో వుంది. అలాంటి వెంకటాచలపతి అనే వ్యక్తిని తీసుకెళ్లి మైండ్ మ్యాపింగ్ టెస్టు, నార్కో అనాలిసిస్ టెస్టు చేశారు. వెంకటాచలపతి గారు టెస్టులు చేసినప్పుడు ఎవరి మీద ఏమేమి అభియోగాలున్నాయనేది క్లియర్‌గా చెప్పాడు కనుక అన్ని రకాలుగా అది నిర్ధారణ అయినట్టే. ఇంకా దీని గురించి ఏ రకంగా తెలియజేస్తే ప్రభుత్వం విచారణను చేపట్టి చర్యలు తీసుకుంటారు. ఆ విధంగా చెప్పినటువంటి వెంకటాచలపతిని ఇప్పటికి సస్పెండ్ చేశారు. అతను ఒక చిన్న క్లర్క్ కాబట్టి అతని నోరు మూసేస్తే ఏమీ కాదన్న ధైర్యం, పెద్ద వాళ్ల గుట్టు రట్టవకుండా ఉంటుందన్న నమ్మకం. కాని ఆ విధంగా ఎన్ని సంవత్సరాలు అతని నోరు మూయిస్తారు?

ఇక వందలు, వేల కోట్ల రూపాయల విలువ చేసే పింక్ డైమండ్ గురించి మేం మాట్లాడుతుంటే దాని గురించి చూస్తామని మంత్రిగారు అంటున్నారు. అలాగే గురురాజారావు అనే ఒక క్లర్క్ జాబులోకి వచ్చాడు.

కాని చాలా కాలం అతనికి వేరే విధులను అప్పజెప్పి, ఆ విధులను మాత్రం గతంలో ఆ సీటులో ఉన్నటువంటి శేషాద్రి గారే చూస్తున్నారు మరి ఎందుకు ఆయనను ఇంకా కొనసాగించవలసి వస్తున్నది? దీని వెనుక ఆంతర్యమేమిటి? వీటన్నింటిని మంత్రిగారు క్లారిఫై చేయాలని తమరి ద్వారా కోరుతున్నాను. మనం దేవుని యెడల భక్తుల విశ్వాసాన్ని పోనివ్వకుండా చూడాలి. అందువల్ల దీని గురించి ఖచ్చితంగా ఒక హౌస్ కమిటీ వేయాలని మీ ద్వారా కోరుతున్నాను.

(ప్రతిపక్ష సభ్యుల నుంచి అంతరాయం)

MR.SPEAKER:- No, no, all of you are previously demanded for House Committee. We do not have to go any further. Please sit down.

శ్రీ గాదె వెంకట రెడ్డి:- ప్రధాన ప్రతిపక్ష నాయకుడు ముఖ్యమంత్రిగా తొమ్మిది సంవత్సరాలు పని చేశారు. వారి తొమ్మిది సంవత్సరాల పరిపాలనా కాలంలో కూడా శేషాద్రి గారు తిరుమల తిరుపతి దేవస్థానంలో ఉన్నాడనే విషయం మర్చిపోవద్దనే మాట మీకు మనవి చేస్తున్నాను. నేను దేవుడి తరఫున మాట్లాడకుండా వేరే వారి తరఫున మాట్లాడుతున్నాననే మాట వారు చెప్పారు. నేను ధర్మం ఎక్కడ ఉంటే అటువైపే వాదన చేస్తాననే విషయం మీకు జ్ఞాపకం చేస్తున్నాను తప్ప ఒకరిది తప్పు ఇంకొకరిది ఒప్పు అన్నది మాత్రం కాదు.

ఇక తిరుమలలో జరిగే అవకతవకల గురించి హౌస్ కమిటీ వేయాలని ప్రతిపక్ష సభ్యులు ప్రస్తావించడం జరుగుతున్నది. చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రిగా తొమ్మిది సంవత్సరాలు పని చేశారు కనుక హౌస్ కమిటీ ఎప్పుడు వేస్తారో మీరే చెప్పండి? Opposition thought something fishy is there but nothing is there. If you want to demand for a House Committee. But we are not going to consider that. హౌస్ కమిటీ యొక్క పరిస్థితి ఏమిటన్నది కూడా మీరు బాగా అర్థం చేసుకోవాలి. హౌస్ కమిటీ వల్ల సమస్య పరిష్కారం అవుతుందని నేను అనుకోవడం లేదు. ఎక్కడైనా పొరపాట్లు జరిగుంటే, అవి మా దృష్టికి తీసుకొస్తే వాటిని సరిదిద్దడానికి ఎల్లవేళలా ప్రయత్నం చేస్తామన్న మాట మీకందరికీ మనవి చేస్తున్నాను.

పింక్ డైమండ్ గురించి కూడా చిరంజీవి గారు మాట్లాడారు. చిరంజీవి గారు మొదట్లో మాట్లాడినప్పుడే దాని గురించి సి.బి.సి.ఐ.డి ఇంక్వైరీకి వేశాము. సి.బి.సి.ఐ.డి ఇంక్వైరీలో అసలు విషయసానికొస్తే the only man who was found to be culprit was Venkatachalapathi, but not others. Subsequently, he was removed from the service. Then Board has to take a decision. కాబట్టి దీని విషయంలో మీరు ఎవరూ అనుమాన పడాల్సిన అవసరం లేదు. జస్టిస్ జగన్నాథరావు కమిషన్ కూడా ఉన్నది. డిపార్టుమెంటల్ ఇంక్వైరీ చేసి యాక్షన్ తీసుకోవడానికి కూడా ఏర్పాట్లు చేశాము. మేము ఎవ్వరినీ సపోర్టు చేయడం లేదు, ఎవ్వరినీ దాచిపెట్టడం లేదు. ఇది ట్రాన్స్‌పరెంట్ గవర్నమెంటు. తప్పుని సరిగా యాక్షన్ తీసుకుంటామనే మాట మీకందరికీ మనవి చేస్తున్నాను. చిరంజీవి గారు డైమండ్ గురించి మాట్లాడారు. దీని విషయంలో I will get it enquired, I will let it to know and what exactly happened అనే విషయం కూడా మీకు తెలియజేస్తున్నాను. మీరు ఈ విషయంలో హౌస్ కమిటీ వేయమని అడగడం ధర్మంగా లేదు. The Government is not prepared to accept the request for constitution of a House Committee.

మ. 3.50

MR.SPEAKER: See, one minute. The Government is not prepared to accept for the House Committee. You have demanded but they are not prepared to accept it. Do you want to register your protest? I will give you. Yes, Leader of the Opposition.

శ్రీ నారా చంద్రబాబునాయుడు: అధ్యక్షా, తిరుమల తిరుపతి దేవస్థానంపైన, వెంకటేశ్వరస్వామి యొక్క పవిత్రతను కాపాడడంలో ప్రభుత్వం ఏమాత్రం కూడా సుముఖంగా లేనట్టు అర్థమౌతోంది. దీనికి నిరసనగా, ఒక పచ్చ రాలిపోతే దాని విలువ ఒక యాభై రూపాయలు కట్టారు. అదే విధంగా ఒక ముత్యం రాలిపోతే ఇరవై రూపాయలు కట్టారు. ఒక రాయి రాలిపోతే ఇరవై రూపాయలకు విలువ కట్టారు. రెండు కెంపులు రాలిపోతే ఇరవై రూపాయలు. ఇలాంటి అవకతవకలు చాలా జరిగాయి. ఏవైతే, ఇలాంటివి పోయినాయని చెప్పి లెక్కలు చూపించి, తద్వారా తక్కువ రేట్లు, పది రూపాయలు, ఇరవై రూపాయలు ఫైన్ వేసి, మనం విలువ కట్ట లేనటువంటి నగలను గానీ, డైమెండ్స్‌నుగానీ, రాళ్లుగానీ ఇవన్నీ కూడా చేసే పరిస్థితి వచ్చింది. ఇవన్నీ ఎస్టాబ్లిష్ కావాలంటే ఒక హౌజ్ కమిటీని వేస్తే వాస్తవాలన్నీ బయటకు వస్తాయని మేము రిక్వెస్ట్ చేశాం. దాన్ని వేయనందుకు నిరసనగా, ఇంకోప్రక్క, ఇది మేము చెప్పింది కాదు, బోర్డు మెంబర్లు, ఛైర్మన్ ఒకరిపై మరొకరు ఆరోపణలు చేసుకుని, ఎవరెవరు ఏమి తప్పులు చేశామనేది వారే చెబుతున్నారు కాబట్టి ఆ బాడీ డిజాల్వ్ చేస్తే నష్టం లేదు. డిజాల్వ్ చేసి స్పెసిఫైడ్ అథారిటి వేసి, భక్తుల్లో మళ్లీ ఒక నమ్మకాన్ని కల్గించేందుకు అవకాశం వుంటుంది. అదీ అడిగితే కూడా ప్రభుత్వం ముందుకు రాలేదు. దానికి నిరసనగా, అదేమాదిరిగా ఈరోజు తిరుమల తిరుపతి దేవస్థానంలో (టి.టి.డి.లో) వి.ఐ.పి.లకు సేవ చేస్తున్నారు గానీ, దేవునికి మీరు సేవ చేయడం లేదు. పవిత్రతను పోగొడుతున్నారు. ఏదైతే మీ ఇష్ట ప్రకారం సేవా టిక్కెట్లు కూడా ట్రావెల్ ఏజెన్సీలను పెట్టి అమ్ముకునే పరిస్థితి వచ్చిందంటే, చాలా బాధకరం.ఇలాంటివన్నీ స్ట్రీమ్‌లైన్ చేయమని మేము చాలా స్పష్టంగా ప్రభుత్వానికి చెప్పాం. దానికి ఒప్పుకోనందుకు నిరసనగా, అదేమాదిరిగా, వెంకటేశ్వర స్వామి టెంపుల్‌ను వాటికన్ సిటి చేసి, అక్కడ వుండేటటువంటి ఆస్తులన్ని వెంకటేశ్వరస్వామికే చెందాలి తప్ప, ప్రైవేట్ వ్యక్తులకు కాదు. మీరు వచ్చిన తరువాత కాటేజస్ కోసం, గెస్ట్‌హౌస్‌ల కోసం పెద్దయెత్తున దానం చేశారు. అవన్నీ టేక్ ఓవర్ చేయమంటే, వాటిని కూడా చేసే పరిస్థితిలో లేరు. ఫైనల్‌గా తిరుమల తిరుపతి దేవస్థానం, వెంకటేశ్వరస్వామి కలియుగ దేవుడు, మన రాష్ట్రంలో వుండడం, తిరుపతిలో వున్నందుకు మనమందరం గర్వపడాలి. అలాంటి దేవుడికి సేవ చేయడంలో, మంత్రిగానీ, ఇక్కడ వుండే ఎమ్మెల్యేలు, మనం ఆనందపడాలనేదే గానీ, వి.ఐ.పి.ల కోసం, ఎవరైతే దేవునికి ద్రోహం చేస్తారో అలాంటి వారికి న్యాయం చేసే పరిస్థితిలో మీరు వున్నారు. అది మంచిది కాదు. దయచేసి ఇప్పటికైనా మీరు అర్థం చేసుకొండి. మీ ఆత్మసాక్షిగా పనిచేయండి. దేవుడికి అన్యాయం జరుగకుండా చూడండి. మీరు మేము చెప్పాం కాబట్టి చేయలేకపోయినా, భవిష్యత్తులో మీరు అవన్నీ చేసి, టెంపుల్‌ను స్ట్రీమ్‌లైన్ చేయమని, ఆ దేవుడి పవిత్రతను కాపాడమని మేము కోరాం. మీరు వినే పరిస్థితిలో లేరు. దీనికి నిరసనగా తెలుగు దేశం పార్టీ వాకౌట్ చేస్తుంది.

(తెలుగుదేశం పార్టీ సభ్యులు సభ నుండి వాకౌట్ చేశారు)

శ్రీ కె.చిరంజీవి: అధ్యక్షా, ఈ యొక్క తిరుమల తిరుపతి దేవస్థానం విషయంలో అలాగ ప్రక్షాళన చేస్తాం, అవకతవకలు జరుగుతున్నాయి, మాకు అనుమానాలున్నాయి, దీన్ని సీరియస్‌గా తీసుకుంటాం, మీకు ఎంత బాధ్యత వుందో, అంత పెద్ద బాధ్యత మాకు వుంది అని ఒక భరోసా ప్రభుత్వం ఇచ్చి వుంటే కనుక ఈరోజున మేము ప్రొటెస్ట్ చేసి వాకౌట్ చేయాల్సిన ఆగత్యం వుండేది కాదు. నిజంగా చాలా బాధగా అనిపిస్తుంది. వజ్రాలు, వాటి ఖరీదు చూస్తుంటే కనుక, ఆ లిస్ట్‌ను మంత్రివర్యుల వారికి పంపించాం మీద్వారా. ఒక్కొక్క వజ్రం, అవి శ్రీకృష్ణదేవరాయుల వారి కాలం నాటివి. అలాంటి వజ్రాలు అవి. తరువాత కెంపులు కానివ్వండి.

ఇలాంటివన్నీ పది రూపాయిలు, ఇరవై రూపాయలు, యాభై రూపాయలని ఈ విధంగా వాటికి రేట్లు కట్టారు. అంటే కిలో కందిపప్పు కొంటే వంద రూపాయలయ్యే ఈరోజుల్లో వజ్రాల ఖరీదు కూడా ఏవిధంగా వున్నా యంటే, అవి ఇరవై రూపాయలు, పది రూపాయలు, పదహేను రూపాయలంటే, అది చాలా బాధకరమైనటు వంటి విషయం. వాటిని సమర్థించుకుంటున్నారు. నిజంగా ఇది చాలా సిగ్గుపడాల్సినటువంటి విషయం. అందుకనే మేము ఈ సందర్భంగా మీద్వారా ఇంకొక విషయం గురించి చెబుతున్నాం. తిరుమల తిరుపతి దేవస్థానం యొక్క పాలక మండలిని ఖచ్చితంగా ప్రక్షాళన చేయాల్సినటువంటి అవసరం వుంది. అందులో రాజ భక్తి వున్నవాళ్లను కాకుండా దైవ భక్తి వుండే వాళ్లను పెడితే కనుక ఇది సజావుగా నడుస్తుందని ఈ సందర్భంగా నేను మీకు తెలియజేసుకుంటూ, మీరు ఖచ్చితంగా ఇలాంటి వాటిలో హౌజ్ కమిటీని వేస్తేనే, అంటే అవసర మేమిటి హౌజ్ కమిటీ అంటున్నారు, ఇలాంటి విషయంలో గాకుంటే ఇంక ఏ విషయంలో హౌజ్ కమిటీ అని నేనంటున్నాను, ఖచ్చితంగా తిరుమల తిరుపతి దేవస్థానంలో జరుగుతున్న విషయాలపై నిజానిజాలు బయటప డేందుకు వీలుగా హౌజ్ కమిటీని వేసి, ఇది దైవ భక్తికి సంబంధించింది, ఇది వజ్ర, వైడుర్యాలు, రూ.55,000.00 కోట్ల విలువకు సంబంధించిన విషయం, దాని గురించి కాదు, అసలు విలువ కట్టలేని కోట్లాది మంది ప్రజల, భక్తుల యొక్క భక్తి ప్రపత్తులకు, వారి విశ్వాసానికి సంబంధించినది, అందుకు దీన్ని తీవ్రమైన దిగా మేము పరిగణిస్తూ, మేము నిరసన వ్యక్తం చేస్తూ, మేము సభ నుండి వాకౌట్ చేస్తున్నాం.

(పిఆర్‌పి సభ్యులు సభ నుండి వాకౌట్ చేశారు)

శ్రీ ఈటెల రాజేందర్: అధ్యక్షా, తప్పులు దొర్లడం సహజంగా జరిగేటటువంటి ప్రక్రియ ఈ దేశంలో. మొన్ననే గౌరవ ప్రధాన మంత్రి గారే స్వయంగా చెప్పినారు ఆ మాట. నేను ఒకటే గౌరవ మంత్రి గారిని కోరుతు న్నాను. ఇవాళ తిరుమల తిరుపతి దేవస్థానంలో కూడా పనిచేసేది మానవమాత్రులు మాత్రమే. వాళ్లకు ఏదో భక్తి గొప్పగా వున్నవాళ్లకో, ధర్మాన్ని పాటించేవాళ్లకో అక్కడ ఉద్యోగాలు ఇవ్వలేదు. తప్పకుండా తప్పులు జరగడా నికి ఆస్కారం వుంటుంది. కానీ, గౌరవ మంత్రి గారిని ఒక్కటే కోరుతున్నాను. ఒక తప్పును కప్పిపుచ్చేందు కోసం మనం వంద అబద్ధాలు ఆడాల్సిన అవసరం లేదనే నేను తెలియజేస్తున్నాను. ఖచ్చితంగా ప్రజానీకం అంతా కూడా ఎంత గొప్పవాళ్లంటే, తప్పులు జరుగుతాయి, కానీ తప్పులను చర్చించి, వాటిని రెక్టిఫై చేసుకునేందుకు మనం ప్రజల ముందుకు వస్తే, వారు అర్థిస్తారనే విషయాన్ని మనం అర్థం చేసుకోవాలని నేను మనవి చేస్తు న్నాను. క్లియర్‌గా ఆనాడు డాలర్ శేషాద్రి గారు డాలర్స్‌ను అమ్ముకున్నారని చెబుతూ రమణ కుమార్ గారి విచారణ రిపోర్టులో తెలియజెప్పిన తరువాత ఆ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌ను సస్పెండ్ చేసిన తరువాత వారిని మళ్లీ రీ ఇన్‌స్టేట్ చేయడమంటేనే, మళ్లీ అతడు తప్పులు చేయడాన్ని మనం అంగీకరించినట్లే అవుతుంది. అంతేకాదు, ''మానవ సేవే మాధవ సేవ'' అంటారు. ఇవాళ భక్తులంతా కూడా దానధర్మాలు చేస్తున్నారంటే అర్థమేమిటి. ఇవాళ దేవుని ముందర నైవేద్యం పెడతాం. నైవేద్యాన్ని దేవుడు తినడు. దేవుని బిడ్డలైనటువంటి ప్రజలు ఆ నైవే ద్యాన్ని తినడానికి ఆస్కారం వుంటుంది. నేను ఒక్కటే ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఇవాళ తిరుమల తిరుపతి దేవస్థానంకు చెందిన ఆస్థులు ఏమైతే వున్నాయో, పేద ప్రజల కోసం ఇక్కడ వున్నటువంటి మానవ కళ్యాణం కోసం, మనుషులకు న్యాయం చేయడం కోసం, వాళ్ల అవసరాలు తీర్చడం కోసమే దానధర్మాలు చేస్తామనే విష యాన్ని మనం అర్థం చేసుకోవాలి. మొన్ననే, గతంలో ప్రభుత్వం రెండు, మూడు మంచి పనులను చేసింది. నేను కాదనడం లేదు. ఇవాళ ధూప, దీప నైవేద్యం క్రింద, అర్చకులకు ఇచ్చేటటువంటి సౌకర్యాలు కల్పించడంలాంటి మంచి పనులను ప్రభుత్వం చేసింది. రెండవది ''కళ్యాణమస్తు'' అనే కార్యక్రమం ద్వారా ప్రజలకు ఉపయోగకర మైన పనిని చేసింది. నేను కాదనడం లేదు. ఆ కార్యక్రమం బాగానే వుంది. నేను ఒక్కటే కోరుతున్నాను. ఇన్ని వేల కోట్ల రూపాయల ఆస్థులు తిరుమల తిరుపతి దేవస్థానంలో జమ అయినప్పుడే ఖచ్చితంగా అవి మానవ

కళ్యాణం కొరకు ఉపయోగపడాలి కాబట్టి, నేను ఒక రెండు, మూడు సలహాలను మాత్రం ప్రభుత్వం దృష్టికి మీద్వారా తీసుకువస్తున్నాను.

గ్రామీణ ప్రాంతాల్లో వుండేటటువంటి అనేక మంది పేద ప్రజానీకం, అయ్యా, మా ఊళ్లో ఆంజనేయ స్వామి గుడి లేనందున వర్షాలు పడడం లేదు, మా ఊళ్లో ఎల్లమ్మ తల్లి గుడి నిర్మాణం జరగాలని అడిగేటటు వంటి ప్రజలు రాష్ట్రంలోని వివిధ గ్రామాల్లో వున్నారు. ఇవాళ గ్రామీణ ప్రాంతాల్లో వుండే ప్రజానీకానికి, సమస్యలు ఎక్కువైపోయి, ఎక్కడికి పోయినా, కుల దేవతల దేవాలయాలను నిర్మించాలని ప్రజాప్రతినిధులను అడుగుతు న్నారు. నేను ఇవాళ మంత్రి గారిని అడుగుతున్నాను. ఇవాళ, తిరుమల తిరుపతి దేవస్థానం యొక్క నిధులతో కళ్యాణమస్తు కార్యక్రమాన్ని మనం ఏదైతే చేస్తున్నామో, ఆ నిధులతో మనం ఇవాళ ఏదైతే దూప, దీప నైవేద్యాలకు ఉపయోగిస్తున్నామో, అదే పద్దతుల్లో దూప, దీప నైవేద్యాలకు ఇవ్వాలని, అంతే గాకుండా గ్రామీణ ప్రాంతాల్లో వున్నటువంటి ఆ పురాతన, చరిత్రకల్గినటువంటి దేవాలయాలు, శివాలయాలు ఇలాంటి దేవాలయాలకు కూడా తిరుమల తిరుపతి దేవస్థానం యొక్క నిధులను ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. దీని మీద ఇప్పుడు వచ్చిన ఆరోపణలు ఇప్పుడేమి క్రొత్త కాదు. గతంలో కూడా చాలా పర్యాయాలు అవకతవకలు తిరుమల తిరుపతి దేవస్థానంలో జరిగినాయి. దీని విషయంలో ఈ సభ కంటే ఉన్నతమైనది ఏది లేదు కాబట్టి, ఇవాళ కమిటీలు వున్నప్పటికి కూడా ఒక సభా కమిటీని వేయమని మేము డిమాండ్ చేసినాం. ఆ సభా సంఘాన్ని వేయనందుకు నిరసనగా తెలంగాణ రాష్ట్ర సమితి ప్రొటెస్ట్ తెలియజేస్తూ, వాకౌట్ చేస్తుంది.

(టిఆర్ఎస్ సభ్యులు సభ నుండి వాకౌట్ చేశారు)

శ్రీ జి.మల్లేష్: అధ్యక్షా, శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం ఒక పవిత్రమైన, ప్రతిష్టాత్మకమైనటువంటి దేవాలయమని మేము అంగీకరిస్తున్నాం. మన మంత్రి గారు చాలా బ్రహ్మాండమైనటువంటి అడ్వకేట్ పనిని ఈరోజు చేసినారు. వారు నిజంగా కూడా మంచి అడ్వకేట్. ఆర్గ్యుమెంట్స్‌లో వారు గొప్ప దిట్ట. కానీ, నేను ఒక విషయం మీద్వారా ప్రభుత్వానికి మనవి చేయవలసినటువంటి అవసరం వుంది. అక్కడకు నేను స్వయంగా మొన్న 26వ తారీఖు నాడు వెళ్లడం జరిగింది. అక్కడ ఆలయంలో వున్నాటువంటి అనేక మంచి ప్రముఖులు నాతో కలిసి మాట్లాడినారు. అక్కడ వుండే ఒక లాబీ ఇదంతా నడుపుతున్నదని వారు నాతో చెప్పినారు. ఆ లాబీ దుష్టశక్తుల ప్రభావం ఈ ప్రభుత్వం మీద, మంత్రుల మీద వున్నదేమో, అందుకే దేవుని మీద వారికి కనికరం లేదనిపిస్తుంది. దేవునికి సంబంధించిన విషయంలో హౌజ్ కమిటీని వేయమని మేము ప్రభుత్వాన్ని మీద్వారా రిక్వెస్ట్ చేస్తుంటే, హౌజ్ కమిటీని వేయడం లేదు. అందువల్ల మా సి.పి.ఐ. పార్టీ తరుపున మేము వాకౌట్ చేస్తున్నాం.

(సిపిఐ సభ్యులు సభ నుండి వాకౌట్ చేశారు)

శ్రీ జి.కిషన్ రెడ్డి: అధ్యక్షా, చాలా క్లియర్‌గా మేము చెప్పడం జరిగింది. ప్లాస్మా టి.వి.ల కొనుగోళ్లలో అవక తవకలు జరిగాయి. లీవింగ్ మీడియా వైరస్ సి.డి.ల కొనుగోళ్లలో అవకతవకలు జరిగాయి. అదే విధంగా తుడా ఛైర్మన్ వారి గ్రామంలో కోటి రూపాయల తిరుమల తిరుపతి దేవస్థానం నిధులను అభివృద్ధి పేరుతో వెచ్చించారు. ఈ రకంగా తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డులో వున్నటువంటి మెంబర్స్ ఎవరైతే వున్నారో, వాళ్లు అనవసరంగా తిరుమల తిరుపతి దేవస్థానం డబ్బులు ఖర్చుపెడుతున్నారు. అదే విధంగా డాలర్స్ పోయి

నాయంటే, దాని మీద విచారణ చేస్తామని అంటారు. డాలర్స్ పోయినవని తెలుసు. అందులో సస్పెండ్ అయిన వాళ్లను ఎందుకు రీఇన్‌స్టేట్ చేశారో తెలియదు. 19 మందిపైన పొరపాట్లు చేశారని విచారణలో తేలినప్పటికి కూడా వారిపై ఇంతవరకు చర్య తీసుకోలేదు. పచ్చ, వజ్రం ఎక్కడకు పోయినాయంటే, దాని మీద విచారణ చేస్తామని అంటారు. కెంపులకు, డైమెండ్స్‌కు విలువ వుంటే, ప్రతి విషయంలో ఈరోజు..................

సా.4.00

పోయినాయని తెలుసు అయినా సస్పెండ్ చేసిన వాళ్లను ఎందుకు రిఇన్‌స్టేట్ చేశారో తెలియదు. 19మంది మీద పొరపాటు జరిగింది అంటే ఇంతవరకు వాళ్ల మీద చర్య వుండదు. పచ్చ వజ్రం ఎక్కడో పోయింది అంటే దాని మీద ఎంక్వైరీ చేస్తామంటారు. కెంపుల్ డైమండ్స్ విలువ తెలియదు అంటే , ప్రతి విషయంలో మంత్రిగారు చెప్పినటువంటి విషయాలను మేము పూర్తిగా విబేధిస్తున్నాము. హౌస్ కమిటి వేస్తే అందులో ఛైర్మన్‌గా మీరే వుంటారు నష్టం ఏమి వుంది? మేము వుండము కదా ఛైర్మన్‌గా? మెజారిటి సభ్యులు రూలింగ్ పార్టీకి సంబంధించిన వాళ్లే వుంటారు. హౌస్ కమిటి వేయడం ద్వారా దేవాలయానికి గాని లేకపోతే అక్కడ జరుగుతున్న అవకతవకలకు సపబంధించి సలహాలు ఇవ్వడానికి ఉపయోగపడుతుంది తప్ప ఇది ఏదో ప్రతిపక్షాలకు లేకపోతే దేవుని పవిత్రతకు దెబ్బతీస్తామా? ఈ రకంగా అధికారుల చేతుల్లో కీలుబొమ్మలుగా మారిపోయి, టిటిడికి సంబంధించిన పెద్ద ఎత్తున అవకతవకలు సమర్దిస్తూ పోతున్నది ఈ ప్రభుత్వ వైఖరికి నిరసనగా మేము వాకౌట్ చేస్తున్నాము.

(బిజెపి శాసన సభ్యులు సభ నుండి వాకౌట్ చేశారు)

శ్రీ జూలకంటి రంగారెడ్డి: అధ్యక్షా, కొన్ని అన్యాయాలు, అక్రమాలు జరిగినప్పుడే హౌస్ కమిటి వేయమని అడుగుతాము. హౌస్ మీద నమ్మకం లేదా చెప్పండి, ఏడుకొండల స్వామి అక్కడ వున్నారు, కాబట్టి పెద్ద మనస్సుతో అలోచించి హౌస్ కమిటి వేస్తారని భావించాము. హౌస్ కమిటి వేయనందుకు నిరసనగా మా పార్టీ తరుపున వాకౌట్ చేస్తున్నాము.

( సిపిఐ (ఎం) సభ్యులు సభ నుంచి వాకౌట్ చేశారు)

శ్రీ గాదె వెంకటరెడ్డి: అధ్యక్షా, ప్రతిపక్షం వాళ్లు అందరు కూడా రైజ్ చేసిన పాయింట్సులన్ని కూడా I have already given my answer. మళ్లీ రిపీట్ చేయడం నాకు ఇష్టం లేదు. కాని ఒకటి మాత్రం మనవిచేయదల్చుకున్నాను. అందరికి ఆరాధదైవమైనటువంటి వెంకటేశ్వరస్వామి మీద హౌస్ కమిటి వేయమని అడగడమే పాపం అని నేను అంటున్నా ను. అందువల్ల దాని గురించి ఎక్కువ మాట్లాడడం ధర్మం కాదు. మనం భగవంతుని అవమాన పర్చిన వాళ్లం అవుతామని మాట మనవిచేస్తున్నాను. హౌస్ కమిటి వేసే ప్రస్తావనే చేయకూడదు. వీళ్లు చెప్పిన విషయాలన్ని మేము క్షుణ్ణంగా ఆలోచించి న్యాయం వుంటే దాంట్లోపాయింటు వుంటే తప్పక దాని మీద చర్య తీసుకోడానికి ఎప్పుడు వెనకాడే ప్రశ్నే లేదని కూడా మనవిచేస్తున్నాను.

శ్రీ కె.రోశయ్య: అధ్యక్షా, నేను ఒకటే మనవిచేస్తున్నాను. ఇది ఒక రాష్ట్రానికో, భారతదేశానికో పరిమితమైనటువంటి కలియుగ దైవం కాదు. ప్రపంచ దేశాలలో అనేక ప్రాంతాల నుంచి వెంకటేశ్వరస్వామిని చూడాలని

వచ్చేటటువంటి వాళ్లు వున్నారు. మనకు తెలిసిన వాళ్లు, తెలియని వాళ్లు కూడా వాళ్ల వాళ్ల శక్త్యానుసారంగా కోట్లాది రూపాయలు దేవుడు మీద నమ్మకంతో అక్కడ అర్పణ చేసి వెళుతున్నారు. దానివల్ల ముక్తి వస్తుందని, భక్తి వస్తుందని వారి విశ్వాసం . అంత పవిత్రమైన దేవాలయంగాపేరు బడ్డ దేవాలయం . కొన్ని తప్పులు జరిగి నట్లుగా బయటకు వచ్చాయి, తప్పనిసరిగా ప్రభుత్వం జోక్యం చేసుకొని తగు విచారణచేసి దోషులైన వారిని శిక్షించే దానికి తప్ప, ఎవరైనా దోషి అని తేలితే వారిని వెనుకేసుకొచ్చి ఆ దోషాన్ని ప్రభుత్వం నెత్తిన వేసుకోడానికి ప్రభుత్వం తయారుగా లేదు. ఇదే సమయంలో అన్నీ రాష్ట్రాలకు ముఖ్యంగా తిరుపతి దేవస్థానంలో ఏదో గంద రగోళం జరిగిపోయింది అట అందువల్ల హౌస్ కమిటి వేశారు అనేటటువంటి ఒక పెద్ద ప్రచారానికి ఆస్కారం లేకుండా వుండాలి. ప్రభుత్వం బాధ్యత తీసుకొని తగు విచారణ చేసి దానిలో వున్న లోపాలను తెలుసుకొని తగురకంగా శిక్షించే దానికి సవరణలు చేసే దానికి తయారుగావున్నాము. ఇన్ని సార్లు చెప్పిన తరువాత వారు ఎందుకో మేము పట్టిన కుందేటికి మూడే కాళ్లు అంటున్నారు. ఒక ఇన్సిడెంటు జరగ్గానే ఫస్టు డేనే ప్రధాన ప్రతి పక్షం కామెంటు ఏమంటే అసలు ఇక్కడ ప్రభుత్వం వుందా? ఈ రాష్ట్రంలో ప్రభుత్వమే లేదు. పరిపాలన చేసిన వాళ్లు వాళ్ల కాలంలో ఏమేమి జరిగినాయి అప్పుడు ప్రభుత్వం వుందా లే దా ఆలోచించుకోవడం లేదు. ప్రభుత్వం స్పష్టంగా మా స్టాండ్ క్లియర్ చేస్తున్నాము. హౌస్ కమిటితో నిమిత్తం లేదు. కాని ఉపేక్షించేది లేదు. లోతుగా వెళ్లి తగిన చర్య తీసుకొని శిక్షించబడడం మాత్రమే కాదు, ఇలాంటివి పునరావృత్తం కాకుండా తగు చర్యలు తీసుకుంటాము.

MR.SPEAKER: Now the House is adjourned to meet again at 8-30 a.m. tomorrow.

At 4.05 p.m. the House was adjourned to meet again at 8-30 a.m. on 1st September, 2009.

****